# అఖండ చేతనత్వ విజ్ఞానము

డాక్టర్ **మారెళ్ళ శ్రీరామకృష్ణ** M.Sc.,P.hD

**ఋతుంభరా పబ్లికేషన్స్ ట్రస్టు ఇంటర్నేషనల్**

(Affliated to Vibgyor Vedic Trust International. Guntur)

10 - 5 - 8 / B, టిక్కిల్ రోడ్, లబ్బీపేట

విజయవాడ - 520 010.

అఖండ చేతనత్వ విజ్ఞానము
డా. మారెళ్ళ శ్రీరామకృష్ణ M.Sc.,PhD

ప్రథమ ముద్రణ :
2001 జులై - 5 - గురుపూర్ణిమ

మూల్యం :
రు. 108.00

ప్రతులకు : 1. ఋతుంభరా పబ్లికేషన్స్
40 - 5 - 8 / B. Tikkil Road
Labbipet, VIJAYAWADA - 10
Phone : 473871.

2. Vibgyor Vedic Trust International
50, Sukruta villa, Venugopal Nagar,
G U N T U R - 4. Phone : 235777

3. Sri Mahalakshmi Book Corporation
VIJAYAWADA - 2,
Phone : (O) 432750, (R) 433322,530448

Type Setting :
Sree Sathya Sai Graphics
Vijayawada. (0866) 434711.

Cover Design :
Chalam
Vijayawada. (0866) 574505.

Printers :
Bhavana Offset Printers
Vijayawada. (0866) 480514

# గురుదేవుల పరిచయం

భారతీయ సంస్కృతి, మానవ జాతికి అపూర్వమైన, నిత్య నూతనమైన, శాశ్వతమైన, సనాతనమైన ఆధ్యాత్మిక విజ్ఞానాన్ని అందించింది. అయితే "అసలు ఆధ్యాత్మికత" అంటే ఏమిటి? అనే దానిని గురించిన స్పష్టమైన అవగాహన ఉండాలి. ఆ అవగాహన వచ్చిన తర్వాత దాని ప్రకారము జీవిస్తూ, ఇతరులను కూడా అలా జీవించమని తెలిపాలి. అదే భారతీయ సంస్కృతి యొక్క సాంప్రదాయం.

ఈ ఆధ్యాత్మిక విజ్ఞానములో క్రొత్త క్రొత్త సాధనలు మనం చేయబోవటం లేదు. ఒక సైన్సు విద్యార్థి, సైన్సు చదువుకునేటప్పుడు దానిక్కావలసిన విభిన్న పరికరాలను, తగిన సమయాలలో ఉపయోగించుకుంటాడు. అలాగే ఆధ్యాత్మికత జీవితంలో కూడా దానికి తగిన పనిముట్లు లేకుండా ఉపయోగించుకోలేమనే విషయం మనకు అర్థం కావాలి.

"Spiritualism is a Science"

ఆధ్యాత్మికత ఒక అద్భుతమైన విజ్ఞానం. అది ఎలాంటి విజ్ఞానం? అసలు విజ్ఞానమంటే ఏమిటి. అనే దానికి ఏ విధమైన అడ్డుగోడలు లేని ఏకైక సమాధానమేమిటంటే:

"ప్రకృతిలోనే అది స్వతః సిద్ధముగా ఉన్నది" -

లేని దానిని మనము (Create) సృష్టించలేము. అనే విషయము ముందు అవగాహనలోకి రావాలి. ప్రకృతిలో ఉన్నటువంటి ఆ రహస్యమయ శక్తుల్ని భౌతిక శాస్త్రవేత్త ఏ విధంగానైతే వాటి నియమాలని అర్థం చేసుకుని, వాటినుపయోగించుకొని ఫలితాలని పొందుతాడో, అలాగే ఆధ్యాత్మిక (శాస్త్ర)వేత్త కూడా ఆధ్యాత్మిక జగత్తులోని నియమాలను ఉపయోగించుకుంటూ తన సాధనలో ముందుకు వెడుతూ తన కృషికి తగిన ఫలితాల్ని పొందుతాడు. అయితే ఇక్కడ గమనించవలసిన విషయమేమిటంటే ఆ నియమాలని ఉపయోగించుకోగలమే కానీ వాటిని మనము మార్చలేము.

ఆధ్యాత్మిక విద్య యొక్క లక్ష్యాన్ని, ఆ లక్ష్యాన్ని సాధించటానికి అవసరమైన అడుగులెలా వెయ్యాలీ అనే విషయాన్ని మంత్ర, యంత్ర తంత్రాత్మకమైన విద్యల ద్వారా మాస్టర్ శ్రీరామకృష్ణ M.Sc., P.hD. గారు మన కనేకరకాలుగా అందించారు. అనేక మంది గురువుల భౌతిక కార్యక్రమాల వెనకాతల ఉండే అత్యంత నిగూఢమైన విషయాల్ని మనము వారి జీవిత చరిత్రలను అధ్యయనము చేయటం ద్వారా ఎలా తెలుసుకోవాలీ, ఎలా నేర్చుకోవాలీ, ఎలా ఆచరించాలీ అనే విషయాన్ని వివిధ రకములుగా, వివిధ కోణాలలో తమ ప్రవచనాల ద్వారా సమస్త మానవ జాతికి అందించటం జరిగింది.

అయితే పరమగురువులు పృథ్విపై అవతరించి, భౌతికంగా వారు చేసే కార్యక్రమాల నిగూఢతని సాధారణంగా మనము గుర్తించలేమని మాష్టారు పదేపదే హెచ్చరిస్తూనే ఉంటారు. అలాగే మాష్టార్ గారు తానెవరో, ఈనాడు తాము చేస్తున్న కార్యక్రమాల ఉద్దేశ్యాలను, వాటి విశిష్టతను మానవజాతి కనీసం ఇంకొక 2000 సం॥ తర్వాత మాత్రమే గుర్తించగల్గుతుందని

ఒకానొక సందర్భములో చెప్పటం గమనార్హము. ఇలాంటి రహస్యాలను ఎన్నింటినో వారు తమ ప్రవచనాల మధ్యలో సూచనగా చెప్పటం జరిగింది. మన మధ్యనే ఉంటూ, మనలాగే అతి సామాన్యంగా జీవిస్తున్న ఒక మహాపురుషుని గురించి కొన్ని యదార్థ విషయాల్ని మానవజాతికి తెలియపర్చటం మా కనీస కర్తవ్యముగా భావిస్తూ మాకు తెల్సిన కొన్ని ముఖ్య విషయాలు మీముందుంచ ప్రయత్నిస్తాము.

దైనందిన జీవితంలో ఉన్నత విద్య నభ్యసించి (బనారస్ యూనివర్సిటీలో M.Sc.,Ph.D., పూర్తిచేసి) గుంటూర్ నగరంలో గల T.J.P.S. కాలేజీలో కెమిస్ట్రీ రీడర్‌గా పనిచేస్తూనే గత 52 సం॥ల కాలంలో వారు ఆధ్యాత్మికంగా అధిష్ఠించిన ఉన్నత స్థితిని, చేసిన అద్భుతమైన కార్యక్రమాల్ని పరిశీలించినట్లైతే (ఆ కార్యక్రమముల వెనకాతల ఉన్న సూక్ష్మతమ ఉద్దేశ్యాలను గుర్తించ లేకపోయినా) వారి జీవితం యావత్ మానవజాతికి ప్రేరణాత్మకంగాను మరియు మార్గదర్శనం గాను ఉండగలదనే ఉద్దేశ్యంతో శ్రీరామకృష్ణ మాష్టార్ గార్ని గురించిన సంక్షిప్త పరిచయము చేయ సాహసిస్తున్నాము.

"నీ చైర్గచ్ఛత్యురిచ దశా చక్రనేమి క్రమేణ" అన్న ప్రమాణ మాధారముగా అఖండమైన కాలంలో ఆనాటి దేశకాలాలకి అనుకూలమైన రీతిలో

"సకాలేనే హమహతా యోగోనష్టః పరంతప"

నశించిపోతున్న యోగాన్ని తిరిగి పునః ప్రతిష్ఠించే నిమిత్తమై "ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే" అన్న గీతాచార్యుని ప్రతిజ్ఞ ననుసరించి -

జ్ఞాన, విజ్ఞానాలను ఆచరణ యోగ్యంగా అందరికి అందుబాటులో ఉండే రీతిలో అంద చేయుటకు, పృథ్విపై ధర్మాన్ని స్థాపించేటందుకు ధృవనక్షత్రం పైనున్నటువంటి సిరీస్ నక్షత్రం నుండీ హిమాలయాల లోని సిద్ధక్షేత్రంలో ఉండే పరమ గురువుల కోరిక మేరకు ఒక దివ్యాత్మ శ్రీరామకృష్ణ నామధేయంతో పృథ్విపై అవతరించింది.

బనారస్ యూనివర్సిటీ నుండి కెమిస్ట్రీలో డాక్టరేట్ తీసుకున్న శ్రీరామకృష్ణగారు అనేక మంది గురువుల వద్ద అపూర్వ ఆధ్యాత్మిక సాధనలను అత్యంత ఫలవంతముగా పూర్తిచేసి జూన్ 18న పూజ్యగురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్యుల దివ్యదర్శనంతో - మానవ జాతి లక్ష్యం, ఋషుల విశ్వప్రణాళికలు, వాటి వివరాలు, 24 కోట్ల సంవత్సరముల తర్వాత వచ్చిన ఈ అపూర్వమైన యుగసంధి కాలం - ఈ యుగసంధికాలంలో మానవజాతి చేతనత్వ వికాసంలో పరిణామాలను, ఇందులో భారతదేశం యొక్క క్రియాశీలక కార్యక్ర మాల నవహన చేసుకొని తదనురూపమైన నిర్మాణాత్మక కార్యక్రమాలుగా.

భారతదేశం తిరిగి జగద్గురు పీఠమును అధిరోహించి తీరుతుందనే తథ్యాన్ని సాకారం చేయటానికి 'గురుచేతనత్వము' యొక్క అద్భుతమైవ సాంప్రదాయమును ప్రపంచాని కందించటానికి -

"21 వ శతాబ్ది ఉజ్వల భవిష్యత్" అనే గురుదేవుల నినాదాన్ని నిజము చేయటానికి -

ఒకే విశ్వము, ఒకే ధర్మము, ఒకే భాష అన్న ఋషుల ప్రణాళికకు కార్యరంగాన్ని సిద్ధం చేయటానికి అనేక కార్యక్రమాల్ని నిర్వహించారు. ఈ ప్రణాళికకై జన్మించి కృషి సల్పిన పరమ గురువులు, వారి సాంప్రదాయాల మధ్య సమన్వయం స్థాపిస్తూ, తమదైన విలక్షణమైన శైలిలో "గురుచేతనత్వం" - పై అద్భుతమైన ప్రవచనాలనివ్వడం జరిగింది.

ఈ గురుచేతనత్వ విజ్ఞానాన్ని మాష్టారు శ్రీరామకృష్ణగారు 1999 అక్టోబర్, నవంబర్, డిశంబర్ మాసాలలో "సప్తర్షి ఆశ్రమ" ప్రాంగణములో ప్రతిరోజూ సూర్యోదయ, సూర్యస్తమయ సమయాలలో తమ ప్రవచనాల ద్వారా పరమ గురువుల అఖండ చేతనత్వం యొక్క మహత్తును మానవజాతికి అందించటం జరిగింది.

1998 దేవీ నవరాత్రుల నుండి కాలము యొక్క విశాల తీవ్ర పరిణతిని గుర్తించి మాష్టారుగారు "నిరంతర గురు సాన్నిధ్య సాధన శిబిరా"లను నిర్వహించడం జరిగింది. తత్ఫలితంగా ఈ నవ రాత్రులలోను జగజ్జనని శ్రీ మహాయోగేశ్వరీ దేవి దివ్యదర్శనం, మార్గదర్శనం మాష్టర్‌గార్కి లభించాయి. అక్కడనుంచి కార్యక్రమాల తీవ్రత పరాకాష్ఠకు చేరుకుంది.

"శివం, శాంతం, అద్వైతం, చతుర్థం మన్యంతే స ఆత్మ" అన్న ప్రమాణ మాధారంగా స్వస్వరూప దర్శనాను భూతినిపొందగలిగే ఒక దివ్యమైన ధ్యాన పద్ధతిని "సమర్థ సద్గురు స్పర్శ ధ్యానం" అన్న పేరుతో అగష్టు 11వ తేదీ - సంపూర్ణ సూర్యగ్రహణం - నాడు మాష్టారుగారు సమస్త మానవాళికి అందించారు. ఎవరైతే ఈ సాధనను ప్రాతః, సాయం సంధ్యలలో క్రమం తప్పక ఆ పరిపూర్ణ మౌనంలో, సమర్పణ భావంతో ధ్యానం చేయగలుగుతారో, వారు భూత, భవిష్యత్తు, వర్తమాన కాలాలను దర్శించగల సర్వజ్ఞులు, సర్వవ్యాపకులు, సర్వ సమర్థులు కాగలుగుతారు.

ఈ విధంగా అత్యంత త్వరితగతిన సాగుతున్న మాష్టారిగారి సంచలనాత్మకమైన, ఆధ్యాత్మిక ప్రయాణంలో నిత్యనూతనమైన, శాశ్వతమైన, సనాతనమైన వేదధర్మాల ప్రవచనాలు స్వర్గంనుంచి భూమికి ఉరికివస్తున్నాయి. గంగా ప్రవాహంలా ఎంతో ప్రేరణాత్మకం. పాషాణ - హృదయాల్ని సైతం కరిగించి 16 వన్నెల తళతళ మెరిసే బంగారంలా తయారుచేసి అత్యంత శక్తివంతులైన కార్యోన్ముఖులను చేసే విధంగా ఉన్నాయి.

తర్వాత 1999 సం॥లో "విజ్ఞయార్ వేదిక ట్రస్టు ఇంటర్‌నేషనల్" అనే సంస్థను స్థాపించి దాని ఆధ్వర్యంలో సప్తర్షి ఆశ్రమాన్ని స్థాపించటం - ఆ ఆశ్రమ ప్రాంగణంలో, గౌతమ సంస్కార మంటపం, నవకుండీయ యజ్ఞ వల్క్య యజ్ఞమంటపం, పంచలింగాల ధుని, శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయం, రాజాధిరాజ యోగి రాజ శ్రీ సమర్థ సద్గురు సాయినాథుని దేవాలయం, శ్రీకృష్ణ శ్యామ కమల నయన దత్తాత్రేయ స్వామి దేవాలయం, మహాకాల చక్రవర్తి యంత్రం, నవగ్రహ మంటపం, జగజ్జనని శ్రీ మహాయోగేశ్వరీ దేవి మరియు అఖండ గురుసత్తాల దివ్యమూర్తులు వారి మధ్య సూర్యభగవానుడు, మరియు మాతాజీ , గురుదేవుల ప్రఖర ప్రజ్ఞ, సజల శ్రద్ధల ప్రతీకలు మలచబడినాయి.

ఆశ్రమ ముఖ ద్వార పరిరక్షణ స్థానంలో శ్రీ గణేష దేవుని విగ్రహ ప్రతిష్ఠ చేయడం జరిగింది. సప్తర్షి ఆశ్రమ ప్రాంగణములో గల ఈ సమస్త దేవీ దేవతలకు, తెల్లవారు ఝామున బ్రాహ్మీ ముహూర్తంలో (ఆశ్రమ ప్రాంగణం పరిశుద్ధం చేసిన తరువాత) అభిషేక, అర్చనాది కార్యక్రమాలు, నభూతో నభవిష్యతి" అన్న విధంగా సూర్యోదయ, సూర్యస్తమయ సమయాలలో నిర్ణీత కాలంలో యథావిధిగా జరుగుతుంటాయి. అంతేకాక శ్రీ షిర్డీసాయి బాబావారికి 4 హారతులు - (బాబావారి సమక్షంలో అఖండ జ్యోతి నిరంతరం వెలుగుతూనే ఉంటుంది.) ఎంతో భక్తి, ప్రపత్తులతో చేస్తూంటారిక్కడ భక్తులు.

"అయితే ఇదంతా అనేకానేకమంది ఋషులు నాకప్పచెప్పిన కార్యక్రమాలు" - 2000 సంవత్సరం వరకు వారి కార్యక్రమాలను వెలుగులోనికి తెస్తానని వారికిచ్చిన మాట ప్రకారం తూచా తప్పకుండా మాష్టర్‌గారు. తమ పంథాలో ఆ కార్యక్రమాల్ని నిర్వహించటం జరుగుతున్నవి.

ఇంక అక్కడ నుండె వారి జీవిత లక్ష్యమైన "పరివ్రాజకుల్ని తయారుచేసి. వారి ద్వారా ఈ అద్భుతమైన ఆధ్యాత్మిక విజ్ఞానాన్ని ప్రపంచానికి అందచేసే ప్రధాన క్రమాన్ని 2001 సంవత్సరం నుంచి ప్రారంభించటం జరిగింది. అయితే మేము పరివ్రాజకులం అని ముందుకు వచ్చిన వారు తప్పని సరిగా సమయదానం, అంశ దానం. ప్రతిభ దానం చేయవలసి వుంటుంది. అంతేకాక. మాకు భగవంతుడు తప్ప ఇంకేది వద్దనే మానసిక స్థితిలో ఉంటూ బాధ్యతల్ని సక్రమంగా నిర్వహించే వారై ఉండాలి. నిరంతరం మౌనంలో "కోరికల రహిత స్థితిలో" ఉంటూ దైవీ ప్రణాళికలలో భాగంగా జీవించేవారు - నిత్యనూతనమైన. శాశ్వతమైన. సనాతనమైన వేద ధర్మాన్ని ఆధ్యాత్మిక విద్యగా ప్రపంచానికి అందించేవారు - "దేహో దేవాలయ ప్రోక్తః" అన్న ధర్మాన్ని సమూహిక సాధనల ద్వారా పొందటమే నేటి యుగధర్మం అనే నిత్యసత్యాలని పాటిస్తూ -

1. పృథ్విపై స్వర్గావతరణ చేయుట.

2. వేద విద్యను పునః ప్రతిష్ఠింప చేసే కార్యక్రమాలని తద్వారా ప్రతివారికి. సుఖము, శాంతి. సమృద్ధి అందచేయాలనే ప్రధాన లక్ష్యంతో ప్రధాన గుణమైన సాధనా పరంపరలను మానవ జాతికందిస్తున్నారు.

అంతేకాక మానవ జీవితం చరమ లక్ష్యం గానీయండీ - తథ్యంగానీయండె అదేమంటే - ఈ పృథ్విపై పుట్టిన ప్రతి ప్రాణి పరిణామక్రమంలో తప్పని సరిగా గురుచేత్వాన్ని పొంది తీరాల్సిందే! అది వాని నియతి. గురువుగా మారి విశ్వప్రణాళికలో తనవంతు కర్తవ్యాన్ని - ఋషి ఋణాన్ని తీర్చుకుంటాడా? లేక తన కనువైన జీవితాన్ని ఎన్నుకొని తిరిగి పరిణామక్రమంలో వెనక్కు వెళ్ళిపోతాడా? అనేది వాని నిర్ణయం మీదే ఆధారపడి ఉంది.

భగవంతుని చే ఏ ప్రాణికి ఇవ్వని ఒక అద్భుతమైన వరదానం అటు ఏడు అధోలోకాలలోను. ఇటు ఏడు ఊర్ధ్వలోకాలలోను లేని ఒక విచిత్రమైన ప్రవృత్తిని "Freewill" అనేదానిని మానవుడె కొక్కడికి మాత్రమే అందించబడింది. మరి దానిని ఎలా ఉపయోగించుకుంటారో! - జగద్గురువైన శ్రీకృష్ణుడు కురుక్షేత్ర సంగ్రామంలో అర్జునుడికి చెప్పవలసిందంతా చెప్పి "యథేచ్ఛసి తథా కురు" అంటాడు. ఆధ్యాత్మిక జగత్తులో ఇది ఒక విచిత్రమైన నియమం - ఈ ప్రణాళికలో నీవు భాగస్వామివి అవుతావో. కావో? అంతమాత్రమే చెప్పతుందికానీ. ఇది చెయ్యి అనే నిర్బంధం ఎప్పుడూ చెయ్యదు. కనుక ఇటువంటి అద్భుతమైన యుగసంధి పర్వవేళలో జన్మించిన మనం - పరమ గురువుల పరిణామక్రమం గురించి మార్గదర్శనం చేసే ఒక సమర్థ సత్తా మనకు చేయూత నివ్వటానికి సిద్ధంగా ఉన్న ఈ నూతన యుగావతరణ పర్వవేళలో దానిని ఎలా ఉపయోగించుకుంటున్నారనేది మన నిర్ణయమే! కనుక "యథేచ్ఛసి తథా కురు" అన్న గీతాచార్యుని ప్రబోధం మనకు ప్రేరణనిస్తుందనే అశ్వాసనతో -

- మీ రాజ్యలక్ష్మి

## ఈ పుస్తకం గురించి .....

అఖండ గురుచేతనత్వం అనగా అమృతత్వము - అమృతము నామ రూపములు లేనిది. ఆది, మధ్యాంత రహితమైనది. నీయొక్క సహజస్థితి.

దీనిని గురించి గత 5 సం॥ నుంచి మాష్టరుగారు తమ ఉపన్యాసాల పరంపరలో భాగంగా. నిత్యనూతనంగా నిరంతరము మార్చి మార్చి చెప్పతూనే వున్నారు. ఎటు తిరిగి మనము అర్థంచేసుకొని - అనుభూతి చెందుటలో నిరంతరం వెనుకబడుతూనే వున్నాము.

తిరిగి మరొకసారి మాస్టరు గారు తమదైన శైలిలో అద్భుతముగా చెప్పిన - అఖండ చేతనత్వ మును - అనుభూతిచెందుట ద్వారా తప్ప - మరొక రకముగా తెలుసుకొనుట సాధ్యముగాదు - దీనికి గురువు పట్ల నిరంతర సమర్పణ తప్ప వేరొక తరుణోపాయము లేదు.

యుగయుగములుగా సిరీస్ నుంచి సిరీస్ వరకు. సిరీస్‌గా. సృష్టి పరిణామక్రమ రూపములో - నిత్య నూతనముగా ప్రవహిస్తున్న సనాతన ధర్మము- భౌతిక గురు రూపముగా నేడు మనమధ్యే నడయాడుచున్నది. అందుకు మన మదృష్టవంతులము.

దీని ప్రవాహమును విశ్వవ్యాప్త మొనరించు గురువుల కృషిలో మన మందరము విశ్వమున్నంతవరకు కలిసి మెలిసి నిరంతరము విశ్రమించెదము గాక!

సాధక సోదరులందరూ ఈ అమృతమును పానము చేసి అమరత్వమును. అనంతత్వమును పొందెదరు గాక!

- L. రాజ్యలక్ష్మి

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | గురుచేతనత్వము - ఒక అవగాహన | 9 - 26 |
| 2. | అచ్యుత - అనంత - గోవింద | 27 - 48 |
| 3. | గురుచేతనత్వము - వాటి స్థాయిలు | 49 - 74 |
| 4. | గురుసత్తా ప్రణాళిక | 75 - 94 |
| 5. | గురువుల చేతనత్వం - వేదాలు | 95 - 118 |
| 6. | గురుచేతనత్వం - వర్ణాశ్రమ వ్యవస్థ | 119 - 144 |
| 7. | గురుచేతనత్వము - ధుని ఉద్దేశ్యము | 145 - 154 |
| 8. | గురుచేతనత్వము - అష్టవసువులు | 155 - 184 |
| 9. | గురుచేతనత్వము - సంయమనము | 185 - 200 |
| 10. | గురుచేతనత్వము | 201 - 220 |
| 11. | సమర్పణ | 221 - 246 |
| 12. | భౌతిక జీవితానికి ఆధారభూతమైనటువంటిది సూక్ష్మజగత్తు | 247 - 274 |


# కృతజ్ఞతలు


"అఖండ గురు చేతనత్వం" పై మాష్టారు గారు ఇచ్చిన ప్రవచనాల క్యాసెట్‌ని D.T.P.కి అనువుగా వ్రాసి ఇచ్చిన శ్రీమతి లక్కరాజు లక్ష్మీగోపాల్ గార్కి, రాజ్యలక్ష్మి గార్కి-D.T.P. చేయించి దానిని ప్రూఫ్‌లు దిద్ది ఇచ్చిన శ్రీ సీతారాం కళ్యాణి దంపతులకు మా కృతజ్ఞతాభివందనాలు.

\- పబ్లిషర్స్


# గురుచేతనత్వము - ఒక అవగాహన

**Date : 13-11-99** **Time: 6.15 to 7-00 P.M.**

## ఇక్కడ చెప్పబడే ఈ విద్య యుగయుగాలకి కొనసాగుతుంది :

***ఆధ్యాత్మిక విద్యయొక్క సంపూర్ణత గురువుల యొక్క చరిత్రలో లభిస్తుంది. ఆ గురువుల యొక్క చరిత్రలో లభించే ఈ సంపూర్ణతని*** అవగాహన చేసుకోవడానికి 1st బ్యాచ్ వాళ్ళకి ఈ క్లాసులు నడపబడుతున్నాయి . దీనితో ఆగిపోదు. ఇలాగ యుగయుగాలకి కొనసాగుతుంది ఇది. ఇక్కడ నేర్చుకుంటున్న వాళ్ళ గురించి మాట్లాడుతున్నాం. అంచేత ఇక్కడ నేర్చుకోలేకపోతే, మళ్ళీ ఇంకోసారి నేర్చుకోవచ్చు ! కాని ఇంకోసారి ఇంత విస్తృతంగా, ఇంత తొందరగా ఏమీ చెప్పబడదు. చాల మెల్లిగా చెప్పబడతాయి. దీనిని మనసులో ఉంచుకుని, ***ఎదగదల్చుకున్న వాళ్ళు తొందరగా ఎదగండి. ఇక్కడ జరిగే కార్యక్రమాలు - ఆ గురుచేతనత్వం యొక్క సంపూర్ణ స్వరూపము;*** దీనిని అన్ని కోణాల నుంచి అవగాహన చేసుకునేటటువంటి స్థాయికి ఎంత తొందరగా ఎదగగల్గితే అంత తొందరగా ఎదగండి. ***టైము చాల తక్కువగా ఉంది అనుకోకండి. అర్థం చేసుకోడానికి ఒకరోజు చాలు మీరు మారగల్గితే. మారలేకపోతే ఎన్ని కోట్ల జన్మలెత్తినా మీరు మారలేరు.*** అంటే - అది ఎంత

సులభమో చెప్పడానికి చెప్తున్నాను తప్ప - ఎంత కష్టమో అని చెప్పడానిక చెప్పటం లేదు. ***కాని రావలసింది ఏమిటంటే మార్పు.***

**బ్రహ్మ విద్య అవగాహనకు కావలసిన మొదటి లక్షణం వైరాగ్యం :**

ఆ విధానమును మీరు ధ్యాన ప్రక్రియలో నేర్చుకోకపోతే ప్రతీదీ వేస్టే. టెక్నిక్ అంతా కూడ ఆ ధ్యాన ప్రక్రియలో ఉంది. అందుకే దానిని టెక్నిక్ అన్నాం. టెక్నిక్ అంటే - తెలిస్తే చాల సులభం. తెలియకపోతే అసలు తెలి యదు. మాజిక్ అంతా ట్రిక్సేగా. తెలిస్తే ఏమీలేదు అందులో. బ్రహ్మ విద్య కూడ అలాంటి టెక్నిక్కే. ***ఆ టెక్నిక్ మీకు అర్ధం అవడానికి మొట్టమొదటి లక్షణం వైరాగ్యము.*** కాని *గురువుల దగ్గరకి మనం వైరాగ్యంతో వెళ్ళటం లేదు, రాగంతో వెళుతున్నాము.* ఈ 47 రోజులు దానిని విడిచి పెట్టండి. *ఏవిధమైన రాగములు లేని స్థితిలో ఉండండి.*

*ధ్యానమునకు కూర్చున్నప్పుడు మాత్రమే,* దయచేసి నేను ఇప్పుడు చెప్పిన విషయములు ఎప్పుడూ ఆపాదించుకోండి. **నిత్యజీవితంలో ఆపాదించుకుంటే భ్రష్టులమైపోయి, భారతజాతి ఎలా నిర్వీర్యమైపోయిందో అలా నిర్వీర్యమైపోతాము.**

**వైరాగ్యం అంటే - భౌతిక జగత్తు నాకు వద్దు అని కాదు :**

టెక్నిక్ ఉపయోగిస్తున్నప్పుడు వైరాగ్యం అవసరం, బాహ్య జగత్తులో కాదు వైరాగ్యం. భగవంతుడు సృష్టించినటువంటి సృష్టి నాకు వద్దు అనుకోవడం కంటే పరమ మూర్ఖత్వం ఎక్కడా ఉండదు. *ఈ సృష్టిని నీవు సృష్టించావా? నీ కుటుంబ సభ్యులను నువ్వు ఎన్నుకున్నావా? నీ జన్మని, నీ మృత్యువుని నీవు ఎన్నుకోలేదు.* ఈ రెండు, *స్టార్టింగ్ అండ్ ఎండ్ పాయింట్స్.* జీవితములో, జన్మించుట, మృత్యువు నీ చేతిలో లేదు. కాని మధ్యలో ఉన్న విషయాలు నీ చేతిలో ఉన్నాయి అనుకోవడాన్నే - భ్రమ అంటున్నాము.





**బాధ్యతగా అసంగత్వంతో జీవించటమే వైరాగ్యం :**

రైలులో ప్రయాణం చేస్తున్నాము. కంపార్ట్‌మెంట్‌ను నీటుగా ఉంచం. ఎందుకు? నా ఇల్లు కాదుగా అనుకుంటాం. కాని నీటుగా ఎందుకు ఉంచాలి? ***రేపు రాబోయే వాళ్లు సుఖంగా ప్రయాణం చేయాలి*** కనుక. ***అది మన బాధ్యత*** కనుక. ప్రయాణం చేసిన తర్వాత ఎవరికి ఏ స్టేషన్ వస్తే ఆ స్టేషనులో దిగిపోతాం. ***అదీ వైరాగ్యం అంటే.*** కాని కలసివున్నపుడు ? నువ్వు నాతో మాట్లాడకు ఇంకో గంట తర్వాత దిగిపోతావు అని. తోటి ప్రయాణీకులతో అనటం లేదు కదా! అలాగే ఇక్కడ కూడ. ***అంతకంటే ఎక్కువ విలువ మీ కుటుంబ సభ్యులకు కాని, సమాజానికి కాని ఇచ్చారో భారతీయ ఆధ్యాత్మికత మీకు ఎప్పటికీ అర్ధం కాదు.*** ఆ టెక్నిక్ అంతా అందులో ఉంది. కాని టెక్నిక్‌ను ఉపయోగించుకునే మానసికస్థితిని నిత్యజీవితంలో ఉపయోగిస్తున్నారు మీరు. ***నిత్యజీవితంలో నార్మల్‌గానే ఉండాలి.***

**జగద్గురు పీఠంలో కూర్చోనవలసిన దేశము - జీవించటము మర్చి పోయింది :**

***నిత్య జీవితంలో మీరు ఏ పాత్రలు పోషించాలో, ఆ పాత్రలు పోషించాల్సిందే.*** సినిమాలో యాక్టర్ ఉంటాడు. వాడికొక పాత్ర ఇస్తాం. "అది నేను చేయను. నేను ఇంకోటి చేస్తాను. నేను ఈ విధంగా ఎలా చేస్తాను?" అంటే, ఆ రోల్ భ్రష్టుపడుతుంది. అన్ని పాత్రలూ భ్రష్టుపడితే, సినిమా పరమ భ్రష్టు అవుతుంది. **అదీ భారతదేశం చేసినటువంటి ఘనకార్యం.** అందుకనే ***ఏ భారతదేశం జగద్గురుపీఠంలో కూర్చొనవలసి ఉన్నదో, ఏ దేశమైతే జీవిత విధానము నేర్పించవలసి ఉన్నదో, ఆ దేశమే జీవించటము మర్చిపోయింది. నటనలో జీవించటం మర్చిపోయింది.*** నటన చేస్తే నటనలో నువ్వు ఇన్‌వాల్వ్ కాలేవు. ఈ వైరాగ్యాలు, ఈ వేదాంతాలు గుర్తొస్తాయి. పోనీ వేదాంతివలెనే జీవించగలవా? జీవించలేవు. ***ఉభయభ్రష్టుత్వం అయ్యింది.*** అది మీరు

పోగొట్టుకోవాలి. **అది ఒక మానసిక స్థితి.** దానికి మీ ఆచరణతో ఏరకమైన సంబంధమూ లేదు. ఆ మానసికస్థితిని పొందడానికి కావలసిన టెక్నిక్ ధ్యానము.

ధ్యానం చేస్తే ఏదో అయిపోతుంది అంటారు. నిజమే. ***ధ్యానం చేసేది కాదు; పొందేది. ధ్యాన స్థితి నీవు చేయలేవు. ధ్యాన స్థితిలోకి వెళతావు.*** నేను నిద్రపోతున్నాను అని నిద్రలో ఉన్నవారెవరైనా అంటారా? నిద్రలోకి వాడు ప్రవేశిస్తాడు. అలాగే ధ్యానస్థితిలోకి మీరు ప్రొద్దున, సాయంత్రం ప్రవేశించాలి. దాని మీద మీరు కమాండ్ తెచ్చు కోవాలి. ధ్యానస్థితిలోకి మీకు కావల్సి నపుడు వెళ్ళిపోగల్గాలి. అక్కర్లేనపుడు బైటకు వచ్చేయగల్గాలి. ***"యోగ స్థః కురు కర్మాణి" - ఆ యోగస్థితిలో ఉంటూ, ధ్యానస్థితిలో ఉంటూ పనులు చేయాలి,*** మరి ధ్యానస్థితిలో ఉంటూ చేయవలసిన పనులు ఏంటి? అది చెప్పడం చాలా కష్టం. ఒకటిమాత్రం చెప్పగలం. ***ధ్యానస్థితిలో ఉండి పనులు చేసేవాడు లేజీ బెగ్గర్ (సోమరిపోతు) మాత్రం కాడు. లేజీ బెగ్గర్ ఖచ్చితంగా భారతీయ యోగి మాత్రం కాడు.*** యోగస్థితి అంత ఈజీగా రాదు. కాని ఆ స్థితికి మీరు ప్రయత్నిస్తున్నారా లేదా? దగ్గు వస్తుంటే మంచినీళ్ళు తెస్తున్నారు. కాని మీరు ***యోగస్థితిలో ఉంటే ఆ పని చెప్పకుండానే, చెప్పించుకోకుండానే*** చేస్తారు. తడుతుందా క్షణంలో.

## యోగ విద్య అపహాస్యం కావటానికి కారణం :

*"యతీనాం బ్రహ్మ భవతి సారథి"*: బ్రహ్మ అంటే సర్వాంతర్యామి. ఎప్పుడు ఎవరికి ఏది అవసరమౌతుందో అప్పుడు ఇవ్వగల్గేటటువంటి శక్తి. విశ్వకర్మసూక్తంతో, యంత్రవిద్యతోపాటు ఆహారం తీసుకోవాలని ఒక సంవత్సరం క్రితం చెప్పినట్లు గుర్తు. కాని ఎంతమంది చేస్తున్నారు? అది మీరు చేసే తప్పు. అందువల్ల యోగవిద్య నవ్వులపాలు. అపహాస్యం పాలై





పోయింది. ఒక సంవత్సరంబట్టి అది మీరు చేస్తూ ఉంటే ఏమయ్యేదో? మిమ్మల్ని భయపెట్టడానికి చెప్పటం లేదు. ఎందుకు చేయలేక పోతున్నారో మిమ్మల్ని మీరు ప్రశ్నిచుకోండి. రెండే కారణాలు ఉండి ఉండాలి. మీకు ***ఆధ్యాత్మిక విద్య మీద ఇష్టం లేకపోవడం. ఇష్టం లేకపోతే సోమరితనం వస్తుంది. ఇష్టం ఉన్నచోట సోమరితనం ఉండదు. ఇష్టం లేకపోతే సాధన చేస్తున్నాము అనే పేరు పెట్టుకోవద్దు.*** దానివల్ల మనం నవ్వుల పాలౌతాము. సమాజం నవ్వుల పాలవుతుంది. హిందూత్వము నవ్వులపాలౌతుంది, మీరు ఆచరణ చేయకపోతే, ఏమి నమ్మినట్టు? మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి.

Master's Consciousness కావాలి అనుకున్న వ్యక్తులకి చెప్పబడు తున్న క్లాసులు ఇవి. ఈ క్లాస్ బైట - **నేను మళ్ళీ మామూలు గానే ఉంటాను. మీరు ఏమీ కంగారు పడక్కర్లేదు.** కాని క్లాసులో మాత్రం గురువుల యొక్క చరిత్రల యొక్క అవగాహన రాకపోతే మాస్టర్స్ డీగ్రీ ఎలా వస్తుంది మీకు? ఇచ్చేయమంటారా.? నేనివ్వను. ***మీరు మారాలి. మారటం అనేది కేవలం ఒక సెకండు నిర్ణయం మాత్రమే. రైలు ఎక్కేసాననుకోండి, ఇంక మీరు చేయవల్సింది ఏమీ ఉండదు. Next stop వచ్చేవరకు కూర్చుని తీరాల్సిందే. ఆ ధైర్యం మీరు తెచ్చుకోవాలి.*** ముందు ఎక్కేసాక, మీరు దిగాలన్నా దిగలేరు. ఇరుక్కుపోతారు. అందుకని తోస్తున్నాను నేను. Dec 99, 31st లోపల ఎక్కని వాళ్ళకు-తర్వాత ఇంకో రైలు వస్తుంది. అందుచేత మీరందరూ ఖంగారు పడిపోకండి.

## ప్రకృతిని గమనించే మానసిక స్థితిని తెచ్చు కోండి :

III B.Sc., పరీక్షలు ప్రతీ సంవత్సరమూ జరుగుతూ ఉంటాయి. అలాగే ఈ M.S.C.పరీక్షలు ప్రతీ సంవత్సరము జరుగుతూనే ఉంటాయి. ఒక వేళ ఇక్కడ జరగకపోతే ఇంకోచోట జరుగుతాయి. దానిని మనం

గమనిస్తున్నాం. అంతే! ఆ *గమనించేటటువంటి మానసిక స్థితి తెచ్చుకోండి.* ఏంటి ఆమానసిక స్థితి? ఈ క్లాసు, ధ్యానం అయిపోయిన తర్వాత కూడ మీరు **ఆ 'పరమేవ్యోమన్' లో ఉండి పోగల్గాలి.** కాని ఆ పరమేవ్యోమన్‌లో ఉండి పోవాలి అనగానే కళ్ళు మూసుకుంటున్నాం, మాట్లాడటం మానేస్తున్నాం. బిగుసుకు పోతున్నాం. మరి బిగుసుకుపోతే ఎలా? *ఆ స్థితిలో ఉంటూ,* **ఆమానసికస్థితిని నిలబెట్టుకుంటూ,** *మీరు పనులుచేయాలి.* ఎలా చేయగల్గుతాం?

## పరమేవ్యోమన్ స్థితిలో ఉండి-పనులు చేస్తున్నాం అని గుర్తించండి :

*మీరు చాలా పనులు అదే స్థితిలో ఉండి చేయగల్గుతున్నారు. కాని ఆ పనులు అదేస్థితిలోఉండి చేస్తున్నాం అనేది మీకు అర్థం కావటంలేదు.* మీరు తిన్న ఆహారం అరుగుతోంది. నీవు అరగతీసుకుంటున్నావా? ఎలా అరుగుతోందది? ఎరుపురంగు, నీలం రంగు రకరకాల రంగులను మీరు గుర్తించగల్గుతున్నారు. ఎలా గుర్తిస్తున్నారు? చిన్న పిల్లవానికి ఇది పసుపు, ఇది ఎరుపు ఇది నీలి రంగు అని చెప్తున్నాం కదా! మీరు చెప్పకపోయినా వాడికి ఆ రంగు కనిపిస్తుంది. మీరేం చెప్తున్నారు? దానికి ఇది పేరు అని చెప్తున్నారు *"తస్య వాచకః ప్రణవః "* - ఇది ఎరుపురంగు అని ఎలా చెప్తున్నామో, *ఆ స్థితిని 'ఓంకారం' అని చెప్తున్నాం.*

రెండూ ఒకటే. మనం దానిని గందర గోళం చేసుకుంటే గురువులు ఏం చేస్తారు? వాళ్ళెవరైనా కష్టపడ్డట్టు కనిపించిందా ఎక్కడైనా? *ఆశ్రమము. శ్రమ లేనటువంటి స్థలము. శ్రమ ఉండదు అక్కడ.* మళ్ళీ ఆ ఉదాహరణను అర్థం చేసుకోండి. ఇది పసుపు, ఇది ఎరుపు. ఇది నీలం అని పిల్లలకి చెప్తున్నాం.ఆ రంగు పేరు చెప్పకపోతే ఎరుపు నీలంగా కన్పిస్తుందా వాడికి? ఏంటి మీ ఉద్దేశ్యం? ఎరుపురంగు ఎలా కనిపిస్తుంది వాడికి? ఎర్రగానే





కనిపిస్తుంది. మీరు చేసింది ఏంటి అంటే ఎరుపు రంగుకి పసుపు రంగుకి పేర్లుపెట్టారు. *" తస్యవాచకః ప్రణవః" ఆ స్థితికి కూడ వాళ్ళు* పేరు పెట్టారు *"ఓం" అంతే.*

## అద్వైత స్థితి 'ఓం' :

కాని *ఆ స్థితి ఎక్కడ ఉంది?! ప్రకృతిలో.* ప్రపంచంలో ఆస్థితి ఉంటేనే కదా దానికి ఆ పేరు పెడతాం! **ఆనందమయమైన స్థితి, దుఃఖమయమైన స్థితి, రాగమయ మైన స్థితి, విషాదమయమైన స్థితి** - ఇలా రకరకాల స్థితుల పేర్లు మనం చెప్తున్నాం. పేర్లు ఎందుకు వచ్చాయని? ముందు ఆ స్థితి ఉంటేనే ఆ పేరు వస్తుంది. రాకపోతే పేరు రాదు. అందుకే *'అనామిక' అని సూర్యుడికి పేరు ఉంది.* అంటే పేరు లేని వాడని. ఎందుచేత పేరులేని వాడు? ఇంకొడెవడైనా ఉంటే పేరు కావాలి. పేరు ఎప్పుడు పెట్టాల్సి వస్తుందో మీరు చాల జాగ్రత్తగా అర్థం చేసుకోండి - ఇంకొకడు ఉంటే. *ఇంకొకడు లేని స్థితియే అద్వైత స్థితి. ఆ స్థితిని 'ఓం'* అన్నాడు. నువ్వు తప్ప ఇంకోడు **లేనటువంటి స్థితి.** నీకు ఖచ్చితంగా అనుభవ మున్నదే అది. అది *'ఇదే'* అని నీకు తెలియటం లేదు. ఏంటా స్థితి? నిద్రాస్థితి. కారణ జగత్ అనిపేరు దానికి. **కారణ జగత్తు అంటే అర్థం ఏంటి? ఈ సంపూర్ణ స్థితికి కారణమది.** దానినే మనం 'ఓం' అని పిలుస్తున్నాం. కాని ఈ ఓం కారంలో ఎవరున్నారు? ఇంకోడెవడూ లేడు. అది అద్వైత స్థితి. అందుచేత *నిద్రలో ఇంకోడెవడూ* ***లేనటువంటి స్థితి ఉంది.*** కాని ఆ అనుభూతి జాగ్రదావస్థలో *లేదు. కనుక అది గ్యాప్ లా కనిపిస్తుంది* మనకి. *ఆ గ్యాప్ (gap) కి* ఋషులిచ్చిన టువంటి పేరు *"పరమేవ్యోమన్ "*

*ఋచో అక్షరే పరమేవ్యోమన్*
*యస్మిన్ దేవా అధి విశ్వే నిషేదుః*

దేవతలందరూ కూడ ఆ నిద్రాస్థితిలో ఉన్నారు. 'సావిత్రి'ని శ్రీఅరవిందో దేనితో స్టార్ట్ చేసాడు? It was the hour before the Gods awake. ***ఆ గాఢ నిద్రలో, 'పరమేవ్యోమన్'లో దేవతలందరూ ఉన్నారు. కాని ఆ దేవతలందరితో మీరు సంబంధ బాంధవ్యాలు పెట్టుకోలేక పోతున్నారు.*** పూర్వ కాలంలో పెట్టుకోగల్గేవారు.

## గురువుల వారసత్వాన్ని పొందండి :

***దశరథుడు, రఘువంశపు రాజులందరూ కూడ దేవతలతో కలిసి యుద్ధం చేయ గల్గేవారు. మనం దేవతలను అడుక్కుంటున్నాం.*** అడుక్కునే మిమ్మల్ని వాళ్ళిళ్ళలోకి ఎవరు రానిస్తారు? **దేవతలను అడుక్కుంటే ఇచ్చి తంగా మీరు ఆలోకానికి వెళ్ళలేరు.** మనది అడుక్కునే సమాజంగా మారిపోయింది. ఎంత పరమ అడుక్కునే స్థానాలున్నాయో! ***ప్రతీ యాత్రా స్థలము అడుక్కునే స్థానమే.*** యాత్రలకు వెళ్ళేవారు బిచ్చగాళ్ళుకారా? మీరు ఘరానా బిచ్చగాళ్ళు. వాళ్ళు చిన్న సైజు బిచ్చగాళ్ళు. మీరు కోటు,ప్యాంటు వేసుకుని దేవుణ్ణి అడుక్కుంటారు. వాళ్ళు పాపం నిజంగానే అడుక్కుంటారు. He is more honest probably.ఆ **అడుక్కునే మనస్తత్వం వదులుకోండి.** ***ఏమీ అడక్కండి అసలు. అడగాల్సిన పని లేదు మీకు. వారసుడి హక్కు అది, అడుక్కోవడంకాదు. గురువుల దగ్గర మీరు అడుక్కోనక్కర్లేదు. అది వారసత్వం.***

## నీవారసత్వపు హక్కు గూర్చి తెల్పిన ఒకే గురువు 'శ్రీరామ శర్మ ఆచార్య' :

అందుకే అంత ధైర్యంగా, అది నీ జన్మ హక్కురా, అని తన ఆత్మ కథని చెప్పగల్గేటటువంటి ఒకే ఒక గురువుని చూసాను నేను - శ్రీరామ శర్మ ఆచార్య. ఆయన ఆత్మకథ పేరు ''***నీవారసత్వము- వీలునామా***''; నీ





***వారసత్వం కనుక అది నువ్వు పొందగలవు. ఏమి పొందగలవు?*** **"హేయం దుఃఖం అనాగతం" - ఇది నీకు తెలిస్తే ఇంక దుఃఖాలు రావు మీకు, అసంభవం.** "మరి దుఃఖాలొస్తున్నాయి మాష్టారూ" అంటే చేయలేదన్నమాట. మరి ఏం చేయాలి?

## గురువులు ఏది చెప్పినా సత్యమే :

అగ్ని పురాణంలో అగ్ని లేదంటున్నారు మనుష్యులు. వ్యాసుడు, దానికి '**అగ్ని**' పురాణము అనే పేరు ఎందుకు పెట్టాడో పాపం! అంటే అర్థం ఏంటి? ప్రతీసారి గుర్తుంచుకోండి. **ఋషులు తప్పు చేయరు. వాళ్ళు ఏది చెప్పినా సత్యమే. 'సత్యం, సత్యం, సత్యమేవ సత్యం.' అది తప్పు ఇంకోటిరాదు** ***వాళ్ళ నోట్లోంచి. అసత్యం అయినా, అది వాళ్ళ నోట్లోంచివస్తే సత్యం అయిపోతుంది. అలాంటి వ్యక్తుల యొక్క మానసికస్థితి ఆ యోగ విద్య.*** ఈ యోగ విద్యలో నువ్వు ఏమనుకుంటే అది అవుతుంది. అందుకే దానికి కల్పతరువు అని, కామధేనువు, అని పేరుపెట్టాం. అది జరిగేది ఆ మానసిక స్థితిలో ఉన్నవాడికే కాదు, **ఆ మానసిక స్థితిలో ఉన్నవాడి దగ్గర ఉన్న మీకు కూడా జరుగుతాయి.** 500రూ॥లు పెట్టి కొనుక్కొచ్చి అగరుబత్తి వెల్గించు కున్నాడు. వెల్గించాక ప్రక్కవాళ్ళకి ఆ వాసన వెళ్ళకూడ దనుకున్నా డనుకోండి is it possible ? నేను 500రూ॥లు పెట్టి కొన్నాను, నువ్వు వాసన చూడొద్దు అని ప్రక్కనున్న వాళ్ళను ఆపగలవా?

## సంపూర్ణ విశ్వాన్ని శాసించ గల్గేటటువంటి విద్య - యోగ విద్య :

అలాగే ఆ మానసిక స్థితిలో ఉన్నపుడు మూడు ఉంటాయి. ***పరసువేది, కామధేనువు, కల్పవృక్షం.*** మరి ఈ మూడు వేరు వేరుగా ఎందుకు చెప్పారన్న ప్రశ్న కూడ రాదు మనకి. కామధేనువు అంటే చాలు కదా! మళ్ళీ

పరసువేది ఎందుకు? చెప్పాను కదా! ఋషులు అసలు పేరెందుకు పెట్టారో అని ఆలోచించం. కాని ఈ సంపూర్ణం జ్ఞానం మీకు కావాలి అంటే *సూర్యోదయ, సుర్యాస్తమయ సమయాలలో ఆ 'పరమేవ్యోమన్' స్థితికి మీరు వెళ్ళడానికి ప్రయత్నం చేస్తూ ఉంటే - ఇవి అన్నీ జరిగి పోతాయి.* మరి ఇది చేసి, బాహ్య జగత్తులో ఇదివరకటికంటె inactive (క్రియారహితము) గా ఉంటే ఎందుకు పనికివస్తారు? ఎందుకూ పనికిరారు వారు. ఉద్యోగానికి పనికి రారు, వ్యాపారానికి పనికి రారు, దేనికీ పనికి రారు వాళ్ళు. ఇదా యోగ విద్య? యోగ విద్య అది కాదు. *సంపూర్ణ విశ్వాన్ని శాసించగల్గేటటువంటి విద్య అది.* And it is so simple **చాల సులభంగా అక్కడకి వెళ్ళిపో గలరు** మీరు.

## 'నేను' చేస్తున్నాను-అనే భ్రమను పోగొట్టుకోండి :

ఎవ్వడు వెళ్ళిపోగలరు? *బాహ్యాజగత్‌లో ఉన్నటువంటి క్రియాకలాపాలన్నీ 'నేను చేస్తున్నాను' అనే భ్రమను పోగొట్టుకోగల్గితే వెళ్ళగలరు.* అన్నం నువ్వు హరాయించుకోవటం లేదు. శ్వాస నీవు పీల్చుకోవటం లేదు. గుండె నీవు కొట్టించుకోవటం లేదు. కదా! నీ శరీరంలో ఏది నువ్వు చేస్తున్నావు కనుక? ఒక్కటి చెప్పండి, ఏది మీరు చేస్తున్నారో. Hair cutting saloon కి వెళ్ళి cut చేయించుకొన్తున్నాను సార్ అంటావు కాని, ఆ జుట్టు పెరిగేటట్లు చేసేది ఎవడు? జుట్టు ఉంటే కదా cut చేసు కోవడం. కాని ఇది చెప్పగానే మీజీవితాలు ఎలా మారుతున్నాయి? **"చవటాయిని నేనే, నీ కంటే** పెద్దచవటాయిని నేనే" లాగ, ఏదీ సరిగ్గా చేయరు. **మామూలు** *జీవితం జీవించే వాళ్ళు అతి సులభంగా చేసే* పన్లు- **ఆధ్యాత్మిక** జీవితం గడిపే వాడు **పరమకష్టంతో చేస్తున్నాడు.**





## యోగమనగా-పనులు చాల నిపుణతతో చేయగల్గటం :

ఋషులు ఏం చెప్తున్నారు? ***"యోగః కర్మ సుకౌశలం"*** **Expertise in action is yoga.** 'యోగ' అంటే పనులు చాలా నిపుణతతో చేయగల్గడం. ఉన్న నిపుణత్వం పోతుంది, ఏదైనా మాట్లాడితే "నేను ధ్యానంలో ఉన్నాను సార్!" తప్పు. అవగాహన చేసుకోండి. ఎక్కడ తప్పుతోంది నీ ధ్యానం? కాని దీనిని కరెక్టుగా చేస్తే, ***ప్రొద్దున్న లేసినది సాయంత్రంవరకు పనిచేయాలి, సాయంత్రం లేసినది మళ్ళా మరునాటి ప్రొద్దున్నవరకూ పనిచేయాలి.***

ఋషులు ఏమి చెప్తున్నారు? ప్రొద్దున, సాయంత్రం నీవు కనుక ధ్యానం చేస్తే యోగివే నీవు!! **"తస్మాత్ యోగీ భవార్జున", *నువ్వు తపస్విని అవ్వక్కర్లేదు, జ్ఞానివవ్వక్కర్లేదు, వేదాలు చదవక్కర్లేదు, యజ్ఞాలను చేయక్కర్లేదు*-నీవు ధ్యానం చేస్తే చాలు.** ఎందుకంటే ధ్యానం చేస్తే ఇవి అన్నీ వాటంతటవే జరుగుతాయి. మా సంస్థలో యజ్ఞాలు అవీ అక్కర్లేదు సార్ అని చెప్పేవారు చాలమంది నాకు కనిపిస్తూ ఉంటారు. శ్రీకృష్ణుడు వాళ్ళు పరమ మూర్ఖులు పాపం! ఎందుకు? *"సహయజ్ఞా ప్రజా సృష్ట్వా పురోవాచః ప్రజాపతిః"* అని చెప్పినందుకు.

## యోగ స్థితిలో అన్నీ సహజంగానే జరిగిపోతాయి :

నీ కోరికలు తీరాలంటే నీవు యజ్ఞం చేయవలసిందే!" నేను యజ్ఞం చేయను సార్, మా సంస్థలో యజ్ఞం లేదు" అంటే గంగలో దిగుతారు అందరూ కలసి. ప్రకృతిలో ఉన్నది వదిలేనుకుని మీ నంస్థలో లేదంటావేమిటి? **నువ్వు పుడుతూనే *యజ్ఞంతోపాటు* పుట్టావు** "సహయజ్ఞా ప్రజా సృష్ట్వా". అందుచేత ఋషుల యొక్క అవగాహన ఏంటి అంటే-ఆ స్థితికి వెళితే (పాపం వాళ్ళకి మనలాటి అద్భుతమైన వ్యక్తులు ఉత్పన్నం అవుతారని తెలియదు) ఇవి అన్నీ సహజంగానే జరిగి పోతాయి. *"సహజం కర్మ*

కౌంతేయ' ఈ పవిత్రమైన కర్మలు - యజ్ఞము, యోగ మయ జీవిత వ్యవస్థ, వర్ణాశ్రమ జీవిత వ్యవస్థ - ఇవి అన్నీ కూడ సహజంగానే జరిగిపోతాయి. అందుచేత చెప్పడం ఎందుకు-అన్నారు వాళ్ళు. అందుకు వద్దు అన్నారు అది. అందుచేత *ఈ స్థితిలోకి వస్తే నువ్వు చేయకుండా ఉండలేవు.* అందుచేత నువ్వు పనిదొంగగా, బాధ్యతారాహిత్యంగా జీవించగల్గుతున్నావు అంటే నువ్వు ఖచ్చితంగా మోసగాడివే. నిన్ను నువ్వు మోసం చేసుకుంటున్నావు, కుటుంబ సభ్యులను మోసం చేస్తున్నావు, ప్రపంచాన్ని మోసం చేస్తున్నావు. **కాని మోసపోరు వాళ్ళు.** ఎందుచేత అంటే-నీ కేమీ చేతకాదు అని నీ జీవితం అర్థం పడుతుంది. జగద్గురు పీఠం అధిరోహించవల్సిన ఈ దేశానికి ఎందుకు ఈ గతి పట్టిందంటే-ఈ 'భ్రాంతిదర్శనం' వల్ల. *"వ్యాధి స్త్యాన సంశయ ప్రమాదాల స్యా విరతి భ్రాన్తి దర్శనా లబ్ధ-భూమి కత్వా నవస్థితత్వాని చిత్త విక్షేపాస్తే అన్తరాయాః॥*

### కాంటాక్ట్ వచ్చాక మీ జీవిత విధానాలు మారిపోతాయి- సాధన తీవ్రతని తెచ్చుకోండి :

"స్వల్ప మభ్యస్యధర్మస్య" : ఒక్కసారి ఆ లింక్ వస్తే దానిని మరచి పోలేరు. ఎన్ని సార్లు మీరు ధ్యానం చేయాలి? **కాంటాక్ట్ (స్పర్శ)** వచ్చేంతవరకు. *కాంటాక్ట్ వచ్చాక మీరు ధ్యానం చెయ్యాలా?!* ఆ ప్రశ్నే రాదు. మరి నాకు కాంటాక్ట్ వచ్చిందా? లేదా? ఎలా తెలుస్తుంది? **కాంటాక్ట్ వచ్చాక మీ జీవిత విధానాలు మారిపోతాయి.** గురువుల యొక్క చరిత్రలో అది గమనించండి.

అందుకే 16 ఏళ్ళ వరకు ఆడుతూ పాడుతూ అందరివలె గడిపాను అని స్పష్టంగా వ్రాసుకున్నాడు ఒక మహావ్యక్తి-శ్రీరామశర్మ ఆచార్య. అందరిలాగే జీవించాను అన్నాడు. కాని ఆయన 16వ ఏట ఒక మాజిక్ జరిగింది. అది మీ జీవితాల్లో ఇప్పుడు జరగచ్చు, దానికే ముంది? ఎప్పుడైనా జరగచ్చు. కరక్టుగా 16 ఏళ్ళ వయస్సే ఉండాలని ఏమీ లేదు. కాని ఆయన





*ఆ 16 ఏళ్ళ* వయస్సు వచ్చేంతవరకూ, తన ఐదవఏట నుంచి క్రమబద్ధంగా **గురువు చెప్పిన సాధనను చేసుకుంటూవచ్చాడు. ఒక్క రోజు కూడ మానలేదు.** ఆయన గురువు ఆయన కొక నియమం చెప్పాడుట - *సాధనని మానిన రోజు నువ్వు ఆహారం మానేయి* అని. నా జీవితంలో నేను ఏ రోజూ **ఆహారం** మానలేదు అని చాల గొప్పగా చెప్పుకున్నాడు ఆయన. అంటే అర్థం - సాధన ఏ రోజూ కూడ ఆయన మానలేదు. అలా మీరు ఇక్కడ నేను చెప్పిన సాధనలు చేసుకుంటూ వెళ్తూ ఉంటే-క్రమక్రమంగా, (సాధనలోని తీవ్రతని మీరు గమనిస్తున్నారు కదా!) మీరు దానిని అదే తీవ్రతతో చేయగల్గాలి.

### M.S.C. డిగ్రీ మీకు గురువులను అర్థం చేసుకోగల్గే జ్ఞానం ఇస్తుంది :

M.A.English కాని M.SC కాని చదివితే వాడు ప్రతీ పుస్తకం చదువుతాడా? చదవడు. సిలబస్ ఉంటుంది. కాని ఆ సిలబస్ ఎలా ఫ్రేమ్ చేయబడుతుంది? రేపు వాడు M.A డిగ్రీ తీసుకున్నాక బైటకి వస్తే ఇంగ్లీషు భాషలో ఏ పుస్తకమైనా చదవగల్గుతాడు. అర్థంచేసుకో గల్గుతాడు. అలాగే *ఈ Master degree in solar consciousness వలన, అందరి గురువుల చరిత్రలు అర్థం అవుతాయి. అది నేను ఇచ్చే గ్యారంటీ.* మీరు గురువులుఅవుతారా? అవరా? M.A చదివిన వాళ్ళందరూ షేక్స్పియర్స్ అవుతున్నారా? అది మీ యొక్క సాధన పై ఉంటుంది. మిల్టన్‌ని కాని కీట్స్‌ని కాని అర్థం చేసుకోగల్గే జ్ఞానం వస్తుంది మీకు.

### ఈ డిగ్రీ మీ జీవితాలకి సూర్యోదయం :

గురువులను అవగాహన చేసుకోగల్గే జ్ఞానం ఖచ్చితంగా వస్తుంది. కాని మిగతా డిగ్రీలకి, ఈ డిగ్రీకి తేడా ఉంది. *ఈ డిగ్రీవల్ల మీ జీవితాలలో* **మీకు తెలియకుండా** *సూర్యోదయం జరుగుతుంది.* ఎందుచేత అంటే, ఆ విద్య సూర్యుడికి సంబంధించిన జ్ఞానం కనుక.

*"ఇమం వివస్వతే యోగం ప్రోక్తవా నహ మవ్యయమ్।*
*వివస్వాన్ మనవే ప్రాహ మను రిక్ష్వాకవే 2 బ్రవీత్॥* (గీత 4అ-1శ్లో)

*భావము : నేను, అవ్యయమగు ఈ యోగమును సూర్యునకు చెప్పియుంటిని; సూర్యుడు తన పుత్రుడగు మనువునకును, మనువు స్వపుత్రుడగు ఇక్ష్వాకునకును ఇద్దానిని ఉపదేశించియుండిరి.*

ఈ విద్యను మొట్ట మొదటగా నేను సూర్యునికి చెప్పాను. అది ఆయన మరచిపోలేదు. **ఎంతో రంచనుగా ఉదయిస్తాడు. నియమ బద్ధంగా ఐదురోజులు గడపలేక పోతున్నాం.** ఇక్కడ నేర్చుకున్న దాని వల్ల **మీ ఇళ్ళల్లో క్రమబద్ధత రావాలి.** మిగతా వాళ్ళేమనుకుంటారు, నేను ఇన్నాళ్ళూ అలాగ ఉన్నానే అనుకోకండి. ***మంచిపని చేసేటపుడు ప్రక్క వాళ్ళు ఏమనుకుంటారో*** అని భయం మీకు. వాళ్ళేమనుకుంటారో ***అనే భయం వద్దు.*** అందుకనే మీకు ముందే చెప్పాను, ఇంట్రెస్ట్ లేకపోతే మాత్రం నేనేమీ చేయలేను. ఇంట్రెస్టు ఉంటే అవస్థ పడండి. ఖచ్చితంగా ఈ 47 రోజులలో మీకు గురుతత్త్వం పరిపూర్ణంగా అవగాహన అవుతుంది.

## మీరు కొన్ని లక్షలు ఖర్చుపెట్టకుండా ఉండాలంటే :

యోగవిద్య అనంతమైనది, అద్భుతమైన విద్య. దారిలో పోతూ నావల్స్ చదువుకుంటారు; నాతో ఒకాయన చెప్పాడు. "పుస్తకాల షాప్‌లో మీ పుస్తకం ఒకటుంది. మీ పుస్తకం రు. 30 లు., నవల రు. 80 లు. నేను నవల కొనుక్కున్నాను" అని చెప్పాడు. కాని ఆ నవల దేనికీ ఉపయోగపడదు కదా! ***ఆ ఒక్క బుక్ (మాస్టారి బుక్) మీ జీవితాన్ని మార్చేయగలదు.*** కాని దేనికి ఖర్చు పెడుతున్నాం? బేరీజు వేసుకుంటాం ఏంటో? ప్రాణం మీదకు వచ్చినపుడు ఎన్ని లక్షలు ఖర్చుపెడుతున్నాం? ప్రాణం మీదకు రాకుండా మీరు కొన్ని వందలు ఖర్చుపెట్టుకుంటే అసలు మీరా లక్షలు ఖర్చు





పెట్టక్కర్లేదు. ఆ యోగవిద్యకి కావల్సిన పనిముట్లు - పుస్తకాలు, క్యాసెట్లు, రికార్డ్స్ ఉండాల్సిందే.

## డైరీ వ్రాయటం వల్ల మీరు అమరులైపోతారు :

ఈ డైరీ వ్రాయటంవల్ల మీరు అమరులైపోతారు. దేవతలని అధిగమిస్తారు. దేవతాశక్తులని కంట్రోల్ చేయగల్గుతారు. అదేగా గురువులందరూ చేసి చూపించింది. ***అంటే మీకు ఈ విద్య రాదు*** . కారణజన్ములై ఉంటే మీరు రాయక్కర్లేదు. రమణమహర్షి వ్రాసాడు. గురుదేవులు వ్రాసారు. అరవిందో వ్రాసాడు. కాని అవధూతలు శిర్డీ సాయి వాళ్ళు వ్రాయలేదు. కాని వాళ్ళ డైరీలు ఇంకోళ్ళు మెయింటైన్ చేసారు.

మీరు ఆధ్యాత్మికత అంటే చాల ఇష్టం అని ఉత్తినే మీరు ఒక భ్రమలో జీవిస్తున్నారు. అంతే! ముందు ఆ భ్రమని వదిలిపెట్టండి. మీకు నిజంగా ఇష్టమే! లేకపోతే రోజూ ఎందుకు వస్తారు? కాని ఆ ఇష్టం మీ మాటలలో కనిపించటం లేదు. ***మీ జీవితవిధానంలో, మీ మాటలలో కనిపించటం లేదు,*** మరి కనిపించకపోతే ఎట్లా? ఎంచేత? ***ఇది కేవలము జ్ఞాపకం ఉంచుకుని- నోట్లోంచి చెప్పేవిద్య కాదు.ఇది జీవించేటటువంటి విద్య. దేవతల వలె జీవించాలి మీరు.*** దేవతల కంటె అధికంగా జీవించాలి. దేవతలందరూ నియమబద్ధులే. వాయుదేవుడు, అగ్నిదేవుడు మొదలైనవాళ్ళు, వాళ్ళపని వాళ్ళు నిరంతరం చేసుకుంటూ ఉంటారు అని ఉపనిషత్‌లు చెప్తూ ఉంటాయి- ***ఎవడి భయముతో యముడు కూడ తన నియమాలను ఖచ్చితంగా పాటిస్తున్నాడో వాడు "పరమే వ్యోమన్"*** అని.

ఆ అద్భుతమైనటువంటి యోగస్థితికి ఇక్కడ మీరు ప్రతీ రోజు వెళ్ళడానికి ప్రయత్నం చేయాలి. అది అవగాహన చేసుకోండి. ధ్యానం చేసే ముందు అరగంట టేపు వినండి, ఆ మూడ్‌లోకి వస్తారు మీరు. నువ్వు

చేస్తున్న ప్రక్రియ ఎంత అద్భుతమైనదో నీకు అవగాహన ఉంటే, ఉత్తినే కళ్ళు మూసుకుని కూర్చోవు. కళ్ళు మూసుకుని కూర్చోమనా నేను చెప్పేది? ***ఆ పరమే వ్యోమన్ స్థితిలోకి వెళ్ళమని; ఆ భావన తెచ్చుకోండి. ఆర్తి తెచ్చుకోండి.*** **'ఆర్తో జిజ్ఞాసు అర్థార్తి"** ఒక రోజు గడిచిపోయిందే! అమ్మ నాకు ప్రత్యక్షం అవలేదు అని ఏడిచాడు రామకృష్ణ పరమహంస. మరి మనకి అసలు ఆ ఏడుపు ఉందా? కోరికలమీద ఏడుపే తప్ప. ***అమ్మా నువ్వే కావాలి, నీవు తప్ప ఏమీ వద్దు అని. కాని ఆ ఏడుపు ఎప్పుడు ఏడవమంటున్నాను? ధ్యానం లోనే.*** బైటకి వచ్చాక దానిని మర్చిపోండి.

### యోగ స్థితిని పొందుట అసిధారావ్రతం :

క్లాసురూమ్‌లో సీరియస్‌గా ఉండాలి తప్ప క్లాసుబైట సీరియస్‌గా ఉంటే ఎట్టా? ఆ సీరియస్‌నెస్ మీకు వస్తే తప్ప ధ్యాన స్థితి యొక్క లాభాలు మీరు పొందలేరు. It is a very serious affair ***అసిధారావ్రతం. కత్తి మీద సాము లాంటిది*** అని చెప్పారు. అంటే డేంజరు గురించి చెప్పలేదు వాళ్ళు. ***ఆ స్థితి పొందటం అంత సన్నని దారి అని. Touch అవుతూ వుంటుంది. అంటుకుంటుంది, పోతుంది; ప్రతీ రోజూ ప్రయత్నించండి. ధ్యానం మొదలయ్యే ముందు ఆ మానసిక స్థితిలోకి రావాలి మీరు.*** ఆ మానసిక స్థితిలోకి వచ్చి మౌనం అయిపోవాలి. *"శివం శాంతం అద్వైతం చతుర్థం మన్యంతే స ఆత్మ'* ' ఆ అద్వైత స్థితిలోకి వెళితే -అసలు నీ అంత అద్భుతమైన వ్యక్తి భూమి మీద ఉండడు. అది చేసుకుంటూ. నీవు మాములు మనుష్యులకంటే చేతకానివాడిలా ఉన్నావనుకో. అర్థం ఏమిటి? గురువులు చెప్పిందైనా తప్పు అయి ఉండాలి. లేదా నీకు చేయటం చేత కావటం లేదు. ఎందుకు చేత కావటం లేదు? ఒక్కసారి మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి. డైరీ వ్రాయరు, activity లేదు.





### ఖాళీ టైము ఉండకూడదు :

మన నిత్యజీవితంలో ఏమి యాక్టివిటీస్ ఉన్నాయి. ఏ విద్య నేర్చు కుంటున్నాం మనం? ఉన్న విద్య పోతోంది. అందుకని హోమియో, వాస్తు, ఆయుర్వేదం, జ్యోతిష్యం నేర్చుకోండి మీరు అని 20 ఏళ్ళ నుంచి మొత్తు కుంటున్నాను. మీరు ఎదగాలి, ఎదగటానికి ఇవి మార్గాలు. ***ఖాళీ టైము ఉండకూడదు.*** ఇప్పటికే మేము చాల బిజీ అయిపోయాం మాస్టారు అంటారు. ఏమీ బిజీ కాలేదు, 4 గం॥లు నిద్దరపోతున్నా నేను, చాలా పుస్తకాలు చదవగల్గుతున్నా, మీరేం చేస్తున్నారని? ఇంట్రస్ట్ క్రియేట్ చేసుకోండి. **ఇది అద్భుతమైన విద్య. మృత్యువుని దాటగల్గేటటువంటి విద్య. భూమిని స్వర్గంగా మార్చగల్గే విద్య.** నేర్చుకో అంటే, మాకు బాధలున్నాయి అంటారు. అందరికీ ఉంటాయి బాధలు. గురువుల చరిత్రలు చూడండి, ఏ గురువుకి బాధలేదు? ***బాధ ఉండడం ముఖ్యం కాదు. బాధని పక్కన పెట్టి విద్యని మీరు ఎంత నేర్చుకోగల్గారు? అదీ ముఖ్యం.***

### ఆధ్యాత్మిక విద్య గురించి అందరికీ చెప్పండి :

నియమావళి ప్రకారం ప్రతీదీ చేసుకోవాలి. ఇంట్రస్ట్ ఉండి మీరు చేయలేకపోతే ఆ దార్లో ఉండేవారికి దీని గురించి చెప్పండి. ఇటువంటి ఆధ్యాత్మికవిద్య నేర్పబడేటటువంటి విధానము ఉన్నది; సీరియస్‌గా ఆధ్యా త్మిక విద్యను అర్థం చేసుకోండి అనైనా చెప్పండి. కనీసం వాళ్ళైనా బాగు పడతారు. మీరు చేయరు. ఇంకొకరికి చెప్పరు. **ఆధ్యాతిక విద్య గురించి మాట్లాడుకోవడం మీ భవిష్యత్‌కి, మీ సామాజిక సంబంధ బాంధవ్యాలకి చిన్న చూపు అనే స్థితిలో** మనం ఉన్నాము. అంటే ఇంతకంటే పరమ దరిద్రము భారతజాతికి ఉండదు. ***యోగవిద్య గురించి ప్రక్క వాళ్ళకి చెప్తే వాళ్ళేమను కుంటారో - అనే రోజులలో జీవిస్తున్నాము. ఇంతకంటే క్రిందకు దిగజారలేము మనము. దిగజారిపోయాము.*** ఇంక పై కెక్కండి.

మీకు యోగవిద్య గురించి అవగాహన ఉంటే వస్తుంది. అవగాహన చాలు. ఆ అవగాహన ఉన్నపుడు ఏమీ జరగదు. ఎదుటి వాడు ఏమను కుంటాడో అని అనుకోము. మీకు నిజంగా ఇంట్రెస్ట్ ఉంటే - దానిని గురించి పదిమందికి చెప్పండి. మీరు చెప్పడానికి సంకోచించారు అంటే మీకు ఇంట్రెస్ట్ లేదు. మీరు చేయరు, ఇంకొకరిని చేయనీయరు. అలాంటి పరిస్థితి కల్పించుకున్నాము. కాబట్టి ఈ భారతదేశంలో, తిరిగి ఆధ్యాత్మిక జ్యోతి వెలించుకునేటువంటి సమయము ఆసన్నమైనది. ***ఆ సమయాన్ని మొట్ట మొదట ఎవరు ఉపయోగించుకుంటారు అన్నదే ప్రశ్న తప్ప - దానిని ఎవరూ ఆపలేరు.***

అద్భుతమైన రోజులు మళ్ళీ వస్తున్నాయి. కాలము యొక్క పరి ణామక్రమంలో మళ్ళీ. మళ్ళీ భారతదేశానికి అద్భుతమైన రోజులు రాబో తున్నాయి. కనుక ఈ *'ఓం'*కార సాధనని. *పరమేవ్యోమన్* ని అర్థం చేసుకోండి. ***ఆ పరమే వ్యోమన్ని*** అర్థం చేసుకోండి. ఆ *పరమే వ్యోమన్‌లో* ఉన్నటువంటి దేవతా శక్తులని అర్థం చేసుకోండి. ఆ దేవతా శక్తులను అర్థం చేసుకుని. ఆ స్థితిలోనే ఉండటం తెల్సుకోండి. ఆ ***యోగస్థితిలో ఉండి పనులు చేయడం నేర్చుకోండి. చివరికి ఎక్కడికి వెళ్ళాలి? "యతీనాం బ్రహ్మ భవతి సారథి"*** అనే ***స్థితికి వెళ్ళిపోవాలి? నువ్వు ఉండవు అక్కడ. ఎవరుంటారు? 'వాడు' ఉంటాడు. వాడు ఎలా నడిపిస్తే అలా నడుస్తాం.*** *'వాడు'* నన్ను అలా నడి పించటంలేదు మాస్టారూ! అంటే - *'నువ్వు'* ఉన్నావు. ఎలా ఈ స్థితి? ఎలా? ఎడంవైపుకు ఎక్కువ వాలకూడదు. కుడివైపుకు ఎక్కువ వాలకూడదు. సైకిల్ నడుపు. Balance ఎలా? ఎన్ని సార్లు మాట్లాడితే లాభం ఏంటి? సైకిల్ ఎక్కడమే! బ్యాలన్స్ అదే వస్తుంది. *'సమత్వం యోగ ఉచ్యతే'.*

... స్వస్తి ...



# అచ్యుత - అనంత - గోవింద

**Date : 14-11-99** **Time : 8.30 to 9.25 A.M.**

## పరిణామక్రమం - అవగాహన :

మనకు వేదములు ప్రమాణములు అని చెప్పుకుంటూ ఉంటాము. ఈ వేదములు బ్రహ్మయొక్క నాలుగు ముఖముల నుంచి అవిర్భవించాయని చెప్పుకుంటూ ఉంటాము. బ్రహ్మయొక్క పని ఏమిటి? ఆ కల్పములో, తన పని యొక్క కాలపరిమాణం ఎంత ఉందో ***అంతవరకు పుట్టవలసిన ప్రాణులయొక్క సంస్కారాలను బట్టి పరిస్థితులను నిర్మించి వారు ఎదగటానికి కావలసినటువంటి సన్నాహాలు చేస్తాడు.*** బ్రహ్మయొక్క పని అది. పరిస్థితులుకల్పిస్తాడు. ఎవరికి కల్పిస్తాడు? ఆకాలములో పుట్టినటువంటి ప్రాణులకు. ***దానినే పరిణామక్రమం అని మెహర్‌బాబా, అరవిందో, బ్లావెట్‌స్కీ ఇతర మహనీయులు వాళ్ళు చెప్తున్నారు.*** పరిణామక్రమం గురించి వారు చెప్పినది చదివి తీవ్రంగా అర్థం చేసుకోకపోతే గురుచేతనత్వం అర్థం కాదు.

## గురుచేతనత్వము బ్రహ్మకి మించిన స్థితి :

గురుచేతనత్వంలోని ముఖ్యమైనటువంటి స్థితి *"సః పూర్వేషా మపి గురుః."* అంటే బ్రహ్మకి కూడ గురువు అని అర్థం. అక్కడ ***'పూర్వేషా'*** అంటే

సృష్టి ఆరంభింపకముందు కూడ ఉన్న చేతనత్వం అని అర్థము. "తస్యవాచకః ప్రణవః"ఆ స్థితిని ఓంకారంతో చెప్తాము. దీనిని అవగాహన చేసుకుని, బ్రహ్మ ఏం చేస్తాడు అంటే, *ఆ గురువు దగ్గరనుంచి పరిణామక్రమమును తెలుసుకుంటాడు. దానికి అనుగుణ్యంగా సృష్టిరచన చేస్తాడు.* అదీ అర్థం చేసుకోవాల్సిన పాయింట్. దాని కనుగుణ్యంగా సృష్టిరచన చేసినపుడు, ఆ సృష్టిలో ఉన్న ప్రాణులు ఆ యుగధర్మాన్ని దాటి వెళ్ళకూడదు. ఎప్పుడు వెళ్ళవచ్చు? గురుచేతనత్వంలో ఉంటే. ఎందుచేత? *గురుచేతనత్వం అనేది బ్రహ్మకి మించిన స్థితి కనుక.* ఇది చాల స్పష్టంగా అవగాహన ఉండి, పరిణామక్రమాన్ని మనం తెలుసుకోకపోతే మొత్తం ఆధ్యాత్మికత భ్రష్టుపడుతుంది.

## పరిణామక్రమంలో మనకి తగిన గురువు దగ్గరకే మనం వెళతాము :

ఈ విషయముపై అవగాహన లేని ఆధ్యాత్మికసాధన కరక్ట్ కావచ్చు, కాకపోవచ్చు. కాని సాధారణంగా గందరగోళం ఎందుకు రాదు అంటే, *పరిణామక్రమంలో మనకి తగిన గురువు దగ్గరకే మనం వెళతాం. లేకపోతే ఆ గురువే మనని పిలుచుకుంటాడు.* ఆ గురువు, ఆ దేశకాల పరిస్థితుల కనుగుణ్యమైనటువంటి, ఒక విశేషమైనటువంటి కార్యక్రమాలను ఆయా సాధకులకందచేస్తాడు. అది గురువు ఎక్కడ నుంచి పట్టుకుంటాడు? బ్రహ్మ యొక్క వేదముల నుంచి పట్టుకుంటాడు. అందువల్ల మనం *ఖంగారు పడకుండ గురువు చెప్పిన బాటలో వెళ్ళిపోతే, బాగానే ఉంటుంది.* కాని ఇప్పుడు గొడవ ఎక్కడ వచ్చిపడింది? గురువుల మధ్య ఉన్నటువంటి, సమగ్రమైనటు వంటి సమన్వయానికి అవగాహనలో లేదు. గురుచేతనత్వం గురించి నేను మాట్లాడటం లేదు. గురువుల గురించి మాట్లాడుతున్నాను. నా సబ్జెక్టు కెమిస్ట్రీకే వచ్చామనుకోండి - మొత్తం కెమిస్ట్రీ నాకు రాదు. కాని నేను ఏం చెప్తూ





ఉంటాను? కెమిస్ట్రీ చెప్తూ ఉంటాను. ఇంకో లెక్చరర్ కూడ కెమిస్ట్రీ చెప్తూ ఉంటాడు. లెక్చరర్స్‌కి డౌట్ వస్తుంది ఏదో. డౌట్ వచ్చింది అంటే అర్థం ఏంటన్నమాట? సమగ్రమైన అవగాహన లేదు. ఇంక పాఠం చెప్పేటపుడు నిర్ణయం తీసుకోవాలిగా! ఎలా నిర్ణయం తీసుకుంటున్నాడు? **ఆ గురుచేతనత్వంలోకి వెళ్ళి నిర్ణయం తీసుకోలేడు వీడు.** అందుచేత వాడిస్వంత నిర్ణయం తీసుకుంటాడు. వాడినిర్ణయం గ్యారంటీగా తప్పు అవుతుంది. దీనికి కారణం **ఏ ఒక్కటి తెలిస్తే అన్నీ తెలుస్తాయో ఆ బ్రహ్మో చేతనత్వమును గుర్తించకపోవుట.** గురుచేతనత్వమును గుర్తించకపోవుట.

## అవగాహనాలోపం వల్ల గురుపరంపరల మధ్య క్లాష్ :

"భౌతికశాస్త్రవేత్తలు సృష్టిరహస్యాలను ఛేదించటానికి పాక్షికమైన సమాధి స్థితిలోనికి వెళ్ళి, తాత్కాలిక సమస్యలకు, తాత్కాలిక సమాధానాలు పొందుతారు- ఉదాహరణకు పరమాణువు యొక్క రచన మాత్రమే తెలుసుకోవటానికి ప్రయత్నంచేసే శాస్త్రజ్ఞులు. డాల్టన్, రూథర్‌ఫర్డ్, నీల్‌భోర్, ష్రోడింజర్ మొదలగువారు పరమాణు రచన అంచలంచెలుగా అర్థంచేసుకుంటూ వస్తున్నారు. కానీ పరిపూర్ణత ఇంకా అంతుపట్టలేదు."

అలాగే గురుపరంపర మానవాళికి, ధ్యాన, సమాధి స్థితులను అంచలు అంచెలుగా అందచేస్తోంది. కాని పూర్ణ సమాధి స్థితి లక్ష్యం. అది రానంత వరకు, మనం దోషాలనేవి పరిణామక్రమంలో సహజంగా ఉండవలసిన పరిస్థితులు. **పరిణామక్రమంలో త్వరితగతిలో ముందుకు వెళ్ళాలనుకున్నవుడే గురుచేతనత్వం యొక్క అవసరం వస్తుంది. గురుచేతనత్వంలో దోషాలు లేవు.** అందువల్లనే ఒక గురుపరంపరకి, వేరొక గురుపరంపరకి మధ్య క్లాష్. అందుచేత ఒక గురుపరంపర నుంచి వేరొక

గురుపరంపర తీవ్రంగా విభేదిస్తోంది అనేటటువంటి అవగాహన ఉంది అంటే మనతప్పే. ప్రకృతిలో నీకు, రాముడికి, రావణాసురుడికి మధ్య తేడా ఉంటుంది. ఎందుకు? నువ్వు పరిణామక్రమంలో ఎదుగుతున్నావు కనుక. కాని రాముడికి, రావణాసురుడికి తేడా లేదు. రావణాసురుడు కూడా ఆ చేతనత్వంలోంచి ఆవిర్భవించిన చేతనత్వమే. 'నిర్ద్వంద్వో' అక్కడ ద్వంద్వాలుండవు. అందుచేత రావణాసురుడు కూడా కరక్టేనా? పరిణామక్రమంలో కరక్ట్ కాదు. కాని అది పరిణామక్రమంలోనే ఉత్పత్తి అయ్యింది. ఎందుకు? ఎలా? పరీక్షలు వ్రాస్తున్నారు మీరు? చదువుకున్న సబ్జెక్ట్‌లోంచే ప్రశ్నలు ఇవ్వబడతాయి, మరి మీరు క్వశ్చన్‌ని ఎదుర్కోవాలి; యుద్ధం చేయాలి. ఎందుకు క్వశ్చన్స్‌తో యుద్ధం చేయటం? మీ జ్ఞానాన్ని నిరూపించుకోవడానికి. **మీ జ్ఞానాన్ని నిరూపించుకున్నాక, ప్రశ్నలకి విలువ లేదు.** ఆ ప్రశ్నలు కూడా మీలో జీర్ణం అయిపోతాయి. ఆ ప్రశ్న ఇంక మీదేగా! ఆ ప్రశ్నకి ఇంక మీరు జవాబు చెప్పగలరుగా! అవగాహన వచ్చిందిగా! ***రావణుడు, రాముడిలో కల్సిపోతాడు.***

## జాగరూకత ఉంటే లక్ష్యాన్ని సాధించగలము :

ప్రకృతిలో అన్నీకూడ మీకు పరీక్షలే. అందుచేత అనుక్షణం అతిజాగ్రత్తగా ఎప్పుడు ఏ క్వశ్చన్‌కి ఆన్సర్ మిస్ అవుతామో, అని ఉండాలి. కారణం, అన్నీ బిట్ క్వశ్చన్సే. బిట్ క్వశ్చన్స్‌లో ఇంపార్టెన్స్ ఏమిటి? కాలాన్ని సద్వినియోగం చేసుకుని, ఆ కాలంలో బిట్స్ అన్నీ ఆన్సర్ చేయాలి. నువ్వు ఎంత తెలివైన వాడివైనా అరగంటలో ఆన్సర్ చేయాల్సిన క్వశ్చన్స్ 50 గం॥లు తీసుకున్నావు అనుకో! ఏంటి లాభం!! ఫెయిల్ అవుతావు. ***అంత జాగరూకత మీ నిత్యజీవితంలో ఉన్నపుడు, జీవితం యొక్క లక్ష్యాన్ని పొందగలుగుతాము.***





## వేదవాఙ్మయము ఋషుల ద్వారా దర్శించబడి, మునులద్వారా పురాణ సంహితగా అందించబడింది:

ఈ జీవిత లక్ష్యాన్ని, ఋషులు వేదాలని దర్శించి పొందగల్గితే, మునులు పురాణాలు దర్శించి పొందగల్గారు. ***వేదవాఙ్మయానికి, పురాణ వాఙ్మయానికి తేడా గుర్తుంచుకోండి. వేదవాఙ్మయము సప్తఋషుల ద్వారా దర్శించబడింది.*** సప్తఋషులద్వారా దర్శించబడినటువంటి వేదవాఙ్మయము, ***మునులద్వారా పురాణ సంహితగా మనకి అందించబడింది.*** అందుచేత **వేదసంహిత, పురాణాల సంహిత- రెండూ కూడా ప్రమాణాలే.** వేదము ఎలా ప్రమాణమో, పురాణములు కూడ అలాగే ప్రమాణములే. కాని వేదములు, పురాణముల దర్శనములోని విస్తృతత్వంలో చాల తేడా ఉంటుంది. వేదము చాల సంక్షిప్తంగా, క్లుప్తంగా ఉంటుంది. నాలుగు వేదాలు అంతే. కాని పురాణాలు చాల విస్తృతంగా కథలు, కథలుగా, మీకు ఆ వేదాలు బోధించినటువంటి సత్యాలను తెలుపుతుంది. ఈ సత్యాలను అర్థం చేసుకోడానికి మనకి బేసిస్ ఏంటి అంటే 'అగ్ని'

## అగ్ని ప్రాముఖ్యత :

మనము ఎన్నుకున్నటువంటి జీవిత విధానంలో గురుచేతనత్వ ప్రాప్తికి అగ్ని చాల ప్రముఖ పాత్ర వహిస్తుంది. మానవీయ సివిలైజేషన్‌లో (సంస్కృతి) కూడా అగ్ని ఎంతముఖ్యమైనదో మీకు తెలుసు. అగ్నిని ఉపయోగించుకోవడం అనేది నేర్చుకున్న సమాజం -ఈనాడు ఇన్ని రకాల సౌకర్యాలు అనుభవించగల్గుతున్నది. అందుచేత ఇప్పుడు అగ్నిని ఎలా ఉపయోగించుకుంటున్నామో -రాబోయే కాలంలో, రాబోయే యుగాలలో, రాబోయే కల్పాంతం తర్వాత యుగాలలో, అగ్నిని ఎలా ఉపయోగించుకుంటామో -అగ్నిపురాణంలో స్పష్టంగా చెప్పబడి ఉంటుంది. మరి చాలా పురాణాలలో అవే కథలు తిరుగుతూ ఉంటాయి. కాని అవే

కధలు. ఇక్కడ అగ్ని పురాణంలో అగ్నిమీద స్ట్రెస్ (stress) ఉంటే, వాయు పురాణంలో వాయువు మీద స్ట్రెస్ (stress) ఉంటుంది. అంటే దానికనుగుణంగా చెప్తాం. మనం చదివేటటువంటి పురాణం యొక్క **ఆధారభూతమైనటువంటి జ్ఞానం - దాని పేరు మీద ఆధారపడి ఉంటుంది.** అందుచేత మళ్ళీ అర్థం చేసుకోండి ఆ తేడా. వేదములు - ఋషుల ద్వారా దర్శించబడినవి. పురాణాలు మునుల ద్వారా దర్శించబడినవి.

**మౌని అయినవాడు ముని అయితే - మౌనాన్ని ఉపయోగించుకునేవాడు ఋషి :**

మనము మునుల స్థితికి వెళ్ళడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఏంటి మునులస్థితి?- 'మౌనం'. మౌని అయినవాడు ముని అంటే సమర్థ సద్గురు *ధ్యాన విధానంలో నిగూఢమైన, నిష్ఠత కల్గినటువంటి వ్యక్తి ముని.* మరి ఋషి? దానిని ఉపయోగించుకోగల్గే వ్యక్తి. అదీ తేడా ఇద్దరికి. అందుచేత పురాణాలు మునులు పట్టుకోగల్గితే, ఇంకా సంక్షిప్త రూపంలో ఋషులు వేదాలని పట్టుకోగల్గారు. కాని రెండూ జ్ఞానమే. వేదము అన్నా జ్ఞానమే. పురాణసంహిత అన్నా జ్ఞానమే. కాని పురాణాలు ఇంకా విపులంగా చెప్పబడి ఉంటాయి.

## జీవించే లక్షణానికి ఆధారం 'అగ్ని' :

అగ్ని పురాణము ప్రాణి జగత్ యొక్క జీవితానికి ఆధారము. అగ్ని మానవజీవితము యొక్క, ప్రాణులయొక్క జీవించే లక్షణానికి ఆధారం. మనం బ్రతికున్నామని ఎలా తెలుస్తుంది? వేడివలన తెలుస్తుంది. ప్రతీప్రాణికి ఎంతో కొంత వేడి (అగ్ని) ఉంటుంది. అగ్ని ఎక్కువ ఉన్నవాడ్ని మనం సాహసవంతుడు అంటాం. ***సాహసము, శౌర్యము మొదలైనవన్నీ కూడ అగ్ని యొక్క స్ఫులింగాలే.*** అందువల్లే మనము సమర్థ సద్గురు స్పర్శలోకి వెళ్ళిన తర్వాత సాహసం, శౌర్యము, active life మనకి ఎప్పుడైల రాదో స్పర్శరాలేదు





***అని అర్థం.*** ఈ స్పర్శ ఎందుకు రాదు? *మన శరీరంలో ఎక్కడో అక్కడ, ఈ **అగ్ని ప్రవాహానికి అడ్డుపడుతోంది.*** ఈ అగ్ని ప్రవాహానికి అడ్డుపడేటటువంటి విషయాలని ఈనాడు 'రోగాలు' అంటున్నాం. ఉత్సాహం ఉంటుంది, అంతే! కాని ఓపిక లేదు, రకరకాలైనటువంటి రుగ్మతలు. అందుచేత ఆ రోగనివారణకి కావలసినటువంటి ఒక అద్భుతమైన సూత్రము అగ్నిపురాణంలో ముందే చెప్తాడు. సర్వరక్షాకర స్తోత్రము అని. ఆ సర్వరక్షాకర స్తోత్రములో ఒక శ్లోకం ఉంది.

***'అచ్యుతానంత గోవింద నామోచ్చారణ భేషజాత్,***
***నశ్యంతి సకలారోగాః సత్యం సత్యం వదామ్యహమ్'॥*** (అగ్నిపురాణం)

***అచ్యుత, అనంత, గోవింద*** అనేటటువంటి నామస్మరణ ఖచ్చితంగా అన్ని రోగాలను నివారణచేస్తుంది. మళ్ళీ నువ్వు అనుమానపడతావేమో దీనితోటే అయిపోతుందా? అని - *"సత్యం సత్యం వదామ్యహమ్"*రెండుసార్లు రిపీట్ చేస్తాడు. ఇది నిజమే, నిజంగానే చెప్తున్నాను. నువ్వు కావాలంటే చేసి చూసుకో అని, దీనికి మన అగ్నిపురాణములో ***అపామార్జన స్తోత్రము*** అని ఉన్నది. అందులో సుమారు 47 శ్లోకాలు ఉన్నాయి ఏ రోగాలు దీనివల్ల నయమవుతాయో చూడండి.

## అగ్నిద్వారా సర్వరోగములు నివారించబడతాయి :

మృత్యువు, రోగము, పీడ, విషమిశ్రిత అన్నపానములు అభిచారిక ప్రయోగములు, ఘోరసంగ్రామములో శత్రువుల కంఠముతో రాచుకొను చక్రము, సన్నిపాతమువలన కల్గినది, ద్వాహిక జ్వరములు, చాతుర్థిక జ్వరములు, నేత్రరోగము, శిరోరోగము, ఉదరరోగము, సాపేత రోగము, అతి సారము, కంపనము, గుదరోగము, నాశికారోగము, పాదరోగము, కుష్ఠురోగము, క్షయరోగము, కమలాది రోగములు, అత్యంత దారుణమైన

ప్రమేహము భగందర, అతిసార .... నీ ఇష్టం ఎన్నిరకాలైనటువంటి రోగాలు ఉన్నాయో అవన్నీ ఈ అగ్ని యొక్క స్పర్శతో ఏర్పడిన విభూతివల్ల *(అగ్నియొక్క అతిక్లుప్తమైన రూపం విభూతి)* తగ్గిపోతాయి, మీరు ఉపయోగించుకుంటే. అందుకు ఇక్కడ -ప్రపంచంలోనే అతివిశిష్టమైన శివలింగాకృతిలో *పంచలింగధుని* నిర్మాణం జరగింది. ఈ ధునిలో ప్రజ్వర్లిల్ల చేయబడిన అగ్ని ప్రథమచరణంగా శ్రీ ఎక్కిరాల భరద్వాజగారి ద్వారా షిరిడీ నుండి ఒంగోలుకు కొనితేబడి , ద్వితీయ చరణంగా ఒంగోలు నుండి గుంటూరులోని సప్తఋషి ఆశ్రమానికి (50, వేణుగోపాల్‌నగర్, గుంటూరు) వచ్చింది. అక్కడి నుండి విశ్వవ్యాప్తంగా 'ఆత్మజ్ఞానా' న్నందించేందుకుగాను ఉద్దేశింపబడి ఈ ధుని నిర్మించబడింది. అగ్నిస్థాపన సమయానికి *'త్రియోగి నారాయణ్'* (హిమాలయాలలో శివపార్వతుల వివాహ సమయంలో వెల్గించిన అగ్నితో 'శాంతికుంజ్' హర్ద్వార్‌లో పూజ్యగురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్యుల "అఖండదీప" స్థాపన చేసారు.) నుండి వచ్చిన అగ్నితో చేయబడిన యజ్ఞంలోని 'విభూతి' కూడ ఈ ధునిలో వుంచడం జరిగింది.

'ఆత్మతత్త్వమైన *'శివం, శాంతం'* అనే దాన్ని అందించటానికి ఈ ధుని త్రిమూర్త్యాత్మకంగా - *బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు* గా *దత్తస్వరూపంగా* రూపుదిద్దుకుంటుంది. ధుని యొక్క నిర్మాణం ఆ యాంగిల్‌లో చేస్తున్నాము.

## బాధ్యతలే తప్ప బంధములుండని స్థితి అచ్యుత స్థితి :

*సర్వరోగహరము జరగకపోతే- ఆధ్యాత్మిక సాధన మనం చేయలేం.* చేయాలని ఉంది, కాని చేయలేను, అనేటటువంటి రోగానికి పతంజలి *'స్త్యానము'* అని పేరు చెప్పాడు. స్త్యానము అంటే, *వేడిలేదు*. చెయ్యాలని ఉంది, చెయ్యలేము. చేసేది పాటించలేము. అది పాటించాలి అంటే మూడు రకాలైనటువంటి నామాలు ఎవడైతే చెప్పగల్గుతాడో, ఊహించుకుంటాడో,





**సంకీర్తన మాత్రము వలన - అచ్యుత, *అనంత, గోవింద* అను నామములు ఉచ్ఛరించుట, అను ఔషధముల చేత సకల రోగములు నశించును.** అచ్యుత అంటే పదేపదే నేను మీతో చెప్తున్నాను. మీరు 'అచ్యుత' స్థితిలో ఉండి సాధనలు చేసుకోవాలి. ***బాధ్యతలే తప్ప బంధములు ఉండకూడదు అది 'అచ్యుత స్థితి'.***

## పరిణామక్రమంలో ఎవరి ఎదుగుదల వాళ్ళది :

'అచ్యుత' అనే నామము ఎందుకు? ఆ స్థితి మీకు రావటానికి. అది ఎప్పుడు వస్తుంది మీకు? *సమర్థ సద్గురు స్పర్శ* ***ధ్యానము మీకు అవగాహన అయితే, మీరు అచ్యుత స్థితిలోనే ఉంటారు.*** అది మీరు నిత్యజీవితంలో ప్రాక్టీసు చేస్తారు. ఆ ప్రాక్టీసు చేయటానికి కావలసినటువంటి ఎక్జామినర్స్ మీ చుట్టూరా ఉంటారు. ***ఎవడో ఏదో అంటాడు, మీకు కోపం వస్తుంది. మీరు అచ్యుత స్థితిలో లేరు.*** అచ్యుతా, అచ్యుతా అని అరుస్తే ఏంటి లాభం? ఎవడో ఏదో చేస్తాడు. అదేంటి వాళ్ళు చిన్నపిల్లల్లా ప్రవర్తిస్తున్నారు అంటాం. మనం, ఏదో పెద్దవాళ్ళమైపోయినట్టు. అప్పుడు మీరు అచ్యుత స్థితిలో లేరు. ఎవరి పరిణామక్రమంలో **వారు ఎదుగుతున్నారు. అందరూ కలసి ఒకచోట ఎదుగుతున్నారు.** అదెలా సంభవం? క్లాసు రూమ్‌లో లాగే సంభవం. 42 మంది స్టూడెంట్స్ ఉంటారు. ఎవరి ఎదుగుదల వాళ్ళది. ఎవడి జవాబు వాళ్ళది. అందుచేత ***ప్రక్కవాళ్ళని సవరించకుండా వాడు చెప్పినటువంటి మాటలు మనకి ఏదో ఒక సాధనకి కావలసిన విషయాల్ని బోధిస్తున్నాయి అనివినండి.*** మీకు అవసరమైన విషయాన్ని బోధించగల్గే పదము అయితే స్వీకరించండి. కాకపోతే 'అచ్యుత' అంతేగా! అన్నీ 'అచ్యుత' కాదు, అన్నీ 'అచ్యుత' అంటే ఎట్లా?

ఆ మానసిక స్థితి మీకు రావాలి. అందుచేత ప్రక్కవాళ్ళు నాకు **చెప్పకూడదు, నాకు చెప్పేదేంటి? అనుకోకండి.** చాలాసార్లు నేను అది ఎలా పాటిస్తానో కూడా చెప్తున్నాను. ఈ ధుని కూడా అలాగే తయారయ్యింది. దీపావళి కదా అని త్రయోదశినాడు, నారాయణ రావుగారితో మామూలుగా చెప్పాను. ప్రమిదలు రెడీగా ఉంచండి సార్ అని. దీపావళినాడు అందరమూ సామూహికంగా ధునిలా చేసుకుందాం అని, పడుకున్నా. పడుకుని లేచేసరికి ధుని అనేమాట నాలుకమీద ఉంది. అది ఎలా ఉందో తెలీదు, నాకు సూక్ష్మజగత్‌లో ఏం క్లాసులు జరుగుతాయో తెలీవు. నిద్దర లేవగానే '*ప్రభాతే కర దర్శనమ్*' అంటే అర్థం ఏంటి? చేతులు చూసుకోమనికాదు. 'కర' అంటే అర్థము- 'చెయ్యి' అని. ***ఏమి చెయ్యమని నీకు సందేశం వచ్చిందో చూస్కోమంటే వీడు చేతిని చూసుకుంటాడు.*** మనం ఆధ్యాత్మికతను ఎంత కిందకి తొయ్యగలమో అంత కిందకి తోసాము. '*ప్రభాతే కరదర్శనమ్*' ***అంటే - నువ్వు ఈ వేళ ఏం చేయాలో దాన్ని ఊహించుకో.*** ఎందుచేత? ప్రతీవ్యక్తికి ఖచ్చితంగా, ముందు వాడియొక్క ***సూక్ష్మశరీరం నుంచి ఆజ్ఞలువస్తాయి. తర్వాత వాడియొక్క ఆత్మనుంచి వస్తాయి. తర్వాత వాడి యొక్క గురువునుంచి వస్తాయి.*** ప్రతీవాడికి వస్తాయి.

## గురుసందేశాన్ని గ్రహించే పద్ధతి :

కాని నువ్వు నిర్ణయించుకోవడంలో ఉంటుంది. అది మీకు చేసి చూపిస్తున్నాను నేను. నాకూ ఏమీ కనిపించవు. కాని ఆ నిర్ణయించుకోవడానికి కావల్సినటువంటివి, *ప్రక్కనున్నటువంటి వాళ్ళ వాక్ నుంచి గ్రహిస్తాను.* అందుచేత *ప్రక్కనున్నవాళ్ళని నీవు* ***నోర్మూయ్ అన్నావనుకో,*** *నువ్వు నీ గురువుని* ***నోర్మూయ్ అన్నట్టే లెక్క.*** వాడెవడైనా కావచ్చు. ఎందుచేత? ఆయన ఎలాగూ నీ సూక్ష్మజగత్‌లో వస్తే నువ్వే మనుకుంటావ్? శ్రీరామకృష్ణ పరమహంసే





అది దెయ్యమో. భూతమో అనుకున్నాడు ఈ జన్మలో (శ్రీరామశర్మ ఆచార్య జన్మలో). నువ్వేమనుకుంటావ్? ఖచ్చితంగా దెయ్యం అనుకుంటావు. దెయ్యం చెప్పినపని చెయ్యముగా. అందుచేత సూక్ష్మజగత్‌లో గురువు కనిపిస్తే బాగుండును!! కనిపిస్తే చంపేస్తాము వాడిని. **వాడు చెప్పిన పని చెయ్యకపోతే చంపినట్టేగా.** అందుచేత ఆ దెయ్యమో భూతమో నీ చుట్టు ప్రక్కలే ఉండి చెప్తూ ఉంటే, మీరు అవగాహన చేసుకోగల్గితే, దానిని మీ పరిణామక్రమానికి, మీరు కామన్‌సెన్స్‌తో ఉపయోగించుకోవడమే.

ధుని అంటూంటే ప్రక్కన రాజ్యలక్ష్మిగారు ఉన్నారు. ఏమ్మా ధుని పెడితే ఎలా ఉంటుంది, అని అడిగాను. "అవును మాష్టారు! బాగానే ఉంటుంది" అన్నారు. అయితే నారాయణ రావుగార్ని రమ్మను అన్నాను. వచ్చారు తక్షణమే. ధునిపెడితే ఎలా ఉంటుంది అన్నాను. పెట్టేద్దాం అన్నారు. ఇంక ఆలోచించలేదు. తక్షణమే ఆయన ఎందుకన్నారు? ఆలోచించడానికి టైమ్ ఇస్తే నేనే ఆలోచిస్తా. ఏమో బాబు మనకి ధుని ఎందుకు అని. మీరెందుకు ఆలోచించడం. మీరు ఆలోచించారంటే చేసేవాడు ఎవడు? 'నువ్వు' చేస్తే గంగలో దిగుతావు. 'వాళ్ళు' చేస్తే గంగలోదిగవు. వాళ్ళు ఉన్నప్పుడు, పక్కనున్న *వాళ్ళందరిలోంచి కూడ 'వాడే' మాట్లాడుతున్నాడు.* ***ఆ అఖండచేతనత్వమే మాట్లాడుతుంది.*** అదే రెండో పేరు '***అనంత***'.

## సంధ్యాదీపం గురుస్పర్శ నిస్తుంది :

ఆ అనంతరూపములు కల్గినవాడు మీకు మార్గదర్శనము చేస్తూనే ఉంటాడు, చేయనిస్తే. "**ఏక్ మహాత్మాకా ప్రసాద్**" గోరఖ్ పూర్ వాళ్ళు కొన్ని వాల్యూమ్స్ వేసారు. అద్భుతమైన పుస్తకం అది. ఆయన మహాత్ముడు కాకమునుపు as usual పరమదుర్మార్గుడు etc. గోరఖ్‌పూర్‌కి దగ్గర ఉన్న పల్లెటూళ్ళలో జమీందారు, కాని వాడికి అన్న కూతురంటే చాల ప్రేమ. ఒకరోజు వేటకు వెళ్ళి వస్తున్నాడు. చీకటి పడిపోయింది. సంధ్యాసమయం.

అందరూ దీపం వెలిగిస్తారు. ఎందుకు వెల్గిస్తామంటే అపుడు సమర్థసద్గురు స్పర్శ వస్తుంది కనుక. అందుచేత దీపం వెల్గిస్తాం. ఖచ్చితంగా ఆ టైముకి. తులసికోట దగ్గర వాళ్ళ వదిన ఆ రోజు ఇంకా వెల్గించలేదు. ఏంటి ఇంకా దీపం వెల్గించలేదమ్మా అంటే, ***ఇంకా దీపం వెలగలేదమ్మా అంది ఆపాప.*** వీడు విన్నాడు అది. మారిపోయాడు. ***సంధ్యాసమయానికి ఉన్నటువంటి విలువ అది.*** ఆ సమయాన్ని వేస్ట్ చేసుకోకండి. ఇది చేయండి అని, ఆ ఏక్ మహాత్మాకా ప్రసాద్‌లో ఈ విషయమే చెప్తాడు వాడు. ఏంటి చెప్తాడు? ***'అనంత'*** అని.

అనంత అనే పేరు ఎవరికి ఉంది? విష్ణువుకి ఉంది. అగ్నికుంది. ***జ్యోతి అవతరణ అంటే - ఈ అనంతమైన రూపాలలో ఆ వెలుగే ఉన్నదని గుర్తించుట.*** అందువల్ల ప్రక్కనున్నటువంటి వ్యక్తులు మనకి సలహాలిస్తే ఎంత ఒళ్ళు మండుతుందో! ***మీకు ఒళ్ళుమండింది అంటే ఖచ్చితంగా గురువుని అనహ్యించుకున్నట్టే.*** ఆయన శరీరం దాల్చి ఇంతవరకూ రావాలా? పక్కనున్నవాడితో చేప్పిస్తే సరిపోలే? లోపలనుంచి ఆ వాక్ వస్తూ ఉంటుంది. 'అచ్యుతా అనంతా' ఇది ఎవరు పట్టుకోగల్గుతారు? గోవిందుడు పట్టుకోగల్గుతాడు. ***'గోవిందుడు' అంటే 'ఇంద్రియాలమీద ఆధిపత్యం కల్గినవాడు.*** ఇంద్రియాలు మీ కంట్రోల్‌లో లేకపోతే మీరు తక్షణమే చేయలేరుగా! ఎన్నిసార్లు చెప్పుకున్నా రేపు అంటాం. తక్షణమే చేసేద్దాం అనే అవగాహన రాదు. 'అచ్యుతా, అనంత, గోవింద' అనేటటువంటి ఈ నామముల యొక్క ఉచ్చారణ నిన్ననే ఎందుకు చెప్పాను నేను? ఒక్కొక్క నీటి యొక్క కణము ఆకాశంలోకి వెళుతుంది. వెళ్ళి మేఘంగా మారుతుంది. మేఘాలన్నీ కూడ భాష్పస్థితిలోనే ఉన్నాయి. అంటే సూక్ష్మస్థితిలో ఉన్నాయి. అవి మళ్ళీ వర్షించాలి అంటే కణాలన్నీ కూడ ఒకచోట చేరాలి. అందుచేత 'అచ్యుత, అనంత, గోవింద' అనంతంగా అంటూఉంటే, ఎప్పటికో అప్పటికి అది మేఘంగా పర్జన్యంగా, వర్షిస్తుంది.





**సామూహిక సాధన అచ్యుత, అనంత, గోవింద స్థితిని వర్షింపచేస్తుంది :**

ఒకళ్ళు కాకుండా అందరూ కలసి చేసుకోవాలి. ఒక్కొక్కళ్ళు **చేసుకోవడం అనేది ఎప్పుడైతే భారతదేశంలో వచ్చిందో భారతీయత నాశనమై పోయింది.** సప్తఋషులు ఇప్పటికీ ఆకాశంలో కలిసి ఉన్నారు. రోజూ మనం చూస్తున్నాము అది. ఒకేచోట ఋషి ఆశ్రమాలన్నీ ప్రక్కప్రక్కనే ఉండేవి. హిమాలయాలలో అన్నీ ప్రక్కప్రక్కనే ఉండేవి. కాని ఇక్కడ? కుదరదు, ఎందుకు కుదరదు అంటే 'కలిప్రభావం'. అందుచేత అచ్యుతస్థితిలో, అనంతమైన వ్యక్తులు కలసి ఉన్నాకూడ అది గోవింద స్థితే. అనంతమైనటువంటి ప్రాణులు అంటే విశ్వవిద్యాలయములోఎన్ని నామరూపాలు ధరించినటువంటి ప్రాణులున్నాయి? అనంతం. కాని అనంతములో ఉన్నటువంటి, నామరూపాలలో ఉన్నటువంటి అచ్యుత స్థితి, ఈ అచ్యుతస్థితిని పతంజలి ఎలా చెప్పాడు? ***'క్లేశకర్మ విపాక ఆశయైః అపరామృష్టః పురుష విశేషః ఈశ్వరః.'*** ***'అపరామృష్టః'*** అన్నా, అచ్యుతా అన్నా ఒకటే. 'అపరామృష్టః' అంటే స్పర్శ తగలనివాడు. 'అచ్యుతు'డన్నా అదే అర్థం. అందుచేత అగ్ని పురాణం ఏం చెప్తోంది మళ్ళా? యోగమే చెప్తోంది. కాని ఇంకా స్పష్టంగా చెప్తోంది మీకు. మీరు కాస్త దాన్ని మధించాలి. కాని మొత్తం అగ్నిసూక్తానికి బేసిస్ ఈ 84వ పేజీలో ఉన్నటువంటి 47 శ్లోకాలు. దీనిని జాగ్రత్తగా అధ్యయనం చేసుకోండి.

సిలబస్ పెరిగిపోతోంది పరీక్షకి అనుకోకండి. పది ఉపనిషత్‌లు పెట్టేద్దాం అనుకున్నా. అమ్మో మనవాళ్ళు చదవలేరు అన్నారు. ఎందుకుచదవలేరో నాకు అర్థం కాదు. ఎమ్.ఎ. చదువుతున్నపుడు, M.Sc. చదువుతున్నపుడు ఏమీ అర్థం కాదు. కాని పాస్ అయిపోయాక, ఇంతేనా! అనిపిస్తుంది. తప్పదు. సహజంకదా! రెండేళ్ళలో. కాని మీకు 46 రోజులే టైము. ఈ 46 రోజులలో మీరు ఎందుకు నేర్చుకోగలరు అంటే "అల్ప

కాల్ సబ్ విద్యా ఆయీ," వశిష్ఠుని యొక్క ఆశ్రమానికి రామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్నులు వెళ్ళారట. వాళ్ళకి విద్య ఎంతో తొందరగా వచ్చేసిందట. శ్రీకృష్ణుడు అయితే ఇంకో స్టెప్ ముందు ఉన్నాడు. 64 రోజులలో, 64 విద్యలు నేర్చుకున్నాడు. మిమ్మల్ని ఒక్క బ్రహ్మవిద్యని 46 రోజులలో నేర్చుకోమంటున్నా. అంటే ఇంకామీరు 63 విద్యలు వదిలేయచ్చు, కాని '46','64' భలే పొంతన కుదిరింది. reverse అయ్యింది!!!

## అగ్ని అంటే సర్వవ్యాపకమైన స్థితి :

అందుచేత అగ్ని విద్య యొక్క ఆధారాన్ని అర్థం చేసుకోండి. అగ్ని అనేది సర్వవ్యాపక మైనటువంటి స్థితి. ఆ సర్వవ్యాపక మైనటువంటి స్థితి ఏంటో అర్థం చేసుకోండి. అగ్ని అంటే ముందు ఉండి 'నయతి' (తీసుకెళ్ళేది.) తల్లితండ్రులు చిటికిన వేలు పట్టుకుని పిల్లవాడ్ని ఎలా అయితే నడిపిస్తారో అలాగ '**అగ్ని మీళే పురోహితం**' మంచిదైన మార్గం మీద నడిపిస్తుంది. అది ఎలా నడిపిస్తుందో తెల్పేటటువంటి పురాణం ఇది. ఇది వరకు ఎలా నడిపించింది? ఇపుడు ఎలా నడిపిస్తోంది? రేపు రాబోయే భావితరాలలో ఎలా నడిపిస్తుంది? తెలపాలి కనుక మన్వంతరాల యొక్క వర్ణన ఉంటుంది. ఆ మన్వంతరంలో అగ్ని ఎలా నడిపించింది., ఈ మన్వంతరంలో అగ్ని ఎలా నడిపిస్తోంది, రాబోయే మన్వంతరంలో అగ్ని ఎలా నడిపిస్తుంది ప్రాణులను తెలుపుతుంది. ఏ ప్రాణైనా కావచ్చు. ఒక ఉడుతైనా, పామైనా ఆస్థితికి వెళ్ళి పోవచ్చు. ఒక సాలెపురుగైనా ఆస్థితికి వెళ్లిపోవచ్చు. కాళహస్తి మాహాత్మ్యం అంతే కదా! ఓ ఏనుగైనా, ఆ స్థితికి వెళ్ళిపోవచ్చు. అందుచేత అవేవో నిమ్నజాతి ప్రాణులు అనుకోకండి. ఆస్థితిలో దైవత్వాన్ని, ఈ అచ్యుత స్థితిని పొందిన అనేకప్రాణులున్నాయి. ఆ ప్రాణులన్నింటిని మనం తలచుకుంటూనే ఉంటాము. ***అమృత స్థితి ఒక మానసికస్థితి మాత్రమే.*** ఈ క్షణంలో మీరు ఆస్థితిలో ఉండవచ్చు. దానికి మీరేం ప్రయత్నం చేయక్కర్లేదు.





ఏదైనా పొందాలి అంటే ప్రయత్నం చేయాలి. కాని వదలాలి అంటే ఏం ప్రయత్నం చేయాలి? గుప్పెట "మూసి ఉంచు" అంటే కష్టం కాని, "గుప్పెట తెరిచి". ఉంచు అంటే ఏం కష్టం. కాని తెరచి ఉంచు, అంటే మీకు మూసేయాలని అన్పిస్తుంది. అది వద్దు. ఏదీ వద్దు. తెరచి ఉంచినా ఒకటే, మూసినా ఒకటే. ఆ అగ్ని తత్త్వమును ధుని దగ్గర నేర్చుకోండి. ధుని దగ్గర మీరు నేర్చుకోవలసినది అగ్నిసూక్తంలో, శ్లోకంలో

***అగ్నిః పూర్వే భిరృషి భిరేడ్యోనూత నైరుత!***
***సదేవాగ్ం ఏహవక్షతి॥***

భావము - అగ్ని పూర్వులైన ఋషులచేతను, నవీన, ఋషుల చేత కూడా స్తుతింప బడినవాడై దేవతలను ఇచ్చటకు, అనగా యజ్ఞమునకు ఆహ్వానించును గాక!

పూర్వకాలపు ఋషుల చేత కీర్తించబడింది. కొత్తఋషులు కూడా ఆ అగ్నినే పూజిస్తున్నారు. దేవతలు దానిని ఈ విధంగానే తెల్పుతున్నారు. ఈ అగ్ని విద్య ఏం చేస్తోంది? పూర్వకాలములోనూ అలాగే జరిగింది. ఇప్పుడూ అలాగే జరుగుతోంది తర్వాత కూడ అలాగే జరుగుతుందనేటువంటి కాలాగ్ని (కాలము అనే అగ్ని.), అగ్ని అంటే మంట అని కాదు. 'అగ్రేనయతి' అంటే ముందు ఉండి నడిపించేది. ఉదాహరణకు మీకు 50 ఏళ్ళు ఎప్పుడొస్తాయి? 51 ఏళ్ళు ఎప్పుడొస్తాయి? కాలము. సంవత్సరము ముందుకు వెళితే, నువ్వూ, ముందుకు వెళుతూ ఉంటావు.

కాలం Freeze అయిపోయిందనుకోండి, ఏదైనా కారణము వల్ల, అవ్వచ్చుకూడ, ఆ అద్భుతమైన ప్రయోగం ఇక్కడ చేయబోతున్నాం మనం. ఎంత తొందరగా చేస్తాము అనేది మీ మీద ఆధారపడి ఉంటుంది. హిమాలయాలను నైరుతిలోకి మారుద్దామనే ఒక ప్రయోగం ఉంది. మరి దానికి మీరు తయారవ్వాలి. తయారయ్యాక ఎంత తొందరగా దానిని మీరు పెట్టగలరో, మీ మీద ఆధారపడి ఉంటుంది. డిసెంబరు 99 తర్వాత

పెడతాం మాష్టారూ! అప్పటికి అయిపోతుంది అది. మీరు ఫ్రీజ్ చేస్తారా కాలాన్ని, ఇతరులు ఫ్రీజ్ చేస్తారా నాకు తెలీదు. కాని దానికి తగినటువంటి ఏర్పాట్లు మాత్రం ఇక్కడ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాను. దాన్నే పోల్ షిఫ్ట్ (ధృవాల మార్పు) అనేది భూమి యొక్క పరిణామక్రమంలో తప్పనిసరి. (సప్తఋషి ఆశ్రమం, 50, వేణుగోపాల్‌నగర్, గుంటూరులో దీనికి సంబంధించిన చిత్రం వున్నది. చిత్రంలో ఎడమ వైపు ఉత్తరాన హిమాలయాలు, వానికి ప్రతీకగా ఏడుకొండలు, వానిలో ఒక గుహలో అగ్ని ప్రజ్వలిస్తుండగా అక్కడ లాహిరీ మహాశయులు కూచుని ఉంటారు. వారి గురుదేవులు 'బాబాజీ' ఉపస్థితులై వుంటారు. కుడివైపున దక్షిణాన గల ఏడుకొండలు, దాని నధిష్టించి శ్రీ వేంకటేశ్వరుడు ఉపస్థితులై వుంటారు. ఉత్తరాన పుట్టిన 'గంగ' దక్షిణాన గల శ్రీ వేంకటేశ్వరుని పాదాలను తాకుతూ తన ప్రవాహాన్ని కొనసాగిస్తుంది.) కాలాన్ని 'ఆపివేటానికి' (Freeze)ఈ ప్రయోగం జరుగుతోంది. దీన్నే పోల్‌షిఫ్ట్ అంటారు.అంటాం మనం. అది ఖచ్చితంగా జరగబోతోంది. దానిని మనం ఇక్కడ చేయగల్గితే ..... మరి దానికి డబ్బు కావాలి కదా మాష్టారూ, దానికి ఇది కావాలి కదా నన్నేం చేయమంటారు మాష్టారూ!

***"కుర్రాడి చదువుకి డబ్బుకావాలికదా! అమ్మాయికి పెళ్ళి చేయాలి, డబ్బు కావాలి కదా మాష్టారూ! నన్నేం చేయమంటారు?"*** నేనేమి చేయలేను. కాని మీరు ఆ సాహసం చేయగల్గితే పోల్‌షిఫ్ట్ యొక్క బీజాలు ఇక్కడ వేయవచ్చు. కాని ఆ పోల్ షిఫ్ట్‌కి ఏం చేయాలి? నైరుతిలో హిమాలయాలను స్థాపించాలి. ఎలా స్థాపిస్తాం హిమాలయాలు? రాళ్ళు పెట్టి సిమెంటుతో ఆకృతి కట్టవచ్చు. ఏం చేయాలి? ఇటువైపునుంచి ఏడు, ఇటువైపు నుంచి ఏడు, ఇటువైపు నుంచి ఏడు అంటే తూర్పువైపునుంచి, పశ్చిమం వైపుకి ఎత్తుగా వెళుతున్నట్లు ఏడుకొండలకి మనం ఆకృతులివ్వటమే. ఇదంత





కష్టసాధ్యమైనటువంటి దేమీ కాదు. ఆగులకరాళ్ళు అవి పెట్టి చెయ్యచ్చు. ఏడుకొండల్ని పెట్టి నైరుతిలో బంధిస్తే - నైఋతియొక్క అధిపతి రాహువు. రాహువు గొప్పతనం- 'రాక్షసుడు అయివుండి అమృతంతో తన గొంతుకని తడపుకోగల్గాడు''. మనం ఏం కోరుకుంటున్నాం? ఈ ఏడు కొండలు ఎక్కడున్నాయో మీకు అవగాహన వస్తోందా? మనం ఏం చేస్తున్నాం? రెండు ఏడుకొండల్ని 'ఢీ' అంటున్నాము. దీనికెంత cost అవుతుంది? మీరు ఊహించుకోండి. రాళ్ళగుట్ట పెట్టడమేగా? టెక్నిక్ తెలిస్తే చాలా సులభం.

కాని ఈ పోల్‌షిఫ్ట్ అనేది **మొట్టమొదట *సారి తిరుపతిలోనే దర్శించాను. అప్పటినుంచే మారింది. ఈ ఆశ్రమాల గొడవ నాకుండేది కాదు.*** **వాళ్ళుమొత్తు**కున్నారు. అక్కడ చాలా విషయాలున్నాయి. చాలామందికి అపుడు నేను చెప్పలేదు కాని ఎంత తొందరగా మీరు చేయగలరు? 3,4రోజులలో చేయచ్చుకదా! రాళ్ళగుట్టలు వేసి ఒక గుహని తయారుచేయవచ్చు. ఆ గుహలోపల అగ్నియొక్క ఒకచిన్న బొమ్మపెడతాం. బొమ్మపెట్టి బాబాజీని తెచ్చి గుహబైట నిలబెట్టేద్దాం. నా ఉద్దేశ్యంలో 2,3 వేలకంటే ఎక్కువ ఖర్చు అవదు.

కాని ఇదే సీను లాహిరీ మహాశయ యొక్క జీవితంలో జరిగింది. ఆయన గురుదేవులు బాబాజీ గుహలోనికి పిలిచారు. స్నానం చేసిరా అన్నారు. గుహలోపలికి వెళితే ఏముంది? అది మీ జీవితాలలోనూ జరిపించుకోవచ్చు. ఆ సంఘటన, ఆ అనంతస్థితిలో ఉంటే మీకు జరగవచ్చు. మరి మీరు చేసి, ధుని కంటె ముందు దాన్ని లాగగల్గాలి అన్నీ ఇలాగే చెప్తారు మాష్టారు అంటారు. నన్నేం చేయమంటారు? వాస్తులో భారతదేశం ఎందుకు గందరగోళం అయింది అంటే ఉత్తరంలో కొండలున్నాయి, దక్షిణంలో అంటే... కుదరదు. అందువల్ల ఖచ్చితంగా పోల్‌షిఫ్ట్ అవ్వాలి. మరి పోల్‌షిఫ్ట్ ఎలా

అవుతుంది? ధుని కట్టాలి అంటే ఎంతమంది బొమ్మలేసుకున్నామో ఇక్కడ. బొమ్మలు వేసుకున్నాక అయిపోతుంది కదా! కాని బొమ్మలు వేసాక ఈ పని ఎవరు చేస్తారు? విశ్వకర్మ చేస్తాడు. కాని నువ్వు ఒక ప్లాన్ ఇవ్వాలి ఆయనకైనా. ఇంజనీరుకి ప్లాన్ ఇవ్వకుండా వాడెందుకు కడతాడు. వాడికోసం వాడు కట్టుకోడానికి ఈ విశ్వం ఉంది. ఇంజనీరు వాడింట్లో వాడుంటాడు కదా! వాడికి ఇల్లు అక్కర్లేదు. మీకు ఇల్లు కావాలి అంటే మీరేం చేయాలి?

### ఋషులు పృథ్వీ యొక్క వాస్తును సరి చేయబోతున్నారు :

అందుచేత మొదట చిన్నదైన స్థలం ఒకటి తీసుకున్నాం. ఈ పృథ్వీ అంతే. అంతకంటె ఎక్కువైన స్థలం మనకి లేదు కనుక. ఈ పృథ్వి అంతా మనం ఏం చేయదల్చుకున్నాం? పొల్‌షిఫ్ట్ చేయాలి మనం. వాస్తు సరిచేయాలికదా! పృథ్వి యొక్క వాస్తు సెట్ చేయాలి కదా! పృథ్వియొక్క వాస్తు సెట్ చేయబోతున్నారు ఋషులు. అవుతుంది. అది ఖచ్చితంగా ఓవర్‌నైట్ అయిపోవచ్చు. అది మీకు తెలియకపోవచ్చు. గబుక్కుని మీ మానసికస్థితే ఎలా మారిపోతుంది అంటే హిమాలయాలలో ఉన్నటువంటి. ఉత్తరాన ఉన్నటువంటి హిమాలయాలు దక్షిణానికి వచ్చేస్తాయి. వచ్చేసాక వచ్చినట్టు మీకు తెలియకపోవచ్చు. చాలాసార్లు చెప్పాను మీకు. యుగయుగాలుగా అలానే ఉన్నట్లు అనిపించవచ్చు. ఎలా? మధుర గురించి చెప్పాను. కథలుగా. ఆ కథ ఉత్తినే చెప్పలేదు. ఏ కథ చెప్పినా మీ అంతట మీరు అవగాహన చేసుకోవాలి.

### శిరిడీసాయి ఉపయోగించుకున్న మంత్రం 'అచ్యుత, అనంత, గోవింద' :

అప్పుడు మారిపోతే. మారిందని ఋషులకి తెలుస్తుంది. మీకు తెలియకపోవచ్చు. దానికి బీజాలు ఇక్కడ పడతా ఏమో! మరి దానికి వీళ్ళచేత





పని చేయిస్తే లాభం లేదు. వేరే మేస్త్రీలను వాళ్ళను తేవాలి. వీళ్ళే ఇది చేస్తూ మళ్ళా అది ఎట్లా? అది మాత్రం చాల సింపుల్ . ఎందుచేత అంటే. అక్కడ ఇంత గొడవేమీ లేదు. రాళ్ళను ఏడుకొండలుగా అరేంజ్ చేయాలి. అర్జంటుగా మెడిసిన్ కావాలి అంటే. అమెరికా నుంచి ట్రై చేసి తెప్పించుకోవటంలే? అంచేత ఈ *'అచ్యుత, అనంత గోవింద' అనే నామస్మరణ సర్వరోగాలను హరించేటటువంటి శక్తిని కల్గిఉన్నాయి. దీనిపై శిర్డీసాయి ప్రయోగం చేసాడు.* ఆయన ఉపయోగించుకున్నటు వంటి మంత్రం ఇది. కాని ఆయన ఆ మంత్రంతో ఏం చేసాడు? *నిరంతరం ఆయన దృష్టి ధునివైపు ఉండేది.* మీరెప్పుడైనా ఆయన బొమ్మని చూడండి. ఆయన దృష్టి ఎప్పుడూ ధునిపైన ఉండేది. ఇప్పుడు మీకు అర్థం అయి ఉంటుంది. నా దృష్టి 12 ఏళ్ళ పాటు గురువువైపే ఉంది తిని సాయి ఎందుకు అనేవారో. ఏ గురువుపై?

*'అచ్యుత అనంత, గోవింద' అనే ఆ సమర్థ సద్గురువుపై తప్ప ,ఆయన దృష్టి ఎక్కడా లేదు.* చివరికి ఏమైంది ఆయన దృష్టి అక్కడేఉంది. నీ వైపు చూసినా నిన్ను చూడడు ఆయన. అలాంటి స్థితిలో అన్ని రోగాలు తగ్గిపోతాయి. మరి అందరికీ ఎందుకు తగ్గలేదు? దానికి *వెంకయ్యస్వామి* బాగా చెప్తాడు - *"ఎవరుచేసుకున్నదివారికే అంతేకదమ్మా"* కొందరికి తెలుకుడితే వెంకయ్యస్వామి ఇచ్చే మందుతో తగ్గిపోయేది. కొందరికి తగ్గేదికాదు. 'నన్నేం చేయమంటావు', అనేవాడు. మీరు ఆ స్థితిలోకి వెళ్ళండి. నిరంతరం అది గుర్తుంచుకోండి. మీకు ఎప్పుడూ ప్రక్కవాళ్ళమీద దృష్టి ఉంటుంది తప్ప. వీళ్ళురాలేదో, వాళ్లురాలేదో అని, అది మానుకోండి.

*"అచ్యుతా, అనంతా, గోవిందా"* ఇక్కడ కూర్చుని ఉన్నాడు. ఇక్కడ ధుని ఉంది.

*అచ్యుతానంత గోవిందా నామోచ్చారణ భేషజాత్।*
*నశ్యంతి సకలారోగాః సత్యంసత్యం వదామ్యహమ్॥* (అగ్నిపురాణం)

అంటేనే పోతుందా? పోతుంది. కాని మీరు పోగొట్టుకునేటటువంటి మానసిక స్థితిలో ఉండాలి. ***ఎప్పుడు పోతుంది? మీరు ఆ అనంతంలో కలిసి పోగల్గితే.*** అది ఎలా? ఏంటి? అని మనం ఆలోచించకూడదు ఎప్పుడూ. అది మనం చేస్తున్నామని కాదు. మనద్వారా జరుగుతున్నాయి. రెండింటికి చాల తేడా ఉంది.

**గురువులు పృథ్వియొక్క వాస్తు సరిచేయాలంటే ఒక శాతం మానవులు అచ్యుత మానసిక స్థితిని కలిగి ఉండాలి**

ఏవి మన ద్వారా జరుగుతున్నాయి? ఆశ్రమంలో పనులేకాదు. నిత్యజీవితంలో పనులు కూడ. మీ కుటుంబానికి మీరు 'మాలి' (ట్రస్టీ) మాత్రమే. ***మీకున్నటువంటి వనరులతో చేస్తారు మీరు. అర్థమైందా భావం. అది అచ్యుత స్థితి. గాభరాపడిపోనక్కర్లేదు.*** ఇది ఎలా చేయాలి. అది ఎలా చేయాలి అని. 'మేం ఏంచేస్తాం?' ఏమీ చెయ్యనక్కర్లేదు. ఓవర్‌నైట్ మార్చగలరు గురువులు. పృథ్వియొక్క వాస్తును వాళ్ళు సరిచేసేస్తాం అంటున్నారు. అది సరిచేయాలి అంటే వాళ్ళకోరిక ఏంటి? ఒకశాతం మానవమాత్రులు ఆ మానసికస్థితిని కల్గి ఉండాలి. మార్చనివ్వాలి కదా! ఈ స్థలంలో మనం ఈ ఆశ్రమం కట్టుకోగల్గాం. మనం దీనికోసం పడిన అవస్థ గుర్తుంది కదా! వాడు చెయ్యనివ్వకపోతే నువ్వు మాత్రం ఏం చేస్తావు? వాడు అడ్డుతగిలాడనుకో, నువ్వు ఏమి చేయగలవు? కాని ***పదిమంది కలిసిపోగల్గితే అడ్డు తగిలేవాళ్ళు కూడ అడ్డుతగలరు.*** ఆ సింబాలిజమ్, ప్రాక్టికల్‌గా ఇక్కడ చేయడానికి ట్రైనింగు ఇద్దాం. అందుచేత "అచ్యుతానంత గోవింద నామోచ్చారణ భేషజాత్" అంటే అచ్యుత, అనంత, గోవింద అనే నామముల యొక్క ఔషధములవలన "నశ్యంతి సకలా రోగాః" ***అన్నింటికంటే పెద్దరోగం అహంకారం.*** అహంకారం అంటే గొప్పతనం అని కాదు, ***'నేను'చేస్తున్నాను అనేటటువంటి భావన.*** అది ఎంతచిన్నవాడైనా నేనే చేస్తున్నానని అనుకుంటాడుకదా! పెద్దరోగం అది.





"నశ్యంతి సకలారోగాః సత్యం సత్యం వదామ్యహమ్" అగ్నిదేవుడే ఇది స్వయంగా చెప్తాడు. అందుచేత అగ్ని పురాణంలో ఏం చెప్పబడి ఉంది? ఇపుడు అవగాహనకు వచ్చిఉంటుంది మీకు. అగ్ని పురాణంలో చాలా అద్భుతమైన విషయాలు చెప్పబడ్డాయి. కాని ముఖ్యమైనది ఏంటి అంటే తక్షణమే అగ్ని తన ప్రభావాన్ని చూపుతుంది. నిప్పులో చేయిపెడితే కాలటానికి ఎంత టైం పడుతుంది? అందుచేత ***తక్షణమే అనేటటువంటి మానసికస్థితి రావాలి మీకు; ఇంకోళ్ళ యొక్క జీవిత విధానాన్ని మార్చాలి అనేది మీకు వద్దు. ఆ అగ్నిదేవుడు చూసుకుంటాడు.*** మనందరం ఎవరి జీవిత విధానాన్ని వాళ్ళు మార్చుకోడానికి ఏకత్రితం అవుతున్నాం. కాలేజీలో చదువు అయ్యాక ఎవరి దారిన వాళ్ళు వెళ్ళిపోతారు. మళ్ళీ కలవరుగా. అలాగే ఈ ఆశ్రమాలలో మీరు ఆ మానసిక స్థితిలో ఉండాలి. ఆ మానసిక స్థితిలో ఉండే జీవిత విధానాన్ని "బ్రహ్మచర్యము" అనే ఆశ్రమ విధానం ద్వార చెప్పారు. 'బ్రహ్మచర్యము' అంటే ఏంటి? అన్నింటిని తగలేసాం మనం. సకల సమర్థ సద్గురు ధ్యానం ఎందుకు అంటే, చివరికి తెల్లజుట్టు నల్లబడటానికిలాగే బ్రహ్మచర్యము అంటే ఏంటి? సెక్స్ కంట్రోల్ మాత్రం కాదు. పిచ్చి భావనది. ***"బ్రహ్మేన చరంతి" బ్రహ్మంలో ఎవడు చరిస్తూ ఉంటాడో, వాడు బ్రహ్మచర్యంలో ఉన్నట్లు. నువ్వు ఆ పరమే వ్యోమన్‌లోఉంటే ఇంద్రియనిగ్రహం గురించి ఆలోచన*** వస్తుందా నీకు? అసలు నువ్వు ఇక్కడ ఉంటే కదా! అది ఋషుల యొక్క సమక్షంలో 24 ఏళ్ళు సాధన చేయించేవారు. అప్పుడు కాని రాదు అది. అందుచేత మీరు ఆవేదన ఏమీ చెందిపోనక్కర్లేదు. మనం బీజాలు మాత్రమే వేసుకుంటున్నాం.కాని ఆ బీజాలకి మీ సహకారం ఉంటే చాల బాగుంటుంది.ఇదీ నేర్చుకుంటున్నాం. స్లిప్ అవుతూ ఉంటాం. అనేకసార్లు స్లిప్ అవుతూ ఉంటాం. ఋషులే స్లిప్ అయ్యారు అంటే వాళ్ళ స్థాయితో మనం పోల్చుకోవద్దు. వాళ్ళస్థాయివేరు.కాని చెప్పేటటువంటి విషయం ఏంటి అంటే, '***స్లిప్ అయిపోతాం కనుక మేము చెయ్యం' అనకండి.***

చాలమంది స్నేహితులు, కాశీలో ఒక అద్భుతమైన మాట చెప్పేవాళ్లు. గురువుగారి పని చేయాలని ఉంది మాష్టారూ, కాని అహంకారం వస్తుందేమోనని, చెయ్యటంలేదు. అందులో ఉన్న ఫూలిష్‌నెస్ మీకు అర్థం అయ్యిందా? ఆల్‌రెడీ అహంకారం వచ్చేసింది. ఆ భేషజం, రోగం పోవడానికి ***"అచ్యుతా, అనంతా, గోవింద"*** అనే నామసంకీర్తన భోజనానికి ముందు ఒక పది నిమిషాలు చేయటం అలవాటు చేసుకోండి. భోజనానికి పదిహేను నిమిషాలు ముందర వచ్చి కూర్చోండి. కూర్చున్నాక సంకీర్తన చేయండి.

***అచ్యుతానంతా, గోవిందా నామోచ్చారణ భేషజాత్।***
***నశ్యంతి సకలా రోగాః సత్యం సత్యం వదామ్యహమ్॥*** (అగ్నిపురాణం)

దానిని ఆధునిక విజ్ఞానంతో ప్రపంచానికి అందించినటువంటి ఒకవ్యక్తి ఉన్నాడు.***"అచ్యుతా, అనంతా, గోవింద"***. ***"C.V.V."*** ఇంగ్లీషు అక్షరాల ద్వారా ***ఆ అనంతమైన మార్పు తీసుకొచ్చి పెట్టాడు.*** కాని ***అచ్యుతా, అనంతా, గోవిందకి C.V.V.కి లింక్ ఏంటి?*** C.V.V. అక్షరాలు మూడు కలిపేస్తే నామాలు వస్తాయి. మళ్ళీ నేను గురుసత్తా గురించే చెప్తున్నాను. అది దాటి ఎక్కడ కెళతాం? M.A. డిగ్రీ గురుచేతనత్వమే కనుక అదే చెప్తున్నాను నేను. దాన్ని అవగాహన చేసుకుని, ఆ అచ్యుతా, అనంత, గోవింద అనే నామాలలో ఉన్నటువంటి ఆరోగ్యాన్ని, శక్తిని గుర్తించండి. అందుచేత***C.V.V. అంటే రోగాలు నయం అయిపోతున్నాయి.*** అనని వాళ్ళ సంగతి? అద్భుతగుల్తున్నారు ఎక్కడో, పరుసవేదితో ఇనుము టచ్ అవ్వాలి అంటే, దానిమీద బట్ట ఉండకూడదు. ఏ బట్ట ఉంది? నేను**,** శరీరము అనే బట్ట మిమ్మల్ని వేపుకు తింటోంది. అది వదలనంత వరకు 'అచ్యుత, అనంత, గోవింద' కూడ ఏమీ చేయలేడు.

------ స్వస్తి -----



# గురుచేతనత్వము - వాటి స్థాయిలు

**Date : 2-11-99** **6-15 to 7-20 P.M.**

## గురువులు 14 మన్వంతరాలను దాటినవారు :

గురుచేతనత్వం గురించి సిద్ధాంతపరమైన అవగాహనను ఏర్పరచుకోవడానికి ఈ క్లాసులు చెప్పబడుతున్నాయి. వీటిని ప్రాక్టికల్‌గా ప్రస్తుతం మీరు చేయలేరు. ఎందుచేత నంటే, ప్రాక్టికల్‌గా గురుచేతనత్వము యొక్క ఫలితము మీకు రావాలి అంటే; మీరు పదునాల్గవ మన్వంతరంలో *ఉండాలి. గురువులు అందరూ అక్కడి వాళ్ళు, అది దాటిన వాళ్ళు కూడ. మీరు మిడిల్‌లో (మధ్యలో) ఉన్నారు. అందువల్ల మీరు సిద్ధాంతాన్ని అర్థం చేసుకోండి. చెప్పబడుచున్న విషయము సిద్ధాంతపరంగా మీకు అర్థం అయితే చాలు. ఒకడు పదోక్లాస్‌లో ఉన్నాడు, ఇంటర్‌మీడియేట్ పదికంటె పెద్దక్లాసు; B.SC., ఇంటర్ మీడియేట్‌కంటే పెద్దది; M.SC., B.SC కంటె పెద్దది; Ph.D అన్నిటి కంటే పెద్దది. ఈ అవగాహన ఉంది కదా! కాని అందులో మీకు జ్ఞానం ఉందా లేదా అనేది కాదు ప్రశ్న. ప్రశ్న ఏమిటి అంటే-సూచిక మీకు అర్థం అయ్యిందా లేదా! మీరు అది ఈ *58* రోజులలో అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చేసుకోండి.(*మన్వంతరాలకు E.K. బుక్ నుండి చూసి వ్రాయాలి.)

## గురుచేతనత్వం అర్థం చేసుకోవడానికి సూచిక :

ఎవరు ఉచితంగా మాట్లాడుచున్నారు? ఎవరు అనుచితంగా మాట్లాడుచున్నారు? శాస్త్రం ఏమిటి? అశాస్త్రం ఏమిటి? భారతీయ ఋషి సాంప్రదాయం దేనికి సమర్థత నిస్తుంది? అనేవి ముందు మీరు తెలుసు కోవాలి. అందుచేత సిద్ధాంత పరంగానైనా మీరు దాన్ని అవగాహన చేసుకోవాలి. ***సిద్ధాంత పరంగా అవగాహన చేసుకోవటానికి కావలసి నటువంటి మానసికస్థితి మనం తెచ్చుకోవాలి. అది ఆధునిక విద్యలో లేదు.*** అందుచేత ఎంతగొప్ప వాడైనా, ఎంత పెద్ద డిగ్రీలు సంపాదించుకున్నా ఆ మానసిక స్థితి, ఆ ప్రశాంతమైన మానసిక స్థితి చాలా అవసరము.

## గురుచేతనత్వాన్ని మీలో నింపే ప్రయత్నం :

ఈవిషయాన్ని ఎన్నిసార్లు చెప్పినా మీకు అర్థం కావటంలేదు. ఆ చేతనత్వం మీలోకి పంపించే ప్రయత్నం; అది అర్థం చేసుకోండి మీరు. ***బాహ్య జగత్తులో ఏ వస్తువయినా మిమ్మల్ని ప్రభావితం చేస్తే కుదరదు, నటన ఉండాలి తప్ప; ఏదీ మిమ్మల్ని ప్రభావితం చేయ కూడదు.*** ఎందుకు నటన? అది లేకపోతే ' ఏమన్నా పట్టించుకోరులే అనే' వాళ్ళు నెత్తికెక్కుతారు. అందుకని మధ్యన irritate (కోపము తెచ్చుకునే) అయ్యే నటన ఉండాలి.

***మిమ్మల్ని బాహ్యపరిస్థితులు, ఏ విధమైన పరిస్థితు లయినా బాధపెట్టకూడదు;*** ఏవయినా సరే; జయాప జయాలు కావచ్చు, లాభాలాభాలు కావచ్చు, శీతోష్ణాలు కావచ్చు; అవి మిమ్మల్ని కంగారు పెట్టకూడదు. దీనికోసం మీరు కొంచెం తీవ్ర ప్రయత్నం చేసుకోవాలి. ఎందుచేత? ఈ 58రోజులలో చేసే తీవ్ర ప్రయత్నాలు, ***ఈ సంస్కారాలు మీతో పాటు కొన్ని కోట్ల సంవత్సరాలు ఉంటాయి.*** ఇంకొకసారి మీకు ఈ అవకాశం దొరకదు. మీరు మళ్ళా చేస్తాను అంటే - మళ్ళా రాదు 1999; ఈ పృథ్వీలో మాత్రం మళ్ళా రాదు; ఏ పృథ్వి





లోనూ రాదు. మీరు మళ్ళా అంత వెనక్కి వెళ్ళిపోతే అథో లోకాలకి విసిరి పారేస్తానన్నాడు కృష్ణుడు. ఆ కాలము వచ్చింది; మీకు కన్పిస్తూనే ఉంది. మీరు paper చూస్తుంటే తెలుస్తుంది; ప్రతీరోజు హత్యా సంఘటనలే ఉంటాయి.

## ధ్యానము యొక్క మహిమ :

ప్రతి 1000మందికి పదిమంది ధ్యానులు ఉంటే అలాంటి సంఘటనలు జరుగవు. న్యూజిలాండ్‌లో మహర్షి ఎఫెక్ట్ అని ఇప్పటికీ ఉంది; అది slum areas లో రోజుకు పది, పన్నెండు మర్డర్స్ చేస్తే కాని అక్కడివారికి అన్నం అరగదన్నమాట. అలాంటి వ్యక్తులు, మహేష్‌యోగి ధ్యానం గురించి విన్నారు. ఎంతో గొప్పగా చెబుతారు కదా? మా ఊరికి మీరు ఏమయినా చేయగలరా? అని ఆ ఊరి మేయర్ మహేష్ యోగిని (ధ్యానం గురించి) అడిగాడు. మీరు చెప్తే చేయగలను అన్నాడు ఆయన. ఒక ఈక్వేషన్ ఉంది. ఆ ఈక్వేషన్ ప్రకారం కావలసిన ప్రభావాన్ని తీసుకు రావడానికి ఎంతమంది ధ్యానం చేయాలో ఉంటుంది. అందుకని పురుష సూక్తము కంఠతా పట్టమంటున్నాను.

ప్రొద్దున్న, సాయంత్రం ఒక విశిష్టమయిన సంఖ్యగల అభ్యాసుల చేత ధ్యానం చేయించాడు. ఒక ఆరు నెలల తరువాత అక్కడివారు అందరూ మంచి వాళ్ళు అయిపోయారు. అక్కడ పోలీసులకు పని లేకుండా పోయింది. ఆ ఊరివాళ్ళకు అనుమానం వచ్చింది, మనుషులు వాళ్ళంతట వాళ్ళే మారి పోయారేమో అని డౌట్. ధ్యానం మాన్పించేశారు, సమస్య మళ్ళీ మొదటికి వచ్చింది.

ధ్యానము యొక్క గొప్పదనము-అది మిమ్మల్ని ఎలా మారుస్తుందో, మీకింకా తెలియదు. అందుచేత మనకి తెలిసున్న కుటుంబా లలోనే -

ధ్యానం చేయని కుటుంబాలను గమనిస్తే-మీరు ఎంత లాభంలో ఉన్నారో మీకు అర్థం అవుతుంది. ఎత్తి ఎందుకు చూపను అంటే-వాళ్ళు బాధపడతారు కనుక. ఇక్కడకు రాని వాళ్ళ కుటుంబాలలో నానా గందర గోళాలు జరుగుతున్నాయనుకోండి; వచ్చి ఉంటే గందరగోళాలు జరగవేమో! గందరగోళం జరగదనికాదు, అక్కడే వాళ్ళు నియమం ప్రకారం చేసుకున్నా గందరగోళం జరగదు. మీ ఇళ్ళల్లో చేసుకుంటే ఇక్కడ వచ్చినంత ప్రభావం రాదు, సహజంగా రాదు.

**గురుచేతనత్వం అర్థం అయితే కోట్ల సంవత్సరముల పరిణామ క్రమం తెలుస్తుంది :**

గురుచేతనత్వములో మీరు మాస్టర్ అవ్వాలి అంటే-గురు చేతనత్వంలో,'**గురువుల మీద**' అథారిటీ రావాలి; ఇప్పుడున్న గురువుల మీదే కాదు, రాబోయే గురువుల మీద కూడ అథారిటీ రావాలి; వస్తుంది; కష్టపడాలి. కనీసం ఇక్కడ ఉన్నప్పుడు, మిగతా పనులు అన్నీ మానుకొని, మీకు బాధ్యతలు ఏవైనా అప్పచెప్పబడి ఉంటే - ఆ బాధ్యత మీది. ఆ బాధ్యతలు వదిలి ఇది చేయమని చెప్పటం లేదు. 58రోజులలో కొన్ని కోట్ల కోట్ల ... కోట్లు అనుకుంటామో నాకు తెలియదు. అది అనంతమైన కాలము, పరిణామక్రమంలో జరిగేది అంతా కూడ మీకు తెలిసిపోతుంది. *దానికి నాది గ్యారంటీ*. అన్నీ తెలుస్తాయి; దానిని మీరు ఏ లెవెల్‌లో ఉపయోగించుకుంటారు? తరువాత తరువాత తెలుసుకుందాము. కాని మీరు నిజంగా కష్టపడగలిగితే. విపరీతమైన కష్టాలు వద్దు. రాత్రుళ్ళు మేలుకొని ఆరోగ్యం పాడు చేసేసుకొని, ఆహారం సమానంగా తీసుకోక పిచ్చి పనులు చేశారనుకోండి, మొదటికే మోసం వస్తుంది. *"సమత్వంయోగ ఉచ్యతే": **ఆహారం సమానంగా తీసుకోండి; కావలసినంత పరిమాణంలో తీసుకోండి. నిద్ర ఎక్కువా పోవద్దు. తక్కువా పోవద్దు;*** ఇదంతా కూడా కృష్ణుడు చెప్పిన నియమాలే.





**"యుక్తాహార విహారస్య యుక్త చేష్టస్య కర్మసు**
**యుక్త స్వప్నావ బోధస్య యోగోభవతి దుఃఖహా" ॥** (భ.శ్లో 6-17)

*భావము:- మితమైన ఆహారములు. మితనిద్ర. మెలకువ గల వానికి కర్మల యందు ఉచిత రీతిని చరించువానికి. ఈ యోగము ఫలిస్తుంది!*

**యుక్తాహారము అంటే :**

యుక్తమయినటువంటి ఆహారము. యుక్తమయినటు వంటిది అంటే గురుదేవులు ఎప్పుడూ చెప్పేది - ***ఆహారం తినగానే నీవు పరిగెత్తగలిగితే కరెక్ట్ గా తీసుకున్నావని.*** ఆహారం తీసుకున్న వెంటనే నిద్ర పోవాలనిపించింద నుకోండి - ఎక్కువ తీసుకున్నట్లు; ఆహారం తీసుకున్నా నీర్సంగా ఉందనుకోండి - ఆహారం తక్కువ తీసుకున్నట్లు. మీ ఆహారం యొక్క పరిమాణం మీరు నిర్ణయించుకోండి. ఏ డాక్టర్‌ని అడగక్కరలేదు. ఎవరి ఆహారపు కొలతలు వాళ్ళవి. భీముడి కొలత భీముడిది. అర్జునుడి కొలత అర్జునుడిది కదా! అందుచేత అడుక్కొని తెచ్చినది కూడ అతనికి సగం (Half) వెళ్ళిపోవాలి. అది అతనికి యుక్తము. అర్జునుడు అంత తింటానని అన్నాడనుకోండి. రెండవ రోజు అర్జునుడు లేవడు. అందుచేత ఆహార నియమాలను జాగ్రత్తగా పాటించుకోండి. మళ్ళీ మళ్ళీ నేను చెప్పలేను. కాని మీరు ఆ సమత్వాన్ని పాటించుకోకపోతే రాబోయే క్లాసుల్లో చాలా చాలా నష్టపోతారు. ఆ క్లాసెస్‌కంటే ముఖ్యమయినది ఏమిటంటే -నేను ఏదైనా ఒక సూచన మైక్ ద్వారా ఇస్తే అది అందరికీ సంబంధించినది. అది ఈ 58 రోజులు మీరు చేస్తూనే ఉండాలి. రెండవరోజు ఇంకొక టేదైనా చెప్పాననుకోండి; ఇది మానేసి అది చేయమని కాదు; ఇది చేస్తూ అది చేయండి. అందుచేత ఇపుడు అదనంగా చేయాల్సింది ఏమిటో అర్థం అయ్యింది కదా! పురుషసూక్తం 12 సార్లు, శ్రీ

సూక్తం 12 సార్లు స్వరముతో, క్యాసెట్‌పెట్టి కలిపి గొంతుకెత్తి నేర్చుకోండి.. సంస్కార శాలలోనే.

### ఆధునిక విద్యయొక్క పరిస్థితి :

మనం నేర్చుకుంటున్న ఆ విద్య, *Post Graduation in Masters Consciousness* గురుచేతనత్వంలో మీరు అథారిటీలు కావాలి. అథారిటీలు కావాలి అంటే - ఈ ఆధ్యాత్మిక జగత్తులో ఏమతానికి సంబంధించిన వాణ్ణైనా, దేశానికి సంబంధించిన వాణ్ణైనా మీరు చూశారనుకోండి; వాడితో రెండు నిముషాలు మాట్లాడారనుకోండి; వాడు ఎవడో, వాడికీ విషయం వచ్చునో లేదో మీరు తెలుసుకోగలగాలి. రెండు మూడు నెలల క్రిందట రాత్రి 10.30ని॥లకి. ఒక వ్యక్తి వచ్చాడు నా దగ్గరకి. "మాష్టారూ! మీ గురించి వైజాగ్‌లో ఎవరో చెప్పారు. మిమ్మల్ని చూసి పోదామని వచ్చాను అన్నాడు." భలే ముహూర్తం ఎన్నుకున్నాడు, వాడికది సాధారణ టైమ్ కాబోలు, మనమేమి చేస్తాం? సరేబాబు రా! అని, కూర్చున్నాము. కూర్చున్న తరువాత "గాయత్రి అంటే నాకిష్టమండి. నేను కూడ గాయత్రి చేస్తాను" అన్నాడు. నేను ఊరుకోవచ్చు కదా! ఊరుకోకుండా, అయితే ఒకసారి గాయత్రి పలకండి అన్నా. పాపం! అతనికి తెలియదు. ఏం గాయత్రి చేశాడో? గాయత్రి చేశాను అనటం వేరు, పూర్తిగా పలకడం వేరు కదా! మన ఆధునిక విజ్ఞానము ఎలా ఉంది అంటే - మీకు 30% మార్కులు వస్తే మీరు పాస్. ఆ విద్య యొక్క నీచస్థితి అర్థం చేసుకోండి. ఏదయినా విద్య ఎంతరావాలి మీకు? సంపూర్ణంగా రావాలి. అంటే 100 కి 100 రావాలి. కాని మీరు 30% కి పాస్ అంటున్నారు. అంటే మీకు వచ్చింది ఎంత? 1/3. అవిద్య!!! అసలు విద్య అనేది ఎలా ఉంటుంది అనే అనుమానం ఎవరికీ కూడా రావటంలేదు. అసలు 100కి ఒక్క మార్కు తక్కువ వచ్చినా వాడు ఫెయిల్ అనే నియమం పెట్టారనుకోండి, అసలు ఎవరూ పాస్ కారు. కాని -





*పూర్ణాత్, పూర్ణముదచ్యతే*

*పూర్ణస్య పూర్ణమాదాయ, పూర్ణమే వావిష్యతే!'*

### ఆధ్యాత్మిక విద్య క్రమక్రమంగా రాదు :

కాని ఈ గురు చేతనత్వం యొక్క విద్య వస్తే పూర్తిగా వస్తుంది, లేకపోతే రాదు. అది అర్థం చేసుకోండి. అందుచేత ***మీరు ఆధునిక విజ్ఞానంతో పోల్చుకొని, ఆధ్యాత్మికవిద్య క్రమక్రమంగా వస్తుంది అని అనుకుంటే రాదు మీకు.*** ఆ తేడా మీరు చాలా జాగ్రత్తగా - గురుచేతనత్వంలో అర్థం చేసుకోండి. మీరు 70 ఏళ్ళు సాధన చేయండి; ఒక నిమిషం సాధన చేయండి; ***ఆ స్థితికి వెళ్ళిపోయిన తరువాత - 70ఏళ్ళు సాధన చేసినవాడూ, ఒక్క నిమిషంలో సాధనచేసి వెళ్ళిన వాడూ ఒక్కటే.*** వాళ్ళ జ్ఞానంలో తేడా ఉండదు. భౌతిక విద్యలలో ఒక్కమార్కు సంపాదించుకున్న వాడికీ, 100 మార్కులు తెచ్చుకున్నవాడికీ ఖచ్చితంగా తేడా ఉంటుంది. 99% తేడా ఉంటుంది. కాని **ఒక్క నిమిషంలో ఆధ్యాత్మిక జగత్తులో ప్రవేశించిన వాడికీ, 99 సంవత్సరాల తరువాత ఆధ్యాత్మిక జగత్తులోకి ప్రవేశించిన వాడికీ- చేతనత్వంలో ఏమీ తేడా ఉండదు.** వాళ్ళ సామర్థ్యంలో ఏమీ తేడా ఉండదు. అందువల్ల ఆధునిక విద్యతో, ఆధ్యాత్మిక విద్యను పోల్చలేము. ముందు అది అర్థం చేసుకోవాలి.

### అనుభూతిని వర్ణించేందుకే :

అందుచేత యూనివర్సిటీ డిగ్రీలు లాగ, మనం కూడా డిగ్రీలు పెట్టినంతమాత్రాన-మీ యొక్క ఆధ్యాత్మికత యొక్క పరిపూర్ణతలో తేడా రాదు. మీ యొక్క అవగాహనలో తేడా వస్తుంది. ఎలాంటి అవగాహనలో తేడా వస్తుంది? ఉప్పునోట్లో వేసుకున్నాడు: ఉప్పగా ఉంది. ఒక వ్యక్తి ఆ ఉప్పగా ఉన్న దానిమీద ఖండ కావ్యం రాయగలిగాడనుకోండి. ఇంకొకడు

రుచి చూసి ఏమీ వ్రాయలేడు. కాని వాళ్ళ అనుభూతిలో తేడా ఉందా? అనుభూతిలో తేడా లేదు. ఇద్దరూ అదే ఉప్పు రుచిని అనుభవించారు. కాని ఒకడు ఆ ఉప్పు యొక్క రుచిని పేజీలు పేజీలు వర్ణించగలిగాడు. ఆ తేడా వస్తుంది మీకు, అంతే! సప్తఋషి వేద విశ్వవిద్యాలయంలో ఇవ్వబడిన సర్టిఫికెట్స్ ఏమి చేస్తాయి అంటే, ఆ దివ్యానుభూతిని దశలవారీగా అంటే - -సర్టిఫికేట్ కోర్సు వారు ఒక విధంగా అర్థం చేసుకొని చెప్పగలరు, డిప్లమా కోర్సువారు ఇంకొకరకంగా అర్థం చేసుకొని చెబుతారు. దానిని, B.A.. డిగ్రీ వాడు ఇంకొక రకంగా చెప్పగలడు కాని M.A Degree వాడు పరిపూర్ణంగా చెప్పగలడు, 8th class చదివే వాడికి –10th class వాడు "నా కంటే ఎక్కువ చదువుకున్నాడని" తెలుసు. B.SC. చదివినవాడికి "నాకంటే Ph.D. వాడికి చాలా ఎక్కువ వచ్చునని" తెలుసు. కాని ఎంత వచ్చిందీ తెలియదు. ఆ మానసిక స్థితి మాత్రమే, ఈ 58 రోజులలో వస్తుంది. ***పరిపూర్ణత రాదు, రావచ్చు కూడ. నేనేమి చెప్పగలను? ఎవరు ఏ మానసిక స్థితిలో కూర్చుంటారో?*** కూర్చుండిపోయి ఆ మహానిర్వాణ స్థితికి వెళ్ళిపోతారో చెప్పలేము. వెళుతున్న వాడికి, వెళ్ళగలిగేటటువంటి సంస్కారం మనం ఏర్పరచగలిగినా చాలు.

## ఆధ్యాత్మిక విద్యలో అవగాహనను మూడు దశలలో ఏర్పరచుకోండి :

ఇప్పుడు ఎలా ఉంది అంటే - **మన పిల్లలు** ఎవరయినా వెళ్ళిపోయి కూర్చొని ***ధ్యానం చేస్తాం అంటే, మనకు బెంగ;*** వాడిని ధ్యానం మాత్రం చేయనీయం; మిగతాది ఏమయినా చేయనిస్తాము. పైగా మా వాడు రౌడీ అయినా ఫరవాలేదు మాస్టారు, ధ్యానం మాత్రం చేయకూడదు అని వాళ్ళు చెబుతారు కూడ. వద్దు అది. ఆ సంస్కారాన్నైనా మీరు ఈ 58 రోజులలో నేర్చుకోగలిగితే చాలు. ఎందుచేత? ***రాబోయే యుగంలో అలాంటి పిల్లలు ఎక్కువ*** కనుక. నేటి పిల్లల కలాంటి విద్యలేదు. ఆవిధమయి నటువంటి





చర్చలు చేసేటటువంటి కుటుంబాలు లేవు. కనీసం మీరు అలాంటి కేంద్రం ఏర్పరచగలిగితే చాలు. అది నా కోరిక. అంతకంటే పెద్ద కోరికలేం లేవు నాకు. ఆ కోరిక యొక్క అంతరార్థాన్ని మూడు దశలలో అర్థం చేసుకోవటానికి ప్రయత్నించండి.

## షిర్డీసాయి జీవితంలో గుఱ్ఱం ప్రాముఖ్యత :

మొట్టమొదటి స్టేజి ఏమిటి అంటే గుఱ్ఱము. షిర్డీసాయి యొక్క జీవిత చరిత్రలో గుఱ్ఱము యొక్క ప్రాధాన్యత మనం గుర్తించటం లేదు. మేకను కొన్నాక, శిష్యులు వద్దు అంటే ఇచ్చేసాడు కదా! పాము, కప్ప కొట్టు కుంటుంటే వేరుచేశాడు. కాని గుఱ్ఱాన్ని ఉంచుకున్నాడు. ఎంతలా ఉంచుకున్నాడు? దానికి దెబ్బతగిలితే ఈయనకు దెబ్బ తగిలింది. మరి మేకకు, కుక్కకు దెబ్బ తగిలితే చూపించవచ్చు కదా ఆయన! శ్యామసుందర్‌కి తగిలితేనే చూపించాడు. ఎందుకలా చేశాడు?ఆ స్థాయిని అర్థం చేసుకోండి.

## గుఱ్ఱము మూర్తీభవించిన చేతనత్వ రూపము :

గురువుల యొక్క జీవితంలో గుఱ్ఱముల యొక్క పాత్ర: ఎందుకు గుఱ్ఱముల యొక్క పాత్ర అని చెబుతున్నాను? శక్తి హీనమయినటువంటి జీవితం ఎందుకూ పనికి రాదు అంటూ-శక్తిని ఎప్పుడూ కూడ మనము గుఱ్ఱముల ద్వారానే లెక్కబెడతాము. ఆధునిక విజ్ఞానంలో కూడ వాడు పెద్ద మిషిన్ కనిపెడతాడు. దాని పవర్ ఎంత అంటే హార్స్‌పవర్ అంటాడు. అంతేకదా! 0.5 హార్స్‌పవర్ T.V.S లు అవి. అంటే సగం గుఱ్ఱాలన్నమాట అవి. పూర్తి గుఱ్ఱాలు కూడ కావవి. అందుచేత గుఱ్ఱము అనేటటువంటి ప్రాణ-శక్తి యొక్క మూర్తీభవించినటువంటి రూపము. మళ్లీ మళ్ళీ ఆ పదాన్ని అర్థం చేసుకోండి. ప్రతీ ప్రాణి, మీరు, దోమ, ఆ గడ్డి, ఆఖరికి ఆ గడ్డి

యొక్క పుల్లలు కూడ (మొక్క పీకారనుకోండి చిన్న ముక్క చేతికొస్తుంది). ఇవి అన్నీ కూడా ఘనీభవించిన చేతనత్వ రూపాలే. ఇది మీరు ఆధ్యాత్మిక జగత్తులో ప్రవేశించాలను కుంటే గుర్తుంచు కోవలసిన విషయం.

**ప్రతిదీ మూర్తీభవించిన చేతనత్వము అనే అవగాహనే సమ దర్శనము :**

ఆ గురు చేతనత్వం ఎలా ఉంటుందో చెబుతున్నాము.

***అఖండ మండలాకారం-వ్యాప్తంయేన చరాచరమ్***

**యత్పదం దర్శితం యేన-తస్మై శ్రీ గురవే నమః".**

అది అర్థం చేసుకోండి. ఎక్కడ, ఎక్కడ మీకు ఏ కణము కన్పించినా; ఆఖరికి ఆ సాలెగూడు యొక్క చిన్న దారం కూడ-మూర్తీభవించినటు వంటి చేతనత్వమే. ***ప్రతీదీ మూర్తీభవించినటువంటి చేతనత్వమే అనే అవగాహనకు మీరు రావాలి.*** ఇంక మూర్తీభవించినటువంటి చేతనత్వం అని ఎప్పుడైతే అన్నామో - ఐదు టన్నుల బంగారం ముద్ద ఉన్నా, చిన్న బంగారం కణం ఉన్నా, బంగారం బంగారమే. ఐదు టన్నుల బంగారపు ముద్దకి ఏ లక్షణాలు ఉంటాయో, ఏ గుణాలు ఉంటాయో - ఆ బంగారం యొక్క రేణువుకి కూడ అవే లక్షణాలు ఉంటాయి. అందుచేత గీతలో ఏమి చెబుతాడు

**"విద్యావినయ సంపన్నే బ్రాహ్మణే గవిహస్తిని**

**శునిచైవ శ్వపాకే చ పణ్డితాః సమదర్శినః"**

(గీత 5 అ - 18 శ్లో.)

*భావము:- యధార్థ జ్ఞానము కలవాడగుటచే వినమ్రుడయిన యోగి విద్యా వినయములతో కూడిన బ్రాహ్మణుని, ఆవును, ఏనుగును, కుక్కను, కుక్కమాంసము తిను చండాలుని సమానమైన దృష్టితో చూచును.*

సమదర్శనము అంటే-ఐదు టన్నుల బంగారము, ఒక చిన్న బంగారపు ముక్క-ఒక్కటే అని కాదు. అందుచేత నువ్వు ఐదు టన్నుల





బంగారాన్ని వదిలేసుకొని, చిన్న బంగారం ముక్క తీసుకోమని అంటంలే వాళ్ళు. కాని క్వాలిటీ కనుక మీరు చూసుకుంటే, చేతనత్వాన్ని కనుక మీరు అర్థం చేసుకుంటే, **'విద్యావినయ సంపన్నే బ్రాహ్మణే'** అలాంటి బ్రాహ్మణ త్వము పొందిన వారయినా, **"శుని చైవ శ్వపాకే చ పణ్డితా సమదర్శి నః":** మళ్ళా ఇక్కడ రెండు ప్రాణుల గురించే చెబుతాడు. గవి అంటే ఆవులు, హస్తి అంటే ఏనుగు. ఎందుకు అవి రెండే చెప్పాలి? తరువాత కుక్క. ***'శ్వపాకే చ,'*** ఇది మీరు చాలా బాగా అర్థం చేసుకోండి.

**ఒక వస్తువు చేతనత్వం పొందినప్పుడు ఆ వస్తువులే మీ దగ్గరకి వస్తాయి :**

గురుచేతనత్వము అర్థం చేసుకోవాలంటే కుక్క యొక్క చేత నత్వము, ఆవు యొక్క చేతనత్వము, ఏనుగు యొక్క చేతనత్వము, గుఱ్ఱము యొక్క చేతనత్వము మీకు అర్థం అవ్వాలి. గుఱ్ఱం మీద ఎక్కటం కాదు, చేతనత్వం అర్థం అవ్వాలి. కాని తమాషా ఏమిటంటే - ఆ చేతనత్వము ఎప్పుడయితే మీకు అర్థం అవుతుందో, ఆ వస్తువులు మీ దగ్గరకు వస్తాయి. మీరు తప్పించుకోలేరు. దానికి డబ్బు అక్కరలేదు. మీరు వాటిని ఎలా పోషించాలో తెలియాల్సిన పని లేదు. మీ చేతనత్వము, ఆ చేతనత్వముగా మారుతుంది. గురుచేతనత్వస్థాయిలో ఇవి నాలుగు స్థాయిలు.

ఆ నాలుగు స్థాయిలు చాల జాగ్రత్తగా అర్థం చేసుకోండి. కుక్క, ఆవు, ఏనుగు, గుఱ్ఱములు. వీటికి -

**"చాతుర్వర్ణ్యంమయా సృష్టం, గుణకర్మ విభాగశః"**

**తస్య కర్తార మపి మాం విద్ధ్యకర్తార మవ్యయమ్॥** (గీత 4.అ-13శ్లో)

*భావము:- సత్త్వ రజస్తమో గుణముల ననుసరించి - వారు చేయు కర్మల ననుసరించి. నాలుగు జాతుల వారిగా విభజించితిని. నేను ఆనాలుగు వర్ణములను సృజించిన కర్తనైన నేను మార్పు లేనివాడగుటచే వానిని సృజింపనే లేదని తలంచుము.*

## చేతనత్వస్థాయికి వర్ణాశ్రమాలకు సంబంధం :

ఆ లింకుని అర్థం చేసుకోండి. ఈ నాలుగు కూడ ప్రతీ గురు చరిత్రలో, ఎక్కడో అక్కడ తగులుతాయి మీకు. గురువు ఎవరైనా కావచ్చు: మతాలతో సంబంధం లేదక్కడ. ఈ జంతువులు ఒక విశేషమయిన మతానికి చెందిన జంతువులు కావు. మనిషికే మతాలు ఉన్నాయి. కాని జంతువులు ఇంకా ఆస్థాయికి ఎదగలేదు మతాల పేరుతో కొట్టుకోవటానికి. అందువల్ల ఇవి ఎక్కడెక్కడ ఉంటాయో అవి చూడండి. కుక్కలు, గుఱ్ఱములు, ఆవులు, ఏనుగులు అనేవి - ఆధ్యాత్మిక జగత్తులో ఒక వ్యక్తి యొక్క విశేషమయిన స్థాయిని తెలుపుతాయి. వారి చుట్టు ప్రక్కల ఉన్నటువంటి ప్రాణులను చూస్తే మీకు తెలుస్తుంది. మనిషిని చూస్తే ఏమి తెలుస్తుంది? మనిషి ఎలాగయినా ఉండవచ్చు; పైకి ఒకలాగ ఉండవచ్చు, లోపల ఇంకొకలాగా ఉండవచ్చు ప్రాణి జగత్తులో. మిగతా జంతు జగత్తులో మాత్రం అలా ఉండదు. ఈ చేతనత్వపు స్థాయికీ వర్ణాశ్రమ విధానానికీ ఉన్న లింక్ పట్టుకోండి.

## వర్ణాశ్రమ వ్యవస్థకి, పుట్టుకకి లింక్‌లేదు :

భారతీయ జీవిత విధానానికి, వర్ణాశ్రమ వ్యవస్థకి డైరెక్ట్ లింక్ ఉంది. వర్ణాశ్రమ వ్యవస్థ *లేకపోతే భారతీయ జీవిత విధానము లేదు.* కాని మన *దౌర్భాగ్యము ఏమిటంటే వర్ణాశ్రమ వ్యవస్థ పుట్టుకతో లింక్ అయ్యింది.* కాని మన ఋషుల చరిత్రలు చూస్తే *వర్ణాశ్రమ వ్యవస్థకి, పుట్టుకకి లింక్ లేదు.* అసలు ఎక్కడ లింక్ ఉంది? గాయత్రి మంత్రం ఎవరు దర్శించారు అంటే - విశ్వామిత్రుడు అంటారు. విశ్వామిత్రుడు ఎవరు? క్షత్రియుడు; బ్రాహ్మణుడు కాదు. మరి బ్రాహ్మణత్వం పొందాడా లేదా? ఋషులను





క్రిటిసైజ్ చేయడానికి, మన యొక్క పుస్తకాలలోని లోపాలను వెతకటానికి మనం ఇక్కడ కూర్చోలేదు.

## *భారతీయ జీవిత విధానంలో మానసిక స్థితిని బట్టి పేరు :*

మన యొక్క భారతీయ జీవిత విధానములోని గొప్పదనం ఏమిటి అంటే - నువ్వు ఒక మానసిక స్థితికి ఎదుగుతూపోతూ ఉంటే నీకు పేర్లు మార్చేస్తారు వాళ్ళు. దానికై నీవు ఎంత క్రౌర్యం చూపించినా వాళ్ళు లొంగరు. నువ్వు ఆస్థితికి వెళ్ళితేనే ఆ బిరుదు ఇవ్వబడుతుంది., నేను పది కోట్లు పార్టీ ఫండ్ ఇచ్చేస్తాను, ఆ బిరుదు ఇవ్వండి అంటే - ఇవ్వరు వాళ్ళు. ఎందుచేత? అది ఒక చేతనత్వపు స్థాయి. నేను సూర్యుడిని అని అగ్ని పేరు పెట్టుకున్నా, సూర్యుడన్న పేరున్న అగ్ని, సూర్యుడిలా వెలుగుతుందా? పేరేకాని సూర్యుడు మాత్రం కాదు. మనం సూర్యుడిని అగ్ని అన్నాం. వాడి తేజస్సు ఏమి తగ్గుతుంది? అందువల్ల గురువులని మనం ఏ దృష్టితో చూస్తున్నాము అనేది వాళ్ళకు పట్టదు.

## వర్ణాశ్రమ వ్యవస్థ నశించడానికి కారణము :

*వర్ణాశ్రమ వ్యవస్థ అనేది నాలుగు విశేషమయిన మానసిక స్థితులను* ***గురించి చెబుతుంది. ఆ నాలుగు విశేషమయిన మానసిక స్థితులు ఉన్న వ్యక్తులే ఆధ్యాత్మిక జగత్తులోకి ప్రవేశించటానికి అర్హులు.*** మిగతా వాళ్ళు ఎవరూ కూడ ఆధ్యాత్మిక జగత్తులోకి ప్రవేశించలేరు - వాళ్ళు ఎంత గొప్ప వాళ్ళయినా సరే. రావణాసురుడు ఉన్నాడు; వాడి గొప్పతనంలో ఏదయినా లోపం ఉన్నదా? కాని వాడిని బ్రాహ్మణుడు అనం. బ్రాహ్మణపుత్రుడే. కాని ఏమని పిలుస్తున్నాము? వాడి సామర్థ్యాన్ని కించపరచడం లేదు; అటువంటి అద్భుత మయిన వ్యక్తి పుట్టాడు. 'నభూతోనభవిష్యతి' అంటున్నా కూడ ఏమంటున్నాం

అతనిని - రాక్షసుడు అంటున్నాము. అదే భారతీయుల యొక్క గొప్పదనం. ఎంత గొప్పవాడయినా సరే నీవు ఏ స్థాయిలో ఉంటే, అదే స్థాయిలో, ఆ పేరు పెట్టే మిమ్మల్ని పిలుస్తాము. ***భారతీయ జీవిత విధానంలో ఎట్టి పరిస్థితులలోను సవరింపులు లేవు;  కాని ఆ జీవిత విధానం ఇపుడు ఎందుకు లేదు అంటే - ఆ చేతనత్వం లేదు. ఆ చేతనత్వం లేదు*** కనుక వర్ణాశ్రమ వ్యవస్థ ఆటోమేటిక్‌గా నాశనమయి పోయింది. ఈ మొత్తం 58 రోజులలోనూ, మీ ప్రయత్నం ఎలా ఉండాలంటే చేతనత్వముల యొక్క మార్పును అర్థం చేసుకొంటూ - చేతనత్వపు స్థాయికి మీరు 58 రోజులలో వెళ్ళిపోగలిగారనుకోండి; చాలా ఆనందమే. వెళ్ళలేము. వెళ్ళగలిగేవాళ్ళు ఏమో! మీపూర్వజన్మ సుకృతము మీది. నేను చెబుతూ ఉంటాను కదా! నా దగ్గర ఇంటర్మీడియెట్ చేసిన వాడు brain surgeon అయివస్తూ ఉంటారు, మాష్టారూ! మీ వల్ల అయ్యాను అని. కాని నేను brain surgeon అవ్వలేదు.  ఈ మాటలు విన్న మీరు ఏ ఋషి స్థాయికి ఎదిగిపోతారో! ఎదిగినా, ఎదగక పోయినా నేను కోరుకునేది ఈ system, ఈ వ్యవస్థ అర్థం అవ్వాలి మీకు.

ఋషులు చేతనత్వపు స్థాయిని, వర్ణాశ్రమ వ్యవస్థలో ఎలా బంధించగలిగారు? ఆ బంధించిన తరువాత, వాటిలో ఏ విధమైనటువంటి కలయికలు జరగకూడదు. ఉదాహరణకి: సైన్సులో కాపర్‌ను శుద్ధి చేస్తూంటాము. శుద్ధి చేస్తున్నప్పుడు రెండు కరెంటు తీగలను పెడతాము. ఋణాత్మకమైనది ఏనోడ్. ఏనోడ్ క్రిందన కొంత మట్టి చేరుతుంది. దానిపేరు "ఏనోడ్‌మడ్"; ఏనోడ్ అంటే పాజిటివ్ కరంట్ ఉన్నటువంటి రాగితీగ. రాగిలో ఉన్నటువంటి మాలిన్యాలు ఏనోడ్‌క్రింద పడిపోతూ ఉంటాయి. అందుకని దానిపేరు ఏనోడ్ మడ్ అని పెడతాము. కాని ఏనోడ్ మడ్‌లో ఏముంటాయో తెలుసా? వెండి, బంగారం ఉంటాయి. కాని  రాగికావాలి మనకి. రాగి కావాలి కనుక-అందులో





ఉన్న బంగారాన్ని, వెండిని తీసేస్తాము. తీసి వేయటమే కాదు, దానికి చాలా ముచ్చటైన పేరు పెట్టుకున్నాము 'మడ్'. రాగిలో ఉన్న మురికది. కాని చేతనత్వంలో మురికి వస్తే? మరి ఎలా సహించగలరు మీరు? అందు వల్ల వర్ణాశ్రమ వ్యవస్థలో, చేతనత్వంలో మురికి రాకుండా కష్ట పడ్డారు వాళ్ళు.

**చేతనత్వపు స్థాయిని మార్చుకోడానికి పరిణామక్రమం అవగాహన ముఖ్యం :**

కాని చేతనత్వపు విజ్ఞానము ఎప్పుడయితే నాశన మయిపోయిందో, అప్పుడే వర్ణాశ్రమ వ్యవస్థ నాశనమయింది. వర్ణాశ్రమ వ్యవస్థ ద్వారా చేతనత్వపు విజ్ఞానమును మార్చుకోవచ్చు; ***చేతనత్వము యొక్క ఒకస్థాయి నుంచి ఇంకొకస్థాయికి జంప్ చేయవచ్చు. వర్ణముల యొక్క వ్యవస్థలో ఏ చేతనత్వము ఉన్న వ్యక్తి, ఏ చేతన్యమునకు మార్చుకుంటే - ఋషి అవుతాడో, దేవర్షి అవుతాడో చెప్పారు***. అంతా నీ చేతిలో ఉందది. కాని నీవు ఎక్కడ ఉన్నావో అక్కడ - నీకు స్పష్టమయిన అవగాహన లేకపోతే - నీవు ఎక్కడికీ వెళ్ళలేవు. మరేం చేయాలి ఈ బయట పడలేని స్థితి నుంచి? అంటే, మమ్మల్ని ఏమి చేయ మంటారు మాష్టారు అంటారు మీరు. ఏమీ చేయమనను. ***విశ్వ ప్రణాళిక అర్థం చేసుకోండి***. పది రోజులు మీరు కష్టపడితే, పదిరోజులు అంటే నేను చాల ఎక్కువ టైము చెప్పినట్టే. కాస్త జాగ్రత్తగా మీరు అవగాహన చేసుకుంటే మీకు అర్థం అయిపోతుంది. ఆ తరువాత ***"ఇతరులు నా గురించి ఏమను కుంటారో" అనుకోకుండా, మిమ్మల్ని మీరే ఏ స్థాయిలో ఉన్నారో చూసుకోండి***. ఇంక అక్కడ నుండి మనం చాలా ఈజీగా ముందుకు వెళ్ళిపోతాము.

**చేతనత్వపు స్థాయిని మార్చుకునేవారికి ఇది పరీక్షా సమయం :**

అరవిందో యొక్క దివ్యప్రణాళిక. మెహర్‌బాబా యొక్క దివ్య ప్రణాళిక, దివ్యజ్ఞాన సమాజంలో చెప్పబడినటువంటి దివ్య ప్రణాళిక చూస్తే

- పేర్లు మార్చే తప్ప అవి అన్నీ ఒక్కటే. ఈ 58 రోజులు చాలా క్లిష్టకాలము అని, అవి చూస్తే మీకు తెలుస్తుంది. ఈ కాలం చాలా ముఖ్యం అని అర్థం అవుతుంది. ఎవరికి ఇంపార్టెంట్? చేతనత్వపు విజ్ఞానాన్ని నేర్చుకునే వారికి ఇంపార్టెంట్. మిగతా వాళ్ళకు ఇంపార్టెంట్ కాదది. ఎమ్‌సెట్ పరీక్షలు వ్రాసే వాళ్ళకి, ఎండాకాలంలో ఇంటర్మీడియెట్ పరీక్షలు అయిపోయాక ఎన్ని రోజులు గాప్ ఉంటుంది అంటే-పద్నాలుగు రోజులు ఇస్తే చాలు అని మేము చెబుతున్నాము. చివరికి ఏమవుతుందో మనకి తెలియదు. ఎమ్‌సెట్ పరీక్ష వ్రాయడానికి గ్యాప్ రోజులలోనే ఉంటుంది. కాని ఆ రోజులలో ఆ విద్యార్థి యొక్క భవితవ్యత నిర్ణయింపబడి పోతుంది. ర్యాంక్ వస్తే వాడు ఇంజనీరో, డాక్టరో అవుతాడు. వాడిచేతనత్వం మారుతుంది. రాలేదు! B.Sc.లు ఉండనే ఉన్నాయి కదా No problem. కాని ఆ కొన్ని రోజులు చాలా కష్టపడి తల్లిదండ్రులు కూడ వాడి వెంటబడి, చదివిస్తారు కదా! ఎవరిని చదివిస్తారు? ఎమ్‌సెట్ పరీక్షలు వ్రాయాలి అనే కోరికున్నవాడిని. అలాగే మీకు కూడా ఈ 58రోజులు ఎప్పుడు ఇంపార్టెంట్ అవుతుంది అంటే - చేతనత్వ విజ్ఞానాన్ని ఈ 58 రోజులలో, అవగాహన చేసుకొని, దీనిని మేము పరి పూర్ణంగా చేస్తాము అనేటటువంటి వ్యక్తులకు. అందుకే ఏమి చెప్పాను మీకు? మీరు మాత్రమే కాదు, ఇలాంటి వాళ్ళు చాలామంది ఉంటారు. *మన పరిచయస్థులలో 2000 మందికి ఇది అందచేసే బాధ్యత మనకు ఉన్నది.*

## గురువుల సహాయం కోరే వారు ఇతరులకు సహాయం చేయండి :

ఆధ్యాత్మికతలో ఎప్పుడూ ఒకటి గుర్తుంచుకోండి. మీకు గురువుల యొక్క చేతి ఆసరా లభించాలంటే - మీ చేయి ఇంకొకరికి ఆసరా ఇస్తేనే! లేకపోతే నీకు ఆసరా రాదు. అసంభవం. చాలా జాగ్రత్తగా *గురుచేతనత్వం* యొక్క రూల్స్ అర్థం చేసుకోండి. ఎందుచేత? అది *continuity of consciousness.* ***చేతనత్వం యొక్క continuity (వరుస, అఖండము) అది.*** బుద్ధుడు బుద్ధత్వం పొందగానే నమస్కారం పెట్టాడు. ఎవరికి పెట్టావు అని అడిగితే "నాకు ఈ విధమైన జ్ఞానాన్ని ఇచ్చి, పరిస్థితులు, అవకాశము కల్పించిన వారికి-దేవతలకి, మనుష్యులకి, నాకు ఆహారం ఇచ్చినవారికి నమస్కారం పెట్టాను" అన్నాడు. సరే! మళ్ళీ నమస్కారం పెట్టాడు. ఇపుడు ఎవరికి పెట్టావు? అంటే-"నాకంటే ముందు బుద్ధత్వం పొందినవారు చాలామంది ఉన్నారు. వారందరి యొక్క ప్రయత్నమే కదా ఈనాడు నేను బుద్ధత్వం పొందటానికి కారణం" అన్నాడు.

## ఆధ్యాత్మికత లేక బుద్ధత్వం ఒక అఖండ చేతనత్వం :

ఇది దివ్య ప్రణాళిక అని ఎవరు చెప్పారు మనకి? ఈ మెహర్‌బాబా మొదలగు వాళ్ళు చెబితేనే గదా మనం ఈ విషయం గురించి మాట్లాడుకో గల్గుచున్నాము. అందుచేత వాళ్ళకి నమస్కారం పెట్టాను అన్నాడు. ఓ.కె. అన్నారు మళ్ళీ నమస్కారం పెట్టాడు. ఇప్పుడు ఎవరికి పెట్టావు అన్నారు. రాబోయే బుద్ధులకు దణ్ణం పెట్టాను అన్నాడు. **continuity *(అఖండత్వము)*** అది బుద్ధత్వం అనేది. *స్పిరిచ్యులిజమ్ అనేది ఒక అఖండ చేతనత్వం.*

**"అఖండ మండలాకారం-వ్యాప్తం యేన చరాచరం**
**యత్పదం దర్శితం యేన-తస్మై శ్రీగురవేనమః"**

## *కాలానికి అతీతమైనది గురుతత్వం :*

అనవతరంగా, (కంటిన్యుయస్‌గా) ***"సః పూర్వేషా మపిగురుః కాలేన అనవచ్ఛేదాత్"*** అనేది గురుతత్వం. *కాలాతీత మయినటువంటి గురుతత్వం.* ***అక్కడ కాలం ఉండదు.*** అన్ని కాలాలు వాడివే. ఆ గురువువే అన్ని కాలాలు. అందుచేత ఆగురుచేతనత్వంలోకి మీరు వెళ్ళాలంటే, మీకొక -గురువు

- పేర్లు మార్పే తప్ప అవి అన్నీ ఒక్కటే. ఈ 58 రోజులు చాలా క్లిష్టకాలము అని. అవి చూస్తే మీకు తెలుస్తుంది. ఈ కాలం చాలా ముఖ్యం అని అర్థం అవుతుంది. ఎవరికి ఇంపార్టెంట్? చేతనత్వపు విజ్ఞానాన్ని నేర్చుకునే వారికి ఇంపార్టెంట్. మిగతా వాళ్ళకు ఇంపార్టెంట్ కాదది. ఎమ్సెట్ పరీక్షలు వ్రాసే వాళ్ళకి, ఎండాకాలంలో ఇంటర్మీడియెట్ పరీక్షలు అయిపోయాక ఎన్ని రోజులు గాప్ ఉంటుంది అంటే-పద్నాలుగు రోజులు ఇస్తే చాలు అని మేము చెబుతున్నాము. చివరికి ఏమవుతుందో మనకి తెలియదు. ఎమ్సెట్ పరీక్ష వ్రాయడానికి గ్యాప్ రోజులలోనే ఉంటుంది. కాని ఆ రోజులలో ఆ విద్యార్థి యొక్క భవితవ్యత నిర్ణయింపబడి పోతుంది. ర్యాంక్ వస్తే వాడు ఇంజనీరో, డాక్టరో అవుతాడు. వాడిచేతనత్వం మారుతుంది. రాలేదు! B.sc.లు ఉండనే ఉన్నాయి కదా No problem. కాని ఆ కొన్ని రోజులు చాలా కష్టపడి తల్లిదండ్రులు కూడ వాడి వెంటబడి. చదివిస్తారు కదా! ఎవరిని చదివిస్తారు? ఎమ్సెట్ పరీక్షలు వ్రాయాలి అనే కోరికున్నవాడిని. అలాగే మీకు కూడా ఈ 58రోజులు ఎప్పుడు ఇంపార్టెంట్ అవుతుంది అంటే - చేతనత్వ విజ్ఞానాన్ని ఈ 58 రోజులలో,అవగాహన చేసుకొని, దీనిని మేము పరి పూర్ణంగా చేస్తాము అనేటటువంటి వ్యక్తులకు. అందుకే ఏమి చెప్పాను మీకు? మీరు మాత్రమే కాదు, ఇలాంటి వాళ్ళు చాలామంది ఉంటారు. *మన పరిచయస్థులలో 2000 మందికి ఇది అందచేసే బాధ్యత మనకు ఉన్నది.*

## గురువుల సహాయం కోరే వారు ఇతరులకు సహాయం చేయండి :

ఆధ్యాత్మికతలో ఎప్పుడూ ఒకటి గుర్తుంచుకోండి. మీకు గురువుల యొక్క చేతి ఆసరా లభించాలంటే - మీ చేయి ఇంకొకరికి ఆసరా ఇస్తేనే! లేకపోతే నీకు ఆసరా రాదు. అసంభవం. చాలా జాగ్రత్తగా *గురుచేతనత్వం* యొక్క రూల్స్ అర్థం చేసుకోండి. ఎందుచేత? అది ***continuity of***





***consciousness.* చేతనత్వం యొక్క *continuity (వరుస, అఖండము)* అది.** బుద్ధుడు బుద్ధత్వం పొందగానే నమస్కారం పెట్టాడు. ఎవరికి పెట్టావు అని అడిగితే "నాకు ఈ విధమైన జ్ఞానాన్ని ఇచ్చి. పరిస్థితులు. అవకాశము కల్పించిన వారికి-దేవతలకి. మనుష్యులకి, నాకు ఆహారం ఇచ్చినవారికి నమస్కారం పెట్టాను" అన్నాడు. సరే! మళ్ళీ నమస్కారం పెట్టాడు. ఇపుడు ఎవరికి పెట్టావు? అంటే-"నాకంటే ముందు బుద్ధత్వం పొందినవారు చాలామంది ఉన్నారు. వారందరి యొక్క ప్రయత్నమే కదా ఈనాడు నేను బుద్ధత్వం పొందటానికి కారణం" అన్నాడు.

## ఆధ్యాత్మికత లేక బుద్ధత్వం ఒక అఖండ చేతనత్వం :

ఇది దివ్య ప్రణాళిక అని ఎవరు చెప్పారు మనకి? ఈ మెహర్‌బాబా మొదలగు వాళ్ళు చెబితేనే గదా మనం ఈ విషయం గురించి మాట్లాడుకో గల్గుచున్నాము. అందుచేత వాళ్ళకి నమస్కారం పెట్టాను అన్నాడు. ఓ.కె. అన్నారు మళ్ళీ నమస్కారం పెట్టాడు. ఇప్పుడు ఎవరికి పెట్టావు అన్నారు. రాబోయే బుద్ధులకు దణ్ణం పెట్టాను అన్నాడు. **continuity *(అఖండత్వము)*** అది బుద్ధత్వం అనేది. ***స్పిరిచ్యులిజమ్ అనేది ఒక అఖండ చేతనత్వం.***

**"అఖండ మండలాకారం-వ్యాప్తం యేన చరాచరం**
**యత్పదం దర్శితం యేన-తస్మై శ్రీగురవేనమః"**

## కాలానికి అతీతమైనది *గురుతత్వం* :

అనవతరంగా, (కంటిన్యుయస్‌గా) "సః పూర్వేషా మపిగురుః కాలేన ***అనవచ్ఛేదాత్*"** అనేది గురుతత్వం. ***కాలాతీత మయినటువంటి గురుతత్వం. అక్కడ కాలం ఉండదు.*** అన్ని కాలాలు వాడివే. ఆ గురువువే అన్ని కాలాలు. అందుచేత ఆగురుచేతనత్వంలోకి మీరు వెళ్ళాలంటే, మీకొక గురువు

సహాయపడాలి. అంటే మీకంటే ఎక్కువ చేతనత్వపు స్థాయిలో ఉన్న గురువు మిమ్మల్ని పైకి లాగాలి. *ఎప్పుడు పైకి లాగుతాడు? మీ కంటే క్రింద ఉన్న వారిని మీరు లాగితే.* అందుకే దానిని చక్రము అంటాము. *"ఏవం ప్రవర్తితమ్ చక్రం" అన్నీకూడ చక్రీయ భ్రమణం లోనే వస్తాయి;* మీరు తప్పించుకోలేరు. కాని మీరు అనుకుంటే క్షణాలనుండి సెకండ్స్, సెకండ్సునుండి మినిట్స్, మినిట్స్ నుండి గంటలు,గంటల నుండి రోజులు, రోజుల నుండి నెలలు, నెలలనుండి సంవత్సరాలు, సంవత్సరాలనుండి యుగాలు జంప్ చేయగలరు. మాకెందుకిదంతా అనుకునే వాళ్ళకి ఇది పనికిరాదు.

మా స్నేహితులు కొంతమంది పడవలో గంగానదిలో ప్రయాణించే వాళ్ళము. అప్పుడు ఈ విషయాలు చర్చించుకునే వాళ్ళము. అంతా అయి పోయిన తరువాత మా ఫ్రెండ్స్ "ఇదంతా మనకెందుకు రామకృష్ణా"! అనే వారు. మళ్ళా ఆ పడవలోకి రోజూ వచ్చేవారు. నీకనవసరం అయ్యా అనే వాడిని. ఇదంతా మనకెందుకు అనుకునేవాడికి ఈ విద్య అనవసరం. ఎందుచేత? నీకక్కరలేనిది ఎందుకు? కావాలి అనుకుంటే మాత్రం చాలా సీరియస్‌గా కష్టపడండి. చెప్పేదేమిటంటే - *ఏ విద్య అయితే మీరు నేర్చుకుంటే, ఇంక ఏ విద్యా అవసరం లేదో, అదే ఈ విద్య . అథారిటీ ఏమిటి?- యోగులు.*

మనం భారతదేశంలో పుట్టాము కనుక యోగులు అంటున్నాము. ఇంకోదేశంలో పుట్టి ఉంటే, ఫాదర్ అనేవాళ్ళం. ప్రశ్న, నీవు ఏ పేరుతో వాళ్ళను పిలుస్తున్నావు అని కాదు. గురువుల సామర్థ్యము ఏమిటి? ఆహారం లేదు; ఉన్న ఆహారాన్ని పెంచ (Multiply) గలరు. రోగం నయం కావటంలేదు; రోగాన్ని నయం చేయగలరు. దుర్భరమైనటువంటి దారిద్ర్యంతో నీవు బాధ పడుచున్నావు; దారిద్ర్యాన్ని తీసివేయగలరు. ఎవరికి ఏమి లేదో దానిని





అందించగలరు. ప్రతీ యుగంలోను, ప్రతీ దేశంలోను కూడ ఇలాంటి చేత నత్వం ఉన్న మహనీయులు ఉంటూనే ఉన్నారు. వారి పేర్లు ఏవైనా కావచ్చు. క్రైస్ట్ కావచ్చు, మహమ్మదు కావచ్చు, పేర్లలో ఏముంది. అందరూ గొప్పవారే. ఈ చేతనత్వపు స్థాయి కలిగిన వారే. ఏమిటి **ఆ చేతనత్వపు స్థాయి?** మరిచి పోకండి. మొదటిది *"రోగనివారణ"*, రెండవది- *"ఋణాను బంధం".*

## గురువులతో ఋణానుబంధం పెంచుకోవాలంటే :

మీరు గురుతత్వంతో ఋణానుబంధం పెంచుకోవడం నేర్చుకోవాలి. ఎలా పెరుగుతుంది ఋణానుబంధం? ఎవరయినా ఇక్కడికి నాలుగు సార్లు వచ్చారు, ముఖపరిచయం అవుతుంది మనకి. తరువాత చాలా రష్ ఉంది. అందరూ కొత్త వాళ్ళే. అందులో ఆ ముఖపరిచయం ఉన్నవాళ్ళు కన్పిస్తే ఏం చేస్తాం మనం? వాళ్ళకి వీలు కల్పిస్తాం. ఎందుకు కల్పించాము? వాళ్ళ ముఖం రోజూ కనిపిస్తుంది కనుక. *అందు చేత గురువులతో ఋణానుబంధం పెంచుకోవాలంటే గురువుల ముఖం రోజూ చూడండి.* అందుచేత మీకు నచ్చిన *గురువు యొక్క రూపమును నిరంతరం మీరు చూస్తూ ఉంటే, ఆ గురువుతో ఋణానుబంధం పెరుగుతుంది.* ఆ గురువులతో మీరు ఋణానుబంధం పెంచుకున్నపుడు - *మీ కుటుంబసభ్యులు ఆ గురువులతో ఋణానుబంధం పెంచు కోకపోతే - వాళ్ళతో ఋణానుబంధం వారికి తెగుతుంది.*

## ఆధ్యాత్మిక జగత్తులో ప్రాముఖ్యత దేనికి ఇవ్వాలి? :

ఇద్దరు స్నేహితులు ఉన్నారు. ఒకడు బాగా చదువుతాడు. ఇంకొకడు బాగా చదవడు. స్నేహితుడి కోసం ఒక సంవత్సరం పరీక్ష ఫెయిల్ అయ్యాడు. అంటే మీ యొక్క ఋణానుబంధం గురించి మాట్లాడుచున్నాను. మీ యొక్క కుటుంబ సభ్యులతో అలాంటి ఋణానుబంధం ఉంటే ఫెయిల్

అవ్వండి. నాకేమి అభ్యంతరం లేదు. అందుకు ఇది చెప్పింది. సరే M.Sc లో జాయిన్ అయ్యారు. వాళ్ళ తండ్రి పెద్ద డాక్టరు. తండ్రి కోరిక ఏమిటి అంటే వాడి కొడుకు డాక్టర్ అవ్వాలని. వీడికి డాక్టరు అవ్వాలని లేదు: వీడి స్నేహితుడికి డాక్టరు అవ్వాలని లేదు. కాని వీడి స్నేహితుడికి సైన్సు చదవాలని ఉంది: వీడికి ఇంకోటి ఏదో చదవాలని ఉంది. మళ్ళీ పరీక్షలు వచ్చాయి. మళ్ళీ ఇద్దరూ కావాలని ఫెయిల్ అయ్యారు. కాని ఈ ఏచ్చి అంతా దేనివల్ల ఉంది అంటే - లక్ష్యం మీద, గురుచేతనత్వం మీద మీకు ఆర్తి లేకుండా, మీకు కుటుంబ సభ్యుల మీద, వాటిమీద weight (విలువ) ఉంటే, మీరు ఫెయిల్ అవుతూ ఉంటారు. అవ్వండి. నాకేమి అభ్యంతరం లేదు.

## సంపూర్ణ ఆధ్యాత్మిక చరిత్రయొక్క *essence* (సారము) ఈ క్లాసులు :

నియమాలను మాత్రం మీరు చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. ***ఈ 58 రోజులలో చెప్పబడిన విషయాలు సంపూర్ణ మానవజాతి యొక్క, ఆధ్యాత్మిక చరిత్ర యొక్క పిండేసినటు వంటి రసం అవుతుంది*** (ఎసెన్స్) మీ ప్రతీ ప్రశ్నకు జవాబు ఉంటుంది అక్కడ: ప్రతీ ప్రాబ్లమ్ మీరు దాటగలరు: కాని మీరు దాటాలని అనుకుంటేనే. ఎవరి ఋణానుబంధం వారిది. ఈ క్లాస్‌లలో కుటుంబం వారందరు నాతోపాటే రావాలి అనుకోవటం లో తప్పులేదు. కాని అనుకుంటే త్యాగం చెయ్యి: ఉండిపో ఆ క్లాస్‌లో. ***అందులో ఉండిపో, దానిదేముంది.*** కాని ఉండిపోవడం వల్ల ***రేపు వాళ్ళు ముందుకు వెళ్ళిపోతే, మిమ్మల్ని మాత్రం ముందుకు తీసుకు వెళ్ళరు. అది గ్యారంటీ.***

అదీ అనుభవంతోనే చెబుతున్నాను నేను. ***వాల్మీకి అలాగే మారాడు, ఈ షాక్ తగిలే.*** కుటుంబంలో వాళ్ళందరి కోసం ఏదో చేసేస్తున్నాను అన్నాడు. అలాగా! అయితే వెళ్ళి అడుగు "నీ పాపాలలో వాళ్ళు పాలుపంచుకుం





టారేమో" అన్నాడు నారదుడు. వెళ్ళి అడగగా! అలాగా! ***నీ పాపంలో మేము ఎందుకు పాలు పంచుకుంటాము? అన్నారు వాళ్ళు.*** అవస్థపడితే పడు అన్నారు. వాళ్ళకు తెలియదు: పాలుపంచుకుందామన్నా పంచుకోలేరు. వారు చాలా honest గా చెప్పేశారు ఉన్నదేదో. అహా! ***మేము పాలు పంచుకుంటాము అన్నా, ఆ కర్మ లేకపోతే మీరు పాలు పంచుకోలేరు.***

## వర్ణాశ్రమ వ్యవస్థకి ఆధారం గృహస్థాశ్రమం :

ఋణానుబంధం చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. వర్ణాశ్రమ వ్యవస్థలో గృహస్థాశ్రమము - ఋణానుబంధం గురించి చెప్పాను ఇప్పటి వరకు. అందుచేత ***ఋణానుబంధం వరకే గృహస్థాశ్రమముతో సంబంధం.*** కాని గృహస్థాశ్రమము యొక్క ఇంపార్టెన్సు చెబుతూ కూడ గురుదేవులు శ్రీరామశర్మ ఆచార్య *"ధన్యో గృహస్థాశ్రమః"* అన్నారు. ఎందుకంటే మిగతా ఆశ్రమాలు కూడ గృహస్థాశ్రమము మీదనే ఆధారపడి ఉన్నాయి కనుక. ఓ బ్రహ్మచారి చదువుకుంటున్నాడు; తిండి ఎక్కడి నుండి వస్తుంది వాడికి? గృహస్థాశ్రమంలోంచి. సన్యాసి ఉన్నాడు; అగ్నికూడ ముట్టుకోకూడదు వాడు: నిజమైన సన్యాసి అయితే వాడు అగ్ని జోలికి వెళ్లకూడదు, ముట్టుకో కూడదు. కాని వాడికి తిండి ఎక్కడినుండి వస్తుంది? గృహ స్థాశ్రమము నుండి వస్తుంది.

## సన్యాసాశ్రమ స్వీకరణకి అర్హత :

వానప్రస్థాశ్రమము అనేది మనకు ఇంకా అనుభవంలోకి రాలేదు. ఎందుచేత? మనకు సమాజంతో సంబంధం లేదు కనుక. కాని వానప్రస్థాశ్రమము అనే ఒక అద్భుతమైన ఆశ్రమము ఉంది. ఋషి చేతనత్వంలో - ***50 ఏళ్ళు వచ్చేసిన తరువాత, 25 సంవత్సరాల వరకు ఎవడయితే గృహస్థాశ్రమంలో ఉన్నాడో ఆ వ్యక్తి సమాజానికి ఉపయోగ పడతాడు.***

***వాడు ఇంకొక పనిచేయడు. వాడి యొక్క జీవితంలో, వాడి యొక్క కుటుంబంలో, వాడికి వచ్చినటువంటి అనుభూతుల్ని, వాడి కొచ్చినటువంటి సమస్యలను, వాడు ఎలా సాల్వ్ చేసుకున్నాడో,*** వాడి కొచ్చిన అనుభవాల్ని వాడు ***సమాజానికి చెబుతాడు.*** 25 ఏళ్ళపాటు చెప్పాలి అలా, అవి చెప్పిన తరువాతనే సన్యాసాశ్రమంలోకి వెళ్ళే అర్హత వస్తుంది. అంటే ***75ఏళ్ళు వచ్చిన తరువాతే సన్యాసాశ్రమంలోకి వెళ్ళాలి.***

## ఋషులు చెప్పిన ఆశ్రమ వ్యవస్థని పోషించిన వారు :

అందుచేత ఈ వర్ణాశ్రమ వ్యవస్థ గురించి ఇప్పుడు మీరు అనుకుంటున్న దానికి, మన భారతీయ చేతనత్వపు నిష్ణాతులైన ఋషులు చెప్పినటువంటి దానికి చాలా తేడాలు ఉన్నాయి. ఇప్పుడవన్నీ అర్థం పర్థం లేని వ్యవస్థ యొక్క నియమాలు. ఈ వ్యవస్థ మనకు పనికి రాదు. ఋషులు చెప్పిన వర్ణాశ్రమ వ్యవస్థను ఒక చివటం అమ్మ, ఒక మాల అవధూత అమ్మ పోషించారు. (అనేక మంది జీవితచరిత్రలు భరద్వాజ మాష్టారు వ్రాశారు చదవండి) వీరి చరిత్రలు చదివి ఈ వర్ణాశ్రమ వ్యవస్థను వాళ్ళు ఎలా పోషించారో చూడండి. ఆమె మాలవనిత. కూలి చేసుకుంటూ బ్రతికింది. ఆమె పోషించింది వర్ణాశ్రమ వ్యవస్థను. రమణ మహర్షి యొక్క శిష్యుడు హ్యాట్స్ ఆఫ్ అన్నాడు. వెళ్ళి ఆమె కాళ్ళమీద పడ్డాడు. చిదానంద మహారాజ్ అని Divine Life society కి President ఆయన వచ్చి ఆమె కాళ్ళమీద పడ్డాడు. వర్ణాశ్రమవ్యవస్థ అంటే అది. మీరు ఏ పుట్టుక పుడితే ఏముంది?

## చేతనత్వస్థాయిలో జంతువులకంటే ముందు లేము :

నేను చెప్పాను కదా! మీరు ఏ ఆశ్రమానికీ సంబంధించిన వారు కాదు. ఏ వర్ణవ్యవస్థకూ సంబంధించిన వారు కాదు. ***జంతువులవలె మనము***





***జీవిస్తున్నాము. 'అంతకంటె పెద్ద జీవిత విధానము మనం జీవించటంలేదు'*** అనే ముల్లుగుచ్చు కోకపోతే - మేము చాల పండితులం, మాకు చాలావచ్చు. మేము ప్రెసిడెంట్స్‌ము, మేము D.I.G. లము, మేము చీఫ్ మినిస్టర్‌లము, మేము M.L.A. లము, మేము ప్రిన్సిపాల్స్‌ము, మేము లెక్చెరర్స్‌ము - (ఏదైనా పేరు పెట్టుకోండి మీరు) ***చేతనత్వపు స్థాయిలో జంతువుల కంటే మనము ఏమీ ముందు లేము.*** ఆలోచించండి.

***ఆహారము - ఆయుర్వేదము :***

***"ఆహారనిద్ర భయమైధునంచ***
***సామాన్య మేతవ పశుభిర్ నరాణాన్"***

ఇదంతా కామన్. మనము తిండితింటున్నాము. జంతువులు తింటున్నాయి. కాని నీవు తినేటటువంటి తిండిలో - వాత, పిత్త, కఫములు అంటే వాయుతత్వము, అగ్నితత్వము, జలతత్వము మార్పులను - నాడీ వ్యవస్థ ద్వారా గుర్తించి ఆరోగ్యం చెడకముందే ఆరోగ్యం రక్షించుకోగల్గితే నువ్వు మళ్ళా వేదాధ్యయనం చేసిన వాడివే. ఆయుర్వేదమది.

## నిద్రాస్థితి వినియోగము :

నిద్ర - జంతువులు నిద్రపోతున్నాయి; మనమూ నిద్ర పోతున్నాము. చేతనత్వపు స్థాయిలో - వ్యక్తి నిద్రించి లేచిన తరువాత, (రాత్రి నిద్రపోయిన వాడు ప్రొద్దున నిద్ర లేవడు) మార్పు వస్తుంది. ఇప్పుడు ఎలా ఉంది మన నిద్ర? ***ఏ సమస్యలతో, ఏ సుఖదుఃఖాలతో, ఏఏ బంధుత్వాలతో మనం నిద్రపోతున్నామో అలానే నిద్ర లేస్తున్నాము.*** యోగి అనేవాడు నిద్రలేచిన తరువాత ఖచ్చితంగా వాడిచేతనత్వంలో చాలా మార్పులు వస్తాయి. అసలు ఈ తేడాల యొక్క అవగాహన చాలామంది జీవితచరిత్రలలో వస్తాయి. తెలుస్తాయి. ముఖ్యంగా మీరు దీనిని Master C.V.V. జీవిత చరిత్రలో

చూడవచ్చు. అరవిందో జీవితంలో - మీకు తరువాత, తరువాత అర్థం అవుతుంది.

## చేతనత్వ వికాసానికి రాత్రిని ఉపయోగించుకోవాలి :

Mother's Meditations And Prayers అనే Book ఉంది. అది తెలుగులో కూడా ట్రాన్స్‌లేట్ (అనువాదము) అయ్యింది. ఆ మెడిటేషన్స్ గురించి చదివితే మాత మిర్రా 14వ ఏటనే, ఆవిడ రాత్రుళ్ళు నిద్రపోతున్నపుడు, పారిస్‌నగరంలో అలా ఆవిడ పైకి లేచి తిరిగి రావటం ఆవిడ స్పష్టంగా చూసేది. ఆవిడ పైకి లేవడం చూచిన తరువాత పారిస్ నగరంలో అనేక మంది దుఃఖార్తులు ఆమె దగ్గరకు చేతులెత్తి వస్తే, వాళ్ళ దుఃఖాన్ని ఆమె తీర్చేదిట రాత్రిళ్ళు. రాత్రి చాలా పనులు చేయవచ్చు. అందుకే మిమ్మల్ని చాలా సార్లు అడిగాను కూడ. రాత్రిళ్ళు మనం ఒక సంఘంగా ఏర్పడి పనిచేయగల్గితేకాని మీ చేతనత్వ వికాసంలో మార్పురాదు.

## సూక్ష్మలోకంలో తెలిసి పనిచేయగల్గాలి :

మీలో చాలామంది నాతో కల్సి పనిచేస్తున్నారు. అందులో డౌట్ ఏమీ లేదు. ప్రతి ఒక్కరూ కూడ. ఇది అతిశయోక్తిగా ఏమీ చెప్పటం లేదు నేను. మీరే కాకుండా ఇంకా చాలమంది కల్సి పనిచేస్తున్నారు. నేనేమి చేయగల్గేది - మీకు ఆ జ్ఞప్తి ఉండటంలేదు. కాని మీరందరూ కూడ పనిచేస్తున్నారు. ఉత్తినే మాత్రం మనమేమి లేము ఇక్కడ. ఆ వర్క్ ఇప్పుడు జరుగుచున్న ఈ వర్క్ కంటే కూడ కొన్ని కోట్ల రెట్లు ఎక్కువ. అందువల్ల ఇది వరకు పడే బాధ ఇప్పుడు నేను పడటం లేదు కదా! మీరేంచేస్తున్నారు, ఏ business చేస్తున్నారు అని ఏమి ఖంగారు పడడం లేదు. కాని మీరు కంగారు పడండి, నేను చెప్పాను కదా. ఎందుకు మిమ్మల్ని కంగారు





పడుతున్నాను అంటే- 100 ఉద్యోగాలు ఉంటే ఖచ్చితంగా గవర్నమెంటు పంచమందికి ఉద్యోగాలు ఇస్తుంది. కాని మీకు ఉద్యోగం వస్తే మీరు అదృష్టవంతులు. అంతేకదా! లేకపోతే ఏమవు తుంది గవర్నమెంట్‌కి ఏమీ అవదు. 2000 సంవత్సరంలో ప్రపంచం యొక్క భవితవ్యము ఎవరికి ఏది జరగాలో అది జరిగిపోతుంది. అది కూడ ఒక fixed quantity యే ఉంటుంది ఎప్పుడూ కూడ. ఇంకా ఖాళీలు ఉన్నాయి. తమాషా ఏమిటంటే లాస్ట్‌మినిట్‌లో వస్తుంది రష్: ఎక్కడైనా సినిమా టికెట్స్ కానివ్వండి, ఏదైనా కానివ్వండి. లాస్ట్‌మినిట్ రష్ కనుక మీరు avoid చేసుకోదలుచుకుంటే ఆహారము, నిద్రను సమంగా ఉపయోగించుకోండి. ***నిద్రలను ఎలా ఉపయోగించుకోవాలో తెలిసిన వారే యోగి.***

*"యానిశాసర్వ భూతేషు"*

నిద్రలో అద్భుతమైన సాధనలు చేసుకోవచ్చు. అందుకే నవరాత్రులంటాము. ఆ సాధన యొక్క దివ్యజ్యోతి దీపావళి రోజు జరుగుతుంది. అందువల్ల ఆరోజు రాత్రి చీకటి ఉండదు. దీపావళినాడు అందరూ జ్యోతులు వెలిగిస్తారు. ఎందుకు అని అంటే అది అద్భుతమైన రాత్రి, దీపావళి రాత్రి. ఆ దీపావళి యొక్క హారతే ప్రతిపూట చూడమని చెప్పాను. రాత్రిళ్ళు 11 గంటలకి చూడమని చెప్పాను.

***"దీపావళి నమోస్తుతే"*** అంటారు. ఈ 58 రోజులు చాలా జాగ్రత్తగా వుండండి మీరు, ఆరోగ్యంతో. ఎందుకంటే చాలా రక రకాలుగా ఆసురీ శక్తులు మిమ్మల్ని అడ్డుకోవటానికి ప్రయత్నం చేస్తూ ఉంటాయి. రక రకాలుగా గురుదేవులు తపిస్తూ ఉంటారు. సాధ్యమయినంత వరకు వారి మీదే తీసుకుంటూ ఉంటారు. ఐనప్పటికి కొన్ని దెబ్బలు ఏవో ప్రక్కకి తగులుతూ ఉంటాయి కదా! దెబ్బలకంటే ఎక్కువ తగిలే దేమిటో తెలుసా? మీ మానసిక

బలహీనతలు; దెబ్బలంత ముఖ్యంకాదు; ***మానసిక బలహీనత ఉంటే అది చాలాదెబ్బ తీస్తుంది.*** అది జాగ్రత్తగా కాపాడుకోండి. నిద్ర, నిద్రాస్థితి '***ఆహార నిద్ర భయమైథునంచ***' రేపేం జరుగుతుందో అన్న భయం, ఆ భయంతోనే కదా గవర్నమెంట్ జాబ్స్ కావాలి. ప్రైవేటు జాబ్స్ అక్కరలేదు. బిజినెస్ చేయమంటే చేయం; ఎందుకు చేయం? భయం. 'ఆహార నిద్ర భయమైథునంచ': ఇవి మనిషికి., జంతువుకి ఒకేలా ఉంటాయి.

***"ధర్మో యతేషా మధినోనరా"***

ధర్మం: ప్రపంచంయొక్క ధర్మం. హిందూ ధర్మం, ముస్లిం ధర్మం, క్రిష్టియన్ ధర్మం, జొరాస్ట్రియన్ ధర్మం గురించి మాట్లాడటం లేదు. ***గురువుల జీవితచరిత్రలో ఆశ్రమ వ్యవస్థను పట్టుకోండి.*** మనకి బ్రహ్మచర్యాశ్రమము, గృహస్థా శ్రమము, వానప్రస్థాశ్రమము, సన్యాసాశ్రమము ఈ నాలుగు-ప్రతి గురువు జీవిత చరిత్రలో; వారు ఏ మతానికి చెందిన వారైనా సరే ఈ నాలుగు ఉంటాయి. ఉండి తీరాలి. లేకపోతే చేతనత్వము యొక్క అర్థమే లేదు. ఈ విధంగా గురువుల యొక్క చేతనత్వమును అర్థం చేసుకుంటూ-మళ్ళీ ఇంకొక సారి గుర్తు చేస్తున్నాను. పురుషసూక్తం 12 సార్లు, శ్రీ సూక్తం 12 సార్లు మీరు చదవాలి.

.......... స్వస్తి ........



# గురుసత్తా ప్రణాళిక

Date : 23-11-99 Time : 7-00 to 7-40 A.M.

## 'యోగి' నిర్వచనం :

ఆధ్యాత్మికత యొక్క స్వభావాన్ని అర్థం చేసుకోవటానికి చేస్తున్న ప్రయ త్నాలలో, మొట్టమొదట మనం నేర్చుకోవలసింది - పరిపూర్ణంగా కంట్రోల్ తెచ్చుకోవలసిన స్థాయి ఒకటి ఉన్నది. దానిని మనసు అని ప్రొద్దున క్లాసులో తెల్సుకున్నాం మనం. ***ఈ మనసు యొక్క గందరగోళమును ఎవడైతే అర్థం చేసుకుని, ఆ మనసు యొక్క గందరగోళానికి లొంగకుండా తను వెళ్ళవలసిన దారిలో నిరంతరం వెళ్ళగల్గుతాడో - వాడు యోగి.*** యోగి యొక్క నిర్వచనం అంతే. ***నా మూడ్ బాగాలేదు*** అని యోగి అనడు. ***నా మనసు బాగాలేదు*** అని యోగి అనడు. ***పరిస్థితులు అనుకూలంగా లేవు*** అనే మాట యోగి అనడు. ***ఇతరులవల్ల నేను నష్టపోయాను అని యోగి అనడు.*** ఈ మానసిక స్థితి మీకు బాగా అర్థం అవ్వాలి. ***మీ యొక్క జీవిత విధానాన్ని బాహ్యజగత్‌లో ఉన్నటువంటి ఎంత సమర్థవంతమైన వ్యక్తి అయినా మార్చలేడు.*** హిరణ్యకశ్యపుడు లాంటి వాడే ప్రహ్లాదుని ఏమీ చేయలేకపోతే, - మీకున్నటువంటి పరిస్థితులు, మిమ్మల్ని ఆపేస్తున్నాయి అనే మూర్ఖత్వం

మీలో ఉంటే - ఇంక మీరు ఆధ్యాత్మిక జగత్‌లో ఏం ముందుకు వెళతారు? పదేపదే మీరు గురుచేతనత్వ స్థాయికి ఎదగడానికి చెప్తున్నాను నేను.

## మానవజాతికి, నాలుగు వర్ణాలకి గల సంబంధం :

*బాహ్య జగత్‌లో ఉన్నటువంటి ఏ వ్యక్తీ, ఎలాంటి పరిస్థితీకూడా మీయొక్క ప్రణాళికాబద్ధమైన జీవితాన్ని మార్చలేదు. అసంభవం.* భక్తులయొక్క చరిత్రలు, గురువుల యొక్క చరిత్రలు దీన్ని పదే పదే నిరూపిస్తున్నాయి. దృఢమైనటు వంటి విశ్వాసం మీకు ఉండాలి. ఏ విధమైన దృఢమయినటు వంటి విశ్వాసం ఉండాలంటే - మీరు కాలేజీల్లో పరీక్ష రాయబోతున్నపుడు క్వశ్చన్ సిలబస్ దాటరాదు. ఒకవేళ సిలబస్ దాటివస్తే ఆ క్వశ్చన్ మీరు ఎటెమ్ప్ట్ చేస్తేనే పూర్తి మార్కులు వచ్చేస్తాయి. రైట్ వ్రాసారా? తప్పు వ్రాశారా? అని కాదు. ఫుల్ మార్కులు పడతాయి. యూనివర్శిటీ రూల్ అది. *ప్రకృతి యొక్క నియమాలు కూడా అంతే. నీకు ఒక విశేషమైనటువంటి సిలబస్ ఉన్నది. ఆ విశేషమైనటు వంటి సిలబస్‌ని మనం భ్రష్టు పట్టించుకున్నాం. ఏంటది? "చాతుర్వర్ణ్యం మయా సృష్ట్వా" 'నాలుగు వర్ణము(రంగులు)లలో మానవ జాతి యొక్క ఆలోచనా వ్యవ స్థను నేను వర్గీకృతం చేసాను'.* మీరు ఏం చేసినా నాలుగు వర్ణాలకి లోబడే చెయ్యాలి. *ఇంకో రకంగా చెయ్యలేరు.* ఏమిటా నాలుగు వర్ణాలు? వర్ణములు అంటే రంగులు. ఏమిటా నాలుగు రంగులు? పృధ్వీతత్వానికి సంబంధించి నటువంటి - ఎరుపు, జలతత్వానికి సంబంధించినటువంటి - కాషాయము, అగ్నితత్వానికి సంబంధించి నటువంటి - పసుపు, వాయుతత్వానికి సంబంధించినటువంటి - ఆకుపచ్చ; ఇవి నాలుగు రంగులు ప్రకృతిలో ఉన్నాయి.





## మీ యొక్క పరిణామక్రమం తెలుసుకోవాలంటే :

అందుచేత మీ యొక్క పరిణామక్రమాన్ని మీరు తెలుసుకోవాలి. వ్యవస్థీకృతమైన జీవితాన్ని జీవించాలి అంటే - గురువుల యొక్క జీవితంలో ఈ నాల్గు వర్ణాలు ఎలా పని చేశాయో తెలియాలి. ఈ నాల్గు వర్ణాలు ఎలా పని చేశాయో తెలియాలి అంటే - ముందు మీరు మనసుయొక్క తత్వంలోకి ప్రవేశించాలి. ప్రొద్దున మనం చెప్పుకున్నది అది. *మనస్సు చెప్పినట్లు మీరు ఆడకూడదు.* మనసు ఏం చెప్తుంది? చలిగా ఉంది కాస్త లేటుగా లేద్దాం. అదే కారణం మీరు ప్రపంచానికి చెప్తారు. అందరూ ఒప్పుకుంటారు. ఆధ్యాత్మిక జగత్తులో ప్రవేశం పొందదల్చుకున్న వాళ్ళు మాత్రం ఒప్పుకోరు. *బాహ్య పరిస్థితులవల్ల మీరు చేయలేదు అని అన్పిస్తే అది ఖచ్చితంగా తప్పే.* అది ఏదైనా కావచ్చు.

హిరణ్యకశ్యపుడు ప్రహ్లాదుడ్ని పెట్టిన బాధలకంటే, గ్యారంటీగా ఎక్కువ బాధ కాదు కదా మీది ! ఆఫీసరు బాధపెడ్తూ ఉండవచ్చు. మీ అత్త బాధ పెడుతూ ఉండవచ్చు. వాళ్ళెవ్వరూ కూడా ప్రహ్లాదుడ్ని హిరణ్యకశ్యపుడు పెట్టిన లెవెల్లో బాధ పెట్టలేరు. మీరు ఆ లెవెల్‌లో బాధపడటం లేదు. అయినా ప్రహ్లాదుడు ఒక్కసారి కూడా "ఏంటిది, తండ్రివికదా! నువ్వు ఎలాంటి తండ్రివి?" అనలేదు. మనం మాట్లాడితే గురువుని తిడతాం. నాకిన్ని కష్టాలు వచ్చాయి, నువ్వేం గురువ్వి అంటాం. *నువ్వు వెధవ పని చేయడం, గురువు నెత్తి మీద పడెయ్యటం.* అసలు ఆ సంస్కారాలు పోవాలి ముందు. ఆ మానసిక స్థితి పోతే తప్ప మీరు గురువుల స్థాయిని అర్థం చేసుకోలేరు. *మీరు పడుతున్న అవస్థలకి కారణం మీరే. బయటపడవలసిన వాళ్ళూ మీరే, అనే మానసికస్థితి, మీ అణువు అణువునా స్పందించాలి.* గురువుయొక్క సహాయం మీద ఆధార పడటం అనేది మన చేతకానితనం . ప్రతీదీ గురువు మీద వదిలేస్తే? మీకు

చేతకానిది ఏదైనా ఉంటే గురువు మీద వదిలేయండి. **మీకు చేతకాని పరిస్థితి *అని గురువు ఎప్పుడొప్పుకుంటాడు? నువ్వు అలసిసొలసి పడిపోతే, మూర్ఛపోతే. అంతవరకూ నీకు చేతకాదు అంటే గురువు ఒప్పుకోడు.***

## మీ కష్టాల స్థాయి - పరిష్కారము :

గజేంద్రుడికి మోక్షం ఎప్పుడొచ్చింది? 1000 ఏండ్లు యుద్ధం చేశాడు. ఒకరోజు రెండు రోజులు కాదు, కంటిన్యుయస్‌గా. మనం యుద్ధం ఎక్కడ చేస్తున్నాం అసలు? మీకు కష్టాలు ఏమన్నా ఉన్నాయా? అని నాకు పెద్ద అనుమానం. మీకు కష్టాలున్నాయి అని అనుకోకపోతే, నిద్దర పట్టదేమో అనేది నాకు పెద్ద డౌట్. ఏంటి కష్టాలు? ప్రక్కింటి వాళ్ళకంటే మా అబ్బాయికో, అమ్మాయికో ఎక్కువ మార్కులు రాలేదు. సినిమాకి వెళ్ళద్దు అన్నాను, పిల్లలు సినిమాకి వెళ్ళిపోయారు. మీకు వచ్చే పెద్ద కష్టాలు ఇవి. లేకపోతే ఆఫీసరు మిమ్మల్ని పదిగంటల నుంచి ఐదుగంటల వరకు ఆఫీసులో ఉండమన్నాడు. పదికి ముందర ఉండమనడు. ఐదు తర్వాత ఉండమనడు. మీకు ఏపని చెప్పినా అప్పుడే కదా చెప్తాడు. మీకు ఉద్యోగం ఎందుకు ఇచ్చింది? ఆ పిరియడ్‌లో మీకే పని చెప్తే ఆ పని చెయ్యమని కదా! అది మీకు పెద్దకష్టం. మీ కష్టాలు ఇవి. అది అర్థం చేసుకోండి. మీరు కష్టాలలో లేరు. మీ యొక్క భ్రమ మాత్రమే. దానికి ఎవ్వడూ ఏమీ చేయలేడు. **మీ *అంతట* మీరు కోరి తెచ్చుకున్న కష్టాలే.** "మీకేం తెలుసు మాష్టారూ మా బాధలు?" అంటారు నాతో. ఆ బాధలు కూడా మీరు తెచ్చుకున్నవే. ఈ జన్మలో కాకపోతే క్రిందటి జన్మలో. మరి ఏం చేయాలి దానికి? ***ప్రణాళికాబద్ధమైన (విశ్వప్రణాళికకు అనుగుణంగా) జీవితం కనుక మీరు జీవిస్తే, మీరు ఇదివరకు చేసిన దుష్కర్మలకు గాని, పాపాలకు గాని ఫలితాలు రావు.*** *

*"హేయందుఃఖ మనాగతం"*





## విశ్వ ప్రణాళిక కు అనుగుణంగా జీవిస్తే... కష్టాలు రావు :

ప్రణాళికాబద్ధమైనటువంటి జీవితం జీవిస్తే ఆ దుఃఖాలు రావు. ఏ ప్రణాళిక? విశ్వప్రణాళిక. ***విశ్వప్రణాళికకు అనుగుణంగా జీవిస్తూ ఉంటే మీకు కష్టాలు రావు. వచ్చినటువంటి కష్టాలు మీకు కష్టం అనిపించవు. చూసేవాళ్ళకి అనిపించవచ్చు.*** అది వేరే విషయం. క్రికెట్‌మ్యాచ్‌లో పిచ్చివాళ్ళలాగ ఎండలో బాల్ వెనకాల పరిగెడుతున్నారని చూసేవాడికి అనిపించవచ్చు. పరిగెడుతున్న వాడికి ఆట అది. ఇరవైరెండు మంది ఆడుతుంటే ఇరవైరెండు వేలమంది పిచ్చి వాళ్ళు చూస్తున్నారు అన్నాడు బెర్నాడ్ షా. అది అతని దృష్టి. మీ దృష్టి మార్చుకోండి. ప్రపంచమే మారిపోతుంది. కాని దృష్టి ఎలా మార్చుకోవాలి? మీ ఇష్టం వచ్చినట్లు మార్చేసుకుని, నా ఖర్మ, ఇది నేను అనుభవించాల్సిందే అనేటటువంటి నిర్వీర్యమైన జాతిగా మారిపోయాం మనం. నీ ఖర్మ కాదు. ***ఒకప్రణాళిక ఉంది ప్రపంచానికి. దానిని దివ్య ప్రణాళిక*** *Divine Plan* ***అంటాం. ఆ డివైన్ ప్లాన్ మనకి తెలియనపుడు ఏం జరిగినా చికాగ్గానే ఉంటుంది. ప్లాన్ తెలిసినపుడు? ప్రతీది సవ్యంగానే ఉంటుంది.***

## ప్రతి కష్టము దైవానికి దగ్గర చేస్తుంది :

ఇల్లు కట్టుకోమని చెప్తే వాడేం చేస్తాడు? తవ్వడం మొదలు పెడతాడు. అదేంటిరా నిన్ను గోడలు కట్టుకుని ఇల్లు కట్టుకోమంటే గుంటలు తవ్వుతా వేంటి అని ఒక్కడూ అడగడు. ఎందుకు అడగరు? ఇంకా పెద్దగుంట తవ్వా డనుకోండి మీకు ఖచ్చితంగా తెలిసిపోతుంది - వీడు చిన్న ప్లాన్‌లో లేడు, పెద్ద బిల్డింగ్ కట్టే ప్రయత్నంలో ఉన్నాడు అని. అందుచేత త్రవ్వకాలు ఎక్కువైన కొద్దీ, ***బాధలు ఎక్కువైన కొద్దీ, లోతులు ఎక్కువైన కొద్దీ, పెద్ద బిల్డింగ్ అవుతుంది.*** ప్రకృతియొక్క *నియమం* ఇది. అందుచేత *గురువులయొక్క* చరిత్ర

మీరు చదివినపుడు, వాళ్ళ బాధల యొక్క పరాకాష్ఠ కనిపిస్తుంది. పేదు మామూలుగా ఉండకపోతే, తల్లితండ్రులే బాధ పెడతారు. సత్యసాయిబాబాకి పిచ్చెక్కింది అన్నారు. చావకొట్టి చెవులు మూసారు. గుండు గొరిగారు. తెలుసుకదా! ఇప్పుడు మీరు దేవుడు అనచ్చు. కాని అప్పుడు వాళ్ళ గతేమయ్యిందని? మిమ్మల్ని ఎవరూ చెట్టుకి కట్టి వేసి కొట్టటం లేదు. కొరడాలు పెట్టి కొట్టటం లేదు. అదేంటి మీరు ఆ క్లాసులకి వెళుతున్నారు! అని. మీకేం బాధలొచ్చాయి? అన్ని బాధలు పడ్డాక ఏమైనా ఒక్కమాట అన్నాడా బాబా? ఎన్ని బాధలు పడ్డాడు.

## సత్యసాయి ఉన్నతత్త్వం :

సత్యసాయి చెప్పుకుంటూనే ఉన్నాడు - 'బాబూ! నేను షిర్డీసాయిని' అని. షిర్డీసాయి భక్తులు ప్రశ్నిస్తారు - వీడేంటిట షిర్డీసాయి అని. అది రైటా తప్పా అనేటటువంటి ఆలోచనా మనకి లేదు. నిర్ణయించే సామర్థ్యమూ మనకి లేదు. కాని ఒక కామన్ సెన్స్ ఉంది. ***స్వయంగా తన శక్తి మీద ఇంత ఎత్తుకి ఎదిగాడు కదా! నువ్వు కాదన్నా ఎదిగాడు కదా! ఆయనకి ఇంకోడి పేరు పెట్టుకోవలసిన అవసరం ఏమిటి? నిజం కాకపోతే!*** నువ్వు సింపుల్‌గా ఆలోచించు. మీరు ఆలోచించవలసిన విషయం ఎలా ఆలోచించాలంటే. తెలివితేటలున్న మనుషులం అయితే. నేను షిర్డీసాయిని కాను అని చెప్పినా ఇప్పుడు ఆయన్ని ఎవడూ ఏమీ అనడుగా! నువ్వు కాదు. అంటే మాత్రం ఏమయింది? అవును. అంటే మాత్రం ఏమయ్యింది? ఆయన ఎత్తుకి ఆయన ఎదుగుతూనే ఉన్నాడు కదా! ఎక్కడెక్కడ గొప్పతనమున్నదో అక్కడ నేనున్నాను అని చెప్పుకుంటూనే ఉన్నాడు జగద్గురువు. జగద్గురువు చెప్పినా మేం వినలే అంటే? కామన్‌సెన్స్‌తో నిర్ణయించుకోవచ్చు ఆ విషయం. ఎందుకు ఈ వేళ





ప్రొద్దున్న, సాయంత్రం ఆ విషయం పదేపదే చెప్తున్నానంటే ఈవేళ ఆ మహానుభావుడి యొక్క జన్మదినం. అందుచేత ఆయన ఎలా ఎదిగాడో చూడండి మీరు.

## గురువు అంటే పరమేవ్యోమన్ :

*"మానసభజరే గురుచరణం"* మొట్టమొదటి భజన ఆయనది. ఏ గురువు? ఓం... *"తస్యవాచకః ప్రణవః."* ఎవడైనా అక్కడికే వెళ్తాడు. మనం రకరకాల పేర్లు చెపుతాం. మనం 'ఓం' అంటున్నాం ఆయన గురువు అన్నాడు. *"సః పూర్వేషామపి గురుః కాలేన అనవచ్ఛేదాత్"*

గురువు కాలానికి అతీతుడు. కాలానికే కాదు అన్నిటికీ అతీతుడు ఆయన. అంచేత ఆ మానసిక స్థితి మీలో రావాలి. అన్నిటికీ అతీతమైన స్థితి మీలో రావాలి. కాని మనం ఏమంటాం? నువ్వు నిజంగా గురువ్వే అయితే నాకు దర్శనం యివ్వు" అంటాం. ***అసలు నీలో ఆయన ఉన్నాడు కనుకే నువ్వు మాట్లాడ గల్గుతున్నావు అనే భావన ఎప్పటికి వస్తుంది మనకి? అది రానంతవరకు అయనేం చేస్తాడు?*** కాని హనుమంతుడికి కూడా ఆ రోగం ఉంది. కృష్ణుడిగా కనిపిస్తే నేను ఒప్పుకోను అన్నాడు. ఎన్నాళ్ళని ఆ మూర్ఖత్వం? గురువును మీరు వెదుక్కోనక్కర్లేదు. ***ఆ 'పరమేవ్యోమన్,' ఆ శూన్యమే గురువు. మీకు, నాకు మధ్య ఉన్న ఖాళీ ప్రదేశము,* మీలో ఉన్న ఆ ఖాళీ ప్రదేశము, కణములో ఉన్న ఆ ఖాళీ ప్రదేశము, అటమ్‌లో ఉన్నటువంటి ఆ ఖాళీ ప్రదేశము, బ్రహ్మాండంలో ఆ గ్రహాల మధ్య ఉన్నటువంటి ఆ ఖాళీ ప్రదేశము, అంతా కూడా ఆ గురుచేతనత్వమే*** అనే అవగాహన ఎప్పటికి అర్థమౌతుంది మీకు? అది వస్తే తప్ప ఏం చెప్పబడుతుందో. ఏం అవుతుందో. అవగాహన అవదు. ***రూపంలో చూడదల్చుకుంటే ఎలా గురువుని? అసంభవం,*** అచంచలమైనటువంటివాడు అవాఙ్మానసగోచర మైనటువంటి, ఇంద్రియా

తీతమైన ఆశక్తిని. ఇంద్రియాలకి లోబడి కన్పించు అంటే? నువ్వేం కోరుకుంటున్నావ్?

## గురువుని ఒక రూపంలో ఇరికించకండి :

కాశీలో నా స్నేహితుడు ఒకడున్నాడు. ప్రేమగా ముల్లా నసీరుద్దీన్ అంటాం. హరిద్వార్ వెళుతున్నపుడు అతని దగ్గర ఆగేవాళ్ళం. రామకృష్ణా ఎంతో బాధపడిపోతున్నాను అనేవాడు. నిజంగానే బాధపడేవాడు. రెండు మూడు రోజులు నా చెవులు హోరెత్తిపోయేవి అతని బాధలు వింటూ. ఏంటతని బాధలు? బస్సు టైముకి రాదు. ఆఫీసరు ఇతను చెప్పినట్లు వినడు. కొలీగ్స్ ఇతను చెప్పినట్లు వినరు. పిల్లలు ఇతను చెప్పినట్లు వినరు. ఇవికాక కొత్త బాధలు మీకు ఇంకా ఏమైనా ఉన్నాయేమో నాకు తెలీదు. నా అనుభవం ఏంటంటే - ఇవే మీ బాధలు కూడా. ఆఫీసరు సెలవు అడిగితే ఇవ్వడు. "ఆఫీసరుకి నా బాధే అర్థం కాదు" అనేదొక బాధ. ఇలా విని విని నాకు అర్థం అయిపోయాయి బాధలు ఎలా ఉంటాయో. కాని అతనికి ఒకటి మాత్రం ఆనందం. *సాయంత్రం ఆఫీసునుంచి వచ్చాక జోళ్ళు విప్పుకుంటుంటే స్వర్గం కనిపిస్తోంది రామకృష్ణా అనేవాడు.* నాకు అర్థం అయ్యేది కాదు జోడు విప్పడానికి స్వర్గానికి లింక్ ఏమిటని? తర్వాత ఒకసారి చెప్పాడు. నీకు తెలుసా! జోడు చాల ఇరుకు. నేను ఎప్పుడూ ఒక నెంబరు తక్కువ తీసుకుంటాను. అందులో కాలు ఇరికిస్తాను. ఇరుకు జోడులో కాలుపెడితే ఎలా ఉంటుందో మీకు తెలుసు కదా! అందులో ఆఫీసులోకూడా జోడు తీయడుట. సాయంత్రం వచ్చి విప్పుతాను. ఇంక చూస్కో ఆనందం... *గురువుని మీరు ఎందుకు ఇరికించదలచుకుంటారు ఒక రూపంలో? అంటే* - నాకు జవాబు *దొరికింది. గురువుకి కూడా ఆనందం కావాలిగా.* ఎప్పుడొస్తుంది గురువుకి





ఆనందం? వద్దమ్మా గురువుకి అలాంటి ఆనందం ఇవ్వకండి. గురువుని ఇరికించకండి. వద్దు.

## శరీరం మాత్రమే గురువు కాదు :

గురువు స్థాయికి మీరు ఎదగండి. ఎన్నాళ్ళని చిన్న పిల్లల్లాగా ఉంటారు మీరు. ప్రతీ గురువు చెప్తాడు. ఈ శరీరం మాత్రమే గురువు కాదు అని. శరీరం కూడా గురువే. శరీరం గురువు కాదు అనటం లేదు, కాని *శరీరము మాత్రమే గురువు కాదు.*

> ***అఖండ మండలాకారం వ్యాప్తం ఏన చరాచరమ్ ।***
> ***యత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురువేనమః ॥***

శరీరానికి అవతల ఆ గురువనే చేతనత్వాన్ని దర్శించకుండా. ఆ రూపంలోనే ఆ గురువు కావాలంటే? మరి ఎలా ఆయన్ని చూట్టం? **"దివ్యం దదామితే చక్షుః"** - దివ్య చక్షువులుకావాలి.

## మనసుని ఎలా మార్చుకోవాలో తెలిస్తే - మీకు, గురువుకి -తేడా లేదు :

ఆ దివ్యచక్షువులను సంపాదించుకోండి. ఆ దివ్య చక్షువులు లేకపోతే మళ్ళా శరీరధారి అయినటువంటి గురువే కనిపిస్తాడు. మళ్ళీ ఆ గురువులో శరీరానికి సంబంధించినటువంటి బలహీనతలే కన్పిస్తాయి. ఎంచేతనంటే మీ దృష్టి అంతే. *దివ్యచక్షువులుంటే ప్రతీకణంలోను ఆ గురువు కన్పిస్తాడు. ఖురదలో కూడా ఆ గురువు కన్పిస్తాడు. తుచ్ఛాతి తుచ్ఛమైనటువంటి మాలిన్యంలో కూడా ఆ గురువే కన్పిస్తాడు.* దృష్టి లేకపోతే? - శరీరధారి అయినటువంటి గురువులో కూడా ఆ బలహీనతలే కన్పిస్తాయి. మీరు మనసుని ఎలా మార్చుకోవాలి అనేది నేర్చుకోండి. ఆ ఒక్కటి మీకు అర్థం అయిపోతే, మీకు, గురువుకి ఏమీ తేడాలేదు ఈక్షణంలోనే. ఎలా ఉంటుంది తేడా?

మీరు కూడా ఆ అఖండమండలాకారంలోని భాగాలే. ఆ గురువు శరీరం కూడా అఖండమండలాకారంలోని భాగమే. అందుచేత **నువ్వు+ప్రపంచము= *గురువు.*** ఈ చిన్న విషయం మీకు అర్థము అయిపోతే, దాని తర్వాతవన్నీ ఆటోమాటిక్‌గా జరిగి పోతాయి. ఏం జరగాలి? ప్రణాళికాబద్ధమైన జీవితం. ఏ ప్రణాళికా బద్ధమైన జీవితం?

## విశ్వ ప్రణాళికే మన ప్రణాళిక కావాలి :

మాష్టారూ! నేను ప్రొద్దుటే లేచి జపం చేసుకుంటున్నాను, ధ్యానం చేసుకుంటున్నాను అంటే ప్రణాళిక అవదు. ప్రణాళిక అంటే విశ్వప్రణాళిక ఈ క్షణంలో ఏం చేస్తోంది? ఈ రోజు , ***ఈ ఇరవైనాలుగు గంటలలో విశ్వప్రణాళిక ఏం చేస్తోంది, ఏం చెయ్యమంటోంది అనేది తెలియాలి.*** ఈ ప్రపంచంలో గురుచేతనత్వపు స్థాయికి ఎదగగల్గేటటువంటి ఎనిమిది వందలమంది కోట్లకి పైగా మానవులు ఉన్నారు. ప్రతీ మానవ శరీరధారి గురుచేతనత్వానికి ఎదగ గలడు. ఎనిమిదివందల కోట్లమంది కలిసి ఏమీ చేయలేకపోతున్నారు. చేయ లేక పోవడమేకాదు, మేం చాలా బాధలో ఉన్నాం అంటున్నారు. బాధారహితమై నటువంటి., ఎటువంటి దానినైనా దాటివేయగల సమర్థత్వం గల వ్యక్తులు ప్రతీ ఒక్కరు. కాని ***నాకు చేతకావటం లేదు, నేను చేయలేకపోతున్నాను అంటు న్నారు. కారణం? ఈ ప్రణాళిక మీకు తెలియకపోవటమే. ఖచ్చితమైనటువంటి ప్రణాళిక తెలియాలి. పోస్ట్‌పోన్ అవకూడదు. 5000 సంవత్సరముల క్రిందట 2000 A.D. అన్నారు ఋషులు. 2000 A.D. వచ్చింది. వాళ్ళు చేసుకోదలచుకున్నవి చేసుకుంటూ వెళ్ళిపోతున్నారు.***

కాలము ఎవరి కోసం ఆగదు. కాని మీరు కనుక ఆ ప్రణాళికను అర్థం చేసుకోలేకపోతే,. అసలు ఏమీ తెలీదు. అసలు ఇలాంటి జీవిత విధానం ఉంటుందని కూడ తెలీదు. ఋషుల జోలికి మనం వెళ్ళక్కర్లేదు. మిగతా





వాళ్ళకి తెలియనే తెలియదుగా. తెలిసి మీరు ఏం చేస్తున్నారు? పరీక్షించుకోండి. వాళ్ళకంటే మనం ఏ విధంగా గొప్పవాళ్ళం? ఇంకా నీచులమేమో. ఎందుచేత అంటే ***అసలు వాళ్ళకితెలీదు - ఇలాంటి పరిణామక్రమం ఒకటుంటుందని, ఇలాంటి గురుసత్తా ఒకటుంటుందని, మన జీవిత విధానము మనస్సుకు లొంగిపోగూడదని, సమాజానికి లొంగిపో కూడదని.*** తెలిసి మీరు అలాగే జీవిస్తే? తెలియని వాళ్ళకి మీకు ఏంటి తేడా? మీకు మీరు మార్కులు వేసుకుంటే ఎవరికి వేయాలి మార్కులు? వాళ్ళకే. ఇంత మీకు తెలిసి ఏం చేశారట? అంటే, మీకు ఇంతకీ తెలిసినట్టా? తెలియనట్టా? ఖచ్చితంగా తెలియదు. తెలిసుంటే ఇలా ఎందుకు జీవిస్తాం? అందుచేత ఆ సాహసాన్ని మీరు తెచ్చు కోవాలి. ***'అభయం'*** దైవీ ప్రణాళికను అర్థం చేసుకోడానికి కావలసిన గుణ గణాలను అభయంతో స్టార్ట్ చేస్తాడు. ఎందుచేత? మొట్టమొదట మనకి భయం. ఇది వదిలేస్తే ఏమైపోతామో అని. నువ్వు, నీ తెలివితేటలవల్ల ఈ ప్రపంచం అంతా నడుస్తోందని ప్రతీ వాడి భ్రమ. వాడు లేకపోతే వాడి కుటుంబం ఏమైపోతుంది అనే భయం. వాడికి తెలీదు, వాడు ఆఫీసుకి వెళ్ళినప్పుడల్లా ఇంట్లో ఎంత ఆనందంగా ఉంటారో !

## మీకు కుటుంబం ఎడల ఉండవలసిన అవగాహన :

ఇంట్లో వాళ్ళని కాశీలో చావకొట్టి చెవులు మూసేవాడినని చెప్పా నుగా! ఉల్లిపాయలు తినకూడదు, సినిమాకి వెళ్ళకూడదు, ఆంధ్రప్రభలు చదవకూడదు అని చెప్పాను ఇంట్లో వాళ్ళకి. ఇప్పుడు ఏమీ అనటం లేదు. వీళ్ళని శ్రీరామశర్మ ఆచార్య శిష్యుడిలాగ నడిపించేస్తున్నానని చాల గొప్పగా భావించేవాడిని. తర్వాత ఒక రోజు తెలిసింది నేను రీసెర్చికి వెళ్ళిపోయాక - వాళ్ళు ఎంత ఆనందంగా ఉండేవారో. మీరూ అంతే! **మీరు అనుకుంటున్నారు, మీవల్ల మీ కుటుంబాలు నడుస్తున్నాయని. మీరు అక్కర్లేదు మీ కుటుంబానికి.**

*మీరిచ్చే డబ్బు కావాలి. వింటానికి నచ్చదు కాని ఆలోచించుకోండి.* ఆ మోహం, ఆ తెర ఉంటే తప్ప బాగుండదు. కాని ఇక్కడ తెరలు వేయటానికి కాదుగా! ఉన్న తెరను (అడ్డంకులు) తీసి పారేయటానికి ఉన్నాను. ఆలోచించుకోండి. ఖచ్చితంగా ప్రిన్సిపాల్ కాలేజీలో లేకపోతే చాలా ఆనందిస్తారు. ఎందుచేత? ప్రిన్సిపాల్ లేనపుడు, కొంతమంది క్లాసులో ఉండరు. ప్రిన్సిపాల్ ఉంటే చచ్చి నట్లు క్లాసులో ఉంటారు. ***అంతే, మీకు, మీ కుటుంబ సభ్యులకు ఉన్నటువంటి లింకు. ఇంతకంటె పెద్ద ప్రేమలు ఒలికిపోతున్నాయి అని మాత్రము అనుకోకండి.*** విశ్లేషణ చేసుకోండి ఎంత నిజమో అది.

## జన్మజన్మలకి ఉండే బంధం - గురుశిష్యసంబంధం :

కాని గురువుకి శిష్యునికి ఉన్న సంబంధం మాత్రము అద్భుతమైనటువంటి ప్రేమతత్వం అది. *జన్మజన్మలకి అనుక్షణము మీ వెనకాతల ఉంటాడు. ఎప్పుడో చంద్రగ్రహంలో మనలో చాలామంది. జంతువుల శరీరం నుంచి మానవ శరీరధారులమయ్యాం.* దాని గురించి ఎప్పుడైనా మనం మళ్ళీ క్లాసులో మాట్లాడుకుందాం. అడగండి మళ్ళీ నన్ను, చెప్పటం మరిచిపోతే. ఎప్పుడో *చంద్రగ్రహంలో మనందరం కుక్కలు, పిల్లులు, బల్లులు, పందులు, పేడ పురుగుల్లా జీవిస్తూ ఉండేవాళ్ళం* మనం. ఇపుడు గురుస్థానంలో ఉన్న వ్యక్తులు మనుష్యులుగా ఉండేవారు. శ్వేతవరాహకల్పము సంగతి కంటే ముందు విషయం చెప్తున్నాను నేను. మారారు. విశ్వప్రణాళిక మీకు అర్థం అవ్వాలి. అందుకు మీకు చెప్పేది.

## తోటమాలివలె జీవించు :

అది మీకు తెలిస్తే ఈ అరవై ఏళ్ళ జీవితం కోసం ఇంతగా మధనపడం మనం. వాడేదో అనేశాడు, వీడేదో అనేశాడు, అత్తగారేదో అనేశారు. మామగారు





ఏదో అనేశారని మనం పట్టించుకోం. నువ్వు ఏం చేసినా అంటారు వాళ్ళు. తమాషా కథ మీ అందరికి తెలుసుకదా! ముందు నడిస్తే ముందెందుకు నడిచావు అంటారు. వెనక నడిస్తే? ప్రక్క ప్రక్కని నడిస్తే? ఏం చేసినా తప్పేగా? ఎందుకింక గందరగోళం? ***నీకిష్టమైన పనులు చేసుకుంటూ నువ్వు ముందుకు ఎదగవచ్చు కదా!*** ఎందుకా పిచ్చి భ్రమలో పడతారు. కాని భ్రమ అన్నది దేని కన్నాను నేను? మీ యొక్క మానసిక స్థితి గురించి చెప్తున్నాను నేను. ***విశ్వ ప్రణాళికకు కలిసి జీవించటం చాలా అవసరం. మీ కుటుంబసభ్యులతో మీరు కలిసే జీవించాలి. అది మాత్రం తప్పదు.*** ఈ పిచ్చి వదులుకుని ***జీవించాలి ఒక తోటమాలివలె.***

రాజు వేపచెట్టు పెంచుతున్నాడు. దాని ప్రక్కన కరివేపాకు చెట్టు వేశాడు. దాని ప్రక్కన ఇంకోటేదో వేశాడు. అలా ఎందుకేశాడు అని అడుగుతామా? మన పని ఏంటి? ***నీకెలాంటి పిల్లలు దొరికితే వాళ్ళని పెంచుకో.*** చేదుగా ఉండొచ్చు. కుర్రాడు తీపిగా ఉండొచ్చు. మీకు సంబంధించినది కాదు అది. ఆ విశ్వప్రణాళికలో ఎందుకో మిమ్మల్ని అక్కడ పడేశాడు. మీరు పారిపోయారో ఎబ్స్కాండింగ్, అది చాలా పెద్ద ప్రమాదము. ***పారిపోకండి. మీరు ఎక్కడున్నారో అక్కడే ఉండండి.*** చెప్పిన భావాన్ని అర్థం చేసుకోండి.

అందరి మధ్యలో ఉన్న శూన్యాన్ని, గురుతత్వాన్ని అర్థం చేసుకోండి. గురుతత్వాన్ని వెతక్కండి. ఏం వెతుకుతారు? గురువుని. అక్కడే ఉన్నాడు. పిచ్చి వాళ్ళలాగా ఎక్కడ వెదుకుతారు? ఎందుకు అర్థం కాదది మీకు. మీరు ఎందుకు వెతుక్కోవటం? మీకంటి ముందే ఉన్నాడని చెప్తూఉంటే. కాని అలా చూడం. ఎలా చూస్తాం? ఇరుకు జోడులో చూస్తాం. ఆ గురువులు బాధ పడతారు.

## గురువు ప్రేమయొక్క పరాకాష్ఠ :

అనంతమైనటువంటి, విశ్వవ్యాప్తమైన ఆ గురుచేతనత్వాన్ని ఆరు అడుగులలో ఇరికించాలంటే ఎంత దుర్మార్గం. అది ఎంత గురుద్రోహం. నాకు అలాగే కన్పిస్తాడు మాష్టారూ! కన్పిస్తున్నాడాయన పాపం. అది ప్రేమ యొక్క పరాకాష్ఠ. ఆ ప్రేమయొక్క పరాకాష్ఠ మీకు ఇరుకు జోడు కథలో అర్థం అవుతూ ఉంటుంది. ఎందుకు శరీరంలో ఇరుక్కుంటూ డాయన? మొత్తుకుంటూ ఉంటాడు, బాబోయ్ నేను ఇక్కడుండను అని. కాని ఎవరి కోసం వస్తున్నాడు?

శ్లో॥ **యదాయదాహి ధర్మస్య గ్లానిర్భవతి భారత!**
**అభ్యుత్థాన మధర్మస్య తదాత్మానం సృజామ్యహం॥** (గీ 4 అ- 7 శ్లో)

మనుష్యులు గురువులుగా మారతారు. గురువులు? ప్రస్తుతం మానవ జాతికి తెలుసున్నంత వరకు వాళ్ళకి 'ఏడు' దారులు ఉన్నాయి మళ్ళీ. వాళ్ళకి కూడ పరిణామక్రమంలో చాలాచాలా పాత్ర ఉంది. అసలు నిజం చెప్పాలి అంటే పరిణామక్రమంలో నిజమైన పాత్ర వాళ్ళే పోషించగలరు. ఎందుచేత నంటే అంతా తెలుసు వాళ్ళకి, ఏం చేయాలో, ఏం చేయకూడదో. అందుచేత పరిణామక్రమాన్ని తెలుసుకోవడానికి, ఎక్కడనుంచో వచ్చిన జీవాత్మలు ఎక్కడ? ఎందుకు? కలిసారు అనేటటువంటి ఈక్వేషన్ మీరు పట్టుకోగల్గాలి. మళ్ళీ చెప్తున్నాను. అది ఏమీ కష్టం కాదు. మీరు కాస్త కళ్ళు తెరచి ఉంటే చాలు.

## వ్యక్తియొక్క స్థాయిని తెలుసుకోండి :

ఫస్ట్ పాయింట్ ఏం చెప్పాను? సాలిడ్స్ (ఖనిజం) వృక్షాలుగా మారతాయి. వృక్షాలు, జంతువులుగా మారతాయి. ఇవి పరిణామక్రమంలోని





(దశలు). జంతువులు-మనుష్యులుగా, మనుష్యులు-గురువులుగా మారతారు.

శ్లో॥ *"చాతుర్వర్ణ్యం మయాసృష్ట్వా గుణకర్మ విభాగశః*
*తస్యకర్తారమపి మాం విద్ధ్యకర్తార మవ్యయమ్"* (గీ. 4 అ-13 శ్లో)

వాడితో మాట్లాడినా, గోడతో మాట్లాడినా ఒకటే అని ఎవరితోనైనా అన్నాం అనుకోండి! అంటే వాడు ఏ స్థాయిలో ఉన్నాడు? ఖనిజస్థాయిలో ఉన్నాడు. వాడికి, గాడిదకి తేడా లేదు అంటే, జంతుస్థాయిలో ఉన్నాడు. అందుచేత మన మాటల్నిబట్టి స్థాయి తెలుస్తూ ఉంటుంది. కాని మనిషి యొక్క జీవితంలో ఊసరవెల్లిలాగ వాడు ఖనిజ, వృక్ష, జంతు జగత్‌లో మారుతూ ఉంటాడు. ఒక క్షణం వాడు పరమ మూర్ఖంగా, రాయిలా ప్రవర్తిస్తాడు. ఒకక్షణం వృక్షంపలె అనేక మందికి నీడనివ్వగలడు. కొన్ని ఔషధీ వనస్పతుల వలె అనేకమందికి వైద్యుడిలా పని చేయగలడు. ఇది అంతా కాకుండా జంతువులా ఉండొచ్చు. గాడిద బరువు మోస్తూ, గాడిద చాకిరీ చేస్తూ ఉండొచ్చు. జంతువంటే నెగెటివ్ మీనింగే తీసుకోకండి. చాలామంది ఎంత బరువుని మోస్తూ ఉంటారో జీవితంలో. గాడిద చాకిరీ చేస్తున్నారని మనమే అంటూ ఉంటాంగా!

## సరైన మార్గదర్శనం చెయ్యాలంటే... :

ఖనిజ, వృక్ష జగత్ యొక్క వ్యాహృతులు - భూః, భువః, స్వః - ఇవి ఆ వ్యాహృతులు. అందువల్ల మీలో ఆ ఖనిజాలు ఎలా పని చేస్తున్నాయో తెలియాలి. మీలో వృక్షాలు ఎలా పని చేస్తున్నాయో తెలియాలి. మీలో జంతువులెలా పని చేస్తున్నాయో తెలియాలి. *ప్రతీ దేవతయొక్క వాహనం ఖచ్చితంగా ఒక జంతువవుతుంది. ఆ జంతువుయొక్క చేతనత్వమే దేవతా*

***శక్తిగా రూపొందుతుంది.*** ఈ జంతువు, దేవతా శక్తికి మధ్య ఒక విచిత్రమైనటువంటి ఈజ్ ఈక్వల్‌టు (=) ఉంది. మానవ శరీరమును చూస్తే, వీడు ఇటు దేవతా కాడు అటు జంతువు కాడు. ఈ క్వేషనే అది ఏనిమల్ = గాడ్ లేక దేవత. ఈ ఈక్వేషన్‌ని అర్థం చేసుకోవాలి మీ కుటుంబంలో. దీన్ని అర్థం చేసుకుంటే మీ పిల్లలకి కాని, భర్తకి కాని, సంబంధీకులకు కాని, చాలా కరక్ట్ అయినటు వంటి మార్గదర్శనం చేయగలరు మీరు. కాని మీరు చేసే మార్గదర్శనాలు ఏంటి? ఎమ్‌సెట్ పరీక్షకు కూర్చో నాయానా అని. చచ్చాడపుడు వాడు. లేనిపోనివి చేసి, తర్వాత వాడు ఫెయిల్ అయ్యాడను కోండి! వాడు ఆత్మహత్య చేసుకోడానికి కూడా మీరే కారణం. జరుగుతున్నాయి అవి. ఒక లెక్చరర్‌గా నేను ఎన్ని చూస్తానో అలాంటివి. మీ వరకు అన్నీ రావు. మీ పిల్లల వరకే వస్తాయి ఏమో. ఇంతా చేస్తే బానిస చదువులు ఇవి. పనికిరాని చదువులు. అడుక్కుతినే చదువులు. ఎందుచేతనంటే నువ్వు ఉద్యోగమేగా అడుక్కునేది ఇంతా చదివి. ఘరానాగా అడుక్కుంటావు. అంతేగా!

## మానవీయ చేతనత్వం ఉంటే... :

ఆ చదువు చదవలేదని వాళ్ళని ఏడిపించి, వాళ్ళని మృత్యుముఖం వరకు తీసుకువెళ్ళే పరమ దద్దమ్మలు ఎవరు? మనమే. ఈజ్ ఈక్వల్టు గురించి చెప్తున్నాను. మనం జంతువులమా, మనుష్యులమా? ***మానవీయ చేతనత్వం ఉంటే, మన పిల్లల్ని చావుకంతదగ్గరగా తీసుకెళ్తామా?*** ఎంతమంది తీసుకెళ్ళటం లేదు? మీరు ఆలోచించుకోండి. మాస్టారు ఇంత గట్టిగా చెప్పేస్తున్నారే అని బాధపడకండి. చూస్కోండి. మీరేమి చేస్తున్నారో మీ పిల్లల్ని. చదవకపోతే, మార్కులు రాకపోతే, ఎంత హీనంగా వాళ్ళని - తిండి తింటున్నపుడు కూడా





ఎద్దేవా చేస్తారో. నేను చూస్తూ ఉంటానుగా కుటుంబాలలో. నీకెన్ని మార్కులు వచ్చాయి? అని. వాడడిగి ఉంటే తెలుసుండేది ఏమౌతుందో ?

## మంత్రపుష్పము యొక్క ప్రాశస్త్యము :

అందుచేత ఈ జంతుత్వానికి, దేవత్వానికి తేడాని, పరిణామక్రమాన్ని అర్థం చేసుకోండి. ఇది మొత్తం మంత్రపుష్పంలో ఉంది. అందుకని మంత్ర పుష్పం ప్రతీ దేవాలయంలోను పఠిస్తారు. జంతువు, దేవత్వస్థితికి ఎలా వెళ్తుంది అనేటటువంటి అద్భుతమైన మార్పు అక్కడ ఉన్నది. కాని ఆ మార్పు జరిగితే, మానవ జగత్‌లో నువ్వు ఇలా మనిషిలాగా ఉండలేవు. నువ్వు జంతువుగానైనా ఉండాలి లేకపోతే దేవతగానైనా ఉండాలి. నువ్వు మధ్యలో ఇరుక్కుపోయావు. ఇరుక్కుపోయినవాడు ఇరుక్కుపోయినట్లేగా. అదీ మన బాధ. అదీ మన ఆవేదన. ఈ ఆవేదనకి ఆన్సర్ కావాలి అంటే నీకు ***పరిణామక్రమం తెలియాల్సిందే. అందుకు త్రికాల సంధ్యావందనం చేయా ల్సిందే.***

## సంకల్పం చెప్పుకోవటంలో అంతరార్థం :

కాని త్రికాల సంధ్యావందనంలో మెల్లిమెల్లిగా మీకు ఏమి అవగాహన అవ్వాలి? శ్వేతవరాహకల్పే, వైవస్వత మన్వంతరే, కలియుగే, ప్రథమపాదే, జంబూద్వీపే, భరతవర్షే, భరతఖండే, మేరోః దక్షిణదిగ్భాగే, శ్రీశైలస్య ఈశాన్య ప్రదేశే, .... క్షేత్రే, శుభకరణే, శుభయోగే, అంటే ఆ టైమ్ కంటిన్యుయస్, పరిణామక్రమం మొత్తం మీకు తెలియాలి. అలాంటి నేను ఈ పని చేస్తున్నా, అది ఎక్కడ తెలుస్తోంది మనకు? చదివేయడం చదివేస్తున్నాం. అంతా ఘోరమైనటువంటి నటన. కాని ఉద్దేశం అది. అక్కడ సంకల్పం అది. పరిణామ క్రమం చెప్తున్నాడక్కడ. శ్వేతవరాహకల్పం, రెండువందల కోట్ల సంవత్సరాల

క్రితం ఆ శ్వేతవరాహకల్ప చిత్రం ఇప్పటికీ తిరుపతి కొండపై ఉన్నది. ఎంత మంది చూస్తున్నారు? ఇప్పటికీ ఉంది. మీరు చూస్తే కన్పిస్తుంది. ఆ శ్వేత వరాహకల్పము. తిరుపతికి వెళతాం వస్తాం. ఎవడికి కావాలి? నా మొక్కులు తీరాయా లేదా? నాకు తిండి దొరికిందా లేదా? ఏం చేసుకుంటాం ఆ తిండి? ఆ మొక్కులు? ఏమౌతుంది అది అంతా? ఈ జన్మేగా. ఏమౌతుంది?

## సాహసం చూపించండి :

***ఈ ఒక్క జన్మలో తిండి తినకపోతే ఏమౌతుంది? సాధన చేసుకుంటూ అడుక్కు తింటే ఏమైంది? ఎంతమంది గురువులు భిక్షాటనచేసితినటంలేదు?*** శిర్డీసాయిబాబా అడుక్కుతినలేదా? అంతకంటే గొప్ప వాళ్ళమా ఏంటి మనం? ఈ ఒక్క జీవితంలో 'ఈ విద్య' నీకు అర్థం అయిపోయింది. జీవించడానికి తిండేగా కావలసింది అడుక్కుతింటే ఎవరైనా పెడతారు. ఏ బస్‌స్టాండ్ దగ్గరికి పోయి కూర్చున్నా, తిండి దొరుకుతుంది. ఆ సాహసం ఏది? కాని కూర్చుంటే ఏమీ అక్కర్లేదు. రాజాలా బ్రతకచ్చు. గురువుల స్థాయిలో బ్రతకచ్చు. ఆహా! ఎందుకిది చెప్పానో అర్థమైంది కదా! ***పరిణామక్రమంలో ఇపుడున్న గురువులు, అపుడున్నటువంటి ఆటవిక మనుషులు. వాళ్ళేగురు స్థాయికి వెళ్ళినపుడు, ఇప్పుడు మీరు ఈ జన్మలోనే వెళ్ళిపోవచ్చు.*** ఎందుచేత? ***అంతా డైరెక్ట్‌గా వ్రాసి పెట్టి ఉంది.*** సీక్రెట్ డాక్ట్రిన్‌లో, సావిత్రిలో వ్రాసి పెట్టారు. చదవటానికి మీకు టైము దొరకటం లేదు. పరిణామక్రమాన్ని తీవ్రంగా అర్థం చేసుకోండి. పరిణామక్రమం అర్థం అవుతేనే మీరు గురువులకి ఉపయోగపడతారు.

## పరిణామక్రమం అర్థంఅయ్యే స్థాయి :

కాని మీకు అర్థమైపోయిందని అనుకోకండి. ఒకసారి చదివి మీకు అర్థం అయిపోయింది అంటే, ఖచ్చితంగా అర్థం కాలేదు. అది అంత సుల





భంగా అర్థం కాదు. ***మీకెప్పుడు అర్థం అవుతుంది? మీరు సర్వజ్ఞులైతే, మీరు సర్వసమర్థులైతే.*** అంటే ***మీరు గురుచేతనత్వపు స్థాయికి వెళితే.*** కాని వెళ్ళగలరు. వెళ్ళగలరు కనకే ఈ కార్తీక పౌర్ణమినాడు ఇక్కడ కూర్చుని ఇది మాట్లాడుకో గల్గుతున్నాం. కాని మీ ప్రయత్న లోపం చాలా ఉంది. అసలు ప్రయత్నములో తీవ్రత లేనే లేదు.

***" తీవ్ర సంవేగా నాం ఆసన్నః"***

మీకు తీవ్ర సంవేగం ఉంటే తక్షణమే వస్తుంది. లేదూ! రాదు.

***"తత్ర స్థితే యత్నః అభ్యాసః"*** మెల్లిమెల్లిగా చేసుకోండి. ఏం చెప్పాను నేను. రోజూ నాలుగు గంటలు స్వాధ్యాయానికి. నాలుగు గంటలు మీరు సాధన చేసుకోవడానికి. మొత్తము ఎనిమిది గంటల టైము ఇవ్వండి. అయినా. ఇంకా మీకు ఎనిమిది గంటల టైము మిగులుతుంది.

## నాకూ, మిగతా గురువులకీ గల తేడా :

అయినా ఇంతవరకూ ఎవరూ అది ఏం చేయాలి మాష్టారూ అని అడగలేదు. సరే మీరేమి ఖంగారుపడకండి. ***నేను ఇది గత ఐదు జన్మల నుంచి చెప్తున్నాను. ఇదే రియాక్షన్.*** కాని ఇప్పుడు మాత్రం మీరు మిస్ అయితే? నాకు మిగతా గురువులకి చిన్న తేడా ఉంది. ఏంటా తేడా అంటే - వాళ్ళకది ఇష్టమై చేశారు. నేను ఇది నాకిష్టం లేకుండా చేస్తున్నాను. అదీ తేడా. అందుచేత ***ఎప్పుడు 2000 A.D. అవుతుందా అని నేను కాచుక్కూర్చున్నాను.*** మీకోసం కాదు, నాకోసం. అది జాగ్రత్తగా చూస్కోండి. నా సంగతి మీరు మర్చిపోండి. ***మీకు, నాకు ఏమీ లింకులు లేవు.*** ***మీ సంగతి, గురువుల సంగతి ఆలోచించు కోండి.*** ఆ మౌనంలో సమర్థ సద్గురు స్పర్శ ధ్యాన విధానంలో ఖచ్చితంగా

గురువు యొక్క అనుగ్రహం ఈ 40 రోజులలో దొరుకుతుంది. దీనివల్ల చేయలేకపోయాను అని కారణాలు మాత్రం చెప్పకండి. నేనేం చేస్తాను? చేయలేకపోతే వెరీగుడ్. ఓం...

-: స్వస్తి :-





# గురువుల చేతనత్వం - వేదాలు

**Date : 19-11-99** **Time : 6-30 to 7.20 P.M.**

భారతీయ విజ్ఞానము యొక్క పరాకాష్ఠ చేతనత్వ విజ్ఞానము. దీనినే శబ్ద విజ్ఞానము అంటారు

**అధ్యాత్మిక విద్యకు ఆధారం :**

శబ్దమును ఎక్కువ ఉపయోగించుకోగలిగిన వ్యక్తి జంతువులలో శ్రేష్ఠుడు. "**జంతూనాం నరజన్మ దుర్లభం**" -కానీ నరజన్మ -శ్రేష్ఠమయిన జంతుత్వ జన్మ ఎందుకు అయ్యింది అంటే- శబ్దములను మనము ఉపయోగించుకో గలుగుతున్నాము కనుక. శబ్దముల ద్వారా మనము ఏమి చెయ్యగలుగుతున్నాము అంటే, చేతనత్వములో మార్పు చేయగలుగుతున్నాం. ఇదే బేసిస్. ***అధ్యాత్మిక విద్యకి (ఆధారము) ఏంటి అంటే - శబ్దముల ద్వారా చేతనత్వములో మార్పు తెచ్చుకొనుట.***

**మండల దీక్ష ప్రాముఖ్యత :**

మానవీయ చేతనత్వం యొక్క నలభై శక్తిధారల పరిపూర్ణమైన అవగాహన, **వేదములలో** *ఉన్నది. నలభైఒకటవది* **లేదు. అందుకే దాన్ని మండల** దీక్ష అంటాం. నలభై రోజులు అంటే, ఎప్పుడయినా మనము

అభివృద్ధి చెంది. ఈ విషయాన్ని బాగా అర్థం చేసుకుంటే -మొదటిరోజు ఋగ్వేదము. రెండవరోజు యజుర్వేదము. మూడవరోజు సామవేదము, నాల్గవరోజు అధర్వణ వేదము... ఇలాగ వేదములలో ఉండేటటువంటి శాఖలను మనం 40 రోజులలో పూర్తి చేసేసుకునేటట్లు, ఒక కార్యక్రమాన్ని డెవలప్ చేసుకొనే విధంగా 'మీమనస్సులో' ఈ రోజు బీజాలు వేసేసుకోండి. ఈ కార్యక్రమాన్ని రేపటినుండి మనం చేయబోతున్నాం. రేపు అనేది నిజంగా రేపే కావచ్చు. ఇంకో జన్మ కావచ్చు. ఇంకో కల్పం కావచ్చు. కానీ జరుగుతుంది ఇది.

భారతీయ ఆధ్యాత్మికత మొత్తం దేని మీద ఆధారపడి ఉన్నది? శబ్ద విజ్ఞానం పైన. అంటే, **శబ్దములను మారిస్తే పదాలు మారిపోతాయి.** ఆ విజ్ఞానము తెలుసుకున్నటువంటి వ్యక్తి 'ఇసుక తీసి చేతిలో పెడితే' బంగారం అవుతుంది ఈ మధ్యనే బ్రిటిష్ కాలంలో నర్మదానది ఒడ్డున ***'ధునివాలా బాబా'*** ఉండేవాడు. ఎవరయినా ఆయన దగ్గరికి వెళ్ళి "నా కూతురికి పెళ్ళి చెయ్యాలి" అంటే ఇసుక తీసి ఇచ్చేవాడు. అది బంగారు కణికలుగా మారిపోయి ఉండేది. ఆ విద్య నేర్చుకోవాలని ఎందుకు అనిపించదో అని నాకు ఆశ్చర్యంగా ఉంటుంది. మీ కంటి ముందు అలాంటి వ్యక్తులు ఉన్నారు. అలా చెయ్యగలిగిన వ్యక్తులు ఉన్నారు.

## పదము -పదార్థము :

సత్య సాయిబాబా తమలపాకులు వేసుకుంటారు. కస్తూరిగారు, ఇంకో ఇద్దరు ముగ్గురు ఆయన దగ్గర ఉన్నారు. సత్యసాయి ట్రస్టు ఏర్పడింది అప్పుడే. దానికి సింబల్ ఎలా ఉండాలి? అని బాబాని అడుగుతోంటే ఆయన మాట్లాడటం లేదు. తమలపాకు నములుతున్నారు. ఒక తమలపాకు తీసుకొని గోళ్ళతో చిహ్నం గీసి ***అలా ఉఫ్ అని ఊదటంతో అది ఇప్పుడున్న సర్వమతాల***





***చిహ్నంగా మారిపోయింది. శబ్దము మారాలంటే ఆకాశము, వాయువు, అగ్ని, జలముల గుండా పదార్థముగా మారుతుంది.*** తల్లి కూడా (తెలిసో, తెలియకో గానీ) కుర్రవాడికి దెబ్బతగిలితే ***'తగ్గి పోతుందిరా'*** అని చేతితో రాసేసి స్పృశిస్తుంది. దెబ్బ పై ఊదుతుంది. స్పర్శ, దేనియొక్క లక్షణం? వాయువు యొక్క లక్షణం . ఊదుతుంది. ఊదటం కూడ వాయువు యొక్క లక్షణం. దేనితో తగ్గిపోతుంది. అంటే ఏమిటి? ఆ విజ్ఞానం తెలియాలి. ఆ విజ్ఞానం వేదవిజ్ఞానములో ఉంది. అంచేత వేదవిజ్ఞానానికి, ఆధునిక విజ్ఞానము యొక్క కర్మలేదు. ఊది, చెయ్యి పట్టుకుని మార్చెయ్యగలిగిన వాడికి -ఈ యంత్రాలు, తంత్రాలు ఎందుకు? అవసరం లేదు వాడికి.

## నేర్చుకోవలసిన విద్య :

ఆ ఋషులకి అవసరంలేదని మనకి ఎప్పుడూ అర్థం అవుతూనే ఉంది. షిర్డీసాయి జీవితంలోనే జరిగింది. ఎక్కడో ఒక కమ్మరి పని చేసుకుంటున్నాడు. భార్య వడిలో బిడ్డ ఉంది. ***వాళ్ళ మామగారికి దగ్గువస్తే, గబుక్కున లేచింది. సేవా భావంతో లేచింది. అది గుర్తుంచుకోండి. ముసలాడు దగ్గుతున్నాడు. ఎప్పుడు పోతాడా అనుకోకుండా లేచింది. ఇక్కడ షిర్డీలో కూర్చున్నాయన నిప్పులో చెయ్యి పెట్టేడు (ఇలాగ), తెలుసుకదా కధ!*** షిర్డీసాయి చరిత్ర పారాయణలో. ఆ స్థితి మనము కూడా పొందవచ్చు. ఖచ్చితంగా పొందవచ్చు; అదేమీ అసంభవం కాదు. ఏ ఉద్దేశ్యంతో చెపుతున్నానో అర్థం అవుతోంది కదా. పదము పదార్థముగా మారటం ఏ విధంగా జరిగిందో మీకు కంటి ముందు కనిపిస్తూ ఉంటే -ఆ విద్య ఎందుకు నేర్చుకోవాలనిపించదు? దానికి ఉదాహరణ చెపుతున్నాను. షిర్డీసాయి ఏం చేశాడు? నిప్పులో చెయ్యిపెట్టాడు. చెయ్యి కాలింది ఆయనకి. కానీ అక్కడ

పిల్లవాడికి ఏమీ కాలేదు.. మీరు చెయ్యవచ్చు అది తెలుస్తే. అసంభవము ఏం కాదు. ***ఇక్కడ ఇంటర్ నెట్ ప్రెస్ చేస్తే అంతరిక్షంలో ఉన్న పుస్తకాలన్నీ క్రిందకు దిగుతున్నాయి. ఎలా దిగుతున్నాయి అంటే, ముందు దిగుతున్నాయి కదా*** పేజీల పేజీల పుస్తకాలు! మరి ***పరమేవ్యోమన్‌లో వేదాలు ఉన్నాయంటే మీకు ఎందుకు నమ్మకం కలగటం లేదు?*** ఎందుకు ఇది స్ట్రెస్ చేస్తున్నానూ? దీని మీద నమ్మకం కలిగినపుడు -మీ మనస్సు సులభంగా దాని వైపు వెడుతుంది. అసలది ఉందో, లేదో అనే సందేహం ఉన్నపుడు - ప్రయత్నంలో తీవ్రత రాదు. కానీ గురువుల యొక్క చేతనత్వం లో జరుగుతున్న ఈ మ్యాజిక్ గమనించండి. మన దృష్టిలో మ్యాజిక్‌లు అవి. కానీ ఏం చెపుతున్నాను? ***శబ్ద బ్రహ్మం యొక్క నలభై శాఖలుగా వేదవిభజన మన ఋషులు చేశారు.*** నలభైవకటవది చెయ్యవలసిన అవసరం లేదు. అది పరిపూర్ణమైన విద్య.

## పరిపూర్ణ విద్య ఎక్కడ లభిస్తుంది? :

పరిపూర్ణవిద్య ఎక్కడ ఉంది అంటే ***పరమేవ్యోమన్‌లో. పరమేవ్యోమన్*** అంటే సమర్థ సద్గురు స్పర్శ ధ్యాన విధానంలో మీరు ఏ చేతనత్వమును అందుకోవటానికి ప్రయత్నిస్తున్నారో -ఆ స్థితే పరమేవ్యోమన్. పేరు అదే, భావాతీత ధ్యానం అన్నా అదే. ఎస్ఎస్ఎస్ ***(ఋతుంభరా - సమర్థ సద్గురు స్పర్శ పుస్తకంలో అన్ని వివరాలు లభిస్తాయి)*** మెడిటేషన్ అన్నా అదే. ఇంటిగ్రల్ యోగా అన్నా అర్థం అదే. పేర్ల వెనకాతల పడి ఖంగారు పడకండి. బంగారాన్ని గోల్డ్ అనవచ్చు, హేమము అనవచ్చు, సువర్ణము అనవచ్చు. మీ ఇష్టం, ఏమన్నా అనవచ్చు. బంగారాన్ని పట్టుకోండి ముందు. "నేను బంగారాన్ని పొందను, సువర్ణాన్ని పొందుతాను" అని కొట్టేసుకుని చంపేసుకోవటం ఎందుకు? ముందు సువర్ణమో, బంగారమో వస్తే- అప్పుడు కొట్టుకోండి. అప్పుడు అర్థం అవుతుంది. అంతా ఒకటే అని





## ఒకే ఒక గురుచేతనత్వము :

అంచేత ***గురు చేతనత్వంలో బేధాలు లేవు.*** సి.వి.వి. - బ్లావెట్స్కీ అన్నా, రామకృష్ణ పరమహంస - శారదామాత అన్నా, షిర్డీసాయి - సత్యసాయి అన్నా, మాతా భగవతీదేవి- శ్రీరామశర్మ ఆచార్య అన్నా, అరవిందో - శ్రీమాత అన్నా ఒకటే. ***వీడు గొప్పా- వాడు గొప్పా? అంటే ఏం లేదు. అందరూ సమానమే. మీకు ఆ రోజు ఎవరు నచ్చితే వాళ్ళు గొప్ప.*** మదర్‌ని ఒకళ్ళు అడిగారట 'అమ్మా! బాధకు ఏమందులు వేసుకోమంటావు' అని. ***ఆ కాలంలో ఏ మందు ఫ్యాషన్ అయితే, ఆమందు వేసుకో అంది.*** అంటే మందులు ఏంటి అన్నమాట? మదర్ దృష్టిలో ఏవిధంగానూ పనిచేయనివి.

## వేదములంటే? :

***శబ్దము యొక్క వివరణ, శబ్దము యొక్క అవగాహన*** 'మౌనము' నుండి వస్తుంది. అంచేత శబ్దము యొక్క ఆవిర్భావాన్ని (నిశ్శబ్దంనుంచి) ఋషులు ***'మంత్ర బ్రాహ్మణయోః వేద నామధేయము'*** అన్నారు. వేదము అని దేన్నంటాము అంటే 'మంత్రము - బ్రాహ్మణము' కలసి ఉన్నదాన్ని. కానీ అన్ని పదాలు ఋషులు ఏ ఉద్దేశ్యంతో వాడారో ఆ ఉద్దేశ్యముతో ఇప్పుడు ఆ పదాలు వాడబడటం లేదు. చాలా గందరగోళం అయిపోయింది. దానిని కూడా అవగాహన చేసుకొని ఒక నవ్యమైనటువంటి భాషను మనం ఏర్పరచుకోవాలి. ఎలా ఏర్పరచుకోవాలి?

పురాతత్వవేత్తని ఆర్కియాలజిస్ట్ అంటాం కదా! పాత వస్తువులను వాటిని తవ్వి బయటకు తీస్తున్నపుడు అప్పటి భాష ఇప్పటివాళ్ళకి తెలియదు. ఏం చేస్తారు వాళ్ళు? అక్కడ వ్రాసిఉన్నవాటిని అవగాహన చేసుకొని వాళ్ళు ఆ భాషకి ఒక రూపకల్పన చేస్తారు. దాని వల్ల వాళ్ళు మిగతా శాసనాలను కానీ, ఆ కాలం వాటిని కానీ చదవగలుగుతారు.

## వేదాల్లోని సంస్కృత భాష :

అంచేత మనం ఏం చెయ్యాలి అంటే, ***సంస్కృతంలో ఉన్న పదాలకి, వేదములో ఉన్నటువంటి పదాలకి, సమానత్వం ఇచ్చుకోవటం ముందు మానాలి.*** వింటానికి అది ఎంత బాధ కలిగినా, ఎంత తల్లక్రిందులుగా చెపుతున్నామో అని అనిపించినా -మొట్టమొదట మీరు ఆ సాహసం చెయ్యగలగాలి? ఎందుకా సాహసం చెయ్యగలగాలి? వేదములో చెప్పినటువంటి సంస్కృత భాష, ఈనాడు వాడే సంస్కృత భాష ఒకటికాదు.. వేదములలోని సంస్కృత భాష, ఇప్పటి సంస్కృత భాష-వేరు.

కాశీలో నేను 24 ఏళ్ళు ఉన్నాను. అందులో పదేళ్ళు ఈ పండితుల మధ్యనే గడిపాను. ఇటు యోగుల మధ్య గడిపాను, అటు పండితుల మధ్య గడిపాను. వేదమంత్రాలకి అర్థాలు నాకు తెలుసు అని ఏ పండితుడూ చెప్పలేదు. కాశీలో Sanskrit Central University ఉంది. నేను వస్తూ ఉంటే చాలా ఆనందంగా వాయిస్తాడు వీడు, చావగొట్టేస్తాడు వీడు, మెదడు తినేస్తాడు వీడు అని బాధపడే వాళ్ళు కాదు. వెళ్ళి అడిగేవాడిని -ఇది ఇది కదా అర్థం, అది కదా అర్థం అని. అదీ ఇదీ కాదు బాబు; ***వేదమంత్రాల యొక్క అర్థము మాకు తెలియదు. వేదాలలో ఉన్నటువంటి సంస్కృతము, ఇప్పుడు ఉన్న సంస్కృతమూ ఒకటి కాదు. సంస్కృత భాష వేరు, వేదములలో ఉన్న సంస్కృతము వేరు అని చెప్పారు.*** ఉదాహరణకు 'గో' అనే అక్షరానికి అరవిందో 178 అర్థాలు ఇస్తాడు. ఇంక 178 అర్థాలు పక్కన పెట్టుకుని మీరు వేదాలు చదవాలన్నమాట. ఇది మీరు గుర్తుంచుకోండి. ఈవిచిత్రం అర్థం చేసుకోండి.



అఖండ చేతనత్వ విజ్ఞానము

## వేద స్పందనలు - వ్యక్తి చేతనత్వము :

అంచేత ***వేదముల యొక్క స్పందనలకి మీరు అర్థం ఇచ్చుకోవాలే తప్ప -వాటికి అర్థాలు లేవు.*** ఇది అర్థం చేసుకోండి, ఎందుకు చెపుతున్నానో? అప్పుడు గురుచేతనత్వం అర్థం అవుతుంది. ***వేదమంత్రాలకి - వాటంతట వాటికి అర్థాలు లేవు. మీయొక్క చేతనత్వము- వాటికి అర్థాలని ఆపాదిస్తుంది.*** కొంచెం జాగ్రత్తగా మీరు వేదములను అర్థం చేసుకోవటానికి ఉపయోగించుకోవలసిన ప్రక్రియ ఇది. మళ్ళీ చెపుతున్నాను. ఆ ప్రక్రియ ఏంటో అర్థం చేసుకోండి.మొట్టమొదట చెప్పాను, ఈ ప్రక్రియ మొత్తం దేనికి బేసిస్‌గా చెప్పానో గుర్తుందికదా!

## చేతనత్వ వికాసము - వేదాలను అర్థం చేసుకోవటము :

శబ్దము, పదార్థముగా మారే విద్య యోగుల చేతిలో ఉంది. యోగి యొక్క శబ్దములు పదార్థములుగా మారుతాయి. వాడాము అంటే అది జరుగుతుంది. అయితే ఏమయింది అక్కడ? వాడి యొక్క వాక్కు సృష్టిగా మారింది. శబ్ద బ్రహ్మంను గురించి అర్థం చేసుకోవటానికి నేను ఇచ్చిన ఫార్ములాని జాగ్రత్తగా గుర్తుంచుకోండి. **వేదమంత్రాలకు అర్థాలు లేవు.** ఈ మాట వినగానే మీకు ఏమనిపిస్తుంది? వేదము అర్థ రహితము అనుకున్నారు చాలామంది. అనుకోవటమే కాదు, కొంతమంది విదేశీయులు చివరికి వేదాల యొక్క స్థాయి ఎంత అద్భుతంగా అందించారంటే -పశువులకాపర్లు, తమ సమయాన్ని, కాలక్షేపం చేయటానికి రాసుకున్న పాటలు, సరదాగా రాసుకున్న పాటలు అని అందించారు. మీ చేతనత్వాన్ని బట్టి అర్థం మారుతుంది కనుక అదీ కరెక్టే. వాడికి అంతే అది. ఆ వేదము యొక్క విస్తృతి అది.

అంచేత వేదము సత్యమే. నువ్వు ఏది అనుకుంటే అది సత్యము అందులో. వేదాలను ముడి విప్పుకోవాలంటే -ఇంకో ఫార్ములా ఇచ్చారు

వాళ్ళు. మొదటి ఫార్ములా ఏం చెప్పేనో అర్థం అయిందిగా! ***వేదాలకు స్వయంగా అర్థము లేదు. మీ చేతనత్వము వాటికి ఏ విధమైన అర్థం ఇస్తుందో అది మీ వరకు కరెక్టు.*** ఇది మొదటి పాయింటు వేద విద్య నేర్చుకోవటానికి. రెండవ పాయింట్ ఏమిటంటే -వేదాల యొక్క పరిపూర్ణ భావము అర్థము చేసుకోవాలనుకునే వాళ్ళు ఇంకొక పాయింట్ తెలుసుకోండి. స్వర కల్పన. స్వర కల్పన *అంటే అర్థం ఏమిటి? మీరు కల్పిస్తారు స్వరాన్ని.* ***అక్కడ స్వరం లేదు.***

## స్వర కల్పన :

స్వరకల్పన *మారితే వేదమంత్రాలు చాలా విపరీత అనర్థాలకి దారి తీస్తాయి - అనేటటువంటి విచిత్రమైన సాంప్రదాయం ఏర్పడిపోయింది.* అది ఎంత మూర్ఖత్వంతో కూడిన సాంప్రదాయమో మీరు కొంచెం ఆలోచిస్తే అర్థం అయిపోతుంది. స్వరాలు ఉండకూడదని నేను చెప్పటం లేదు. స్వరాలు కావాలనే అంటున్నా. నేను చాలాసార్లు చెప్పాను ***విశ్వామిత్రుడి యొక్క*** *గాయత్రీ* ***మంత్రము, శ్రీరామశర్మ ఆచార్యయొక్క*** *గాయత్రీ* ***మంత్రము, దయానంద సరస్వతీయొక్క*** *గాయత్రీ* ***మంత్రము వేరు వేరు*** అంతేకాదు మీ గాయత్రీ మంత్రము వేరు. మీ పక్కన కూర్చుని చేస్తున్నవాడియొక్క గాయత్రీ మంత్రమూ వేరు. అదే వేదము. ***వేదమంత్రములోనే ఈ అనంతత్వము కనిపిస్తుంది మీకు. మీ గాయత్రీ వేరు. వాళ్ళ గాయత్రీ వేరు.*** ఇది అవగాహన చేసుకోండి. తర్వాత అన్నీ మీరు కలుపుకోవాలి. దేని వేపు తీసుకెడుతున్నానో మర్చిపోకండి. ***ఈ తేడా మీ వ్యక్తిగత స్వరంవల్ల వస్తుంది.***

పదము పదార్థముగా మారాలి. అందుకే అరవిందో యొక్క గొప్పతనాన్ని ఏ విధంగా చెపుతాము అంటే - పదము పదార్థముగా మారే విద్య





సంస్కృత భాషలో లేదు. దాన్ని -సంస్కృత భాషకి ఋషులు ఆపాదించారు. పదమును పదార్థముగా మార్చే చేతనత్వాన్ని కలుగచేశారు. అలాగే శ్రీ అరవిందో ఇంగ్లీషు భాషకు ఆపాదించేడు, సావిత్రి ద్వారా.

## తప్పిన దారే సరైనదనే భావన :

స్వరకల్పన : ఈ స్వరకల్పనలో వైషమ్యాలు ఎలా వచ్చాయి? మొదట్లో క్యాంప్స్ పెడుతున్నపుడు కొంతమంది పండితులు వచ్చి, "మీరు గాయత్రీ మంత్రం చెపుతున్నారు మంచిదే, తప్పేంకాదు. కానీ స్వరం గురించి మీరేం చెప్పటం లేదు," అది తప్పుకదా అన్నారు. తప్పు కాదది. ఎందుకు తప్పు కాదు? ***మీరు గాయత్రీ మంత్రానికి మీ స్వరకల్పన చేసుకోవాలి.*** విశ్వామిత్రుడి గాయత్రీ మంత్రము. వశిష్ఠుడి యొక్క గాయత్రీ మంత్రము ఒకటి కాదు. ఎంచేత? మీ పేరుపెట్టి పదిమంది స్నేహితులు పిలుస్తారు మిమ్మల్ని. గొంతుకలోని స్వరాన్ని బట్టి ఎవరు పిలిచారో గుర్తించగలరుగా మీరు? చూడాలా మనిషిని? అంటే ఏమయ్యింది అక్కడ? మీ యొక్క పేరునే మీ స్నేహితులు పదిమంది ఒకేలాగ ఉచ్చారణ చేయలేరు. చెయ్యగలరా? ***ఒకే స్వరంతో ఉచ్చారణ ఒకేలాగ చెయ్యటం సంభవమా? అసంభవమా?*** మరి వేదమంత్రాలు ఒకే స్వరంలో ఎలా చెప్తారు? ***ఎక్కడో దారి తప్పాం మనం. దారి తప్పటమే కాకుండా, ఆ తప్పిన దారే కరెక్టు అనే భావన వచ్చింది. ఎక్కడ వచ్చింది?***

*కొన్ని విచిత్రమైనటువంటి కథలు ప్రచారంలో ఉన్నాయి.* ఒక వ్యక్తి వేదమంత్రాలు ఉపయోగిస్తున్నాడు. వాడికి ఇంద్రుడి మీద ఒళ్ళుమండింది. ఇంద్రుణ్ణి చంపేటటువంటి కొడుకు కావాలని జపం చేస్తున్నాడు వాడు. వేదమంత్రాలని దానికి ఉపయోగించుకుంటున్నాడు వాడు. ఏం జరిగిందట?

స్వరం దెబ్బతింది. కథ ఇదే కదా! అందరికీ తెలుసున్న కథ ఇది. స్వరం దెబ్బతినే సరికి ఏమైపోయింది? ఇంద్రుడి చేతిలో చనిపోయేటటువంట్ బిడ్డ కలిగాడుట. అంచేత *జాగ్రత్త. వేదమంత్రాలయొక్క స్వరము తెలియకుండా - చెయ్యకండి.* ఇప్పుడే మీకు చెప్పాను నేను. *ప్రపంచంలోని ఏ వ్యక్తి కూడా ఒకే స్వరంతో ఉచ్ఛారణ చేయలేడు.* చెయ్యలేడని మీకు మీరే నిరూపించు కున్నారు కదా!

## నీటిలో పునాది వేయగలమా :

ఎవరి స్వరం వారిది. కాకపోతే గొంతుకల్లో తేడా ఎలా వచ్చింది. మరి గొంతుకలలోతేడా వచ్చింది, అంటే -స్వరంలో తేడా వచ్చినట్లే కదా! అంచేత ముందు అది చూద్దాం. మరి ఈ కథ యొక్క అంతరార్థం ఏమిటి? ***ఎందుకు ఇలా అన్నారు అంటే -వేదమంత్రాలకి ఇంకొక ఫండమెంటల్ బేసిస్ (అధారము) ఉంది. వేదమంత్రాలని మీరు ఉపయోగించుకోవాలి అంటే ఆ ఆధారం తెలి యాలి-*** లేకపోతే వేదమంత్రాలు పని చెయ్యవు. నీళ్ళలో మీరు పెద్దపునాది వెయ్యలేరు. సముద్రం కొన్ని మైళ్ళ లోతు ఉంటుంది కదా! నేను ఇల్లు కడతాను అని చెప్పి పునాది తీశాడనుకోండి వాడు, రెండు మైళ్ళ లోతు పునాది. ఏమవుతుంది ఆ పునాది? ఏం ఉండదు అక్కడ. పునాదిని నువ్వు సముద్రం నీళ్ళల్లో వెయ్యలేవు?

## వేదమంత్రాలకు పునాది :

అలాగే ***వేదమంత్రాలు నువ్వు ఉపయోగించుకోవాలంటే - ఒక పునాది*** *కావాలి. ఆ పునాది లేదు కనుక, ఆ బేసిస్ లేదు కనుక వేదమంత్రాలు ఇప్పుడు ఉపయోగపడటం లేదు.* వేదమంత్రాలు ఎందుకు? *'విశ్వకళ్యాణ హేతవః' వేదమంత్రాలు నీ వ్యక్తిగత కోరికలకి పని చెయ్యవు.* వాడు ముందే చెపుతున్నాడు.





స్వరం భ్రష్టు పట్టలేదు. అక్కడ. You cannot use it for personal desire fulfilment. (మీరు దానిని స్వంతకోరికలు తీర్చుకోటానికి ఉపయోగించుకోలేరు) గవర్నమెంట్ మీకు రెండులక్షల రూపాయలు ఇచ్చింది. సార్, మూడ్ వచ్చేసింది అని మీ అమ్మాయి పెళ్ళి చేసేశారు దానితో. చేసేనుకోండి ఏమవుతుంది? అదే అవుతుంది.

వేద మంత్రాలను మీరు మీ స్వార్థము కొరకు వాడలేరు. ఇప్పుడు వేద మంత్రాలు మీరు ఎందుకు నేర్చుకోవాలి? సార్, నాకేం పని చెయ్యవు కదా! అంటారు. అందువల్ల వేద మంత్రాలు పని చెయ్యలేవు. వేద మంత్రాలు ఈ క్షణంలో పని చేస్తాయి. వాటికి మీ స్వర కల్పన చాలు. అందుకే ***వేదాల యొక్క పునాది 'విశ్వకల్యాణ హేతవః' ఇంకొక దానికి పని చేయవు.*** తప్పు ఎక్కడ చేశాడు? ఇంద్రుడిని చంపాలి అని భావించడం. పరీక్షిత్తు చనిపోవుగాక! అన్నాడు. కొంప ముంచాడు. కలి ప్రవేశం జరిగిపోయింది. పరీక్షిత్తు 36 సంవత్సరాలపాటు కలిని భారతదేశంలోకే రానివ్వలేదు. వాళ్ళ రాజ్యం ఉన్నంతవరకూ రానివ్వలేదు. ఎంచేత? ***స్వార్థరహితమైన ప్రభువు ఉన్నంత వరకూ కలి ఆ రాజ్యంలో ప్రవేశించ లేదు.*** మీకు పోలీసులు అక్కర్లేదు, కాపలాదారులు అక్కర్లేదు. ఎవరూ అక్కర్లేదు. రామరాజ్యం అది.

## వ్యక్తి చేయగల రెండే రెండు పనులు :

'విశ్వ కళ్యాణ హేతవః' ప్రపంచంలో నేను కూడా ఒక భాగాన్నే. నువ్వూ భాగానివే. నువ్వు ఒప్పుకున్నా, ఒప్పుకోక పోయినా. విశాలమైనటువంటి సౌరకుటుంబంలో అన్నీ వాటి వాటి నియమిత కక్ష్యల్లో తిరుగుతున్నాయి. ఆ కక్ష్యలను దాటి, నువ్వు ఏం చెయ్యగలవు? నేనేదో చేసేస్తాను అంటావు. *నువ్వు రెండే రెండు పనులు చెయ్యగలవు. ప్రకృతి నియమాలకి అనుగుణంగా*

*జీవిస్తూ, ఎదుగు; లేదా స్వార్థపరమైన జీవితం జీవించు విరిగిపో;* ఏమీ అవ్వవు. విరిగి పోతావు అంతే నువ్వు. బస్సు దిగాలి అంటే ఏ డైరెక్షన్‌లో దిగుతాం మనం. బస్సు ఏ డైరెక్షన్‌లో వెడుతోందో ఆ డైరెక్షన్‌లోనే మీరు కూడా వెళ్లాలి. వెళ్ళను. నేను ఆపోజిట్ డైరెక్షన్‌లో వెడతాను అంటే కాళ్ళు విరుగుతాయి. అదే జరుగుతోంది. వేదంలో *'విశ్వ కళ్యాణ హేతవః'* ***అంటే ముందు విశ్వము ఏ కారణం వల్ల ఉద్భవించిందో అది మీకు తెలియాలి*** . అది తెలియకుండా వేదాలు మీకు పని చెయ్యవు.

## వ్యక్తికి తెలియవలసింది :

ముందు వేదాల యొక్క అర్థాల గురించి చెప్పాను నేను. ***వేద మంత్రాలకు అర్థం లేదు. నువ్వు ఏ అర్థము కావాలంటే ఆ అర్థమును వాటికి ఆపాదించుకో***. కత్తి ఉంది గెడ్డం గీసుకోవచ్చు. కూరలు తరుక్కోవచ్చు. వేలు కూడా కోసేసుకోవచ్చు, కదా! అంటారు కొంతమంది. ఆ నష్టం జరుగదు. ఖచ్చితంగా హాని జరుగదు వేదమంత్రాలతో. మరి హాని జరిగిందిగా ఇందాకటి కథలో (వృత్తాసురుడికథ) *'విశ్వ కళ్యాణ హేతవః'* ***అనే ఉద్దేశ్యంతో చెయ్యకపోతే అది మీకు ఉపయోగపడదు.*** అది మీకు హాని ఏమీ చెయ్యదు కానీ మీరు ఏదో ఆశ పెట్టేసుకున్నారు.

ఒక ఖరీదైన గురువుగారు ఉండేవాడు. ఖరీదైన గురువుగారు కార్లలో తిరగడు కదా! ఎందులో తిరుగుతాడు విమానంలో తిరుగుతాడు. దిగాడు విమానం. కారు వచ్చింది. ఖరీదైన గురువుకి ఖరీదైన శిష్యులు. ఖరీదైన శిష్యులు ఉంటే గురువుకి ఒక సమస్య. గురువు తన ఇష్టం వచ్చినట్లు ఉండలేడు. శిష్యుల మూడ్‌ను బట్టి మారాలి. అదే సమస్య వచ్చింది ఈ గురువుకి కూడా. శిష్యుడు మూడ్‌లో లేడు, నోరు బిగించేసుకున్నాడు.





"ఏంటండీ! గురువుగాయా. మూడ్ బాగాలేదు. నేను వద్దామనుకోలేదు. ఇది ఉందే (భార్య) గురువుగారు వస్తే వెళ్ళకపోతే ఎట్లా అంది. కాబట్టి వచ్చాన్నేను. లేకపోతే మిమ్మల్ని రిసీవ్ చేసుకోకపోదును". నువ్వు రిసీవ్ చేసుకోకపోతే పోవయ్యా అని ఉండేవాడు భారతదేశపు గురువు అయితే! కానీ వాడు ఖరీదయిన గురువు కదా! వణికి పోయాడు. అతను ముందర డ్రైవ్ చేస్తున్నాడు. వెనకాల అతని భార్యతోపాటు కూర్చున్నాడు కదా! ఆవిడని అడిగేడు. ఆయన అంతేలే అంది. కొంచెం కుదుటపడ్డాడు గురువుగారు, ఈ ఖాతా మనదే కదా! అనుకున్నాడు. లేకపోతే ఖాతా క్లోజ్ అయిపోతుందేమో. ఇక్కడి నుంచి డొనేషన్స్ ఆగిపోతాయేమో అని భయపడ్డాడు.

సరే ఇంటి కెళ్ళారు. ఇంటికెళ్ళాక కూడా మళ్ళా ధుమ ధుమలాడుతున్నాడు శిష్యుడు. ఏంటయ్యా అంటే. "ఏంలేదు గురువుగారు. మీ అనుగ్రహం వల్ల నేను ఇవాళ 20 లక్షల రూపాయలు నష్టపోయాను" అన్నాడు. 20 లక్షల రూపాయలు నష్టపోతే ఎవడికైనా బాధే కదా! అన్నాడు. భార్యవేపు చూస్తే "ప్చ్" అంది. గురువుకు ఆశ్చర్యం వేసింది 20 లక్షల రూపాయలు నష్టపోతే ఇలా అంటోందేం అని! అతను ఏదో ఫోన్ వచ్చిందని వెళ్ళాడు. 20 లక్షల రూపాయలుపోతే ఏంటి నువ్వు ఏమీ అనటం లేదు అని గురువుగారు అడిగాడు, శిష్యుడి భార్యను. నమ్మకండి సార్ ఆయన మాటలు అంది. ఇంతలో వచ్చేసి అడిగాడు వాడు భార్యని ఏంటి అంటున్నావని. నేనేం అనటం లేదండి అంది. నువ్వు ఏదో 20 లక్షల రూపాయలు నష్టపోయావు కదా! అన్నాడు గురువుగారు. అదేగా నేను చెప్పేది - "నేను మీతో చెప్పానుకదా బిజినెస్ మొదలు పెట్టేటపుడు 40 లక్షల రూపాయలు లాభం వస్తుందనుకున్నానని! 20 లక్షలే లాభం వచ్చింది. మరి నేను 20 లక్షలు నష్టపోయాను కదా! What is this ?'అన్నాడు. ఇలాంటి బాధలు వస్తాయి మీకు .

ఏదో లాభం వస్తుంది, కానీ మీరు అనుకున్న లాభంరాదు, అసంభవం అది. మంచిపని చేసి ఫలితం రాలేదంటే అసంభవం అది. ఎలాగ! ***మన భ్రష్టుపట్టినటువంటి బుద్ధిని మనం ఎలా కరెక్ట్ చేసుకోవాలి?*** మీరు కూడా అంటారు "మేం చేశాం మాష్టారు గాయత్రీ మంత్రం. మాకు చాలా కష్టాలు వచ్చాయని". చీకటిగా ఉందని. టార్చ్‌లైట్ వేసుకున్నాం. టార్చ్‌లైట్ వేసినా కూడా చీకటిగా ఉంది అంటే అర్థం ఏమిటో తెలుసా! టార్చ్‌లైట్‌లో లోపం లేదు - ***మీరు కళ్ళు తెరవటం లేదు.***

## ప్రపంచానికి ఉపయోగపడే భావనలో వేదాధ్యయనం చేయండి :

వేదమంత్రాల మీద ఆ కాన్ఫిడెన్స్ (విశ్వాసము) మీరు తెచ్చుకోండి. అది సత్యము. కానీ దాన్ని తెచ్చుకోమని ఎందుకు అంటున్నాను అంటే ఆ కాన్ఫిడెన్స్ దృఢపడాలి అంటే ముందు మీ దృష్టిమారాలి. ***వేదమంత్రాల వల్ల మనకి ఏ హాని జరుగదు. వేదమంత్రాలకి మీరు ఏ అర్థం చెప్పుకుంటే ఆ అర్థం వస్తుంది. కానీ ఆ అర్థం ఎలా ఉండాలి? 'విశ్వ కళ్యాణ హేతవః'*** ప్రపంచానికి ఉపయోగపడేదిగా ఉండాలి తప్ప, నాకు ఉపయోగపడాలి అంటే మాత్రం వేదమంత్రాలు మీకు పని చెయ్యవు.

## మననంవల్ల రక్షణ ఇచ్చేది మంత్రము :

అంచేత వేదాలను అర్థం చేసుకోవటానికి ఋషులు ఇచ్చిన మూడవ ఫార్ములా ఏమిటి అంటే మంత్రము ***'మననాత్ త్రాయతే ఇతి మంత్రః'*** ఏది మీరు రిపీటెడ్‌గా మననం చేస్తుంటే -అదే మిమ్మల్ని రక్షిస్తుంది. మళ్ళీ అర్థం చేసుకోండి అది. ఋషులు ఈ మంత్రాల గురించి మాట్లాడలేదు. మంత్రం ఏదైనా కావచ్చు. ***మననం చెయ్యటంవల్ల మీకు ఏది రక్షణ ఇస్తుందో అది మంత్రము అంతే.*** గాయత్రీ మంత్రాన్ని చేసుకోవటం వల్ల మీరు రక్షింపబడుతొంటే గాయత్రీ మంత్రమే మీకు రక్షణ ఇస్తోంది. మీరు ఇక ఏ మంత్రాన్నయినా ఉపయోగించుకోవచ్చు. ***మంత్రము అంటే అక్కడ ఏమిటన్న మాట? మననం చేసేటటువంటి పదము.*** వాసుదేవ మంత్రం, నారాయణ మంత్రం ఏదో ఒక మంత్రం అనచ్చు. ***అసలు అవేవీ మంత్రాలు కావు. ఎంచేత? మీరు మననము చేయటం లేదు కాబట్టి,*** ఏం చేస్తున్నారు మీరు? రిపీట్ చేస్తున్నారు. చాలా తేడా ఉంది రెండింటికి. రిపిటేషన్ అంటే మీరు ఒకదాని తర్వాత ఒకదాన్ని అంటున్నారు.

## పరమేవ్యోమన్ లో గల మంత్ర విజ్ఞానం :

మననము చేయటం వల్ల ఏమి అవుతుంది? శబ్దము పదార్థముగా మారాలి కదా! ఎలా మారుతుందన్నారు ఋషులు?- ***'మననము చేయటం వల్ల.' అదే పదము మీ చేతనత్వములో అదే రూపముగా ఏర్పడుతుంది.*** ఎలా? ఒక్కొక్క నీటి కణము ఉంది ఏమీ అవ్వదు.నీటి కణాలన్నీ ఒకచోట చేరాయి రూపం ఏర్పడుతుంది. మేఘము అనే రూపము ఏర్పడుతుంది. అలాగే ***మీరు మననము చేసుకుంటూ పోతూ ఉంటే - ఒక శబ్దావళిని మీకు కావలసిన శబ్దావళిని (కూర్పును) ఏర్పరచుకోండి.*** కొన్ని Standard Procedures ఉన్నాయి. బిల్డింగు ప్లానులు అవీ మీరు స్టాండర్డు ఇంజనీరింగ్ బుక్స్ తీస్తే ఈ ఇల్లు ఇలాగ ఉండాలి ఈ ఇల్లు ఇలాగ ఉండాలని కొన్ని ప్లాన్స్ ఉంటాయి. అలాగే కట్టుకోవాలని రూలు ఎక్కడుంది. తెలుస్తే చాలు. మీకు కావలసిన రూపులో మంత్రాలని పెట్టుకోవచ్చు. అంచేత మీరు మీకు ఇష్టం వచ్చినట్లు మంత్రాలని తయారు చెయ్యకండి. దానికి సంబంధించిన టెక్నాలజీ తెలియాలి. ఆ టెక్నాలజీ దేని వల్ల తెలుస్తుంది? 'పరమేవ్యోమన్' వల్ల తెలుస్తుంది.

## సృజనాత్మక, పరిపాలనాత్మక, మంగళమయ శక్తులు :

ఈ అనంతమైన అంతరిక్షములో వ్యాపించి ఉన్నటు వంటి పరమే వ్యోమన్‌లో మూడు టెక్నిక్స్ ఉన్నాయి. *"గురు బ్రహ్మ, గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః"* ఈ మూడే ఉన్నాయి. మొదటిది క్రియేటివ్ యాటిట్యూడ్ - సృజనాత్మకంగా పదములను ఉపయోగించుట, నిర్మాణాత్మకమైనటువంటి పదాలు.

*గురుర్విష్ణుః* నిర్మించేశాము అది పోకుండా నిలబెట్టుకోవడం. ఇల్లు కట్టేస్తాం గబగబ Maintainence కావాలి. పరిపాలనా వ్యవస్థ కావాలి.

*'గురుర్దేవో మహేశ్వరః'* మహేశ్వరః అంటే నచ్చలేదనుకోండి ఏం చేస్తాం దాన్ని? మహేశ్వరః అంటే అది మిగిలిన ఇద్దరికంటే గొప్ప. మనకి లయ కారకుడు అనే బుర్ర కెక్కుతుంది. ఆ భావనా చేతనత్వాన్ని మీరు మార్చుకోండి. మారితే వేదాలు బాగా అర్థం అవుతాయి. ***శివతత్త్వము, మహేశ్వర తత్త్వము నాశనము చెయ్యటానికి కాదు. ప్రళయము తేవటానికి కాదు.*** మనం ఇక్కడ తవ్వుతూ ఉంటాం. ఇంతలోకి ఎవరో వచ్చేసి ఏంటి తవ్వేస్తున్నారు అని అడిగారు. తవ్వుతున్నాము అనము ఆశ్రమము నిర్మిస్తున్నాము అంటాము. అంటే లయము వల్ల నిర్మాణము ఉన్నది అని కదా! అంటే ఏమవుతోంది అక్కడ? శివతత్త్వం ఏం చేస్తోంది అక్కడ? Something New . ***ఇది వరకు ప్రపంచంలో లేనిది, సృష్టిలో లేనిది నిర్మించడానికి శివతత్త్వం కావాలి.*** శివతత్త్వం అంటే మనకి ఉన్న అవగాహన *'ప్రళయ కారకుడు'. 'వినాశకారకుడు'.* మొత్తం మీరు తలక్రిందులుగా ఆలోచించుకుంటే సరిపోతుంది. ఇంక చెప్పనక్కర్లేదు నేను. ఇన్నాళ్ళు మీరు ఏమేమి





ఆలోచించారో అవన్నీ మర్చిపొండి. అంతా క్రొత్త దృష్టి కోణంతో ఆలోచించాలి. సృజనాత్మకంగా ఆలోచించాలి.

## మీ జీవితాలు శివత్వం నుండి ప్రారంభం కావాలి :

***మన జీవితాలు*** ఒక కొత్త స్వరూపమును ఏర్పరుచు కోవాలి అంటే ఎక్కడినుంచి మొదలవ్వాలి? ***లయము నుంచి మొదలు కావాలి.*** మహేశ్వర తత్త్వము నుంచి మొదలు కావాలి. శివతత్త్వము నుంచి మొదలు కావాలి. ఎందుకు? ఇప్పుడు ఉన్న జీవిత విధానము కంటే ఒక మెరుగైనటువంటి, అద్భుతమైనటువంటి, ఆశ్చర్యకరమైనటువంటి జీవిత విధానము మన గురువుల జీవిత చరిత్రలలో ఉంటోంది కాబట్టి. ఎలా జీవించారు వాళ్ళు? ఎవరినీ యాచించలేదు.

ఢిల్లీకి వెడుతుంటే హజరత్ నిజాముద్దీన్ అనే ఒక స్టేషన్ వస్తుంది. అక్బరు కాలంలో ఒక చాలా గొప్ప సిద్ధ పురుషుడు ఆయన. *'హజరత్'* అంటే చాలా గొప్పవాడని అర్థం. His Holyness అన్నమాట. నిజాముద్దీన్ అనేది ఆయన పేరు. అక్బరుకి ఏమతతానికి చెందిన వాడైనా మంచివాడు, గొప్పవాడు అంటే చాలా ఇష్టం. నిజాముద్దీన్‌ను, చుట్టుప్రక్కలనున్న గ్రామాలవాళ్ళంతా " మా పిల్లలకి మదరసా (బడి) లేదు. ఆయనతో చెపితే కట్టిస్తాడు" అడుగు అన్నారు. నేను ఎవరినీ ఏమీ అడగను అన్నాడు. కాదండి మీరు వెడితే వస్తుందని వాళ్ళన్నారు. సరే వెళ్ళాడు.

అప్పుడు అక్బరు ఏం చేస్తున్నాడు? నమాజ్ చేస్తున్నాడు. కాసేపు చూసి నిజాముద్దీన్ క్రిందకు వచ్చేస్తున్నాడు. ఈ లోపల అక్బరు నమాజ్ అయి పోయాక క్రిందకి దిగి వచ్చాడు. ఏంటి హజరత్! తిరిగి వెళ్ళిపోతున్నారు?

అన్నాడు. "నేను ఏదో అడుగుదామని వచ్చానయ్యా! నువ్వు పెద్దగా అడుక్కుంటున్నావు. ఇక నిన్ను నేను అడిగేదేముంది. నువ్వు ఎవడినైతే అడుగుతున్నావో వాడు నేను చెప్పినమాట వింటాడు. నేను అడుక్కోవలసిన అవసరం లేదు వాడిని" అన్నాడు. అక్బరు పేరుమీద రైల్వే స్టేషన్స్ ఉన్నాయో లేదో తెలియదు కానీ నిజాముద్దీన్ పేరుతో రైల్వేస్టేషన్లు ఉన్నాయి.

## ఏది మననం చేస్తే అదే మీకు వస్తుంది :

ఆ చేతనత్వంయొక్క స్థాయి మీకు రావాలి అంటే ఇప్పుడున్న చేతనత్వం పోవాలి. చేతనత్వం శరీరం కాదు. ***శరీరాన్ని మీరు బాధపెట్టుకోనక్కర్లేదు. శరీరాన్ని ఏమీ చెయ్యనక్కర్లేదు. చేతనత్వం మారాలి.*** మనం శరీరాన్ని చూసే టటువంటి విధానం మారాలి. ***"మంత్ర బ్రాహ్మణయోః వేదనామధేయం". మంత్రము బ్రాహ్మణము అనే పదాలకి అర్థాలు విచిత్రంగా మారిపోయాయి.*** దాన్ని సవరించడానికి నేను చేస్తున్న ప్రయత్నం ఇది. ఆ సరైన అర్థాలు మీకు తెలుస్తే తప్ప లాభం లేదు. ఏ వేదములను, మంత్రాలను గురించి నేను చెప్పటం లేదు. ***మననము చేసినది ఖచ్చితంగా జరుగుతుంది అని చెపుతున్నాయి శాస్త్రాలు. మీరు ఏదైనా మననము చేసుకోండి.*** మనము ఏమని మననము చేసుకుంటాం "వెధవా నీకు చదువురాదు" అదీ మనం పిల్లలకి చెప్పేది . పక్కింటివాడిని చూడు, మీ మననం ఇది. పిల్లల విషయమే కాదు. అన్ని విషయాలు అంతే. భర్తలు భార్యల గురించి, భార్యలు భర్తల గురించి వీళ్ళు వాళ్ళ గురించి, వాళ్ళు వీళ్ళ గురించి, అలాగ అందరూ. గురువుల గురించి అయితే ఎలా మాట్లాడుకుంటారు? ఈ ఆశ్రమంకంటే ఆ ఆశ్రమం బాగుందని, ఆ ఏదైతేనే చివరికంతా ఒకటే. మననం ఏం జరుగు





తోందో, అదే జరుగుతోంది. మీరెందుకు బాధపడతారు? ఋషులు చెప్పేది అది. ఏవైనా పరిస్థితులు మీ దగ్గరకు వస్తే పొద్దున్న నేను మికిచ్చిన వెంకట రాయుడి * చరిత్రగానీ, ఏ గురువు దైనా చరిత్ర గానీ చూస్తే మీరు ఏదైనా మననం చేసుకుంటే అదే మీకు వస్తుందని చెపుతున్నాయి.

## ఏదైనా మీ మనస్సు వల్లనే జరుగుతుంది :

మంత్రమే బ్రాహ్మణము. బ్రాహ్మణముఅంటే బ్రహ్మయొక్క రిజల్ట్. మననమే క్రియేటివిటీ. నువ్వు ఏది మననము చేసుకుంటే అది అవుతుంది. 40 ఏళ్ళు 30 ఏళ్ళు వచ్చాక ఏమంటాం ఇంక పెద్దవాడినైపోతున్నాను మోకాళ్ళ నెప్పులు వస్తాయని. వస్తాయి. గ్యారెంటీగా వస్తాయి. బైఛాన్స్ నువ్వు అనుకోక పోయినా పక్కవాడు వదలడు నిన్ను. వాడు చావగొడతాడు. ఏమయ్యా ఇంత వయస్సు వచ్చింది నీకు బుద్ధిలేదు అని. షిర్డీసాయిని అడిగారు. ఎంతయ్యా నీ వయసంటే లక్షల సంవత్సరాలన్నాడు. 'మననము' అర్థము చేసుకోండి. మీరు దేనిని మననము చేస్తున్నారో అదే జరుగుతుంది. అంచేత ***ప్రకృతిలో జరిగింది ఏదైనా మీ వద్దకు వచ్చింది అంటే ఓ కష్టంగానీ సుఖంగానీ మీ మననం వల్లనే!***

## వేదవాఙ్మయం అర్థం కావాలంటే మూడు రకాల ఆలోచనలు ఆగిపోవాలి :

టిబెట్‌లో ఒకరకమైన యోగస్థాయి కలిగినవాళ్ళకి 'రంపా' అనే పేరు పెడతారు.

కంబళిని చూసుంటారు కదా! టిబెట్‌లో కంబళీలు, రగ్గులు చాలా లావుగా ఉంటాయి. కప్పుకుంటారు. అలాటి పది కంబళీలు ఒకరోజు ముందు చల్లటి నీళ్ళలో ముంచేస్తారు. 10 కంబళీలు ఒకడికి కప్పేస్తారు.

తన యొక్క తపశ్శక్తితో ఈ 10 రగ్గుల్ని వాడు ఎండబెట్టేయ్యాలి ఒక గంటలో; కండిషన్ అది. అలాంటి యోగస్థాయి ఉన్న వ్యక్తులకు 'రంపా' అని పేరు ఇస్తారు. అదీ రంపా అంటే అర్థం. ఆయన రాస్తాడు దీన్ని గురించి. ఇప్పుడు నేను చెపుతున్నటువంటి విషయాలు ఆయన పుస్తకాలనుంచి తీసి చెపు తున్నవి. ***నువ్వు ఏది ఆలోచిస్తావో అదే జరుగుతుంది. అదీ మంత్రము అంటే.*** అంచేత మన మేమి అంటున్నామో పక్కవాడు చాలా ఆనందముగా ఉన్నాడు. అదేగా మన మననము. *'విశ్వ కళ్యాణ హేతవః'* ఏమౌతుంది? పక్కవాడు గ్యారెంటీగా ఆనందంగా ఉంటాడు. పోనీలెండి అది చాలా మంచి పరిస్థితే. ఒక విధంగా మంచిదే ! కానీ ఉద్దేశం మంచిది కాదు. ***ఉద్దేశం కూడా మంచిదైతే అది 'విశ్వ కళ్యాణ హేతవః.'***

*"మననాత్ త్రాయతే ఇతి మంత్రః"* వేదవిజ్ఞానము, వేదవాఙ్మయము మనకి ***అర్థం అవ్వాలి అంటే ఈ మూడు రకాలైన ఆలోచనలు - 'బ్రహ్మ విష్ణు మహేశ్వర' స్థితికి చెందిన ఆలోచనలు ఆగిపోవాలి.*** మీరు ఏదీ సృజించటానికి ఇష్టపడ కండి. కొంచెం అర్థం చేసుకోండి. అవగాహన చేసుకోండి. చాలా సింపుల్ అది. అది చాలా సింపుల్ అయిపోవటం తోటే కొంపలంటుకున్నాయి. ఇంత సింపుల్ కాబట్టి వద్దు అంటారు. ఏంటంటారు అక్కడ? మీరు ఏ విధమైన క్రియేటివిటీ ఆలోచనలూ పెట్టుకోకండి. పరిపాలనకి సంబం ధించినటువంటి ఆలోచనలు మీరు పెట్టుకోకండి. లయానికి సంబంధించిన ఆలోచనలు మీరు పెట్టుకోకండి.

## త్రిగుణాతీతస్థితి సంపూర్ణ ఆధ్యాత్మికతకు ఆధారము :

***అ,ఉ,మ... ఇవేమీ వద్దు. 'మ్' లోకి వెళ్ళిపోండి. అక్కడ మీరు కనుక ఉండగలిగితే మీ చేతనత్వంలో మార్పు వచ్చేస్తుంది.*** అక్కడకి వెళ్ళనంత వరకూ





మార్పు రాదు. ఇంకే విధంగానూ మార్పు రాదు. పండితులకీ, యోగులకీ తేడా అదే. యోగులకి ఈ స్థితి గురించి చెప్పే భాష ఉండకపోవచ్చు. వాళ్ళు అసలు ఆ స్థితికి ఎలా వెడుతున్నారో చెప్పలేక పోవచ్చు. కాని చేయగలుగు తున్నారు.

**త్రైగుణ్య విషయా వేదా నిస్త్రైగుణ్యో భవార్జున**
**నిర్ద్వంద్వో నిత్యసత్త్వస్థో నిర్యోగక్షేమ ఆత్మవాన్॥** (గీత 2అ॥ 45శ్లో )

*భావము : అర్జునా : వేదములు త్రిగుణ మిళితమైన సంసారమును గూర్చియే చెబుతున్నాయి. నీవు గుణాతీతుడవుకా. ద్వంద్వాతీతుడవుకా.*

ఈ మూడు గుణాలకి సంబంధించినదే మీ knowledge బ్రహ్మ - విష్ణు - మహేశ్వర ఈ మూడు విషయాల్లో ఏదో ఒకటి చేస్తుంటారు. ఈ మూడింటినీ ఆపేయ్యండి. *'నిస్త్రైగుణ్యోభవార్జున.'* Basis ఇది. **మొత్తము ఆధ్యాత్మిక విద్యకు** Basis ఇది.

## మీరు- పరమాత్మ ఒక్కటైన స్థితి :

ఈ మూడు గుణాల అతీత స్థితికి మీరు వెళ్ళిపొండి. ఎలా వెడతారు? అది ఒక బిందువు మాత్రమే అవుతుంది. అంతేకదా. 'మ్' ఎప్పుడైతే మీరు ఆ బిందువు దగ్గర ఉన్నారో ఓమ్... బిందువు - అసలు నిజానికి బిందువు కాదది. అక్కడ బిందువూ లేదు ఏమీ లేదు. మీకు అవగాహనకి చెపుతున్నాను. ఏమీ లేదక్కడ ఓమ్...మ్. ***ఈ స్థితిలో మీరు - పరమాత్మ ఒక్కటే.*** ఏమీ తేడా లేదు. ప్రపంచంలో ఉన్న సకల సమర్థ సద్గురు చేతనత్వానికీ, ఈ బిందువు వద్దవున్న మీకూ ఏమీ తేడాలేదు. ఎటొచ్చీ వాళ్ళక్కడ నిలబడి పోతారు; మనం జారతాం. అంచేత అక్కడ ఏమంటాడు. ***'నిస్త్రైగుణ్యోభవార్జునా, నిర్ద్వంద్వో, నిత్యసత్వస్థో,'*** నిరంతరమూ కూడా ఆ సత్తాలో

- సత్తా అంటే (Existence) ఉనికి (Basis of existence.) లోనే ఉందమని అంటాడు.

## విశ్వ కల్యాణానికే మౌనాన్ని ఉపయోగించుకోగలరు :

ఇందాక నేను చెప్పానే! వేదాలను అర్థం చేసుకోవటానికి ఒక మూల మయినటువంటి ఆధారం ఉండాలి. ఆధారం ఏమిటన్నాను? *'విశ్వ కల్యాణ హేతవః'* ఆ మౌనం విశ్వకల్యాణానికి మాత్రమే పనిచేస్తుంది. ఆ awareness (ఎఱుక) వస్తే *'శివమ్'* మీకు అర్థం అవుతుంది. అంచేత మనం మొట్టమొదట చెప్పినటువంటి పేరు శివం. పరిపూర్ణమయినటువంటి, మంగళకరమయి నటువంటి స్థాయి. మ్...అక్కడ ఎప్పుడయితే మీరు మౌనంగా ఉన్నారో, *నిర్ద్వంద్వో*, ద్వంద్వాలు లేవుకదా- కోపాలు ?లేవు, కోరికలూ లేవు. ఫలానా కోరిక కోసం నేను మౌనంలోకి వెడుతున్నాను అంటారు. వెళ్ళు. వెళ్ళాక ఆ కోరిక గుర్తుండదు. కోరిక గుర్తుంటే మీరు మౌనంలో లేరు. నువ్వు మొదలుపెట్టు. ఆ మౌనంలో ఉన్న విచిత్రత ఏమిటంటే ఆ మౌనం లోనే అన్ని దైవీ సంపదలు ఉన్నాయని వేదాలు చెపుతున్నాయి. *'ఋచో అక్షరే పరమేవ్యోమన్ యస్మిన్ దేవా అధి విశ్వే నిషేధుః' అన్ని దేవతా శక్తులు ఆ మౌనంలోనే వున్నాయి. ప్రకటిత పరబ్రహ్మతత్వం, మౌనమే పరబ్రహ్మ యొక్క ప్రకటిత తత్వం.* అంచేత ఎప్పుడయితే మీరు ఆ **silence** (మౌనం) లోకి వెళ్ళిపోతారో, మీ యొక్క ప్రతీవాక్కు మంత్రము అవుతుంది. అంటే అర్థం ఏమిటి? రూపు దాలున్నుంది. అంచేత గురువులయొక్క వాక్కు ఏమవు తుంది? రూపుదాలుస్తుంది. ఎప్పుడు రూపు దాలుస్తుంది? ఆయన *ఉచ్చారణ చేసినటువంటి వాక్కు మౌనంలోంచి వచ్చి*





*ఉంటేనే జరుగుతుంది.* కానీ ఆయన నిరంతరం మౌనంలోనే ఉండాలన్న రూలేం లేదు.

## మౌనంలో నుండి వచ్చినదేదైనా వేదమంత్రమే :

గురువు కావలసినప్పుడు మౌనంలోకి వెళ్ళగలడు. కావలసినంత సేపు ఉండగలడు. అఖ్ఖర్లేదనుకుంటే మామూలుగా ఉంటాడు. దానికేముంది? అస్తమానం మౌనంలో ఉండాలని రూలు ఎక్కడ ఉంది? కానీ *నిరంతరమూ మాట్లాడుతూ మౌనంలో ఉండవచ్చు*. ఏమీ మాట్లాడకుండా బ్రహ్మాండమయిన గందరగోళములో ఉండవచ్చు. అంచేత, ఆ పాయింటు ఏం చెప్పానో గుర్తుంచుకోండి. *పదములు పదార్థములుగా మారటానికి వేదములు అవసరం. వేదములు అంటే ఏమిటి?* బ్రహ్మ,విష్ణు, మహేశ్వర *స్వరూపములకు పరముగా ఉన్న మౌనము.* ఆ మౌనములోంచి ఏ వాక్కు మీకు బయటికి వచ్చినా అవి వేదమంత్రములే. కానీ వేదమంత్రములు ఎందుకు కావాలి? ఒక విశేష మయినటువంటి భాష లేకపోతే భావ ప్రకటీకరణ సాధ్యంకాదు. ఉదాహ రణకు నేను దీన్ని మైకు అనకుండా టేబులు అంటున్నాననుకుందాం. టేబులు పెట్టండి అంటే మీరు మైకు పెట్టకుండా టేబులు పెడతారు. నేనే మనుకుంటాను?

అంచేత భాష అందరిలో ఏక రూపత తేవాలి. వేదమంత్రాలకు వాటంతట వాటికి అర్థములు లేవు. వేదమంత్రాలకు స్వర దోషములు లేవు. వేద మంత్రాలకు మీరు ఏ స్వరము పెడితే ఆ స్వరములోనే పలుకుతాయి. కానీ అవి *మీ స్వార్థము కోసము ఉపయోగపడవు. అవి విశ్వకల్యాణానికి మాత్రమే ఉపయోగ పడతాయి. అంచేత విశ్వకల్యాణము అన్న కోరిక ఉన్నవాళ్ళకి మాత్రమే*

***వేదములు అవగతమవుతాయి.*** విశ్వ కల్యాణము మాకు అక్కర్లేదు అంటే వేదాల జోలికి మీరు వెళ్ళవద్దు. వెళ్ళినా మీకు 40 లక్షల లాభం బదులు 20 లక్షల లాభం మాత్రమే వస్తుంది. మీకు నష్టం ఏమీ రాదు. కానీ వేదాల యొక్క ఆధారం ఎక్కడుందో దాన్ని బాగా అవగతం చేసుకోండి. అదే గురువుల చరిత్రకు ఆధారం.

*ఓం....శాంతి శాంతి శ్శాంతిః*





# గురుచేతనత్వం - వర్ణాశ్రమ వ్యవస్థ

**Date : 4-11-99** **Time : 6-40 to 7-40 A.M.**

**గురువుల అవసరం అనుకుంటే :**

గురువుల యొక్క చేతనత్వమును అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చేస్తున్నాం మనం. గురువులయొక్క చేతనత్వం అర్థం చేసుకోవటానికి మొట్టమొదట మనమందరం ప్రయత్నించవలసింది ఏమిటంటే - మీరు ఎలా జీవించదలచుకున్నారో అలాగే జీవిస్తూ ఉంటే, మీ జీవితాలలో మార్పురాదు; మీ ఆలోచనావిధానంలో మార్పు రాకపోతే ఆ గురువుల చేతనత్వం యొక్క స్పష్టమైనటువంటి అవగాహన రాదు; మీ ఓరియంటేషన్, మీరు జీవించే విధానంలో దృష్టికోణం మారాలి. ఆ దృష్టికోణం మారనంత వరకు భౌతిక ప్రపంచములో మిగతా వ్యక్తులు, అంటే గురువులతో ఏవిధమైనటువంటి సంబంధంలేనటువంటి వ్యక్తులకంటే మన జీవితాలు ఏ విధంగానైనా భిన్నంగా ఉన్నాయా? భిన్నంగా లేవే! అంటే గురువులు మీకు అనవసరం. ఎందుచేత?

గురువుల గురించి తెలియని వాళ్ళు ఎలా జీవిస్తున్నారో అంతకంటే భిన్నంగా మనం జీవించటం లేదు. అలాంటప్పుడు గురువులనవసరం. మన కోరికలలోకాని, మన అలవాట్లలోకాని ఆ మార్పు రావాలి. చదువుకున్న

వాడికి. చదువుకోని వాడికి ఎక్కడ తేడా వస్తుంది? మాట్లాడే విధానంలో. ఆలోచించే విధానంలో. ఆ తేడా ఎప్పుడైతే రావటం లేదో - చదువుకున్న వాడి కంటే డబ్బున్నవాడే చాలా ముఖ్యం అయిపోయాడు. *'స్వదేశ పూజ్యతే రాజాన్, విద్వాన్ సర్వత్ర పూజ్యతే'*... ఇప్పుడో? ఇంకోచోట మనం పూజింపబడం అని తెలిశాక కండిషన్స్ ఏం పెట్టుకుంటున్నాం? "మా రాష్ట్రంలోనే మాకు ఉద్యోగాలు కావాలి, మా రాష్ట్రంలోనే మా ఇంటి వెనకాతలే మాకు ఉద్యోగం కావాలి"... ఎందుకంటే నిన్నెవడూ పిలవడు బయట. ఎందుకు పిలవడు అంటే డిగ్రీలయితే ఉన్నాయి కాని జ్ఞానం ఏమీ లేదు. బాహ్య జగత్తులో మన ఆచరణ మారలేకపోవచ్చు, కాని మీరు ఆలోచించే విధానాన్నైనా మార్చలేకపోతే ఆ గురుచేతనత్వం పని చెయ్యలేకపోతోంది అని అర్థం.

## మౌనానికి గల లక్షణాలు - శబ్దము స్పందనలు :

మౌనానికి రెండు లక్షణాలున్నాయి. అందుచేత గురుచేతనత్వంలో మౌనం యొక్క ప్రాముఖ్యత అర్థం చేసుకోవాలి మీరు. 1. శబ్దం, 2. స్పందన.

మౌనం అని మనం ఏమి నిర్దేశిస్తున్నామో అది ఆకాశతత్వం. శబ్దం అనేది ఆకాశతత్వం యొక్క లక్షణం. ఆకాశం నుంచి వాయువు. వాయువు నుంచి అగ్ని, అగ్ని నుంచి జలం, జలం నుండి పృథ్వి వస్తాయి. అంచేత పదం పదార్థంగా ఎలా మారుతోందో అక్కడ స్పష్టంగా మనకి తెలుస్తూనే ఉంది. మళ్ళీ దాన్ని అర్థం చేసుకోండి ఆ గురుచేతనత్వంలో ఉన్నటువంటి ఈ విచిత్రత. ముందు పదం ఉంది, మనం అందరం మాట్లాడగలుగుతున్నాం, మట్లాడగలుగుతున్నామంటే ఏం చెయ్యగలుగుతున్నాం? మనలో ఉన్నటువంటి ఆకాశతత్వంలో స్పందనల్ని ఏర్పరచ గలుగుతున్నాము. భారతీయ పద విజ్ఞానం. భాషా విజ్ఞానంయొక్క ఆద్భుతమైనటువంటి శక్తి ను ఇంగ్లీషు వాళ్ళు సంస్కృతం ఉచ్చారణ చేస్తున్నపుడు తెలుస్తుంది కదా!





వాళ్ళేం మాట్లాడుతున్నారో మనకి అర్థం కాదు. నాలిక తిరగదు వాళ్లకి. ఎందుకు తిరగదు నాలిక?

**రెండు విశేషమైనటువంటి లక్షణాలు వాళ్ళ మానసిక స్థితిలో లేవు. ఆ మానసిక స్థితిలో లేనటువంటి భారతీయుడి యొక్క నాలిక కూడా తిరగదు.**

## సంస్కృతం రావాలంటే :

రెండు విశేషమైనటువంటి మానసిక స్థితులు ఉండాలి. 1. *జన్మజన్మల యొక్క బంధం.* ఎప్పుడైతే ఆ మానసిక స్థితి పోయిందో సంస్కృతం పోయింది. అంచేత సంస్కృతం నేర్చుకోవాలి అంటే కుదరదు. ***సంస్కృతం అనేటటువంటి భాష మీకు లభించాలి, మళ్ళా మీరు సంస్కృతాన్ని ఉపయోగించాలి అంటే జన్మజన్మల యొక్క బంధం అందరికీ తెలియాలి.*** ఒక్కళ్ళకి తెలియటం కాదు. అంచేత మహాభారతం కాని, రామాయణం కాని చూస్తే ప్రతి వ్యక్తి యొక్క ఇదివరకటి జన్మలు మనకి చాలా స్పష్టంగా చెప్పబడి ఉంటాయి. మరి ఇన్నిసార్లు మనం రకరకాలుగా మాట్లాడుకుంటున్నా - మన జీవితాలలో ఉన్నటువంటి కుటుంబ సభ్యులతో మనకి ఉన్నటువంటి జన్మల యొక్క బంధం మనం గుర్తించగలిగామా? **"మాకు దివ్య దృష్టి లేదు మాష్టారు"** ఇమ్మీడియట్‌గా మీరిచ్చేటటువంటి జవాబు అది. దివ్య దృష్టి కావాలా? మనం చెపుతూనే ఉంటాం! ఇది ఏ జన్మలో చేసుకున్న పాపమో అంటాం! నా శత్రువులాగా తగులుకున్నావ్, రాక్షసుడిలా తగులుకున్నావ్ అని నువ్వు చెపుతున్నావు కదా! అంటే కోపం వచ్చినపుడు మీకు దివ్యదృష్టి బాగా పని చేస్తుందన్నమాట. (నవ్వు) అందుకని కోపం తెచ్చుకోవాలేమో?

## ప్రేమ లేకపోతే బంధాలలో చిక్కుకుంటావు :

కోపం తెచ్చుకున్నపుడు మీరు వాడేటటువంటి మాటలు మీరు గుర్తు చేసుకుంటే మీకు తెలిసిపోతుంది. నిజానికి మీ పిల్లలకి మీకు

ఉన్నటువంటి అద్భుతమైనటువంటి ప్రేమలు, విశుద్ధమైనవనుకుందాం కాని ఆ ప్రేమ, కోపం రాగానే, మళ్ళా ఎక్కడికి పోతోంది? మళ్ళా ఆ అద్భుతమైన పదజాలాలు పోతాయి కదా. ఎందుకు పోతాయి అంటే మోహం వలన. ఈ బంధాలన్నీ ఓ.కె. అసలు ప్రకృతే వీటిని ఉపయోగించుకుంటుంది. ***శత్రువుని కూడా నువ్వు ప్రేమించు అసలు గొడవుండదు. శత్రువుని నువ్వు ప్రేమించలేవు కనుక వాడు నీ కొడుకుగానో, కూతురిగానో పుడతాడు.*** వాడు చెప్పిన మాట చచ్చినా వినడు. అదే మన గురువులకి - శిష్యులకి ఉంటుందేమో, మరి ఆలోచించుకోండి. మరి ఈ ఉదాహరణ మర్చిపోకండి. మీకు నచ్చిన ఉదాహరణ నేను చెప్పేసా. ***ఆ రాక్షసులే, ఆ హంతకులే మళ్ళీ ఒక గురువుకి శిష్యులుగా పుడుతూంటారేమో*** అని నాకు పెద్ద అనుమానం. కారణం ఏంటి?

## మిమ్మల్ని మీరు విశ్లేషణ చేసుకోవటమే తపస్సు :

మారాలని ఉంటుంది కాని మారలేం మాష్టారు! దుర్యోధునుడి యొక్క గందరగోళం ***'జానామి ధర్మం నచమే ప్రవృత్తి'*** - ధర్మం అంటే నాకు తెలీక కాదు, చెయ్యాలని అనిపించదు, నన్నేం చెయ్యమంటావ్ మరి? అని ప్రశ్నవేస్తాడు అతను. నేను చెయ్యకూడదు అని నాకు తెలుసు కాని - ***నచమే ప్రవృత్తి*** అంటాడు. సిగిరెట్టు కాల్చకూడదు అని తెల్సుకాని త్రాగుతారు. ***ఆధ్యాత్మిక జగత్తులో*** మరి అది కుదరదు. మీరు చాలా సీరియస్‌గా మీ తప్పొప్పుల పట్టిక వేసుకో గలగాలి. సాధనంటే ఉత్తినే కూర్చుని కబుర్లు చెప్పుకోవటం కాదు. ***తప్పొప్పులు రాసుకుని మిమ్మల్ని మీరు పొడుచుకోవాలి. మిమ్మల్ని మీరు గర్హించుకోవాలి. అదీ తపస్సు అంటే.*** మిమ్మల్ని మీరు విశ్లేషణ చేసుకోవాలి. అంతే తప్ప "మాకు నచ్చలేదు మాష్టారు. మీరు నవ్వుతూనే చెప్పాలి." ఇంకా ఇంకా ఉగ్రరూపం వస్తుంది రాబోయే రోజులలో, భరించగలరో లేదో. ఇది ఇంకా స్టార్టింగ్ రుచులే!





## అగ్నిదీక్ష :

దాన్ని తట్టుకుని మీరందులో మాడిపోగలిగితే దాన్నే ఎప్పుడు కూడా గురుదేవులు ***అగ్నిదీక్ష*** అనేవారు. అగ్ని దీక్ష చల్లగా ఎలా ఉంటుంది? మీ ఇష్టం వచ్చినట్లు ఏం ఉండదు. పుటం పెట్టాలి, మందు తయారవ్వాలి అంటే. వస్తువు యొక్క మాలిన్యాలు పోవాలి అంటే అది అగ్నిలో పడాల్సిందే. కాని అగ్నిలో పడింతర్వాత పారిపోకండి. అగ్నిలోంచి, బయటికి వచ్చేస్తే ఎట్లా! నువ్వు అందులో ఉడకాలి. ఉడకటం అనేది చాలా అవసరం. చాలా బాధపడిపోతున్నాను మాష్టారు! ఎందుకు ఏడుపు? ఏడవమని చెప్పటం లేదు. ***మీరు గురువుల పని చెయ్యండి. చెయ్యటానికి ప్రయత్నించండి. జరగకపోవచ్చు. దాని గురించి బాధే లేదు. జరగకపోవచ్చు. దానికేముంది. కష్టపడండి.*** బాగా కష్టపడండి. కష్టపడుతున్నామా? కాని మళ్ళా తెగేటట్టు కష్టపడ్డారనుకోండి, చూడండి మాష్టారు, ఎంత కష్టపడ్డానో అనొద్దు. నేను చెట్టకింద పడిపోయాను అంటారు. పడిపో... కుదరదు అది. నేను చాలాసార్లు వార్నింగ్ ఇచ్చాను మీకు.

## మౌనంలోని స్పందనే జ్ఞానం :

*యుక్తాహార విహారస్య, యుక్త చేష్టస్య కర్మసు"...*

యుక్తంగా ఉండాలి. ***తెగేనంత వరకు తాడు లాగకండి.*** అవతలి వాడితో సంబంధాలైనా సరే, గురుశిష్య సంబంధాలైనా సరే, మీయొక్క శరీర గతమైనటువంటి సంబంధ బాంధవ్యాలు అయినా సరే, ఆ కామన్‌సైన్స్ తెచ్చుకోండి. మరి ఎక్కడ అన్నది, ఏం చెపుతాను నేను? అది మీరు చూసుకోవాలి. ఎంత వరకు లాగవచ్చో, ఎంతవరకు లాగకూడదో, కాని ***ఇదంతా కూడా*** మన ***సాధనకి అడ్డు రాకూడదు.*** ఇదంతా దేనికంటే మనం ఇంకాస్త ఖచ్చితంగా, ఒక సవ్యమైనటువంటి భావనతో సాధన చేసుకోగలగాలి. ఏంటా సాధన?

## శబ్దం - స్పందన :

దీన్ని బాగా అవగాహన చేసుకోవాలి. నేను పదేపదే చెప్పేది అందుకే. ఈ మాటలన్నీ కూడా మీలో ఏం చెయ్యగలుగుతున్నాయి. ఒక స్పందనని ఏర్పరచగలుగుతున్నాయి. స్పందన నేర్పరచి ఏం చేస్తున్నాయి? మీకు జ్ఞానాన్ని ఇస్తున్నాయి. ఓ అవగాహన వస్తోంది. కాని మీరేం ప్రయత్నం చేస్తున్నారు? ఏమీ లేదు. కూర్చుని ఉన్నారంతే, నేనూ కూర్చుని ఉన్నాను. ఏం చేసేనుకుంటున్నాం మనం? ఏమీ చేసుకోవటం లేదు. కాని ఏం చెయ్యగలుగుతోంది విద్య. *విద్య - జ్ఞానం ఒక వ్యక్తిలోంచి ఇంకొక వ్యక్తిలోకి ప్రవేశించ గలుగుతోంది.* ఎంతమందిలోకి? ఎంతమంది వింటే అంతమంది లోకి. ఒక్కరికే చెప్పాలనేం లేదుగా. ఇప్పుడు 1000 మంది కూర్చుని ఉన్నారు. 2000 మంది కూర్చుని ఉన్నారు. 10.000 మంది కూర్చుని ఉన్నారు. ఈ శబ్ద తరంగాల యొక్క స్పందన ఒకే ఫలితం ఇస్తుంది కదా! కాని ఒకే ఫలితం ఇచ్చినా ఒక్కొక్క వ్యక్తిలో రావల్సినటువంటి మార్పుల్లో తేడా వస్తుంది. ఎక్కడ తేడా వస్తోంది?

## మౌనంలో ఉండి వింటే :

**మనం మౌనములో ఉండి వినటం లేదు.** మీరు మౌనంలో ఉండి వినాలి. మౌనంలో ఉండి విన్నప్పుడు ఆ స్పందనలు మిమ్మల్ని కూడా చెపుతూన్నవాడి స్థాయికి తీసుకెడతాయి. ఏమవుతోంది అక్కడ, ***వింటూన్నపుడు మీరు వేసే తప్పేంటి? నచ్చితే బావుంది అనుకుంటూరు. లేకపోతే మీకు నచ్చినటువంటి సంఘటనతో పోల్చి చూస్తారు.*** అదంతా తర్వాత చేసుకోవాలి మీరు. వింటూన్నపుడు మీరు వినండి, అంతే! విని అవగాహన చేసుకోవాలి. మీ యొక్క ***మానసికస్థితి ఎలా ఉండాలి అంటే వినటమే,*** నో కాంమెంట్. చెప్పిందానిమీద మీరు బాధపడక్కరలేదు. ఆనందించనక్కర్లేదు. ఏమీ





చేయనక్కరలేదు. Just receive. రిసీవ్ చేసుకున్న తర్వాత ఆ స్పందనలకు అనుగుణ్యంగా మీ జీవితాలు మారిపోవాలి. మారవు అంత తొందరగా ఎందుకు మారవు?

## ప్రతి కణమునూ మార్చే ప్రక్రియే సన్యాసము :

ప్రతీ కణము కూడా, మన ***శరీరాలలో ఏర్పడినటువంటి ప్రతీకణమూ కూడా మన ఆలోచనల యొక్క మూర్తీభవించిన రూపమే.*** ఇది బాగా అర్థం అవ్వాలి. అంచేత ఈ మూర్తీభవించిన ఆలోచన మారాలి అంటే ఆ కణాలన్నింటిని మీరు పునః స్థాపించాలి, డిస్‌ప్లేస్ (displace) చెయ్యాలి. మన శరీరంలో ఇప్పుడు ఉన్నటువంటి ప్రతీకణాన్ని కూడా మార్చాలి. ఎన్ని కణాలున్నాయి? కోట్లానుకోట్లున్నాయి. ఏ కణాన్ని మార్చాలి? చేతిలో ఉన్నటువంటి కణాన్ని మార్చాలా? కళ్ళలో ఉన్నటువంటి కణాన్ని మార్చాలా! అది తెలీదు కదా! న్యాసవిద్య తెలుపుతుంది. కాని ఇదంతా మీకు తెలియక్కర్లేదు. స్విచ్‌వేస్తే కరెంట్ వస్తుంది. ఎక్కడ నుంచి వస్తోంది? ఏ శ్రీశైలం నుంచో, ఎక్కడి నుంచో కరెంట్ వస్తోంది మనకి. ఇదంతా మనకి తెలియాల్సిన పని లేదు. మీరు స్విచ్ వేసుకుంటే చాలు. ఏంటా స్విచ్? అదే చెపుతున్నాను నేను.

## గురువు యొక్క సానిధ్యంలోని స్పందనల్ని గ్రహించండి :

***నిరంతరం ఆ గురువుయొక్క స్వరూపం మీ మనస్సులో మెదులుతూ ఉండాలి... "12 ఏళ్ళపాటు నా గురువు యొక్క ముఖాన్ని తప్ప ఇంకేమీ చూడలేదు"*** అంటారు షిరిడీసాయి. దాని తర్వాత ఆయన మారలేదు. ఆయన గురువే సాయిగా మారిపోయాడు. ఆ గురుతత్వంయొక్క స్పందనలని మీరు అర్థం చేసుకోండి. వేడి వస్తువు దగ్గర మీరున్నారు. మీ కిష్టం ఉన్నా లేకపోయినా

మీరు వేడెక్కుతారు. వేడెక్కటానికి మీరు ప్రయత్నించక్కరలేదు. వేడెక్కకుండా ఉండటానికి ఓ గొడుగు వేసేసుకునో, ఐస్ ముద్దలు నెత్తిన పెట్టుకునో, ఏదో చెయ్యకండి. మనం చేసేటటువంటి తప్పు ఏంటంటే ***ఆ గురువు యొక్క ఉనికితో మనలో వచ్చేటుటువంటి స్పందనలని ఆపుకోవటానికి ప్రయత్నం చేస్తాం.*** మళ్ళీ అర్థం చేసుకోండి.

## గృహస్థాశ్రమం - ఋణానుబంధం :

ఆధ్యాత్మికత మొత్తం - *పదం పదార్థంగా మారటమే.* రిపీటెడ్‌గా మీకు ఇది అర్థం అవ్వటానికే ఈ ప్రయత్నము. ఒక గురవు యొక్క ఆశీర్వాదం కాని, ఒక గురువు యొక్క శాపం కాని ఎందుకు ఫలిస్తుంది? ***వాళ్ళ పదాలు పదార్థములుగా మారతాయి.*** ఎలా మార్చగలిగారు వాళ్ళు? మనకి ఎందుకు జరగటం లేదు? అంటే మొట్టమొదట మనం చేసేటటువంటి తప్పు ఏంటో చూడండి. మన వాక్కుకే కనుక శక్తి వచ్చేస్తే మొట్టమొదట మనం తలపెట్టేది ఏంటి? హాని! మనకి నచ్చనివాళ్ళకి హాని. అందువల్ల మీరు నేర్చుకోవాలసింది ఏంటి? గ్రూపిజమ్ కాదు. ***మీకు నచ్చని వాళ్ళతో కలిసి జీవించటం.*** కాని ఏమవుతోంది? అంచేత ఋషులు గృహస్థాశ్రమం అని ఒక అద్భుతమైనటు వంటి ఆశ్రమాన్ని కనిపెట్టారు. ఏంటి గృహస్థాశ్రమంలో జరిగేది? ***మీరు ఎవరెవరికి అప్పులున్నారో, ఎవరెవరు మీ శత్రువులో ఋణానుబంధం రూపేణా "పశు, పత్ని, సుత, ఆలయాః"*** ఇవన్నీ ఋణానుబంధాలే. పిచ్చి వాళ్ళం. మోహాల వల్ల వాళ్ళకి అదయిపోతోంది. వీళ్ళకి ఇదయిపోతోంది అనుకుంటాం. ఓ లక్షరూపాయిలు ఎవడికో అప్పు ఉన్నావు. వాడు కనిపించనప్పుడల్లా నీ గుండెలు ఎలా ఉంటాయి? అప్పు తీర్చేశావు. అప్పు తీర్చేశాక కూడా వాడొస్తే నువ్వు రాకు, ఫో అంటావు. అంతేనా. మళ్ళా నీ మొహం నాకు చూపించకయ్యా, అతికష్టం మీద నీ అప్పు తీర్చాను అంటారు. (నవ్వు)





ఇక్కడా? ఎక్కడ అప్పు తీరిపోతుందనో బాధ. ***ఇంకా పెంచేసుకోవటమే బంధాన్ని. "పశు పత్ని సుత ఆలయాః"***

పశువులు అంటే మనకంటే క్రింద స్థాయిలో ఉన్నటువంటి జీవాలు. అందులో ఖనిజాలు వస్తాయి. వృక్షాలు వస్తాయి. జంతువులూ వస్తాయి.

## బాధ్యతల్ని సక్రమంగా నిర్వహించండి :

పత్ని అనే మాట భార్యకనే కాదు, భార్య అయితే భర్తకి, భర్త అయితే భార్యకి, భార్యతోనే కాదు మళ్ళా అలాంటి బంధము ఇచ్చిపుచ్చుకునే ప్రతీచోట ఉంటుంది. ఆస్ట్రాలజీ తెలిస్తే తెలుస్తుంది. అక్కడ భార్యా భర్తలే కాదు. లాయర్ దగ్గరికి వెళ్ళావనుకో కోర్ట్ పని మీద. అప్పుడు కూడా ఆ సంబంధాన్ని అలాంటి సంబంధమే అంటాం. బిజినెస్ ఉంది. ఒకడు వస్తువులు కొనుక్కోటానికి వస్తాడు. ఆ క్షణంలో మీ మధ్య ఉన్నటువంటి సంబంధం కూడా భార్యా భర్తల సంబంధమే అని ఆస్ట్రాలజీ చెపుతుంది. ***ఒకళ్ళ దగ్గిర నుంచి తీసుకోవటం కాని, ఇంకోళ్ళకి ఇవ్వటం కాని, జరిగినప్పుడు అది బంధమే.*** ఇది గమనించుకోండి. గురువుల యొక్క జీవిత చరిత్రలో ఇది ఎలా చేశారు వాళ్ళు? చాలా జాగ్రత్తగా ఈ అవగాహనతో చదవాలి ఆ సంఘటనను మీరు.

ఈ అవగాహనతో మీరు గురుచరిత్రలు చదవకపోతే మీ కుటుంబంలో మీరది ఆచరించలేరు. ***మీ కుటుంబంను విడిచి మిమ్మల్ని పారిపొమ్మనటం లేదు. మీరు పారిపోయినా వెంటపడతాయి.*** అప్పు తీసుకున్న వాడి దగ్గిరనుంచి నువ్వు పారిపోతే నోటీసు పంపిస్తాడు వాడు. వాడు పడకపోతే పోలీసులు వెంటపడతారు. మిమ్మల్ని పారిపొమ్మని చెప్పటం లేదు. ***ఆ ఋణానుబంధం యొక్క గమనం అర్థం చేసుకోండి.*** ఆ మాట మీకు అర్థం అయ్యిందో లేదో. కొంతమంది వ్యక్తులుంటారు కుటుంబంలో. చాలా చిన్నవాళ్ళు ఉంటారు. కుటుంబ బాధ్యత మొత్తం వాళ్ళు మోస్తారు. తల్లి

దండ్రులుంటారు. వాళ్ళు ఏ బాధ్యతా లేకుండా తప్పతాగి రోడ్లమీద పడిపోయే వాళ్ళు నాకు తెలుసు. అలాంటి కుటుంబాలలో ఈ చిన్నపిల్లవాడు ఉంటాడు. వాడు మొత్తం కుటుంబం యొక్క బాధ్యత తీసుకుంటాడు. అంటే ఏమయ్యింది? అక్కడ ఋణానుబంధం. తండ్రి బాధ్యతా రాహిత్యంగా ఏమయ్యింది? అక్కడ ఋణానుబంధం. తండ్రి బాధ్యతారాహిత్యంగా ఉన్నాడా లేడా అన్నది సమాజం నిర్ణయించు కోవల్సింది. దాని గురించి నేనసలు చర్చించటం లేదు. వ్యక్తిగతంగా మీరు నేర్చుకోవలసింది ఏంటంటే. అక్కడ అర్థం ఏంటి? ***నువ్వు తండ్రివైనప్పటికీ కూడా వీడి తిండి తినాలి. చిన్న కొడుకు పెడుతున్నటువంటి తిండి వాడు తినాలి.*** చిన్న కొడుకు అసహ్యించుకోకుండా వాడికి కావల్సినటు వంటి తాగుడు, తిండి పడేశాడనుకో ఋణానుబంధం తొందరగా తీరిపోతుంది.

## కుటుంబ సభ్యుల మధ్య గల ఋణానుబంధం తీర్చుకొనేదెలా :

అమ్మో! మా నాన్న! తాగటానికి నేను ఇయ్యకూడదు అనుకుంటే, నువ్వు కాకపోతే ఇంకొడెవడో పోయిస్తాడు. లేకపోతే ఇంకోడు. ఆ దృష్టికోణంతో జీవించినప్పుడు ఈ బాధలుండవు. వినటానికి ఎబ్బెట్టుగా ఉన్నా జరుగుతోంది అదే. ఈ సమాజంలో ఉన్నటువంటి పిచ్చిపిచ్చి భావనలవల్ల అలా మాట్లాడ కూడదు అని అంటారు కాని వాడు తండ్రి ఏమిటి? బాధ్యతారాహిత్యం అది. ***కాని వాడు అక్కడ ఎందుకు పుట్టాడు? ఏదో అక్కడ ఉంది బంధం. తొందరగా తీర్చేసుకో, గొడవ వదిలిపోతుంది.*** ఎవరి దారమ్మట వాళ్ళు పోతారు. లేదూ మారారు. చాలా సంతోషం. బంధాలు ఏర్పరచుకోవచ్చు కూడా.

## సర్వం స్పందనలపై ఆధారపడి ఉన్నది :

గురువులతో బంధం ఏర్పరచుకోమని చెపుతున్నాను కదా! కాని ఇదంతా దేనిమీద ఆధారపడి ఉంది? *స్పందనలు - ప్రేమ, ద్వేషం, కోపం అన్నీ స్పందనలే.*





ఈ స్పందనలకి ఆధ్యాత్మిక జీవితంలో ఋషులు చెప్పినటువంటిది ఏమిటంటే ఆకాశానికి సంకోచించే గుణం ఉంది. ఒకే కేంద్రం నుండి బైటకు విస్తరించే గుణాన్ని అపకేంద్రబలం (Centripeta) అనీ బైటనుండి ఆ కేంద్రం వద్దకు ముడుచుకుపోయే గుణాన్ని అభికేంద్రబలము (Centrifugal) అనీ అంటారు.

దీనినే వ్యాకోచము, సంకోచము అంటారు. సంకోచం, వ్యాకోచం అంటే అర్థం అవుతోందిగా. ఎక్కడ తప్పు జరుగుతోంది? సంబంధ బాంధవ్యాలు పెట్టుకోవాల్సి వచ్చినపుడు దేనితో పెట్టుకోవచ్చు అని చెప్పాను నేను. రాళ్ళతో పెట్టుకోవచ్చు, చెట్లతో పెట్టుకోవచ్చు, పెట్టుకోవాలి కూడా. ఎందుకంటే ***నీకంటే తక్కువ స్థాయిలో ఉన్నటువంటి చేతనత్వాన్ని నువ్వు అభివృద్ధి పరచకపోతే ఖచ్చితంగా గురువు నీ జోలికి రాలేడు. రావాలనుంటుంది గురువుకి, కాని రాలేడు.*** అంచేత చెట్లకి నువ్వు నీళ్ళు పోసావనుకో, ఖచ్చితంగా నువ్వు నీకు మేలు చేసుకుంటున్నావు. కాని ఇప్పుడున్నటువంటి జీవిత విధానంలో ఎక్కడా చెట్లు పెంచుకోవటానికి జాగా లేదు. చేతుల్ని కోల్పోయినట్లే నువ్వు. చెట్లను పెంచాల్సిందే. ఇప్పుడున్నటువంటి పరిస్థితులలో చెట్లను పెంచే స్థలం లేదు. చివరికి ఎంతవరకు వచ్చారు? *'ధర్మోరక్షతి రక్షితః'* మర్చిపోయి *'వృక్షోరక్షతి రక్షితః'* వరకూ వచ్చారు. ఆహా! రాయిలాగ ఎలాగ మారిపోయామో అర్థం చేసుకోండి. అది మార్చుకోలేకపోతే ఆ *పరమేవ్యోమన్,* ఆ గురుతత్వంయొక్క స్పర్శ ఫలితం మీకు రాదు.

## హాస్టల్ సంస్కృతి :

పువ్వులు కొంటారు. కొన్న పువ్వులు భగవంతుడికి అర్పిస్తే ఏం లాభం? అంటాడు రజనీష్ . వచ్చేకాలంలో నా కొడుకుని కూడా నువ్వే ప్రేమించెయ్యి అని సర్వెంట్స్‌ని పెట్టేస్తారేమో. టైం లేదుగా! ఇప్పుడు అన్నీ

అంతే చేస్తున్నారు. నా పిల్లవాడికి తిండి ఇంకొకళ్ళు చూస్తారు, ఆయా చూస్తుంది, అంతా చేస్తుంది. ఆ పిల్లవాడిని కూడా నువ్వే ప్రేమించెయ్యి అని దానికో నౌకరుని పెట్టేస్తే సరిపోతుంది. పెట్టేస్తే ఆ బంధాలు ఎవరికి పెరుగుతాయి? నౌకరుకి, పిల్లవాడికి పెరుగుతాయి.

నౌకరుకి పిల్లవాడికి బంధం పెంచుకోవటం వల్ల నువ్వు ఏం చేశావక్కడ? ***ఉచ్ఛస్థాయిలో ఉన్నటువంటి, నీతో ఉన్నటువంటి, నీతో బంధం పెరగవలసినటువంటి కుర్రవాడు ఎవరితో బంధం పెంచుకున్నాడు? కిందనున్నటువంటి వాడితో బంధం పెంచుకుంటున్నాడు. వాడు కింద పడుతున్నాడు.*** ఎంత ద్రోహం చేసుకుంటున్నారో మీకు మీరు. తెలిస్తే చెయ్యరు. తెలీక చాలా గొప్పవాళ్ళం మేం. ఆయాలను పెట్టేశాం. మేం నౌకరులని పెట్టేశాం అంటారు. నౌకర్లని నేను చిన్న చూపు చూడటం లేదు. సైంటిఫిక్‌గా ఎనాలిసిస్ చేస్తున్నపుడు, నీకు కొడుకుగా పుట్టినవాడికి ఎవరితో సంబంధం పెరగాలి? నీ స్థాయి వ్యక్తులతో సంబంధం పెరగాలి. లేకపోతే నీకెందుకు కొడుకుగా పుడతాడు అంతేనా! నువ్వేం చేశావు. చాలా డబ్బుందని హాస్టల్‌కి పంపించావు. హాస్టల్‌ల్లో ఎవడుంటాడు? గతిలేక, తిండిలేక ఉన్నవాళ్ళేగా వార్డెన్స్‌గా ఉండేది. వాళ్ళు ఇంకోళ్ళకి కరెక్ట్‌గా పెట్టరుగా. రెసిడెన్షియల్ కాలేజీల్లో, వాటిల్లో జరిగే ప్రమాదం అది. మీరు వాడికి విద్య వస్తుందని అనుకుంటున్నారు కాని రాదు.

## మూర్ఖత్వాన్ని ప్రేమ అనుకోవద్దు :

***మన పిల్లలకి ఇంకోళ్ళ సహాయం రాకూడదు. ఋణానుబంధం మీకు వారికి పెరగాలి.*** పిల్లవాడికి మీరొక నౌకరునో, ఎవరినో పెట్టి చేయిస్తే ఏమవుతుందో తెలుసా? ఇప్పుడా పిల్లవాడికి నౌకరుతో ఋణానుబంధం ఏర్పడుతుంది. ఇప్పుడు చచ్చాడు వాడు. ఎలా తీర్చుకుంటాడు? నౌకరుతో





ఎలా తీర్చుకుంటాడు ఋణానుబంధం? స్కోప్ లేదు కదా! ఇప్పుడు వీడేం అవ్వాలి తర్వాత జన్మలో? ఆ నౌకరుకంటే కింద వాడుగా పుడతాడు. అంచేత నీ కొడుక్కి నువ్వేం చేశావు నౌకరుని పెట్టి? నౌకరు యొక్క పిల్లవాడిగానో లేక వాడి సేవకుడిగానో పుట్టేటటువంటి ఖర్మ ఆపాదించావు నువ్వు. అది ప్రేమ అని చెప్పుకుంటున్నావు. ఆ మూర్ఖత్వం నుంచి ఎప్పుడు బయట పడతావు? చాలా కష్టం అది అవగాహన చేసుకోవటం.

మరి కంగారు పడిపోకండి. ఏం చెయ్యాలి? మాష్టారు మా చేతులు, కాళ్ళు వణుకుతున్నాయి అంటారు. ఇన్నాళ్ళు బ్రతికారుగా అలాగే బ్రతకండి, కొంపలేం అంటుకుపోవు. ఇప్పుడు తెలుసుకుని బ్రతకండి. ఏమీ మునిగి పోలేదు. ఆ కంగారు ఏం చెపుతోందంటే నేను చెప్పింది మీకు అర్థం కాలేదని. ***నేను కోపంతో చెప్పినా, కోప్పడ్డా... ఆ ఋణానుబంధాన్ని పెంచుకోవటానికైనా అవుతుంది, లేదా తెంచుకోవటానికైనా అవుతుంది.*** చాలా ప్లాన్డ్‌గా వెళతాయి అవి. అది మీరు అర్థం చేసుకోలేక కట్ చేసుకున్నారనుకోండి. కట్ అయిపోతాయి. పెంచుకున్నారనుకోండి పెరుగుతాయి. కాని ప్రశ్న ఇక్కడ నాకూ, మీకూ ఉన్న ఋణానుబంధం కాదు. ***మీకు, మీ కుటుంబ సభ్యులకి ఉన్నటువంటి ఋణానుబంధం గురించి మాట్లాడుతున్నాను నేను.***

**ఋణానుబంధం యొక్క పరిజ్ఞానం మనకంటే పై స్థాయి గల వారితో సంబంధం ఏర్పరుస్తుంది :**

కాని ఋణానుబంధంలో ఇందాక చెప్పిన ఉదాహరణే. ఎవరితో కలపవద్దని చెప్పాను పిల్లలని? గుర్తుంచుకోండి.

కాని అంతకంటే ఉచ్ఛస్థితిలోని వాళ్ళతో మీరు కలుస్తున్నారనుకోండి అది పిల్లలకి ఇష్టం లేదనుకోండి, అప్పుడు! అప్పుడేం చెయ్యాలి? అంచేత అగాహన ఉండాలి. ఏం చెపుతున్నాను? మనకంటే ఉచ్ఛస్థాయి గల వాళ్ళతో సంబంధం పెట్టుకొనుట అనేది ఋణానుబంధం యొక్క ఉద్దేశం. నీయొక్క

*ఋణాలు తీరితే తప్ప నువ్వు పైకి వెళ్ళలేవు. కాని నువ్వు ఉచ్ఛస్థాయికి* **వెళుతున్నావు; వెళుతూన్నపుడు నీ కుటుంబ సభ్యులు ఆపుతున్నారు. అప్పుడేం చెయ్యాలి?** ఉచ్ఛస్థాయికి వెళ్ళాలా? నౌకర్లతోనే సంబంధం పెట్టుకోవద్దు అన్నపుడు మీరు ఉచ్ఛస్థాయికి వెళ్ళాలి, అనుకున్నప్పుడు వాళ్ళు అడ్డు తగిలారు అనుకోండి ఏం చెయ్యాలి? కాని ఏం చెయ్యాలి అన్నదానికి నేను చెప్పలేను ఇక్కడ.

## యోగ్యత - సాహసం :

ఎంచేతంటే ***అది మీ యొక్క సాహసం మీద ఆధారపడి ఉంటుంది.*** వెంకయ్యస్వామి జీవిత చరిత్రలు అవీ చదువుతున్నప్పుడు చాలా మంది అన్నీ వదిలేసి ఆయనతోనే ఉన్నారు. రోడ్ల ప్రక్కన జీవించారు వాళ్ళు, అవునా! చదవండి ఆ చరిత్రలు. మీకా సాహసం ఉంటే మీరూ చెయ్యండి ఆ సాహసం. కాని ***గురువు తిండి పెడతాడా పెట్టడా? తెలీదది. అది మళ్ళా మీ ఖర్మబట్టి ఉంటుంది. అది గురువును అడగవద్దు;*** మీకు తినే యోగ్యత ఉంటే మీరు తింటారు, మీకు తినే యోగ్యత లేకపోతే మీరు తినరు. కానీ తినగలిగినప్పుడు, తినలేనపుడు ఎలా బ్యాలెన్స్ చేసుకోవాలి? ఆలోచించుకోండి. అది ఎలా బ్యాలెన్స్ చేసుకుంటారో. తిండి మానేసి 3 రోజులు గురువు దగ్గిర ఉన్నారనుకోండి, 4వ రోజు కళ్ళు తిరిగి పడ్డారనుకోండి, కష్టం. అంచేత మళ్ళా అది కరెక్ట్ కాదు. అది మీ వీలు. అదీ స్పందన అని చెప్పటంలో నా ఉద్దేశం. పరమేవ్యోమన్‌లో నేను మీకు వర్ణాశ్రమ సిస్టమ్ గురించి చెపుతూ ఇదంతా చెబుతున్నాను.

## వర్ణాశ్రమము - ఋషుల భావన :

వర్ణం - ఆశ్రమం. వర్ణం అంటే కలర్ - రంగు. ***వీడు నా పిల్లవాడు అని ఎప్పుడైతే ఆ రంగు స్ఫురిస్తుందో వాడేం చేసినా మనకి కరెక్టే అనిపిస్తుంది.***





***వర్ణం అంటే అది.*** నేను చెప్పే వర్ణవ్యవస్థ రంగుల గురించి. పుట్టుకల గురించి మాట్లాడడం లేదు. వీడు బ్రాహ్మణుడా, వైశ్యుడా, శూద్రుడా, క్షత్రియుడా దీని గురించి మాట్లాడటం లేదు నేను. కాని ఆ మాటలే వాడాలి మనం. ఎందుకంటే అంతకంటే మంచి పదాలు మనం ఏర్పరచుకోలేం. **ఆ పదాలను భ్రష్టుపట్టించాం.** అది వేరే విషయం. ***ఆ పదాలలో ఉన్నటువంటి రంగులను చూడండి.*** వాటిని వర్ణములు అన్నారు. ఋషులకి కూడా తెలుసు, మనిషి ఎప్పుడో ఒకప్పుడు దిగజారుతాడు, పెచ్చివాడిలాగా ఏమీ లేని దాని గురించి కొట్టుకొంటాడు అని. వీడు నా వాడు, వీడు నా కులంవాడు, వీడు నా సబ్‌సెక్ట్, వీళ్ళందరూ ఒకటి, వాళ్ళందరూ ఒకటి, అని. దాని గురించి మాట్లాడలేదు ఋషులు. ***జీవితాన్ని ఏ రంగు పెట్టి చూస్తున్నావు? అది వారి ఉద్దేశము.***

## జీవితాన్ని ఏ రంగులోంచి చూస్తున్నావు :

ఒక రాజుగారికి కుమార్తె పుట్టింది. పుట్టగానే జ్యోతిష్య శాస్త్రవేత్తలు ఈవిడ అడుక్కుతింటుందని చెప్పారు. రాజుగారికి వళ్ళు మండింది. వళ్ళు మండితే ఏం లాభం? ***శాస్త్రజ్ఞుడు ఏదైనా చెప్పినపుడు వాడు చెప్పింది వినే ధైర్యం ఉండాలి.*** నీకు నచ్చిందే వాడు చెప్పాలి అంటే ఇంక వాడిని అడగటం అనవసరం. కాని పూర్వకాలపు జ్యోతిష శాస్త్రవేత్తలు ఈ కాలపు శాస్త్రవేత్తలు లాగ కాదు, ఉన్నది ఉన్నట్లు చెప్పేవారు. మీరు చెప్పింది తప్పు అని ఋజువు చేస్తాను అన్నాడు రాజు. రాజు కదా! అంచేత చుట్టూ ఎవరుంటారు? దాసదాసీ జనాలుంటారు. రాజుగారికి పుట్టిన రోజునాడో ఎప్పుడో ఒకసారి - ఇదిగో మీ అమ్మాయి అని చూపిస్తారు. పాపం! ఆ అమ్మాయి - రాజు రూపము మారిపోతే అంటే, ఈ లోపల రాజుకి బట్టతల వచ్చిందనుకోండి - పాపం, ఆ పిల్ల గుర్తుకూడా పట్టలేదు. నువ్వా నా తండ్రివి అంటుంది. అవి ఋణాను

బంధాలు. సరే ఏడు సం॥లు ఏనిమిది సం॥లో ఇక్కడ అన్ని ఏర్పాట్లు చేసి రాజు యుద్ధానికి వెళ్ళాడు. సరే గెలిచి వచ్చాడు. గెలిచి వచ్చిన తర్వాత అందరిని పిలిచి మా అమ్మాయి ఏం చేస్తోందన్నాడు?!

## అడుక్కునేవాడు ఎక్కడికెళ్ళినా అంతే!

మీరు చెప్పినట్టే మేడలో ఉంచాం. అక్కడ అన్ని రకాల సుఖాలు, సౌభాగ్యాలు ఇచ్చేశాం అన్నారు. పిలిచాడు జ్యోతిష్కుడిని. చూశావా అడుక్కు తింటుందన్నావుగా! ఏం అడుక్కు తింటోంది చూడు అన్నాడు. ఏమో మా శాస్త్రం అలా చెపుతోంది, కాని శాస్త్రం తప్పదన్నాడు జ్యోతిష్యుడు. మళ్ళా ఆ మాటంటావేంటి అన్నాడు రాజు. సరేపద చూద్దాం అన్నాడు. అక్కడ ఆడుకుంటోంది బొమ్మలతో యువరాణీగారు. ఏమని? అన్నం పెట్టవూ అని అడుగుతోంది బొమ్మని. అడుక్కునే వాడు ఎక్కడైనా అడుక్కునేవాడే. కంప్యూటర్ కోర్స్ చెయ్యనివ్వండి ఏదైనా చెయ్యనివ్వండి, నాకు ఉద్యోగం ఇవ్వవూ అని అడుక్కుంటారు. మా ఆవిడకి ఉద్యోగం రావటం లేదు మాష్టారు, మీరు ఉద్యోగం ఇప్పించండి అని అడుగుతారు.

## గురువు స్థాయి అర్థం కావాలంటే :

మన మానసిక స్థితి మారితే తప్ప ఆ గురుత్వంయొక్క స్థాయి మీకు అర్థంకాదు. గురువు దగ్గరికి వెళ్ళి అడుక్కోవటం ఏంటి? వెలుతురు దగ్గరికి వెళ్ళి నా చీకటిని పోగొట్టవూ అన్నావనుకో, వెలుతురు ఏం చేస్తుంది? నువ్వు గుడ్డివాడివిరా అంటుంది. అంతేనా! వెలుతురు దగ్గరికి వెళ్ళాక కూడా నీకు కనిపించటంలేదు అంటే రెండే కారణాలు. అసలు మీరు గ్రుడ్డి వాళ్ళైనా అయ్యుండాలి (లేదా) కళ్ళు మూసుకుని అయినా ఉండాలి. లేక అది దీపం కాదేమో!!





**స్పందనలు :** ఆకాశమన్నా స్పందన అన్నా ఒకటే. స్పందనలన్నా, వాక్ అన్నా ఒకటే! మనయొక్క చిదాకాశంయొక్క స్పందనలను బట్టి కలిమిలేము లుంటాయి. ఈ స్పందనలు, 'పదములు' (మంత్రాలు) ద్వారా ప్రోది చేసుకో వచ్చు, మార్చుకోవచ్చు. గురుచరిత్రయొక్క అధ్యయనము ఈ దృష్టికోణముతో చేస్తే గురువుల స్థాయి అర్థమౌతుంది. వేంకటేశ్వరస్వామి, ఆకాశరాజు కుమార్తె పద్మావతిని వివాహమాడుట మరియు "దత్తస్వామి - వేంకటేశ్వరస్వామి" ఒకే చేతనత్వముయొక్క రూపాలన్నది అర్థమౌతుంది.

## మనసులో విశాలత్వం వస్తే ప్రపంచమంతా నీదే :

సంకుచితం అంటే 'Narrow' గా, నేరో అంటే ఇరుకుగా వుండటం. ***ఇరుకుగా వుండేటటువంటి మానసిక స్థితి ఎప్పుడైతే వచ్చేసిందో మన ఇళ్ళు కూడ ఇరుకుగా అయిపోయాయి.*** అంచేత మీ మానసిక స్థితి మార్చుకుంటే ఇళ్ళు పెద్దవవుతాయి. చాలా ఇరుకుగా వుంది మాష్టారు. ఎలా? అది ఇరుకుగా లేదు - మీ మానసికస్థితి ఇరుకుగా ఉంది. ఆ ధైర్యం రావాలి మీకు, మిమ్మల్ని మీరు విశ్లేషణ చేసుకోవటంలో. అంచేత ఎప్పుడైతే ఆ మానసిక స్థితి పెరుగుతుందో వ్యాకోచం (Expansion) వస్తుంది. అది ఎంతవరకు వ్యాకోచిస్తుంది? ప్రపంచం అంతా వ్యాకోచించేస్తుంది. గురువు యొక్క చేతనత్వం అంతా నాదే అంటాడు వాడు. నాదే అనడు అంతా వాడిదే, నిజానికి, అది అనటం కాదు, అనటానికి మనమూ అనేస్తాం, దానికేముంది? నిజమా మాష్టారు! అయితే ఇదంతా నాదే, అంతా నాదే అంటే - వాడు రానివ్వడు. గురువుల చేతనత్వంలో వున్నవాడిని, ఆదరించి, హారతిచ్చి మరీ తీసికెళతాడు వాడి ఇంట్లోకి.

## విశాలత్వమే సామవేదం :

అంచేత ఆ స్పందనలు అర్థం చేసుకోండి ఏం చెపుతూనో. మీ మనసులో కనుక ఆ విశాలత్వం వస్తే ఇక్కడ మార్పు ఖచ్చితంగా వస్తుంది. ఇక్కడ మార్పు రాలేదు అంటే అర్థం ఏంటన్నమాట? మీ హృదయంలో ఇంకా విశాలత్వం రాలేదు. ఆ సంకోచ, వ్యాకోచాలు ఏ ఆకాశం నుంచి మీరు నేర్చుకోవాలి? మనం ఆకాశాన్ని ఏం చేయగలం? ఏం చేయగలమో చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి ఆ ట్రిక్!

కళ్ళు మూసుకున్నాం. పెద్ద స్థలం ఊహిస్తాం. ఎంతపెద్ద స్థలం ఊహించగలరు మీరు? అది మీ యొక్క లిమిటేషన్ తప్ప మీ ఆలోచనలు ఎంత దూరంకైనా వెళ్లగలవు ఆ విశాలత్వం... అదీ సామవేదం "వేదనాం **సామ వేదోస్మి**" మీరు వ్యాకోచింప చెయ్యగలరు. మీరు ఈ 21 సార్లు ఓంకారం చేసేటటువంటి ఈ ధ్యానాన్ని అలా చెయ్యగలిగితే, అన్నీ పెరిగిపోతాయి. పెరగాలి అంటే ఈ రెండూ అర్థం చేసుకోండి ఏం చెప్పానో!

## స్పందనతో కూడిన మౌనమే గురువు :

"పదం - స్పందనలు" : ఇవి రెండూ చెపుతున్నాను. పదములు అర్థం అవ్వాలి. స్పందనలు అర్థం అవ్వాలి. రెండూ వేరువేరు పదములు మారవు. ఒకొక్కసారి కోపం వచ్చేస్తుంది. నోట్లోంచి మాట రాదు. కాని స్పందనుంది. మామూలు స్పందనా! చాలా ఆనందం వచ్చేసింది, మాటరాదు. అంచేత మాట రాగలిగింది అంటే ఏంటన్నమాట? ఇంకా అది అతి కాలేదు. *అతి అయితే ఏమవుతుంది? మాటపోతుంది? "మౌనం" వస్తుంది. కాని ఆ మౌనంలో ఏం వుంది? - స్పందన వుంది - ఆ స్పందనతో కూడిన మౌనం తెచ్చుకోండి మీరు. అదే గురువు.*





*"సహ పూర్వేషామపి గురుః కాలేన అనవచ్ఛేదాత్"* ఎలాంటి స్పందన?

*"గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః*
*గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురవే నమః"*

అనేటటువంటి స్పందన మీ మనసులోకి రావాలి. ఉత్తినే యాంత్రికంగా ఆ పదాలు ఉచ్చరిస్తే ఏం లాభం? ఎంత అద్భుతమైనటువంటి వాక్కు అది. అన్ని సృజనాత్మక శక్తులకు, అన్ని పరిపాలనా శక్తులకు, అన్నీ కరెక్ట్ చెయ్యగలిగినటువంటి, సర్వసమర్థత కలిగినటువంటి శక్తికి - మూల మైనటువంటి మౌనం అది. మరి మీరు ఎలా ఫీల్ అవ్వాలది? అందుకు మౌనం అవ్వమంటున్నాం? అక్కడ. ఎందుకు మౌనం అవ్వమంటున్నాం. ***అతిగా గనుక స్పందనలు వస్తే మీలో ఆటోమేటిక్‌గా మౌనం వస్తుంది.*** కాని ఆ మౌనం ఎలాంటిది? మౌనం... కాదు.

*పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్ పూర్ణముదచ్యతే*
*పూర్ణస్య పూర్ణ మాదాయ పూర్ణమేవా వశిష్యతే*
పరిపూర్ణమైనటువంటి స్పందనలు.
*"అఖండ మండలాకారం వ్యాప్తం ఏన చరాచరమ్"*
*యత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురవేనమః*
ఏమంటున్నాడు అక్కడ! ఆ మాటలో?

## స్పందన కనుగుణంగా ఉంటేనే కావలసిన అవగాహన వస్తుంది :

ఈ మొత్తం సృష్టి ఎందులో అయితే వ్యాపించి వుందో అది అదే. పోతన అద్భుతంగా వ్రాస్తాడు.

"ఎవ్వనిచే జనించు జగమెవ్వని లోపలనుండు లీనమై..."

*జగత్తంతా ఎవడిలో వుంటుందో, ఎవడిలోంచి బయటికి వస్తోందో, ఆ మౌనంలోకి ప్రతీరోజు మీరు వెళుతూ, మీకా స్పందనలు రాకపోతే, కళ్ళవెంబడి*

నీళ్ళు రాకపోతే? ఎలా? అది నేర్చుకోండి మీరు. చెప్పాను కదా! ఎప్పుడైనా మళ్ళా అక్కడికే వెళతాం మనం. అంచేత అది మీరు చేస్తున్నారు కనుక మీరు సరిగానే వున్నారు. ప్రొద్దున్నా, సాయంత్రం ఎవరు ఈ ధ్యానం చేస్తున్నారో, ఆ ధ్యానంవల్లే ఈ విషయాలు మీరు వినగలుగుతున్నారు, విన్నది అర్థం అవుతోంది. బయటి వాళ్ళకి చెపితే ఏం అర్థం కాదిది. బయట వాళ్ళంటే నా వుద్దేశం వాళ్ళు బయటి వాళ్ళని కాదు... మరి వాళ్ళూ అందులోనే వున్నారు. కాని ఈ స్పందనలకి అనుకూలంగా లేరు వాళ్ళు, ఆ అవగాహన లేదు బయటా, లోపలా ఏం లేదు. అందరూ మనవాళ్ళే. కాని ఆ స్పందనలు, పదముల మధ్య తేడా చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

**జగమెవ్వని లోపల నుండు**
**"గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః**
**గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః"**

ఇవి పదాలు. పదాలంటే ఏంటన్నమాట? స్పందనలు. ఇంకా మీ వశంలోనే వున్నాయి. బాగా ఎక్కువగా అవలేదు. వాటిని అతిగా మార్చుకో గలినప్పుడు, చాలా ఆనందం వచ్చినప్పుడు ఎలాగైతే మీ నోట్లోంచి మాటలు రావో, పదాలు రావో, చాలా దుఃఖం వచ్చినప్పుడు మీ నోట్లోంచి ఎలాగైతే మాటలురావో ఈ పదాల నుంచి మీరు ఆ స్థితికి వెళ్ళిపోతారు.

## 'గురు'వు అంటే పులకింత కావాలి :

**"గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః**
**గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః"**
**"అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరమ్**
**యత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురవే నమః"**





ఆ పులకింత రావాలి. అంత అద్భుతమైనటువంటి సామర్థ్యం వున్నది అని అర్థం చేసుకుంటే, అది వర్షం అవుతుంది. వర్షం అంటే అది. ఆ రంగు గురువుయొక్క రంగులో కలిసిపోవాలి. మీరాబాయి భజన ఒకటి వుంది. **"రంగ్ గఈరే"** ఆ కృష్ణుడి యొక్క రంగు నా రంగు, నేను అందులో లీనం అయిపోయాను, ఇంక ఏం వుంది అతను తప్ప అంటుంది. ఆ స్పందనలు రావాలి. ఆ స్పందనలే విద్య.

## ఆలోచనలు తగ్గితేనే గురువు యొక్క స్పందనలు గ్రహించగలరు :

ఇంగ్లీషు నేర్చుకుంటున్నప్పుడు ఇంగ్లీషు స్పందనలు అర్థం అవుతాయి. తెలుగు నేర్చుకుంటే తెలుగుభాష యొక్క స్పందనలు అర్థం అవుతాయి. ఫ్రెంచ్ (French) భాష నేర్చేకుంటే ఫ్రెంచ్ భాష స్పందనలు మీకు అర్థం అవుతాయి. గురువుయొక్క విద్య నేర్చేకుంటే మీకు ఏం స్పందనలు అర్థం అవ్వాలి? దానికి ఏం చెయ్యాలి మీరు? ఏం చెయ్యక్కరలేదు. మేమేం చెయ్యాలి అని అడుగుతారు. మీరేం చెయ్యక్కర లేదు. వుండాలి అక్కడ. అందుకే పోతన ఏమంటాడు *"దానవాగ్రణి వింటే"* అని.

**ఇందుగలఁడందులేఁడని,**
**సందేహము వలదు చక్రి సర్వోపగతుం**
**డెందెందు వెదకి చూచిన,**
**నందందే గలడు దానవాగ్రణి! వింటే.** (భాగవతం-ప్రహ్లాద చరిత్ర)

*కంటే కాదు, వింటే. ఆ పదాలను ఆ పరమేవ్యోమన్ లోంచి వచ్చేటటువంటి వాటిని గనుక మీరు వినగలిగితే* ఆ స్థితి వస్తుంది. *వినాలి అంటే మీరేం చెయ్యాలి? మౌనంగా వుండాలి మీరు దానికి.* మౌనంగానే వున్నాము అనుకుంటారు. మీరు మౌనంగా లేరు. మీ ఆలోచనలు వున్నాయి.

ఆ ఆలోచనల యొక్క గందరగోళం ఆపుకోగలిగితే... ఎప్పుడు? నేను మాట్లాడుతున్నప్పుడు కాదు, అప్పుడవి ఎలాగూ ఆగుతాయి. బయట వున్నప్పుడు కూడా. అందుకు ఏం చెపుతున్నాను?

## ఏ పనిచేస్తున్నా మౌనంలో వుండండి :

అందుకు బాగా ప్రాక్టీస్ చెయ్యండి పనిలేనప్పుడు **అర్ధనిమీలిత నేత్రులై,** అలా వుండిపోవటానికి ప్రయత్నం చెయ్యండి. కాని మత్తులోకి వెళ్ళకండి. ఆ ప్రమాదం వుంది. ఎంచేత? మత్తులోకి వెళ్ళావంటే అర్థం ఏంటి అంటే - కిందకి దిగుతున్నావని, పైకి ఎక్కటం లేదు. ఆవేశం లేకపోయినప్పుడు వున్నవాడివలె, జడుడివలె అంటాడు *ప్రహ్లాదుడి గురించి చెపుతూ, ఇలా ప్రహ్లాదుడి గురించి చెపుతూ ఒకసారి ఇలా వుంటాడుట,* ఒకసారి అలా వుంటాడుట, ఒకసారి జడుడిలాగ వుండిపోతాడుట, ఇంకోసారి వాడు **"పానీయంబుల్ త్రాగుచున్..."**

ఏదేదో చేస్తూన్నా కూడా దాన్ని మర్చిపోడుట. అవి కంఠతా పడితే - ఆ పద్యాలు - అన్నీ అద్భుతమైనటువంటి పద్యాలు ఆ స్థితిలో వుండి రాసినటువంటి వ్యక్తి పద్యాలు అవి. అందుకని మీకు స్పందనలుంటాయి. సినిమాలో రాసే పాటలకి, దానికి తేడా అది. వీడు డబ్బుకోసం వ్రాస్తాడు. వాడు *'లక్ష్మీనాధుడి'* కోసం వ్రాస్తాడు. తేడా అది. అందువల్ల అది అర్థం చేసుకోండి - స్పందనలు.

మీరు, కాస్త మూడ్ పాడయినప్పుడు, ఆ పద్యాలు కాస్త మీరు నెమరువేసుకోగలిగితే అప్పుడు - ఈ భౌతిక జగత్తులో వున్నటువంటి సంఘటనలు వున్నాయే, ఋణానుబంధాలకి సంబంధించినటువంటి సంఘటనలు - వాటిని మార్చమని గురువుని అడగరు. ఎంచేత?





## గురువుతో ఋణానుబంధం పెంచుకోండి :

అప్పుపెంచమని అడిగితే మీ అంత మూర్ఖులు ఎవరూ వుండరు. నాకు రు. 10,000.00 అప్పుంది మాష్టారు! ఓ లక్షరూపాయల అప్పుగా మార్చేయండి అని అంటారా ఎవరైనా? కాని మీరు అదే అడుగుతున్నారు. మీ పిల్లవాళ్ళతో అప్పుడు వున్న సంబంధం పోవచ్చు, పోతాడు బయటికి. "కాదు మాష్టారూ! వాడికి పెళ్ళి అవ్వాలి, వాడికి మనవరాలు పుట్టాలి, మనవరాలికి పెళ్ళి అవ్వాలి" అంటారు. మంచిదే అయితే, కాదనటం లేదు అదంతా. వదిలించుకోండి అది. ఏం జరగాలి? ***మీ ఋణానుబంధం వున్నంతవరకు వుంటుంది కదా, అది పోయిన తర్వాత పోతుంది కదా, పోయిన దానిని పట్టుకుని వ్రేలాడకండి.*** ఎవరిని పట్టుకుని వేళ్ళాడాలి? ***'ఆ గురువుని' పట్టుకుని వేళ్ళాడండి.*** అది వుంటుంది. ఈ ఋణానుబంధాలు ఖచ్చితంగా తెగుతాయి. ఏం లాభం? ఈ జన్మలో పెంచుకుంటావ్, కాని వచ్చే జన్మలో అయినా పోవాలి. కాని ఈ జన్మలో వున్నవి ఏం చెయ్యమంటావు? నువ్వేం చెయ్యకు. చూడు ఏమవుతోందో. ***ఋణానుబంధం ఏం చెయ్యాలో గురువు చేస్తాడు.*** "వాళ్ళు నేను చెప్పినట్టు వినటం లేదుగా! నేనెందుకు చెయ్యాలి" అంటారు. నా దగ్గిరకి మన పరివార్ వాళ్ళు చాలామంది వచ్చి మా పిల్లలు నా మాట వినటం లేదు మాష్టారూ! ఆస్తిలో చిల్లిగవ్వ ఇవ్వను అంటారు. ఇవ్వకు ఇంకో జన్మ ఎత్తుతావు, అది ఇవ్వటానికి. ఈ జన్మలో నీ వల్ల వాళ్ళకి కావల్సింది అదే అయివుంటే ఇచ్చేస్తే గొడవవదిలి పోతుంది. కాని నువ్వు చెప్పావనుకో ఈ జీవిత విధానం వాళ్ళకి కూడా, వాళ్ళు గురువులతో సంబంధం పెట్టుకుంటారు. ఏ గురువుతో?

## పదములు - స్పందనలు, వర్ణాలు :

మౌనం - ఆశ్రమం

భౌతిక జగత్తులో వున్నటువంటి గురువుని దయచేసి వదిలెయ్యండి. మనం వాళ్ళని పట్టుకుని చాలా పీడించాం. కాదు

## సహ పూర్వేషా మపి గురుః కాలేనా అనవచ్ఛేదాత్ :

నీలో వున్నటువంటి ఆ గురువు, అన్నిచోట్లా వ్యాపించి వున్నటువంటి ఆ గురువుతో మీరు సంబంధం ఏర్పరచుకున్నప్పుడు అందరూ అక్కడే వుంటారు. తమాషా ఏంటంటే, వద్దు అనుకున్నప్పుడే అన్నీ వుంటాయి అన్న దానికి ఇది పెద్ద ఉదాహరణ. ఆ గురువు దగ్గరికి మీరూ వెళ్ళారు, మీ వాళ్ళూ వెళ్ళారు, అందరూ హాయిగావుంటారు. అక్కడుండి అది వదిలేసుకుని, భౌతిక జగత్తులో బంధాలు కావాలి అంటారు. ఇది వుండవచ్చు, వుండక పోవచ్చు కూడా. ఇది ఋణానుబంధంతో వున్నది తప్ప, ***గురువు యొక్క అనుగ్రహంతో పోలిస్తే ఈ భౌతికమైన బంధాలకి పెద్ద విలువ ఏం లేదు.*** ఈ స్పందనలు "వర్ణం" ఇదంతా కూడా వర్ణం - ఆశ్రమము. ***"ఆశ్రమము" అనేది మౌనం. వర్ణం అనేది "పదం"*** మళ్ళీ అర్థంచేసుకోండి అది. వర్ణం అనేది వీడు నా కొడుకు, వీడు నా భర్త, ఈమె నా వదిన... ఇవంతా వర్ణాలు. ఇంకో జన్మలో వర్ణాలు మారిపోతాయి. భర్త భార్య అయిపోవచ్చు. రకరకాలుగా ఏదైనా అయిపోవచ్చు, వర్ణాలు మారిపోతూంటాయి. కాని ఆశ్రమంలోకి నువ్వు వెళ్ళగలిగితే ఈ బంధాలన్నీ నిన్ను బంధించవు ***"ఆశ్రమం" అంటే "శ్రమ లేనటువంటి జీవిత విధానం"*** శ్రమలేనిది ఆశ్రమం. శ్రమలేని జీవితం మీరు ఎక్కడైనా జీవించేయవచ్చు. కాని బాధ్యతారహితమైనటువంటి జీవితం వద్దు. కాని వర్ణాశ్రమ వ్యవస్థకి ఇది ఒక రూపకల్పన మాత్రమే. మీరు మళ్ళీ మళ్ళీ





గురువుల చరిత్ర చదువుకుంటూ వుండండి, చదవండి మహాత్ముల జీవిత చరిత్రలు.

భరద్వాజ మాష్టారు ఇచ్చినటువంటి పుస్తకాలు అద్భుతమైనటు వంటివి. కొని చదవండి, డిస్కస్ చెయ్యండి. ఇక్కడ వున్న ప్రతీ క్షణం కూడా చెప్పిన విషయాలు అర్థం చేసుకోండి. అర్థంచేసుకున్న తర్వాత **ఏం చెప్పానో దాన్ని దాటకండి.** అంతవరకే, తొందరొద్దు. నేను దేనిమీద వత్తిడి చేస్తున్నాను? వర్ణాశ్రమ వ్యవస్థమీద వత్తిడి చేస్తున్నా - ఇక్కడ గత 5,6 రోజులనుంచి. వర్ణాశ్రమ అంటే ఇప్పుడు మెల్లిమెల్లిగా అర్థం అవుతోందిగా. మనం ఇప్పుడు బాహ్యజగత్తులో వున్నటువంటి వర్ణముల గురించి, ఆశ్రమం గురించి మాట్లాడటం లేదు. కాని పదాలు అవే వాడతాం, తప్పదు. దాన్ని సవరించే బాధ్యత ఉంది. దాన్ని మార్చేస్తే లాభం ఏం వుంది. నేనేదో కొత్త పదం పెడతాను, ఆ కొత్తపదం ఏంటో బయటి వాడికి ఏం అర్థం అవుతుంది? పదాలు మార్చకండి. ***పదాలలో వున్నటువంటి నిత్యనూతన, శాశ్వత, సనాతన అర్థాలను అర్థంచేసుకుంటే వర్ణవ్యవస్థా అర్థం అవుతుంది, ఆశ్రమ వ్యవస్థా అర్థం అవుతుంది.*** అన్నింటి కంటే ముఖ్యంగా గురువుయొక్క 'పదములు' అర్థం అవుతాయి. పదములు అంటే కాళ్ళూ కావచ్చు, ఆచరణా కావచ్చు, శబ్దములూ కావచ్చు. ఆ శబ్దం ఎలా వుంటుంది?

*"ఓం"* ఈ మౌనస్థితిలో వుంటూ పనులు చెయ్యగలగాలి అది నిజమైన "ఆశ్రమం" "సన్యాస ఆశ్రమం".

ఓంకారం - గురుప్రార్థన

## భారతదేశం ఇవ్వవలసినది హేమ విద్య :

భారతదేశం యొక్క భవితవ్యత, మళ్ళీ అది జగద్గురువుగా ప్రపంచానికి తనదైన విశిష్టమైనటువంటి ఒక విద్యను అందించేటటువంటి

బాధ్యత మళ్ళీ స్వీకరించవలసి వున్నది. ఏమిటి ఆ విద్య అంటే 'హేమ విద్య' - 'సువర్ణ విద్య' - 'ఆత్మ విద్య'.

"ఏ ఒక్క విద్య తెలిస్తే అన్ని విద్యలూ తెలిసి పోతాయో, ఆ విద్య యొక్క ఆధారం మనం ఇక్కడ వేసుకుంటున్నాం".

ఆ విద్యవల్ల జరిగేదేమిటి అంటే మొట్టమొదట జరిగేది పృథ్వి మీద స్వర్గావతరణ. పృథ్వీమీద స్వర్గావతరణ జరగాలి అంటే, పృథ్వీమీద స్వర్గీయ వాతావరణం రావాలి. రాక్షసులు స్వర్గానికి వెళ్ళినా దాన్ని నరకంగా మార్చేస్తారు. దేవతలు నరకంలో వున్నా దాన్ని స్వర్గంగా మారుస్తారు. అంచేత ప్రశ్న, భూమిని స్వర్గంగా మార్చటం కాదు, **భూమి మీద వున్నటువంటి మనం దేవతలుగా మారాలి. అది అర్థం చేసుకోవాలి ఇప్పుడు.**

భూమి మీద స్వర్గీయ పరిస్థితులు ఆల్రెడీ వున్నాయి. కాని మన యొక్క అజ్ఞానంతో దాన్ని నరకంగా చేసేసుకుంటున్నాం. ఏమిటి మన యొక్క అజ్ఞానం? **ఏ చేతనత్వం ద్వారా మనం అమరత్వం పొందగలమో, ఏ విద్య ద్వారా మనం దేవతలవలె జీవించగలమో ఆ విద్యని తప్ప మిగతా అన్ని విద్యలూ నేర్చేకోవటానికి మనం సుముఖత చూపిస్తున్నాం.** మరి ఆ అన్ని విద్యలూ నేర్చుకోవాలి... ఎన్ని విద్యలని నేర్చుకోగలం మనం? కాని భారతీయ ఆధ్యాత్మికత ఏమని చెపుతోంది - ఒక్క విద్య మీరు నేర్చుకుంటే చాలు. ఏ ఒక్కటి తెల్సుకుంటే అన్నీ మీకు వచ్చేస్తాయో అది నేర్చుకోండి. ఏమిటి ఆ ఒక్కటీ తెలుసుకోవలసినది?

..... స్వస్తి .....



# గురుచేతనత్వము - ధుని ఉద్దేశ్యము

**Date : 18-11-99** **Time : 7-15 to 7.50 P.M.**

## నేటి మన చదువుల స్థాయి :

భారత దేశము యొక్క వారసత్వం ఋషులు అందించినటువంటి ఆత్మవిద్య యొక్క, జ్వలంత (వెలుగొందే) ఉదాహరణగా - మనకి కనిపిస్తున్నటువంటి గురువుల యొక్క చరిత్రలు, మనం అర్థం చేసుకోటానికి ప్రయత్నిస్తున్నాము. మన సప్తర్షి వేద విశ్వవిద్యాలయము ద్వారా ఈ గురు చేతనత్వము యొక్క అవగాహన కొరకు మాష్టరు డిగ్రీ ఒకటి, డిశంబరులో పరీక్షకి తయారు చేయటానికి కావలసినటువంటి మెటీరియల్, మనం ఇక్కడ నేర్చుకుంటున్నాము. దాని అర్థం చేసుకోవటంలో వచ్చినటువంటి స్పందనల ప్రభావము- ఇక్కడ జరిగేటటువంటి మార్పులు - అని మనం గుర్తించాలి. స్టూడెంట్స్ ముఖ్యంగా గమనించుకోవలసినటువంటి విషయం ఏమిటి అంటే - విద్యలో రెండు రకాలైనటువంటి విద్యలు ఉంటాయి. ఒక విద్య : మీరు ఎంత గొప్ప వాళ్ళైనా మీరు అడుక్కునే తింటారు. ఏంటా విద్య ? పి.హెచ్.డి. లు చేశారు. ఉద్యోగం కోసం అడుక్కుంటారు. ఇంజనీరు చదువుతారు, ఉద్యోగం కోసం అడుక్కుంటారు.

## గురుచేతనత్వం యొక్క సామర్థ్యము :

ఇప్పుడు మనము భారతదేశంలో నేర్చుకుంటున్నటువంటి ప్రతీ విద్య కూడా అడుక్కునే హోదాను పెంచుతుంది. ఒకడు నాకు బి.ఏ. డిగ్రీ ఉన్నా ఉద్యోగం లేదు అంటాడు. కాని ***ఆత్మ విద్యలో నిష్ణాతులైనటువంటి మన గురుచేతనత్వం, ఎవరినీ ఎప్పుడూ ఏమీ అర్థించలేదు.*** అదంతా పూర్వ కాలపు విషయాలు అంటారు. పూర్వకాలపు విషయాలు కాదు, ఇప్పటి విషయాలే. ఓ షిర్డీసాయి బాబా ఏమి అర్థించాడు ఎవర్నైనా? కావాలంటే ముక్కు పిండి, మరీ లాక్కున్నాడు. అడుక్కోడం ఏమీ లేదు అక్కడ. ఇస్తావా? ఛస్తావా? ఇష్టపడి ఇస్తావు నువ్వు. వెంకయ్యస్వామి ఏమి అడిగాడు? వివేకానంద ఏమి అడిగాడు? అరవిందో ఏమి అడిగాడు? వాళ్ళ చుట్టూరా ఆ ఆత్మవిద్యయొక్క సామర్థ్యంవల్ల, కొన్ని లక్షలమంది ఇప్పటికీ జీవిస్తున్నారు.

## మన మానసిక స్థాయిని గుర్తించండి :

వివేకానందయొక్క ఆత్మ శక్తితో ఏర్పడిన రామకృష్ణ మిషన్, కొన్ని లక్షలమంది కాషాయాంబరధారులకు (వాళ్ళ ఆధ్యాత్మిక సత్తా గురించి మనం మాట్లాడుకోనక్కర్లేదు.) తిండి పెడుతోందిగా! వాళ్ళు ఏ ఉద్యోగమూ చేయటం లేదు. ***ఆత్మవిద్య యొక్క గొప్పతనం మీకు అవగాహన అయితే, కనీసం ఇప్పటి నుంచైనా మీ జీవితంలోని కొంత కాలాన్ని, సమగ్రమైనటువంటి అవగాహన ఏర్పరచుకోవటానికి వెచ్చించండి.*** అడుక్కోవటం మనకి ఎలా అలవాటై పోయింది?

## ప్రతీ సంఘటనా గురుచేతనత్వ సంకల్పమే :

సమర్థుడైన గురుసత్తా వున్నటువంటి భారతదేశంలో పుట్టి అడుక్కు తింటున్నాం మనము. దాని గురించి ఈ ఉదాహరణ చెప్తాను. ఆ ఆత్మవిద్య





యొక్క, ఆ అద్భుతమైనటువంటి శక్తి ఎలా వుంటుంది అంటే - అనేకమంది గురువుల యొక్క చేతనత్వానికి ఆధారభూతమైనటువంటి అగ్నివిద్యకు, - ఈనాడు ఇక్కడ ఒక అశ్వమేధ యాత్రగా ఉద్భవించినటువంటి గురుపరంపర, మనం తీసుకొస్తున్నాము. అది మీలోచాలామంది గమనించి వుండరు. చరిత్రలో చాలా అద్భుతాలు జరిగిపోతూ వుంటాయి. మనలో ఎంతమందికి తెలుసు? అసలు ***బ్రిటీష్ వారికి మన రాజ్యాన్ని ఏలటానికి పర్మిషన్ ఎవరిచ్చారని, మీరు అనుకుంటున్నారు? చెప్పగలరా మీలో ఎవరైనా, ఎవరిచ్చారో? గురుచేతనత్వానికి ప్రతినిధి అయినటువంటి ఆ వేంకటేశ్వరస్వామి స్వయముగా ఇచ్చాడు. వాళ్ళను రాజ్యము ఏలమని పర్మిషన్ ఇచ్చాడు.*** మనం పట్టించుకోంగా! చరిత్ర చదివి వుంటే గందరగోళాలు వచ్చివుండేవి కావు.

స్వరాజ్యస్థాపన కోసము ఆధ్యాత్మిక చేతనత్వము కలిగినటువంటి ఒక వ్యక్తి జైల్లో ఇరుక్కున్నాడు. ఎలా బైటపడిందో ఈ రహస్యం, ఆ వ్యక్తికి ఉరిశిక్షపడుతుంది ఖాయంగా అనుకున్నారు. ***జడ్జిమెంటుకి మూడురోజుల ముందు జైల్లో శ్రీకృష్ణుడు ప్రత్యక్షమయ్యాడు. "భారతదేశములో నేనే వీళ్ళని రాజ్యమేలమని చెప్పాను. నేనే వీళ్ళని గెంటేస్తాను. మీరు యుద్ధాలు చెయ్యవలసిన పని లేదు"*** అని పలికాడు. ఆధ్యాత్మిక చేతనత్వము కలిగినటువంటి భారత దేశము మీద ప్రేమ కలిగినటువంటి ఆ యోగి బాంబుకేసులో ఇరుక్కున్నాడు. అప్పటికి ఇంకా యోగి కాలేదు ఆయన. అరవిందఘోష్ గానే వున్నాడు గాని, శ్రీ అరవిందోగా మారలేదు ఆయన. కాని ఆ చేతనత్వబీజాలు వున్నాయి. ఒకరోజు, మళ్ళీరెండోరోజు, మళ్ళా మూడోరోజు కూడా ఆ జగద్గురువు మరలా చెప్పాడు. ***"మీరు భారతదేశ స్వాతంత్ర్యానికి ఏమీ చెయ్యవలసిన పనిలేదు నేనే స్వయముగా భారతదేశానికి స్వాతంత్ర్యం ఇప్పిస్తా".*** మరి ఈలోపల ఈయనకి మనస్సులో ఒక ప్రశ్న వచ్చి వుంటుంది. ***భగవంతునివల్లే భారత***

*దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది అని ఎలా తెలుస్తుంది? "నీ పుట్టిన రోజునాడే భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చేటట్లు చేస్తాను"*- అన్నాడు. ఆగస్టు 15న అరవిందఘోష్ యొక్క పుట్టినరోజు, స్వాతంత్ర్యం కూడా ఆగష్టు 15న వచ్చింది. కాని లెక్కలు సరిపెట్టలేకపోయాడు అంత పెద్ద జగద్గురువు కూడా. (వెంకయ్య స్వామి భాషలో) ఈ పాకిస్తాన్, ఇండియా డివిజన్ అవ్వకుండా వుండాల్సింది. అది వాళ్ళ ప్రమేయం లేకుండా జరిగిపోయింది. గురువుల యొక్క ప్రమేయం లేకుండా చాలా జరిగిపోతూ వుంటాయి. *మరి వారి ప్రకారము ఎప్పుడు* ***జరుగుతాయి? మనము గురువుల యొక్క నియమావళికి అనుగుణ్యంగా జీవించగలుగుతే,*** అన్నీ వారి ప్రకారమే జరుగుతాయి.

### ధుని- ప్రపంచం అంతటికీ - అగ్నివిద్య పరాకాష్ఠను తెల్పుతుంది :

*అగ్నివిద్య, ఆ గురుచేతనత్వముయొక్క నియమావళిని గూర్చి చెప్తుంది. ఏ చేతనత్వమయితే భారతదేశాన్ని బ్రిటిషర్స్ చేతిలో పెట్టిందో, ఆ చేతనత్వం యొక్క నియమావళిని గూర్చి చెప్తుంది.* (తరువాత మనము గురుచేతనత్వము క్లాసు తీసుకుంటున్నప్పుడు నేను ఇంకా వివరంగా చెప్తాను అసలు ఆ చారిత్రాత్మక ఘట్టంతో సహా) ఈవేళ జరగబోయేటటువంటి ప్రోగ్రాముకి, అశ్వమేధ యాత్ర అని పేరెందుకు పెట్టాము అన్నది తెలియచెయ్యాలి మీకు. మీరొక సాధారణమయినటువంటి, ఒక చిన్న సంఘటనలో పాలుపంచుకోవటం లేదు. ***ఈవేళ జరిగేటటువంటి సంఘటన, రాబోయే 5, 6 సంవత్సరాలలో, ప్రపంచం అంతటికీ కూడా - అగ్ని విద్య యొక్క పరాకాష్ఠను తెలుపబోతోంది.*** ఎక్కడ నుంచి ఆ జ్ఞానం వెళ్తుంది అన్నది నేను చెప్పలేను. చాలా స్కూల్స్ వుంటాయి. ఏదో ఒక స్కూలు చాలా మంచిపేరు తెచ్చుకుంటుంది. అలాగే చాలా ఆశ్రమాలు వున్నాయి. ఇలాంటి ప్రయత్నాలు చాలా చోట్ల జరుగు





తున్నాయి. ఏ శక్తి అయితే సంపూర్ణ సృష్టిని నడిపిస్తోందో, ఏ ఆత్మవిద్యను తెలుసుకుంటే - మనము అంతా తెలుసుకుంటామో, దానికి మాండూక్యోపనిషత్‌లో నాలుగు లక్షణాలు చెప్పారు.

***'శివం శాంతం అద్వైతం చతుర్థం, మన్యంతే స ఆత్మ'***

### శివస్థితి :

శివం, మనం నిర్మించేటటువంటి ధుని, మన పురాణాలలో వర్ణించినటువంటి శివ స్వరూపానికి తగినట్లుగా కొలతలుతో సహా కరక్ట్‌గా వుండేటట్లు ప్రయత్నాలు చేశాము. ప్రయత్నం మాత్రమే అది. రేపు ఇలాంటివి ఎన్ని వస్తాయో చెప్పలేము. *'శివం'*: ఆత్మవిద్య యొక్క ఆధారాన్ని అర్థం చేసుకోండి. శివ స్వరూపుడైనటువంటి అంటే - మెడలో పాములువేసుకుని, త్రిశూలం పట్టుకుని, ఢమరుకం పట్టుకుని కూర్చున్నటువంటి వ్యక్తి కాదు. మీరు ఇందాక ధ్యానం చేశారే, ***ఆ ధ్యానస్థితిని "శివం" అంటాము.***

### యోగులందరూ అగ్నివిద్యను ఉపయోగించుకుంటారు :

అంచేత "శివం": శివస్వరూపమైనటువంటి ఈ అగ్నివిద్యను షిర్డీసాయి చాలా స్పష్టంగా ప్రపంచానికి అందించాడు. నేను చెప్పినమాటను అర్థం చేసుకోండి ***"స్పష్టంగా"***. షిర్డీసాయి ఒక్కడే కాదు, ఏ యోగి అయినా అగ్నివిద్యను ఉపయోగించుకుంటాడు. కాని **షిర్డీసాయి** చేసినటువంటి అద్భుతమైన ప్రక్రియ ఏమిటి అంటే - ***ఈ ధుని యొక్క, ఆత్మవిద్య యొక్క రహస్యాన్ని మానవాళికి అందచేశాడు.*** రెండవ పాయింట్ ఏమిటి?

**శాంతం:** ***శాంతమైనటువంటి మానసిక స్థితి*** లేకపోతే, మీరు ఆత్మవిద్యలో ప్రవేశం పొందలేరు. ***మీకు టెన్షను వుండకూడదు.*** ఎప్పుడు? ***'ధ్యానం చేస్తున్నప్పుడు'.*** శివం, శాంతం. అద్వైతం.

ఈ ధుని యొక్క నిర్మాణంలో వున్న రహస్యాన్ని అర్థం చేసుకోండి మీరు. ఏం జరుగుతోంది ధునిలో? *అగ్ని లోపలికి వెళ్తుంది. లోపలికి వెళ్ళి నటువంటి అగ్ని*, ప్రపంచానికి అవసరమైనటువంటి *మహాశక్తిగా రూపొంది బయటికి వస్తుంది*. బయటికి వచ్చినపుడు మీరేం చెయ్యక్కరలేదు. అదే చేస్తుంది. ఆ ట్రిక్ అర్థం చేసుకోండి.

## అగ్నివిద్య ద్వారా అసంభవాలు సంభవాలవుతాయి :

బ్రిటీషర్స్‌కి భారతదేశంమీద ఆధిపత్యం లభించటానికి, వాళ్ళ ప్రయత్నాలు ఏమీ లేవు. మీకు కాస్త చరిత్ర తెలిసి వుంటే భారతదేశం ఫ్రెంచి వాళ్ళకి లభించి వుండేది. పాండిచ్చేరి లో, బ్రిటిషర్స్ ఫ్రెంచ్ వాళ్ళ చేతిలో మద్రాసు కోల్పోయి. ఓడిపోయారు. *కాని తిరుపతి దగ్గర జరిగినటువంటి ఒక అద్భుతమైన సంఘటన వల్ల మళ్ళీ బ్రిటీషర్స్ చేతిలోకి రాజ్యం వచ్చింది.* చాలా విచిత్రమైనటువంటి సంఘటన. ఇప్పుడు షిర్డీసాయి లీలలు మనం చదువుకుంటున్నప్పుడు అసంభవాలు ఎలా సంభవం అయ్యాయి అనుకుంటున్నామో, ఆ అగ్నివిద్యవల్ల అలాగే జరిగింది అక్కడ. ఆ అగ్నివిద్య యొక్క బీజాలు షిర్డీనుంచి, భరద్వాజ మాష్టారుగారు ఒంగోలుకు తీసుకువచ్చారు. అది ఒక అశ్వమేధ యాత్ర. అశ్వమేధ యాత్రలో గురుదేవులు శ్రీరామశర్మ ఆచార్య కూడా, ఆ అశ్వానికి ప్రతీకగా అగ్నినే ఉపయోగించారు.

## భారతీయ ఆధ్యాత్మికత యొక్క బీజాలన్నీకూడా పదములలోనే ఉన్నాయి :

అశ్వమేధ యజ్ఞం గాయత్రీపరివార్ ఉపయోగించినప్పుడు, అశ్వమేధ యాత్రలో అశ్వాన్ని వదలాలని అగ్నిని ఆయన యజ్ఞశాల చుట్టూ పరంపరగా ఒక ప్రదక్షిణ చేయించి, అశ్వమేధ యజ్ఞశాలలోకి తీసుకువచ్చారు. కాని ఇక్కడేం జరిగింది? యజ్ఞశాల ఒక్కటే వుంటుంది. షిరిడీలో ధునిలో వున్నటువంటి అగ్ని 'ఓం' అనేటటువంటి లక్ష్యానికి తీసుకువెళ్ళబడింది. తర్వాత ఆ పదముల యొక్క విన్యాసాన్ని కూడా నేను మీకు చెప్తాను. ఎందుకు మీరు పదముల విన్యాసాన్ని నేర్చుకోవాలి అంటే - భారతీయ ఆధ్యాత్మికత యొక్క బీజాలన్నీ కూడా పదములలోనే వున్నాయి.





## అశ్వమేధ యాత్ర వామనావతార ప్రక్రియ :

పదము, పదార్థముగా మారుట అనేదే ఆధ్యాత్మిక చేతనత్వము. ఒక మహర్షి వున్నాడు, వాక్కు ఉచ్చరిస్తాడు, అది జరిగిపోతుంది. అంటే ఏమైంది? *'వాడి పదాలు పదార్థాలుగా మారాయి'.* ఆ టెక్నిక్ షిరిడీ నుంచి ఒంగోలు తీసుకురాబడింది. అగ్ని యొక్క యాత్ర తగినటువంటి రాజసముతో చేయిస్తే, దాన్ని **అశ్వమేధ యాత్ర** అని మన పురాణ ఇతిహాసాలు చెప్తాంటాయి. అంచేత షిరిడీ నుంచి, ఒంగోలుకు వచ్చినటువంటి యాత్ర **అశ్వమేధ యాత్రలో ఒక చరణం.** వామన అవతారంలోని ఒక అతి చిన్న అడుగు అయ్యింది. రెండో అడుగు ఇప్పుడు పడుతుంది. ఒంగోలు నుంచి గుంటూరు వస్తుంది. ఎక్కడ పడ్తుంది? మూడవ అడుగు విశ్వం అంతా పాకుతుంది. బలిచక్రవర్తి - వామనావతారం యొక్క కథ మీకు తెలుసుకదా ! వామనుడు మొదటి అడుగు. పృథ్విపై పెట్టాడు. 'ఓం' అనేది ఎక్కడకి వెళ్తుంది? ఆకాశంలోకి. ఆకాశం, (Space ) *రెండవ చరణంకి* వస్తుంది ఇది. ఈ రెండవ చరణం తరువాత *మూడవ చరణం ఎక్కడకి వెళ్తుంది? మీ యొక్క అంతరాలలోకి వెళ్తుంది.*

## ధుని - సమర్పణా భావానికి సంకేతము :

బలిచక్రవర్తి యొక్క శిరస్సు అంటే - *ఎవడైతే తనంతతాను సమర్పణ చేసుకుంటాడో, ఎవడైతే తనంత తాను జగద్గురువుకి బలి అయిపోతాడో,* ఆ

సాహసము గలవ్యక్తే *బలి*. ఆ బలిచక్రవర్తి యొక్క చక్రవర్తిత్వానికి, ఈ ధుని యొక్క స్థాపన ఒక సంకేతము మాత్రమే. ఆ సంకేతాన్ని మనం ఎలా ఉప యోగించుకోబోతున్నాము, ఏం చేసుకోబోతున్నాము అనేది రాబోయేటటు వంటి క్లాసులలో తెలుసుకుందాం. కాని మీరు ఈవేళ జరిగేటటువంటి ఈ సంఘటనని, ఈ దృష్టితో చూడండి. ఏ దృష్టితో చూడాలి? *ఒక చిన్న సంఘటన తిరుపతిలో జరిగితే, ఫ్రెంచి వాళ్ళ చేతిలో ఓడిపోయినటువంటి విదేశీయులకి భారతదేశము యొక్క చక్రవర్తిత్వం లభించింది.*

*ఈవేళ జరిగేటటువంటి సంఘటన భారతదేశము ప్రపంచ చక్రవర్తిత్వము వహించడానికి నాంది అవుతుంది.(నవ్రఋషి ఆశ్రమములో ధుని ప్రారంభించిన సందర్భము - Publisher.)*

ప్రపంచము అంటే - ప్రపంచము అనేనా ఉద్దేశ్యము? సృష్టి అంత టికీ కూడా చక్రవర్తిత్వం. ఒకప్పుడు భారతదేశము యొక్క ఋషులు సృష్టిని శాసించగలిగేవారు. విశ్వామిత్రుడు సృష్టికి ప్రతిసృష్టి చెయ్యగలిగాడు. అలాంటి చరణాలకి నాంది పలుకుతున్నటువంటి, అద్భుతమైనటువంటి ఈరోజులకు మీకందరికీ ఆహ్వానం. మీరు జాగ్రత్తగా, మౌనంగా క్రమశిక్షణతో వుండండి. తొక్కిసలాట వద్దు. ఒంగోలు నుండి ధుని రాగానే మొట్టమొదట ఆ ధుని వేణుగోపాల స్వామి ఆలయానికి వెళ్తుంది. అక్కడ అర్చన జరిగిన తరువాత, ఆ అగ్నిని మనం ఇక్కడికి తీసుకొచ్చి ధునిలో స్థాపిస్తాం. అది వచ్చేవరకు మీకు ఏ బాధ్యతా లేదు. *మీరందరూ కూడా మీ యొక్క ప్రమేయంతో, మీరేదో నిర్ణయించుకొని ఇక్కడికి వచ్చాం అని మాత్రం అనుకోకండి. ఖచ్చితంగా ఆ సాయి యొక్క అనుగ్రహము, ఆ జగద్గురువు యొక్క సంకల్పము లేకపోతే, ఈనాడు మీరు ఇక్కడ కూర్చుని వుండరు.* కానీ చాలాసార్లు నేను చెప్తూ వుంటాను. బస్సుకోసం వెయిట్ చేస్తూ వుంటాము. చివరికి ఒళ్ళు





మండుతుంది మనకి. ఆటోవాణ్ణి పిలుస్తాం: వాడితో బేరం ఆడతాం: కాలుపెట్టబోతాం ఆటోలో: బస్సు వస్తుంది. అలాగే ఇక్కడ కార్యక్రమ సమయమప్పుడు బస్సులో ఎక్కడికో వెళ్ళిపోయి, పక్కకి వెళ్ళి పోకుండా చుట్టు పక్కలే వుండండి. సాయిరామ్ సంకీర్తన కంటే మించినది ఏమీ లేదు. ఈ రోజు కూర్చోగలిగి మీరు చెయ్యగలిగితే దాన్ని చేసుకుంటూ వుండండి. అనవసరమైన మాటల్తో ఈ కాలాన్ని వృధాచేయద్దు.

ఈ రోజు ఎలా వచ్చిందో చెప్పాను కదా. *ఈ ముహూర్తము భారతదేశ చక్రవర్తిత్వానికి బీజాలు వేసే పుణ్య ఘడియ.* రేపు మీరు చాలామందికి చెప్తారు. అయిదేళ్ళ తర్వాత ఈ సంఘటన జరిగినప్పుడు మేము కూడా వున్నాము అని మీరు చెప్పుకోగలరు. మీరుకూడా అందులో పాలుపంచుకోండి. పాలు పంచుకోవడమే కాదు దాన్ని ఉపయోగించుకోండి. దీనిని ఎలా ఉపయోగించు కుంటాము? ఏమి చేస్తాము? అన్నది పరిపూర్ణముగా ఆ గురువులకే వది లేశాను. అందుచేత ఏమి చేస్తాము ? కాసేపు కళ్ళుమూసుకుని ఆ శాంత స్థితిలోకి వెళ్ళిపోదాము. రెండు నిమిషాల తర్వాత మీరు (ఫ్రెష్) fresh గా ఏదైనా చేసుకోండి. ధుని వచ్చిన తర్వాత కార్యక్రమాలు ఎలా రూపొందు తాయో మనం చూసుకుందాం. వచ్చాక ఏమి చెయ్యబోతున్నాం? మొట్ట మొదట ఆ ధునిని స్థాన దేవతదగ్గరికి తీసుకెళతాము. ఈ *'వేణుగోపాలనగర్'* అనేటటువంటి పేరు- ఆ వేణుగోపాలుని యొక్క పెద్దలీల. ఆ పెద్దలీల తర్వాత్తర్వాత అర్థం అవుతుంది మీకు. ఇక్కడ ఏమి జరుగుతుందో. అంచేత *అనేక మహాత్ములకు, అనేక మహిమలకు సెంటరు కాబోతున్నటువంటి ఈ వేణుగోపాల్ నగరం* యొక్క, స్థానదేవతయొక్క గుడి దగ్గరకి ధునిని తీసు కెళతాం. గాభరాపడకుండా వుంటే, విషయాలు మీకు వాటంతట అవే బోధ పడుతూ వుంటాయి. కాని ముందు అతిజాగ్రత్తగా అన్నిటినీ గమనించండి.

ఏమి మ్యాజిక్‌లు జరగబోతున్నాయో నాకు తెలీదు. *ఏ మ్యాజిక్ జరక్కుండా వుండటం అనేదే పెద్ద (మ్యాజిక్)* Magic. అంచేత ఆ మానసిక స్థితిలో వుండి ఓం... ఓం...ఓం... ఆ శాంత స్థితిలోకి వెళ్ళండి.

*అగ్నియొక్క విశిష్టత, మానవ జన్మయొక్క విశిష్టత రెండూ ఒక్కటే.* మానవ శరీర నిర్మాణములో అగ్నియొక్క ప్రాధాన్యత అనేది అగ్ని విద్య ద్వారా, యజ్ఞ విద్యద్వారా మనము మెల్లగా తెలుసుకోవటానికి ప్రయత్నం చేస్తున్నాము. కాని ఈ నిశీధి సమయంలో, తురీయ సంధ్యలో, వేదములలో ఇవ్వబడినటువంటి సూక్ష్మమైన మంత్రోచ్చారణా తరంగాల్ని మనం స్వీకరించు కుంటే, -*ఈ ధుని వున్నంతవరకు కూడా ఆ తరంగాలను ప్రపంచానికి అంద చేస్తుంది.* ఈ అందచేసే దాంట్లో *ఈ ధునియొక్క విశిష్టత ఏ విధముగా గుర్తిస్తా రంటే - సాయి యొక్క, సాయితత్త్వం యొక్క ధుని రోగనివారణకు ప్రసిద్ధి చెందితే - ఈ ధుని ఆత్మవిద్య సంపాదనకు, మహాకాల చక్రవర్తి సామ్రాజ్య సంపాదనకు బీజాలువేస్తుంది.* దీనిని మనస్సులో గుర్తుంచుకొని, కళ్ళు మూసు కొని ఆ అగ్ని సూక్తాన్ని మీ మనస్సులోకి రానివ్వండి. ఆ అగ్నిసూక్తం యొక్క తొమ్మిది మంత్రాలు అయిపోయిన తరువాత ఆహుతు లివ్వదలుచుకున్న వారు ఒకరి తరువాత ఒకరు వరుసగా ఆహుతులు వేయండి. ప్రపంచ మంతటా ఆత్మవిద్య విస్తరిల్లుగాక !

..... స్వస్తి .....



# గురుచేతనత్వము - అష్టవసువులు

**Date : 1-12 - 99** **Time : 8-45 to 9-45 AM**

## భారతీయ ఆధ్యాత్మికత :

భారతీయ ఆధ్యాత్మికతకు ఆధారమైనటువంటి గురుచరిత్రను మన అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చేస్తున్నాం. ఈ ప్రయత్నాలన్నీకూడా మాస్టర్స్ డిగ్రీ ఇన్ మాస్టర్స్ కాన్షస్‌నెస్ (Masters Degree in Masters Conscious ness) (M.S.C.) - గురుచేతనత్వంలో మాస్టర్స్ డిగ్రీ అంటే సాధికారముగా చెప్ప గలిగేటటువంటి స్థాయి మీకు రావటానికి చేసే ప్రయత్నాలే. సాధికారముగా మీకు, స్థాయి రావటం అంటే మాస్టర్స్ అయిపోతారా? అవ్వరా? దాని గురించి నేను చెప్పటం లేదు.

## గురుచేతనత్వంలోని డిగ్రీలు :

ఓ పదవ తరగతి చదువుతున్న వాడికి - ఇంటర్ మీడియట్ డిగ్రీ ఉన్నవాడు అతని కంటే ఎక్కువ చదివాడని, B.Sc. వాడు ఇంటర్ మీడియట్ వాడి కంటే ఎక్కువ చదివాడని, M.Sc. వాడు B.Sc. వాడి కంటే ఎక్కువ చదివాడని తెలుసు. మరి వాడేమి చదువుతున్నాడు? పదవ క్లాసే చదువుతున్నాడు; కాని వాడికా తేడా తెలుసు కదా! మరి డిగ్రీని బట్టి మనం

కూడా డాక్టర్స్ దగ్గరికి వెడుతూన్నప్పుడు - వాడు M.B.B.S. డాక్టరా, M.D. డాక్టరా అని అడుగుతాం. వాళ్ళేం చదివారో మనకి తెలీదు కదా! M.Sc. వాడు ఏం చదివాడో మనకి తెలీదు. M.D. వాడు ఏం చదివాడో మనకి తెలీదు. కాని ఒకటి మాత్రం మనకి ఖచ్చితంగా తెలుసు; M.B.B.S. కంటే M.D. వాడు చాలా గొప్పవాడు అని. ఆ స్థితికి మీరు ఈ ముప్పైరోజుల్లో వచ్చెయ్యాలి.

మీరు ఏ క్లాసులో ఉన్నారో ఆ క్లాసులోనే ఉండండి, అభ్యంతరం ఏం లేదు. **కాని మీకు గురువులచేతనత్వంలో ఉన్న ఆ డిగ్రీలలో తేడా తెలియాలి.** ప్రపంచంలో ముప్పై డిగ్రీలు మాత్రమే వున్నాయి - గురుచేతనత్వంలో 33 డిగ్రీలు; ఆ 33 డిగ్రీస్ ఏమిటంటే - అష్టవసువులు, ఏకాదశరుద్రులు, ద్వాదశ ఆదిత్యులు, ఇద్దరు అశ్వనీ దేవతలు. ఇవి మీకు తెలియాలి.

## 8+11+12+2= 33 అనగా :

గురువులు గురించి మనం మాట్లాడుకున్నప్పుడు వాళ్ళ యొక్క ఈ డిగ్రీలు తెలియాలి మీకు. ఏమేమి చెపుతున్నాన్నేను?

**8 డిగ్రీలు** : అష్ట వసువుల యొక్క కోర్స్. దానినే అగ్నివిద్య అంటాం మనం. **11 డిగ్రీలు** : ఏకాదశ రుద్రులు - చంద్ర విద్య; **12 డిగ్రీలు** : ద్వాదశ ఆదిత్య విద్య - సూర్య విద్య; ఇవి మొత్తం కలిపితే 31 అవుతాయి. అష్ట వసువులు (8) + ఏకాదశ రుద్రులు (11) + ద్వాదశ ఆదిత్యులు (12) = 31.

**అగ్ని విద్య, చంద్ర విద్య, సూర్య విద్య. అన్ని లోకాలలో - అధోలోకము నుంచి అత్యంత ఉపరిలోకములలో కూడా దీన్ని ఉపయోగించుకునేటటు వంటి ప్రాక్టికల్స్ : "అశ్వనీ విద్య"** - ఇద్దరు అశ్వనీ దేవతలు. క్రింద తలం నుంచి, పైతలం వరకు. **అంచేత మొత్తం ఆధ్యాత్మికత, లేకపోతే గురువుల యొక్క**





**చేతనత్వం** - సూర్య, చంద్ర, అగ్ని- విద్యలే. మాటలలో మార్పే తప్ప విద్యలలో మార్పేం లేదు.

## అష్ట వసువులకు అగ్ని విద్యకు గల సబంధం :

ఆ విద్యలను మీరు అర్థం చేసుకోవటానికి ముందు ఈ మూడు విద్యల గురించి మనం చెప్పుకుంటూ "**అగ్నివిద్య**" గురించి, శబ్దం యొక్క ఉప యోగం గురించి చెప్పుకుంటున్నాం. **పదం - పదార్థంగా మారుట అనేది ఎప్పుడు తెలుస్తుంది మీకు? అష్టవసువుల యొక్క జ్ఞానం ఉంటే తెలుస్తుంది.** ఎందుచేత? మనకి **దృశ్యమానమైనటువంటి ఈ ప్రపంచం అష్టవసువుల ద్వారా నిర్మించబడుతుంది.** భీష్ముడు ఎనిమిదవవాడు. గంగాదేవి ఏడుగురిని చంపేస్తుంది. స్వయముగా బిడ్డ పుట్టగానే తల్లి వారిని నదిలో పడేస్తుంది. భీష్ముడిని పడేస్తున్నపుడు ఆపుతాడు శంతనుడు - ఇలా అందరినీ చంపేస్తే ఎట్లా నువ్వు అని. నువ్వు అన్నమాట తప్పావు గనుక నిన్ను వదిలి వెళ్లిపోతాను అంటుంది గంగాదేవి. అద్భుతమైన కథ అది - అష్టవసువుల కథ - భారతంలో చదువుకోండది. ఎప్పుడో కాదు ఈవాళే. మళ్ళా ఎప్పుడో చదివితే మీకు చెప్పిందేం గుర్తుండదు.

**భూమిరాపోనలోవాయుః ఖం మనో బుద్ధి రేవచ**
**అహంకారం ఇతీయంధామే భిన్నా ప్రకృతి రష్టధా॥**

(గీత. అ. 7, శ్లో.4)

*భావము : భూమి, జలము, అగ్ని, వాయువు, ఆకాశము, మనస్సు, బుద్ధి, అహంకారము - ఈ ఎనిమిదియు కలిసి భిన్నమైన నా భౌతికశక్తి (ప్రకృతి) యొక్క రూపములు.*

నా మాయా శక్తి 8 రకాలుగా విభజించబడింది. అవి భూమి, నీరు, అగ్ని, గాలి, ఆకాశం, మనస్సు, బుద్ధి, అహంకారం.

భగవద్గీతలో చెపుతాడు - నా యొక్క ప్రకృతి ఎనిమిది రకాలుగా ఉంటుంది. భూమి - పృథ్వీతత్వం; అపో - జలం; అనలం - అగ్ని; వాయుః - వాయువు; ఖం - ఆకాశం; భూమిరాపో నలో వాయుః ఖం; మనో - మనస్సు. బుద్ధి అహంకారం; భిన్నా ప్రకృతి అష్టధా. ఇది అష్ట వసువుల యొక్క చరిత్ర.

**"భూమిరాపో నలో వాయుః ఖం మనోబుద్ధి రేవచ**
**అహంకార ఇతీయంధామే భిన్నా ప్రకృతి రష్టథా".**

## అహంకారాన్ని అధిగమింపజేసే సమర్థ సద్గురు స్పర్శ :

ఇక్కడ పంచతత్వాలు, మనస్సు, బుద్ధి, అహంకారం. అంచేత సమర్థ సద్గురు స్పర్శ మిమ్మల్ని ఎక్కడికి తీసుకెడుతోందని చెప్పాను నేను? - **అహంకారాన్ని దాటి అపైకి తీసుకెడుతుంది.** అంటే అష్టవస్తువులనీ దాటేస్తారుమీరు. కాని అష్టవసువులని దాటుతోన్నటువంటి మీకు ఈ అష్టవసువులని ఉపయోగించుకోవటం రాదు. గురువుల యొక్క డిగ్రీ డిఫరెన్స్‌కి చెపుతున్నాను. కాని **ఒక గురువుకి ఏం రావచ్చు? ఈ ఎనిమిదీ రావచ్చు.** వాటిని ఉపయోగించుకోవటం రావచ్చు. వాడికి ఎనిమిది డిగ్రీలూ ఉంటాయి. ఇవన్నీ వదిలేసి దాటి వెళ్ళిపోయినటువంటి గురువులుండవచ్చు. వాళ్ళకి పృథ్వీ మీద విలువ ఉండకపోవచ్చు. **ఈ అష్టవసువులను ఉపయోగించుకునేటటువంటి గురువైతే - వాడు చేసేటటువంటి పని మనకి తెలుస్తుంది.** ఈ అష్టవసువులను దాటి - వాడు ఏకాదశ రుద్రుల తలంలోకి వెళ్ళిపోయాడనుకోండి. అతని పని మన అనుభూతిలోకి రాదు. మన అనుభూతిలోకి రాదు కానుక ఆ గురువు ఎంత గొప్పవాడైనా మనకేమీ అర్థం కాదు. అంచేత మనకి ఎంతమంది గురువులు అర్థం అవుతారు? **మనకి అర్థం అయ్యేటటువంటి భాష చెప్పగలిగేటటువంటి**





**గురువులు - అష్టవసువులకి లొంగి ఉంటారు. అంటే అగ్నివిద్యకి లొంగి ఉంటారు.** అంతే కదా?

## యజ్ఞ వైశిష్ట్యం :

అగ్నివిద్య అన్నా, అష్టవసువుల విద్య అన్నా ఒకటేనని అర్థం అవుతోంది కదా! అంచేత పృథ్వీ లోకములో మీకు ఏదైనా పని సానుకూలం కావాలంటే మీకు ఏ విధానం రావాలి? యజ్ఞ విధానం రావాలి. అంచేత ఈ సృష్టి ఉత్పత్తి జరిగినపుడే -

**సహయజ్ఞాః ప్రజాస్సృష్ట్వా పురోవాచ ప్రజాపతిః ।**
**అనేన ప్రసవిష్యధ్వం ఏషవో స్త్విష్ట కామధుక్ ॥**

(గీత. అ. 3 - శ్లో. 10)

*భావము : సృష్టి ప్రారంభంలో ప్రజలను , యాగాలను సృష్టించి ప్రజాపతి యిలా అన్నారు. 'యజ్ఞం కోర్కెలను నెరవేర్చే కామధేనువు. దీనివల్ల మీరు పురోభివృద్ధి చెందండి.'*

అష్టవసువుల తలంలో జీవిస్తున్నాం మనం. అంచేత ఈ అష్టవసువుల తలంలో జీవిస్తూన్నప్పుడు మీరు ఏమి చేసినా కూడా, వానికి లొంగి ఉంటారు.

## నిద్రలో మీరు అష్టవసువుల తలం దాటుతారు :

మీరు అష్టవసువుల తలంలో ఉన్నంత వరకు దాన్ని దాటి వెళ్ళలేరు. అంటే - 'నేను' అనేటటువంటి చేతనత్వం - దాన్నే అహంకారం అంటాం; **ఆ 'నేను' అనేది మీకు ఎప్పుడైతే అనుభూతిలోకి ఆధారంగా ఉండదో - ఆ స్థితికి మనం 'నిద్ర' - అనిపేరు పెడతాం.** ఒక్క నిద్రలోనే మీకు 'నేను' వున్నాను అనేటటువంటి ఆధారం లేదు. నేను - ఉన్నాను అనేటటువంటి ఆధారం మీరు ఏ క్షణంలో కోల్పోతారో - మీ వరకు ఈ సమస్త సృష్టి మాయం అయిపోతుంది. మీ శరీరంతో పాటు మొత్తం మాయం అయిపోతుంది. అవగాహన వస్తోందా మీకు?

మీరు ఎప్పుడైనా నిద్రపోవచ్చు. దానిదేముంది? అలసి పోయి నిద్ర పోవచ్చు, నేను ఈ క్షణంలో మీకు చెపుతూ నిద్రపోవచ్చు. నాకు తెలిసున్న మా నాన్నగారి స్నేహితుడొకాయన ఉన్నాడు. నిద్రపోతూ - "లా" లెక్చర్ ఇస్తాడాయన, నిద్రపోతాడు, ఆయనకి తెలీదు ఆయన పాఠం చెప్పాడని. అద్భుతంగా పాఠం చెపుతాడాయన. అద్భుతంగా ఉంటుంది ఆయన పాఠం. కాని నిద్రపోతూంటాడు, నేను చెప్పాగా - అదెలా సంభవం అనిపిస్తుంది మీకు. అన్నం ఎలా అరుగుతోంది? మీకు తెలిసి అరుగుతోందా? గుండె ఎలా కొట్టుకుంటోంది. అలాగే ఆయన నిద్రపోతూ పాఠం చెప్పగలగుతాడు. అలవాటు అంతే. మీరు చాలా పనులు నిద్రపోతూ చేస్తూంటారు. ఉదాహ రణకి స్కూటర్ తాళం చెవులు, కళ్ళజోడు చాలా జాగ్రత్తగా పెట్టామను కుంటారు. ఎక్కడుంది అంటే? ఏమో. అంటే అప్పుడు మీరు అష్టవసువుల తలంలో ఉండి ఆ పని చేయలేదని అర్థం. దానికి మతిమరుపు అని మీరు పేరు పెట్టుకోవచ్చు, దానికేముంది. పేరు ఏదైనా పెట్టుకోండి. వసువుల యొక్క తలం అంటే ఐదు తత్వాలు, మనసు, బుద్ధి, అహంకారం.

**'నేను' - ని ఏకాదశ రుద్రుల తలంలోకి పంపండి - సంపదలు వర్షిస్తాయి :**

ఈ అహంకారాన్ని ఏకాదశ రుద్రుల తలంలోకి కూడా తీసికెళ్ళిపోగలిగితే సమస్తమూ లభిస్తుంది. ఆ ఏకాదశ రుద్రులు దేవతాస్థాయి అని చెప్పుకుంటాం మనం. వైబ్రేషన్స్ (స్పందనలు). అక్కడా అహంకారాలుంటాయి. గాలి దేవుడి యొక్క పని వరుణదేవుడు చెయ్యలేడు. వరుణదేవుడు చేసేటటువంటి పని ఇంకో దేవుడు చెయ్యలేడు. కాళీదేవిని పూజ చేస్తారు. లక్ష్మీదేవిని మీరు పూజ చేస్తారు; సరస్వతీ దేవిని పూజ చేస్తారు. చాలా విచిత్రమైనటువంటి మాట వింటూ ఉంటాను అప్పుడప్పుడు. **లక్ష్మీదేవిని పూజచేసినా అన్నీ వచ్చే స్తాయని.** ఎంచేత అన్నీ వచ్చేస్తాయి? వాళ్లు





అష్టవసువుల తలందాటి ఉన్నటువంటి వ్యక్తులు లేక చేతనత్వాలు కనుక. **అష్టవసువుల తలం దాటిన వాళ్ళు - అన్నీ ఇవ్వగలరు.**

అంచేత హనుమంతుని పూజ చేసినా మీ కష్టాలు తీరుతాయి. దుర్గా దేవిని పూజచేసినా మీ కష్టాలు తీరుతాయి. ఎంచేత? వాళ్ళు ఎనిమిది డిగ్రీలూ దాటిపోయి ఉన్నటువంటి స్థాయిలో ఉన్నటువంటి వ్యక్తులు, లేకపోతే చేతనత్వాలు, దేవతా చేతనత్వాలు. కాని ఆ దేవతలు ఒకటేరకం కాదు. వాళ్ళు ఒకటి కాదు, వేర్వేరు. మనవరకు ఒకటి. మన పని అవ్వాలి అంటే ఓ సబ్ ఇన్స్పెక్టర్ తెలిస్తే చాలు. కాని సబ్ఇన్స్పెక్టర్, డి.జి., డి.ఐ.జి., కలెక్టర్ అందరూ ఒకే స్థాయిలో ఉన్నారనుకుంటే ఎట్టా మీరు? అలాగే దేవత లందరూ ఒకే స్థాయిలో లేరు.

**గురువుల లీలలు విశ్వ కాల్యాణానికే :**

మరి ఈ దేవతలలో మనం పోటీలు పెట్టాలా? ఏ దేవత గొప్ప అని మనం మాట్లాడుకుంటున్నామా? అలాంటి పిచ్చి పని చెయ్యకండి. **ప్రతిసారీ ప్రతీదీ గొప్పదే. ఒక చిన్న స్క్రూలేకపోతే ఆ మిషన్ ఆగిపోవచ్చు.** బీహార్‌లో జరిగిన ఘటన : ఆఫ్టాల్ ఒక చిన్న స్క్రూయే కదా! 20 కోట్లు పెట్టి తెపించాం మేం మిషన్, కాని ఆ చిన్న స్క్రూ తప్పింది అని వాళ్ళకి తెలీలేదు. రంగన్న బాబు గారికి తెలిసింది. నీళ్ళ కావడి మోసేటటువంటి పరమ రామభక్తుడికి తెల్సింది. ఈ కథ చెపుతూంటాను కదా ఎప్పుడూ.

ఇరవై కోట్లో ఇంకా ఎక్కువో, చాలా ఖరీదైన మిషన్ జర్మనీ నుంచి తెప్పించారు. వాళ్ళకేం అర్థంకాలా మిషన్‌లో లోపం ఏంటో - చూస్తూ కూర్చున్నారు. కాని అది అలా వస్తుంది. మీ అల్లుడు తిరిగి వస్తాడు సెలవు పెట్టి అని ఈయన చెప్పాడు ఇక్కడ. ఆ మిషన్ పాడవ్వకుండా ఉండటానికి ఆ చమత్కారం చూపిస్తారు వాళ్ళు. ఆ మిషన్ కూడా పాడైపోతే, స్క్రూలు

పోతే. రంగన్నబాబుగారు ముందే చెప్పేస్తే. ఆ స్క్రూలేవో మేం బిగించేసు కుంటాం కదా. అంటే చెప్పడు. అది ఎందుకు చెప్పాడు? **దేశానికి ఉపయోగ పడేటటువంటి ఆ ప్రాజెక్ట్, ఒక చిన్న స్క్రూవల్ల నాశనం అయిపోతే చూస్తూ ఉండలేరు గురువులు. స్థాయినిబట్టి చెప్తుతారు. అంచేత వాళ్ళు ఆ శక్తిని ఎప్పుడు ఉపయోగిస్తున్నారో చూడండి.** మనకిష్టం వచ్చినప్పుడు, మనకి మూడ్ వచ్చి నపుడు చమత్కారాలలాగ వాళ్ళు చూపిస్తారు అని మీరు అనుకుంటే తప్పు. అంచేత మీరు అవధూతల లీలలు చదువుతూన్నపుడు అవి విశ్వ కళ్యాణానికి ఎలా ఉపయోగపడింది అన్నది మీరు గమనించుకోకపోతే **మీకోసం చేశారు అనిపిస్తుంది మీకు.** ఎంచేత మీకోసం చేశారనిపిస్తుంది? మీ తలము - అహంకారం యొక్క తలము కనుక. 'నేను' అనేటటువంటి తరంగం లేకపోతే మీరు లేరు. కాని నిద్రలో మీరున్నారా? మీకు ఏమీ తెలీదు. ఎంచేత? బేసిస్ లేదు, ఫౌడేషన్ లేదు.

## అష్టవసువుల తరంగమైన అహంకారాన్ని దాటితే... :

అంచేత ఈ అష్టవసువుల యొక్క లోకానికి, మనకి కనిపిస్తూన్నటువంటి ఈ ప్రపంచానికి - కనిపిస్తున్నటువంటి ప్రపంచం అంటే **ఆకాశతత్వాన్ని దాటి ఇంకా మనసు, బుద్ధి, అహంకారం కూడా దృశ్యమానమైన ప్రపంచమే అన్నది గుర్తుంచుకోండి. మీకు, నాకు మధ్యనున్నటువంటి ఈ శూన్యప్రదేశం కూడా భౌతిక మైనటువంటిదే.** మీకు ఏమీ అనుభూతి రావటంలేదు; అది వేరే విషయం. కాని ఓ టి.వి. పెడితే ఈ ఆకాశంలోనే మీకు అనేక నామరూపాలు కనిపిస్తాయి. ఈ ఆకాశంలోంచే వస్తున్నాయిగా?

ఈ నామరూపాలు కనిపిస్తాయా? అనంతమైన నామరూపాలు కనిపిస్తాయి. మరి వాటి మధ్యనే మీరు తిరుగుతున్నారుగా, ఏదీ చూపించు





అన్నామనుకోండి సైంటిస్ట్‌ని. ఎప్పుడు చూపించడలడు వాడు? దానికి తగినటువంటి ఉపకరణం ఉంటే. దాన్ని టి.వి. అనండి.

**మరి ఈ ఆకాశంలో తిరుగుతున్నటువంటి దేవతలు మాకు కనిపించటం లేదు, ఏదీ చూపించు అని ఎవడైనా అన్నాడనుకోండి. దానికి కావాల్సినటువంటి ఉపకరణం ఉండాలి.** అది లేకపోతే నువ్వు చూడలేవు అని మనం ఎందుకు చెప్పుకోలేకపోతున్నాం? సైంటిస్టుని కూడా చూపించమనండి టి.వి. లేకుండా బొమ్మని. చూపిస్తాడా వాడు? అలాగే మన శరీరాలను ఈ అష్టవసువుల యొక్క తరంగాలకి, అహంకారానికి అతీతంగా మనం కనుక చేసుకోగలిగితే - ప్రపంచాలన్నీ దాటచ్చు.

## సృష్టిని - సమర్థ సద్గురు స్పర్శ ద్వారా - లయం చేసుకోండి :

**ఈ సృష్టి ఎందుకుంది నీకు? నువ్వు ఉన్నావు కనుక.** చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. ఎంత సులభంగా మీరు ఈ గందరగోళంలోంచి బయట పడగలరో. భ్రమలు, ఈ రోగాలు, ఈ బాధలు, ఈ గందరగోళాలు ఇవంతా ఎందుకున్నాయి? నువ్వు ఉన్నావు కనుక. మరి నిద్రలో నువ్వు లేవు కదా. నిద్రలో లేనపుడు అన్ని పనులు జరుగుతూనే ఉన్నాయిగా. ఏం ఆగాయి? ఏ పనాగింది? మీకో పని చెప్పి నేను నిద్రపోయాననుకోండి. పనులు ఆగుతాయా! మీరు చేసేస్తూనే ఉంటారుగా. మరి **మెలకువగా ఉన్నపుడు కూడా మీరా స్థితిలో ఉంటే మీరే ప్రపంచాలన్నీ దాటేస్తారు.** అదీ మీరు చేసేటటువంటి సాధన. దానికే ఏం పేరు పెట్టాం మనం? - సమర్థ సద్గురు స్పర్శ.

## 'నేను లేను' అన్న స్థితి సాధించాలి :

అది మీరు చెయ్యాలి. అది మీరు సాధించాలి. అందుకు ఇంత విస్తారంగా చెప్పేది. కష్టమేం కాదది, ట్రిక్కే అది. అంచేత ట్రిక్ రకరకాలుగా

చెప్పవచ్చు. **కాని ట్రిక్ పట్టుకోవలసింది మీరే.** సైకిల్ బేలన్స్ చెయ్యాలి. ఏం చెప్పగలం? రెండు హేండిల్స్ మీదా చెయ్యి పెట్టమంటాం. పెడల్ తొక్కు అంటాం. దృష్టి ముందుకు పెట్టుకో అంటాం. ఎంత చెప్పినా బేలన్స్ ఎవడికొస్తుంది? నీకు రావాలి. ఈత కొట్టటం కూడా అంతే. ఏవిద్య ఐనా అంతే. అందుకే ఈ విద్య కూడా అంతే. ఆ సమర్థ సద్గురు స్పర్శలో ఆ - 'ఓం' - అనేటేటువంటి శబ్దోచ్చారణ ద్వారా దాన్ని ఉపయోగిస్తాం మనం. ఏ స్థితి కెళ్ళాలి మీరు? - **'నేను' లేను అనేటటువంటి స్థితికెళ్ళాలి మీరు.**

## నీవు ఉంటే - గురువు ఉండడు :

కాని మాటలలో - పిచ్చి మాటలు ఎలా అంటామంటే, **గురువు నా ద్వారా చేయిస్తున్నాడు అంటాం.** అంటే వీడన్నట్టా, లేనట్టా? ఆ మాటలు చాలా గొప్ప మాటలు అని ఎందుకనుకుంటాం అంటే - సాధన లేదు కనుక. సాధకుడు ఆ మాట అనలేడు. **రెండే జరుగుతాయి. వాడైనా ఉంటాడు లేకపోతే గురువైనా ఉంటాడు. గురువుంటే వాడుండడక్కడ, చెప్పటానికి వాడున్నాడంటే గురువు లేడు.** అంచేత నా ద్వారా గురువు పని చేయిస్తున్నాడు అని చెప్పిన వాళ్ళందరూ గురువుని ఏం చేస్తున్నట్టు? హత్య చేస్తున్నారు. ఎప్పుడు ఆ మూర్ఖత్వంలోంచి ఈ సమాజం బయటపడుతుందో తెలీదు. ఎంచేత?

సాధన లేనటువంటి వ్యక్తులు, అవగాహన లేనటువంటి వ్యక్తులు పెల్లుబికిపోయి - అదే కరెక్ట్ అని తలవూపే గురువులుండటంవల్ల జరిగిందది. తప్పది. నిద్రపోతూ - నేను నిద్రపోతూన్నాను అని చెప్పాడు మా స్నేహితు డొకడు, నేను చెపుతూ ఉంటాను కోటేశ్వరరావు అని. నాకు భలే నవ్వొచ్చింది ఎందుకు నవ్వొచ్చిందో మీకు తెలుసు కదా. **నిద్ర పోతున్నవాడు ఎలా చెప్తాడు నేను నిద్రపోతున్నానని? ఆ స్థితికి ఎదగాలి మీరు. ఎదగాలి అంటే నిరంతరం ఆ స్థితిలో ఉండాలి.**





## అహంకారాన్ని దాటినవారు మళ్ళీ ఇరుక్కోరు :

ఆ స్థితికి వెళ్ళినవాడు కిందకి రాలేడు. బి.ఏ. చదివినవాడు ఇంటర్మీడి యట్‌కి దిగి రాలేడు. రావాలంటే మళ్ళా ఇంకో జన్మ ఎత్తాలి వాడు. చదివింది ఎక్కడ మర్చిపోతాడు వాడు? అంచేత చదివింది మీరు మర్చిపోలేరు గనుక, అవగాహన ఉన్నది మీరు మర్చిపోలేరు కనుక, **అష్టవసువుల యొక్క స్థితిని దాటి వేసినటువంటి వ్యక్తి - మళ్ళీ తిరిగి అష్టవసువుల స్థితిలో ఇరుక్కోడు.**

ఎక్కడికెళితే మళ్ళీ నువ్వు తిరిగి రాలేవో - **అక్కడ నుంచి సర్వజ్ఞుడు, సర్వావ్యాపకుడు, సర్వ సమర్థుడు అయినటువంటి చేతనత్వం తిరిగొస్తుంది.** కాని మీకు ఈ శరీరమే కనిపిస్తోంది కనుక ఆ శరీరం మారింది అనుకుంటారు. ఇంక వాడు లేడు అక్కడ. వాడుండడు. కాని మరి వాడు. 'నేను' అంటూం టాడే! వాడు పాపం అనడు. ఇంకా ఆ స్థితి మీద మాష్టరీ రానటువంటి వాళ్ళు అంటారు. వాళ్ళ భాష చాలా గందరగోళంగా ఉంటుంది.

## అవధూతల గందరగోళానికి కారణం :

గురువుల యొక్క స్థాయిని ఎలా గుర్తించాలో చెపుతున్నాను నేను. **ఎప్పుడైతే అహంకారం లోపించిపోతుందో, అహంకారం ఉండదో - గురు స్థాయిని చేరుతారు. అదే శరీరంలో వాడు గురుస్థాయికి వెళ్ళాడుకదా! అందుకని, ఆ అహంకారం యొక్క ఛాయలు శరీరంలో ఉంటాయి.** అప్పుడు ఏమౌతుంది? (ఈ అవధూతలయొక్క గందరగోళం మీకు అర్థం అవుతుంది.) ఎక్కడ పడితే అక్కడ మలవిసర్జన, ఎక్కడపడితే అక్కడ మూత్ర విసర్జన వాళ్ళు చేసేస్తారు.

భరద్వాజ మాష్టారు ఇంటికి వెళ్ళినపుడు రామిరెడ్డి తాతగారు అక్కడ మూడు రోజులు ఉన్నారు. అలా దూరంగా వెళ్ళి చెట్ల వెనకాతలకెళ్ళి కాల కృత్యాలు తీర్చుకునేవారు. ఎంచేత? అక్కడ - అక్కడికంటే పై చేతనత్వం

పని చేస్తోంది. కంట్రోల్ చేస్తోంది. మీరు గురువుల చేతనత్వం అర్థం చేసుకోవ టానికి. రామిరెడ్డి తాత అవగాహన అక్కర్లేదు, భరద్వాజ మాష్టారంత గొప్పవాళ్ళు అవ్వక్కర్లేదు. ఆ డిగ్రీలు మీరు అర్థం చేసుకోగలిగితే చాలు ఈ ముప్పై రోజులలో. నా కోరిక అంతే...

## భ్రమలోపడి సమగ్ర గురు హంతకులవ్వకండి :

మీరు అప్పుడు ఈ పిచ్చి పనులు చెయ్యరు. **గురువు నాచేత చేయిస్తున్నాడని వాడు త్రాగుడు త్రాగుతాడు. నీకు త్రాగాలనుంటే త్రాగు. గురువు నెందుకు భ్రష్టుపట్టిస్తావు?** గురుచేతనత్వంలో స్థాయిలు అర్థమవు తున్నాయి కదా. భరద్వాజ మాష్టారు - అవధూతల స్థాయికంటే ఎక్కువ స్థాయిలో ఉన్నట్టా. తక్కువ స్థాయిలో ఉన్నట్టా డిగ్రీలలో? మీరు మళ్ళా పిచ్చిపిచ్చి పోలికలు తెచ్చుకుని మీరు పిచ్చిగా భ్రమపడ్డారంటే నేను చెయ్య గలిగేదేం లేదు. మళ్ళా ఎవరు గొప్ప ఎవరు తక్కువ అని నేను అనటంలేదు. ఎంచేత?

**పి.హెచ్.డి.** చేసేసి ప్రపంచంలో ఉన్నటువంటి డిగ్రీలన్నీ తెచ్చుకున్న వాడు మూడవ క్లాసు మాత్రమే పాస్ అయినటువంటి ఒక కోటీశ్వరుడి దగ్గర ఉద్యోగం చేస్తాడు. ఇంతకీ కోటీశ్వరుడు గొప్పా? ఈ పి.హెచ్.డి. వాడు గొప్పా? జరుగుతూన్నది అంతేకదా. ఇంతకీ ఎవరు గొప్ప అని? కోటీశ్వరుడు గొప్పా, ఈ పి.హెచ్.డి. చేసినవాడు గొప్పా? వీడు వీడి స్థాయిలో గొప్ప, వాడు వాడి స్థాయిలో గొప్ప. అంచేత మళ్ళా ఈ **భ్రమలో పడకండి, ఎవరు గొప్ప అని. పడ్డారో, మళ్ళా మీరందరూ కలసి సమగ్ర గురు హంతకులవుతారు.** ఒక గురువుని కాదు, అందరు గురువులని చంపినే వాళ్ళు అవుతారు. చాలా జాగ్రత్తగా ఉండాలి ఈ స్థాయిలో. అంచేత మీకు నేను భరద్వాజ మాష్టారు





చాలా గొప్ప అని చెప్పాననుకోండి. ఏ విషయంలో? గురువులని గుర్తించే విషయంలో ఆయన గొప్ప.

డాక్టర్ చాలా గొప్పవాడు. వాడెప్పుడూ జన్మలో టీ పెట్టుకోలేదనుకోండి. టీ త్రాగాలనిపించినప్పుడు ఎవరు గొప్ప? ఎవరు గొప్ప అన్న మీమాంస గురించి నేను చెప్పటంలేదు. డిగ్రీల గురించి చెపుతున్నాను. అది ఎలా గుర్తించవచ్చో చెపుతున్నాను. ఇంతకీ ఇప్పుడు ఈ మూడు విద్యలూ మీకు అర్థం అయ్యాయి కదా?

**అగ్నివిద్య, చంద్రవిద్య, సూర్యవిద్య**

## పంచతత్వాలపై ఆధిపత్యం - రోగనివారణ శక్తికి ఆధారం :

మరి షిర్డీసాయి ఏ స్థితిలో ఉన్నట్టు? అవధూతలలో డిగ్రీలు కావాలిగా మనకి. అవధూతలలో అవి తెల్సుకునే ముందు ఒకటి మాత్రం మనం చాలా జాగ్రత్తగా వాళ్ళని గమనించాలి. ఏమేమి గమనిస్తున్నాం? ప్రతీ గురువు యొక్క రోగనివారణా శక్తి అపారం కదా! ఈ రోగ నివారణ ఏ ఆధారంతో చేస్తారు గురువులు? ఏ తత్వం మీద ఆధిపత్యం ఉంటే రోగ నివారణ జరుగుతంది? రోగ నివారణ చెయ్యాలి, గురువులు చేస్తున్నారు. డాక్టర్స్ వాళ్ళ గురించి మనం మాట్లాడుకోవద్దు. రోగ నివారణ చేస్తున్నారు. గురువులు, ఎక్కడున్నటు వంటి రోగ నివారణ చేస్తున్నారు? శరీరంలో ఉన్నటువంటి రోగ నివారణ చేస్తున్నారు. శరీరం ఐదు **తత్వాల ద్వారా నిర్మించబడి ఉంది. అంచేత ఐదు తత్వాల మీద ఆధిపత్యం ఉంటే - అంటే వాడికి ఐదు డిగ్రీలుంటే, వాడు రోగనివారణ చేసేయగలడు.** అంతేగా? మరి నాలుగు డిగ్రీలే ఉన్నాయను కోండి. ఐదు డిగ్రీలంటే ఏంటో అర్థమైంది కదా మీకు.

పృథ్వీతత్వం మీద ఆధిపత్యం, జలతత్వం మీద ఆధిపత్యం, అగ్నితత్వం మీద ఆధిపత్యం, వాయుతత్వం మీద ఆధిపత్యం, ఆకాశతత్వం మీద ఆధిపత్యం. ఇప్పుడున్న డాక్టర్లకి ఏ తత్వం మీద ఆధిపత్యముంది? ఇప్పుడున్నారు కదా ఎమ్.డి.లు, ఎమ్.బి.బి.ఎస్.లు. వాళ్ళు ఏ తత్వంమీద ఆధిపత్యం కల్గి ఉన్నారు? **పృథ్వీతత్వం మీద.** ఏముంది - కోసిపారేస్తారు. ముక్కలు ముక్కలు చెయ్యగలరు. అంతేకదా.

## డాక్టర్లు ఫస్ట్ డిగ్రీ ఉన్న అవధూతలు :

కాని **చేతనత్వమును ఖండింప లేనటువంటి స్థితి జలతత్వం నుంచి స్టార్ట్ అవుతుంది.** నీటిలో మీరు గీతలు గీశారనుకోండి. కత్తి పెట్టి కోస్తూండండి. ఏమౌతుంది?! అందుచేత ఆధునికమైనటు వంటి డాక్టర్లు కూడా అవధూతలే. కాని ఎలాంటి అవధూతలు - ఫస్ట్ డిగ్రీ అవధూతలు. మరి సెకండ్ డిగ్రీ అవధూతలు, మూడవ డిగ్రీ అవధూతలు, నాల్గవ డిగ్రీ అవధూతలు, ఐదవ డిగ్రీ అవధూతలు - వారినెలా కొలుస్తాం మనం?

## తత్వాలపై ఆధిపత్యమే - డిగ్రీలంటే :

వెంకయ్యస్వామి నీళ్ళమీద నడుస్తూ వెళ్ళిపోయే వాడట. కథ విన్నారు కదా? షిర్డీసాయి నీళ్ళని నూనెగా మార్చేసాడు. జలతత్వంలో మార్పేగా అదంతా. ఫృధ్వీతత్వంలో మీరు కోసి పారేసి మార్పులెలా తెస్తున్నారో, అలాగే ఆయన జలతత్వం లో మార్పులు చేయగల్గుతూన్నాడు. నీళ్ళుపోసి పెట్రోల్‌గా మార్చేస్తాడు సత్యసాయి. అంచేత ఆయనకి సెకండ్ డిగ్రీకూడా ఉందన్నమాట. జలతత్వం మీద కూడా వాళ్ళకి ఆధిపత్యం ఉంది అన్నమాట. కాని వాళ్ళేం చెపుతున్నారో మనకి అర్థం కావటం లేదు. **వాక్కుమీద అధికారం లేదు. వాక్కుపై అంటే, అగ్నిమీద ఆధిపత్యం ఉన్నటువంటి అవధూతలు ఉంటారు.**





**వాళ్ళేం చెపుతున్నారో మనకి అర్థం అవుతుంది.** కాని వాక్కు మీద అధికారం లేనటువంటి అవధూతలుంటారు కొంత మంది. వాళ్ళేం మాట్లాడుతున్నారో తెలీదు. ఏం చెపుతున్నారో తెలీదు. అలాంటి గందరగోళస్థితిలో ఉన్న అవధూతలని ఏమం టాం మనం? మూడవ డిగ్రీ. వాళ్ళ వాక్కులు ఫలిస్తాయి. కాని వాళ్ళేం చెపుతున్నారో మీకు అర్థం కాదు. అలాంటి అవధూతలు ఎవరైనా పరిచయం ఉన్నారా మీ చరిత్రల్లో? చదివిన గురు చరిత్రలో కాంతమ్మగారు, వెంకయ్యస్వామి... మీరు ఆలోచించుకోవాలి మరి వెంకయ్యస్వామిని ఏ కేటగిరిలో పెడతారో. చెప్పాక మీరే ఆలోచించుకోండి ఎవరిని ఎక్కడ పెడతారో! అవధూతలని అవగాహన అయింది కదా మొదట డిగ్రీ అంటే ఏంటో, సెకండు డిగ్రీ అంటే ఏంటో. **థర్డ్ డిగ్రీ ఏంటన్న మాట - అగ్ని మీద ఆధిపత్యం.**

## అగ్ని మీద ఆధిపత్యం - థర్డ్ డిగ్రీ

అగ్ని మీద ఆధిపత్యాన్ని సర్వవ్యాపకం చేసేటటువంటిది - 'యజ్ఞవిద్య'

అలా ఉపయోగించుకున్న వాళ్ళు ఎవరు? వెంకయ్యస్వామి. ఇంకొకరు ఎవరు? శ్రీరామశర్మ ఆచార్య. ఇద్దరు అన్నాను కదా? షిర్డీసాయి ఆధిపత్యం ఎక్కడ చూపాడు మీకు? ప్రాసెస్ చెప్పలేదుగా. తను ధుని పెట్టుక్కూర్చు న్నాడంతే. ఇంకోళ్ళు దయానంద సరస్వతి. "**అగ్నిహోత్ర**" అని ఇప్పుడు మీ చేత ప్రొద్దున్నా, సాయంత్రం చేయించబడుతున్నది. అగ్ని హోత్ర అని ఒక యూనివర్శిటీ స్థాపించబడి ఉంది. మీరు చేస్తూన్నటువంటిది అమెరికాలోని ఒక యూనివర్శిటీవాళ్ళు డెవలప్ చేసి అందచేసినటువంటి విద్య. అది కూడా మూడవ డిగ్రీ అన్నమాట. ఈ మూడవ డిగ్రీ వాళ్ళకి. ఫస్ట్ డిగ్రీ, సెకండ్ డిగ్రీ రాకపోవచ్చు. వీడు ఆపరేషన్ చేయలేడుగా. ఆపరేషన్ చెయ్యలేకపోయాడంటే అర్థం ఏంటి? ఫస్ట్ డిగ్రీ లేదు వాడికి.

కాని సత్యసాయిబాబా ఏంచేశాడు? భగవంతంగారి అబ్బాయి రామకృష్ణ - వాడికి బుర్రలేదు. ఒకరోజు పబ్లిక్‌మీటింగ్‌లో జనం ఉన్నారు వేల సంఖ్యలో. "ఏమయ్యా మీ అబ్బాయికి ఆపరేషన్ చేసేయమంటావా" అన్నాడు బాబా. చేసేయండి సార్ అన్నాడు. ఎందుచేత? భగవంతం అప్పుడు ఆటమిక్ ఎనర్జీ ఇంటర్నేషనల్ సైంటిస్టు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకి ఎడ్వైజర్. అంటే కేబినెట్ ర్యాంక్ మినిష్టర్ బాబా దగ్గరకి వచ్చినపుడు. ఇది ఎందుకు చెప్పాను అంటే బాబా గొప్పతనం గూర్చి చెప్పటంలే. భగవంతానికి ప్రపంచంలో ఉన్నటువంటి డాక్టర్లందరూ అందుబాటులో ఉన్నారు. అన్ని చోట్లకి వెళ్లాడు. "మేం ఆపరేషన్ చెయ్యలేం, మేము ఆపరేషన్ చేస్తే బ్రతకకపోవచ్చు. 90 శాతం బ్రతకకపోవచ్చు. 10 శాతం బ్రతకొచ్చు. కాని బ్రతికినా గ్యారంటీ ఏం ఇవ్వలేం. బ్రతికినా ఎలాగుంటాడో - జీవచ్ఛవంలాగా ఉండవచ్చు" అని అంటే ఆపరేషన్ చేయించలేదు. సరే బాబా చేసేస్తానన్నాడు. **వాళ్ళ ముందే కత్తి తీశాడు. ఇలా చేయి తిప్పి కోసిపారేశాడు అక్కడే. అతుకేశాశాడు. బ్రతికాడు ఆ అబ్బాయి. జీవచ్ఛవంలాగా మాత్రం బ్రతకటం లేదు.** కాని బ్రతికాడు. అప్పటినుంచి భగవంతంకి బాబా మీద అంత విశ్వాసం. అంటే బాబాకి ఎన్నో డిగ్రీ ఉన్నట్టు? ఫస్ట్ డిగ్రీ కూడా ఉంది.

## విభూతి - వాక్కు యొక్క మరో రూపం :

ఇంతకీ అగ్ని విద్య అంటే థర్డ్ డిగ్రీ ఉన్నటువంటి వాళ్ళు కత్తులు,కటార్లు ఉపయోగిస్తారా, ఇంకొక దాన్నేదైనా ఉపయోగిస్తారా? థర్డ్ డిగ్రీ మాస్టర్ వాళ్ళేం చేసినట్టు? విభూతి నుపయోగిస్తారు. ఎంచేత? **వాక్కుయొక్క రూపాంతరం చెందినటువంటి రూపం విభూతి.** అది మీరు గుర్తుంచుకోండి. అందుకే యజ్ఞంలో, యజ్ఞమరీత్రాల తర్వాత రూపాంతరం చెందినటువంటి భస్మమే ప్రసాదం అవుతుంది.





## మాలిన్యాలను కడిగే గంగా జలం ఏది ?

కాని మరి మేం పెట్టుకుంటున్నాం విభూతి. ఏం అవ్వటం లేదు అంటే **మాలిన్యాలు అడ్డు** వస్తున్నాయి. పేరాసిటమాల్ టాబ్లెట్ బూడిదలోనో. మట్టిలోనో పడిపోయింది. ఆ మాత్ర వేసుకుంటే ఏమౌతుంది?ఉన్న జ్వరం తగ్గటం బదులు పెరుగుతుంది.

అలాగ మీరు మారటంలేదు. **మీ వాక్కులు పరిణతి చెందటం లేదు. అవి మార్పు చెందనంతవరకు విభూతులు పని చెయ్యవు మీకు.** అందుచేత అగ్నివిద్య మీకు పని చెయ్యాలంటే విభూతి ద్వారానే చేయించాలి. మీలోని మాలిన్యాలు తీసేయాలి అంటే విభూతిని ఉపయోగించాలి. మరి షిర్డీ సాయి ఏం చేశాడు? అదే చేశాడు.

## మీ స్థాయిలో నుండే సాయి మారాడు :

మొట్టమొదట ఆయన కూడా ఫస్ట్ డిగ్రీ డాక్టర్ల లాగ మూలికలూ అవీ ఇచ్చేవాడు. శిర్డీసాయి చరిత్ర చదివితే తెలుస్తుంది. మొదట విభూతి ఇవ్వలేదాయన. మూలికలు ఇచ్చి ఇచ్చి ఇచ్చి... మెల్లిమెల్లిగా మెల్లిమెల్లిగా మార్చాడు. అతనియొక్క ఆ మార్పు మీరు గమనించగలిగితే. ఆయన మీకంటే ముందే మహానుభావుడిగా ఎలా మారాడో తెలుస్తుంది. **మీ స్థాయి లోంచే మారాడు. మొట్టమొదట విభూతితోనే నయం చేయగలిగేసి ఉంటే మూలికలు ఎందుకు ఇచ్చేవాడు?** మూలికలు ఇస్తూ ఇస్తూ ఇస్తూ... మెల్లిగా ఏం చేశాడు? అగ్నివిద్యలోకి మార్చాడు. ఆ పరిణతి అర్థం చేసుకోండి.

గురువులుయొక్క స్థాయి అర్థం అవుతోంది కదా! మీకు అది అర్థం అయితే మీరొక స్థితికి వచ్చినట్లే. అనవసరమైనటువంటి దెబ్బలాటలేం ఉండవు. మరి ఇంతకీ శ్రీరామశర్మ ఆచార్య గొప్పా? షిర్డీసాయి గొప్పా?

ఎలాచేస్తాం విభజన? ఆయన పని ఆయనది, ఈయన పని ఈయనది. మరి శ్రీరామశర్మ ఆచార్య పని ఏంటి? షిర్డీసాయి పని ఏంటి? ఏం చేశారు ఇద్దరు? ఒకటి మాత్రం మీకు అర్థం అయ్యింది కదా - రామకృష్ణ పరమహంసకి చేతకాని పనిని... (అంటే రామకృష్ణ పరమహంస అసమర్థుడనుకోకండి. అలాంటి పిచ్చిపిచ్చివ అనుకోకండి.) **రామకృష్ణ పరమహంస చెయ్యలేనటువంటి పనిని తన నెత్తి మీద వేసుకున్నాడు షిర్డీసాయి. ఎందుకు? రామకృష్ణ పరమహంసకి** ఈ పనిచేయవలసి ఉంది. ఏ పని? **శ్రీ రామశర్మ ఆచార్యగా పనిచేయవలపి ఉన్నది.** మరి ఆ పనిచెయ్యటానికి అంతగా సహాయపడ్డాడు అంటే ఈయన ఎలాంటి వాడు? ఏమో! మీరు లోతుకి వెళుతూన్నకొద్దీ తెలుస్తుంది. కాని వీటన్నింటి పై మీకు అవగాహన ఉంటే చాలు. అదీ నేను చెప్పేది.

## అన్ని రంగాల్లోను 'సమత్వమే' యోగం :

ముప్పై రోజులలో మీరు గురువుల మీద ఎక్స్‌పర్ట్స్ అయిపోతారు. మాస్టర్స్ ఇన్ మాస్టర్స్ కాన్షస్‌నెస్. గురుచేతనత్వంలోని ఆధిపత్యం మీకు తెలిస్తే రామిరెడ్డి తాతకి మనం ఎందుకంత ప్రిఫరెన్స్ ఇస్తున్నామో తెలుస్తుంది. మనం ఇచ్చామా? గురువే వెతుక్కుంటూ వస్తాడు అన్న దానికి మీకు అనేక నిదర్శనాలు ఇక్కడ కనిపిస్తాయి. మనం ఏం అనలేదే చేస్తామని. మనం ఏమీ చేస్తామని అనలేదు ఇక్కడ. మనం కేవలం అస్త్రప్రయోగం చేశాం. రామనవమినాడు మనం ఏ శిబిరం పెట్టుకున్నాం ఇక్కడ? "దివ్యాస్త్ర ప్రయోగ శిబిరం" ఆ అస్త్రాల ఎఫెక్టే ఇప్పుడు జరుగుతున్నది.

అంచేత మనం ఏం చెయ్యటం లేదు. కదా? మనమే చెయ్యటం లేదంటే అక్కడ అహంకారం మాట్లాడుతోందా లేదా అన్నది మీరు





నిర్ణయించుకోవాలి. లేకపోతే నేను కూడా మళ్ళీ మీకు చెప్పినటువంటి గురుహంతకుడినే అవుతా. ఆ తేడా మీరు గురువులలో కనిపెట్టగలగాలి. ఆ బ్యాలన్స్‌డ్ స్టేజ్. '**సమత్వం యోగ ఉచ్యతే.**'

అంచేత ఎక్కడెక్కడ సమత్వం లేదో, బ్యాలన్స్ లేదో అకడక్కడ ఆ గురువు ఆయా విషయాలలో తక్కువని అర్థం. కొందరు అద్భుతంగా పాఠం చెపుతారు, డస్టర్ విసిరేస్తూ ఉంటారు పిల్లల మీద. గురువుగా, టీచర్‌గా గొప్పవాడే. డస్టర్ విసిరేసినప్పుడు ఎవడో చచ్చాడనుకో అప్పుడు! అప్పుడేమౌతాడు? జైలుకి వెళతాడు. అంతేగా. చావలేదు ఇంత వరకు ఎవడూ ఒకవేళ అలా జరిగితే, సంగతి. అంటే డస్టర్ విసురుతున్నాడు కనుక ఆయన మంచి గురువుకాదు అని అనలేం. కాని డస్టర్ విసురుతున్నాడు కనుక అది కరక్ట్ అనలేం మనం.

## గురువులు, ఎప్పుడు ఏ డిగ్రీని ఉపయోగించారో చూడండి :

అంచేత గురుచేతనత్వంలో మీకిది అర్థమవ్వాలి. కాని ఒకసారి శిష్యుడొస్తూంటే 'పోరా, పో' అన్నాడనుకో ఓ గురువు. వీడు మొహం ఇంత చేసుకుని వెళ్ళిపోతాడు. **వెళ్ళిపోకుండా నుంచున్నాడనుకో! తర్వాత తెలుస్తుంది - వాడిని కాదు పొమ్మన్నది, వాడిలో ఉన్న పాము విషాన్ని పొమ్మన్నాడని.** ఇంతకీ వాడు బ్యాలెన్స్ తప్పాడా, తప్పలేదా? తప్పలేదు. ఏ విద్యను, ఏ స్థాయి విద్యనుపయోగించాడు? పాము విషంపోయింది కదా! ఫో ఫో అంటే. అగ్నివిద్య - శబ్దం. అంచేత ఇప్పుడు గురువు ఏస్థితిలో ఏ పనిచేస్తున్నాడో కూడా మీకు అర్థం అవుతోంది కదా. అష్టవసువుల గురించి ఎందుకు చెపుతున్నానంటే - ముందు ఇది మీకు సులభంగా అర్థమౌతుంది. ఎందుచేత? ఇవి మీకు అవగాహనలో ఉన్నటువంటి విషయాలు కనుక. గడ్డం పెంచుకుని బట్ట

తెసుకోకుండా హిమాలయాలలో ఘాజుకొట్టి ఒకాయన ఉంటాడు - దాదా గురుదేవులు. ఆయనేం చేశాడు?

ఆయన శిష్యుడు శ్యామాచరణ లాహిరీమహాశయ, "బాబాజీ" (వీరినే సర్వేశ్వరానంద అనీ, దాదా గురుదేవులనీ కూడా పిలుస్తారు) ప్రత్యేకంగా **టెలిగ్రాఫిక్ ఆర్డర్సు ద్వారా రాణీఖేత్‌కు బదిలీ చేయించి, వారి ద్వారా లోకానికి "క్రియాయోగాన్ని" ప్రసాదించారు.**

ఆయన తన శిష్యుణ్ణి రాణీఖేత్‌కి రప్పించుకున్నాడు, వచ్చాడాయన. వచ్చాక ఏం చేశాడు? తక్షణమే దాదా గురుదేవులు ఒక బంగారు భవంతిని, కోటని నిర్మించాడు. ఏ విద్యనుపయోగించాడు? ఎవడున్నాడక్కడ మాట్లాడటానికి? ఐదు తత్వాలే కదా నేను చెప్పింది? ఏ తత్వాన్నుపయోగిం చుకుంటే మిగతావన్నీ కలుస్తాయి? ఆకాశంలోంచి వాటిని తీసుకొచ్చాడు. ఆకాశంలో వాటిని కలిపేశాడు. అంచేత ఈయన "**గురూణాం గురువు...**"

## దాదా గురువులకన్నా మనం గొప్ప :

అవధూతలకి పెద్ద అవధూత దాదా గురుదేవులు. కాని ఈ పెద్ద అవధూతకు టీ పెట్టుకోవాలంటే చేతకాదు. మళ్ళా మీ దగ్గరికే రావాలి. అంచేత ఆయన గొప్ప అనుకోకండి. వాళ్ళకి టీ గురించి తెలీదు పాపం. రుచి చూడాలి అంటే ఇక్కడికే రావాలి. మళ్ళీ మీలో మీకు పోటీలొస్తాయి - ఎవరు టీ బాగా పెడతారని. అప్పుడు మీలో టీ డిగ్రీస్ అన్నమాట. అంచేత అర్థం అయిందా ఎందుకు చెపుతున్నానో. **మీరు ఒకరు గొప్ప, ఒకరు తక్కువ అనుకోకండి. మనకు నచ్చిన వ్యక్తికి గొప్ప స్థానం ఇవ్వటం చాలా ఆనందం - అందుచేత దాదా గురుదేవులు చాలా గొప్ప అనుకోకండి. మీరు గొప్ప.** ఎంచేత?





దాదా గురుదేవులు టీ త్రాగలేదు. త్రాగితే వాంతి అయిపోయితుంది. కానీ మీరు త్రాగగలరు. ఏదీ, టీ త్రాగి హరాయించుకోమనండి. వారు విషం తాగి హరాయించుకుంటాం అంటారు. మనం ఒక విషయంలో గొప్ప. అంతేగా. వాళ్ళు వాయుభక్షకులు కదా - గాలి తిని బ్రతుకుతున్నారు. అన్నం తినమనండి వాళ్ళని. ఆ శరీరంతో మాత్రం తినలేరు. మళ్ళా ఓ శరీరం తెచ్చుకుని తినొచ్చు. అది వేరే విషయం. అర్థం అయిందా!!

## మానవీయ బుద్ధితో కొలవవద్దు :

దీనిని ఎందుకు తిరిగి తిరిగి చెపుతూన్నానంటే "ఎవరు గొప్ప" అనేటేటు వంటి మీమాంస మీలో వచ్చిందో - అసలు మీకు గురువులు అర్థం కాలేరు. గొప్పా, తక్కువా కాదు అక్కడ; ఉపయోగం. అంతే. కార్పెంటరూ ఇంపార్టెంటే, మేస్త్రీ ఇంపార్టెంటే, ఇంజనీరూ ఇంపార్టెంటే. ఇంజనీర్ ఉండి, మేస్త్రీ ఉండి, కార్పెంటర్ లేకపోతే అతను వచ్చేంతవరకు పనులు ఆగిపోతాయి. ఆగుతు న్నాయిగా ఇక్కడ. అంచేత ఎవరు గొప్ప ఇంతకీ? ***ఎవడికి వాడే గొప్ప.*** అది మాత్రం చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి.

***గురువులలో వీరు గొప్ప, వీరు తక్కువ అని ఎప్పుడూ మనసులోకి రానివ్వకండి. వచ్చిందో ఇంక మీరు ఎదగలేరు. అసంభవమది.*** ఈ మానవీయ అంటే ***మనం చూసేటటువంటి దృష్టికోణంతో మాత్రం వాళ్ళకి కొలబద్ధ పెట్టటం లేదు మనం.*** ఎవరు ఏ స్థితిలో ఉన్నారు, ఎవరు ఎలా వున్నారని అవగాహన చేసుకోవటం చాలా సులభం. ఇప్పుడు హోమియోపతి డాక్టర్ ఉన్నాడు, అల్లోపతి డాక్టర్ ఉన్నాడు. ఖచ్చితంగా మీరు అల్లోపతి డాక్టరే గొప్పంటారు. కాని ఎప్పుడైతే అల్లోపతి డాక్టర్ దగ్గర రోగం తగ్గటం లేదో (ఆయనని వదిలేసి) అప్పుడు హోమియోపతి డాక్టర్ దగ్గరికి వస్తారు. ఇంతకీ ఎవరు గొప్ప? చెప్పలేం

అది. అలాగే ఈ గురువులలో కూడా. అష్టవసువుల యొక్క ఉపయోగం చెపుతున్నాను నేను. ఎవరు ఎలా ఉపయోగించుకున్నారో? దానిని అర్థం చేసుకోండి. గురుచేతనత్వం అనేక కోణాలలో కొందరు ఆకాశతత్వాన్ని ఉపయోగించుకుంటారు, కొందరు అన్ని తత్వాలనీ ఉపయోగించుకుంటారు.

## నేర్చుకున్నవారికి గురువు అక్కర్లేదు :

వెంకయ్యస్వామి యొక్క చరిత్రలో **ఆయన కాళ్ళనే పెట్టేసేవాడు నిప్పులలో. కాళ్ళు అగ్నితత్వం యొక్క కర్మేంద్రియం.** ఆయన ఏ కర్మలు చేశాడో, ఏం చేశాడో చూడండి. నీళ్ళు నింపేవాడు. పెన్నానది యొక్క నీళ్ళను మారుస్తూండేవాడు. చాలా విచిత్రమైన వ్యక్తి వెంకయ్యస్వామి. అందుచేత ఎప్పుడు ఏం చేస్తున్నాడో మనకి తెలీదు. అన్ని తత్వాలమీద ఆధిపత్యం ఆయనకి వచ్చిందన్నది మాత్రం ఆ గ్రేడేషన్ తెలుస్తుంది. జీవితంలో అ,ఆలు రాసినటువంటి వ్యక్తులు ఎవరు ఆయనతో కూడా ఉన్నారో, వాళ్ళు క్రమంగా డైరీలు మెయిన్ టెయిన్ చేస్తే ఆ పరిణామం తెలుస్తూంటుంది. పృథ్వీతత్వం నుంచి అగ్నితత్వంలోకి, అగ్నితత్వంలోంచి వాయుతత్వానికి, వాయుతత్వం లోంచి ఆకాశతత్వంలోకి, వెంకయ్యస్వామి ఎలా ప్రయాణించాడో తెలుస్తుంది. మనముందే ఎదిగారు వాళ్ళు. అందుచేత, **"నాకు గురువు ఎందుకు అన్నాడాయన. మళ్ళా అతనెందుకు నా నెత్తి మీద"** అన్నాడు అంటే గురువు అక్కర్లేదనా? నేర్చేసుకున్నవాడికి ఇంక గురువు అక్కర్లేదు. అంచేత ఈ అవధూతల యొక్క శ్రేణిలో ఈ ఐదు అంటే - పృథ్వీతత్వం మీద కంట్రోల్ - ఫస్ట్ డిగ్రీ, జలతత్వం మీద కంట్రోల్ - సెకండ్ డిగ్రీ, అగ్నితత్వం మీద కంట్రోల్ - థర్డ్ డిగ్రీ, వాయుతత్వం మీద కంట్రోల్ - ఫోర్త్ డిగ్రీ, ఆకాశతత్వం మీద కంట్రోల్ - ఫిఫ్త్ డిగ్రీ.





## మొదటి పాఠం :

ఇన్నీ ఉన్నాయి రావణాసురుడిలో కూడా. లేవా? ఉన్నాయా లేవా? ఇంతకీ ఆయన ఏ స్థాయి గురువు?

మనసు కంట్రోల్ ఉందా రావణాసురుడికి? లేదు. అంటే అక్కడ దెబ్బ తిన్నాడు. ప్రహ్లాదుడికి మనసు కంట్రోల్‌లో ఉంది. ఈ ఐదు తత్వాలు ఏం చెయ్యలేకపోయాయి. అందుచేత పై డిగ్రీ ఉన్నవాడిని క్రింద డిగ్రీవాడు ఏం చెయ్యలేడు. రావణాసురుడు, హిరణ్యకశ్యపుడు చాలా గొప్ప వాళ్ళే. అందులో డౌట్ ఏముంది? పంచభూతాల మీదా వాళ్ళకి అధిపత్యం ఉంది. కాని దేనిమీద ఆధిపత్యం లేదు? మనసు మీద. అంచేత మనసు మీద ఆధిపత్యం ఉన్న ఒక చిన్న కుర్రాడు గెలిచేశాడు వాళ్ళని. అంచేత **మీరు మొట్టమొదట ఏం నేర్చుకోవాలి?**

**'మనయేవ మనుష్యాణాం కారణం బంధ మోక్షయో!'**

## మనసును వశం చేసుకుని పంచభూతాలను దాటండి :

మననం ఎప్పుడైతే కంట్రోల్ అవుతుందో ఈ **పంచభూతాత్మకమైనటువంటి ఏ స్థాయిలోనూ మీరు దెబ్బ తినరు.** ప్రహ్లాదుడు ఏం దెబ్బ తిన్నాడు? మరి మేం దెబ్బ తినేస్తున్నాం కదా మాస్టారు? నోటితో అంటున్నారు. మీకేం కాదు. 'అన్నమైతే నేమిరా! మరి సున్నమైతే నేమిరా!' అన్నాడొకడు కాని వాడేం తింటాడుట. అన్నమే. ఏది తిన్నా ఒకేలాగ ఉండాలివాడు. మీ మనసును మీరు విశ్లేషణ చేసుకోండి. నిజంగా మీరు మనసుకి లొంగి ఉన్నారా. లొంగిపోతే పంచభూతాలకి కూడా లొంగిపోతారు మీరు. **మీ మనసుకి మీరు లొంగకపోతే ఈ పాంచభౌతికమైనటువంటి ప్రపంచం**

విమ్మల్ని ఏమీ చెయ్యి లేదు. చిన్న చిన్న పిల్లలు భక్తులుగా మారిపోయినటువంటి సంఘటన. పంచతత్వాలకీ అతీతమైనటువంటి సంఘటన - ఈ ఉదాహరణ చెపుతుంది మీకు.

## మనసుని గెలిచినవారు గురువులు :

కాని వాడు ఇంకా ఎక్కడున్నాడు? అష్టవసువులలోనే ఉన్నాడు, మనసులోనే ఉన్నాడు. బుద్ధిని గెలవాలి. మనసుని గెలిచారు, కాని బుద్ధిని గెలవనటువంటి గురువులు ఎవరైనా తెలుసా మీకు? బుద్ధిని గెలిచి, అహంకారాన్ని గెలవనటువంటి గురువులు ఎవరైనా తెలుసా మీకు? అందుచేత పరిణామక్రమంలో ఎంతోమంది గురువుల అష్టవసువులలోనే దొరికిపోతారు మీకు. "కాని మన భారతీయ గురుచేతనత్వ సాంప్రదాయం ఈ 33 తలాలను దాటుతుంది" మీకు ఇక్కడే కన్ఫ్యూజింగ్‌గా ఉంది కదా. మనసుని గెలిచి, బుద్ధిని గెలవనటువంటి సాధకులు - సాధకులు కాదు, గురువులు.

## పరిణామక్రమం తెలియకుంటే జీవితం భ్రష్టుపడుతుంది :

విశ్వపరిణామక్రమం గురించి తెలియచెప్పనటువంటి ప్రతిగురువు - బుద్ధి హీనుడే; ఎందుకు బుద్ధిహీనుడు?

మనసుని కంట్రోల్ చేసుకున్నాడు; పంచతత్వాలనూ కంట్రోల్ చేసుకున్నాడు; మీ బాధలు పోగొట్టగలడు; అన్నీ చేయగలడు మీకు; **కాని ఎప్పుడైతే మీకు పరిణామక్రమం గురించి తెలియచేయడో - మీ జీవితాలు భ్రష్టుపట్టిపోతాయి అలాంటి వాళ్ళ** దగ్గిర. ఎందుచేత? మీరు దణ్ణం పెట్టేస్తూ





ఉంటారు ఆయనకి; ఆయన ఉన్నంతవరకు మీ బాధలు పోతూంటాయి: ఆయనెంతవరకు ఉంటాడు? కాలాతీత స్థితిలో ఉంటాడు కదా? మనసుని ఎప్పుడైతే నువ్వు దాటుతావో కాలాన్ని అధిగమించేస్తావు. కాలం ఏర్పడేది మనసు వల్ల. మనసు లేకపోతే కాలం ఉండదు. అందుచేత ఏమవుతుంది? ఆ వ్యక్తి నిరంతరం నీకు రక్షణ ఇవ్వగలడు. మంచిదే, ఉండండి, ఎన్ని సంవత్సరాలు ఉంటారు అలాగ? మీ ఇష్టం అది. కోట్లానుకోట్ల సంవత్సరాలు అలా ఉండవచ్చు.

## పరిణామక్రమం తెలియకపోతే ప్రగతి శూన్యం :

అదే తప్పు భారతదేశంలో జరిగింది. **మా గురువు మాకు చాలు, ఇంకోళ్ళు అక్కర్లేదు అనుకున్నారు. మా గురువు అనే అహంకారం ఉంది కదా!** ఎంచేత? **మనసు దాటి బుద్ధి, బుద్ధి దాటి అహంకారం ఉంది.** అంచేత వీళ్ళందరికీ కూడా ఏముంటుంది? పరమ **అహంకారాలుంటాయి.** మా సాధన, మా గురువు చాలా గొప్పవాడు. గొప్పవాళ్ళు అనుకోవటం వల్ల వాళ్ళకి తృప్తి ఉండటమే కాదు, వాళ్ళకి భౌతిక జగుత్తుల్లో ఉన్నటువంటి బాధలు తగ్గుతూనే ఉంటాయి. అందులో తప్పేంలేదు. కాని పరిణామక్రమం **తెలీదు** కనుక **ముందుకి ఎలా వెళ్ళాలో తెలీదు.** ఏమవుతారు వాళ్ళు? బుద్ధిహీనుల కేటగిరీలో పెట్టేయవచ్చు వాళ్ళని. అందువల్ల ఇప్పుడు **సైన్స్‌తోపాటు, విజ్ఞానముతోపాటు, జ్ఞానాన్ని కలుపుతున్నారు.**

అందుచేత గురువుల యొక్క జ్ఞానం, **విజ్ఞానముతో కలపబడితే, సైన్స్‌తో** కలపబడితే వచ్చేటటువంటి ఒక నూతన యుగ అవతరణ **జరగబోతోంది.** ఇరవై ఒకటవ శతాబ్ది - దానికి వాళ్ళు పెట్టినటువంటి డేట్

## గురువుల చేతిలోని కీలుబొమ్మ :

అహంకారం పోయింది మాష్టారు! పోయింది అన్నవాడెవడు? పోలేదు. **అంచేత మీకు అహంకారం పోతే, ఇది (కాళ్ళు తుడుచుకునే పట్టా) ఎలా ఉందో అలా ఉంటారు మీరు - గురువు చేతిలో ఎక్కడుంటే అక్కడ.** ఇదిలా విసిరేశామనుకోండి, దానికేమన్నా ఒళ్ళు మండుతుందా ఏంటి? ఏమీ ఒళ్ళు మండదు దానికి. కాలు తుడుచుకున్నామనుకోండి - ఆనందించదది. కాలు తుడుచుకున్నామనుకోండి - దానికి ఒళ్లు మండిపోదు. మరి మనకో! ఏమీ చెయ్యక పోయినా ఒళ్ళు మండుతుంది. దాన్ని అర్థం చేసుకోండి మీరు. దాన్ని అర్థం చేసుకోనంత వరకు ఈ కబుర్లు ఇంతే. మీకు చెప్పాను కదా - ***మీరు ఎదిగినా ఎదగక పోయినా ఈ జ్ఞానం ప్రపంచానికి అందచెయయ్యాలి కనుక మిమ్మల్ని ఆధారం చేసుకొని ఈ జ్ఞానం పైకి వెడుతోంది. నా అంతట*** *నేను కూర్చుని మాట్లాడలేను కదా. ఇంకోడు కావాలి వినేవాడు.* వాడు ఉంటే వాడికి అర్థం అయినా. అర్థం అవ్వక పోయినా ఫరవాలేదు. ఎవడో ఉండా లక్కడ. అంచేత దాన్ని మీరు తరచి తరచి డిస్కస్ చేసుకుని, అవగాహన చేస్కోండి. టైమ్ వేస్ట్ చేసుకోకండి. ఇంక 29 రోజులే. దాని తర్వాత ఎన్ని మార్పులోస్తాయో మీరు ఊహించలేరు.

## మీరేం ఊహించగలరు !!

నేను చెపుతున్నాను కదా! ఊహించగలిగితే మీరు - రామిరెడ్డి తాత - లెవెల్ వాళ్లే అవుతారు. అంటే మీరు ఊహించలేర్రు. ఉత్తినే మీరు అనుకుంటున్నారు "మేం ఊహించగలమని". మీరు ఒకటి మాత్రం ఊహించగలరు. ఏంటంటే "మేం ఊహించలేమా" అని. అంతవరకే ఉండండి - కాని ఈ





డిగ్రీలని చాలా జాగ్రత్తగా అర్థం చేసుకుని. మనకున్నటువంటి పొలిటికల్ లీడర్స్‌లో, మనకున్నటువంటి సైంటిస్టులలో కూడా ఈ తత్వాల మీద ఆధిపత్యం ఉన్నటువంటి వాళ్ళు ఉన్నారు. ఓ నెహ్రూ కాని, ఓ గాంధీగాని, వాళ్ళ వాక్కుతో లేవండర్రా అంటే - మిలటరీకి ఎదురుగుండా ప్రజలు నిలిచారు. ఏ శక్తి అది? - **"వాక్ శక్తి"; అంటే ఏ విద్య అది? - అగ్ని విద్య** అని మీరు ఐడెంటిఫై చేస్కోండి, డిస్కస్ చేస్కోండి. డిస్కషన్ లేకుండా, అవగాహన లేకుండా సబ్జెక్ట్ మీద ఆథారిటీ రాదు. నేను చెప్పిన రోజే మీరు డిస్కస్ చేసుకోకపోతే మళ్ళా మీరు మర్చిపోతారు. మళ్ళా మీరు నన్ను అడగకండి. ఎందుచేత అంటే ***నాకూ తెలీదూ ఏం చెప్పానో, నిజంగా ఇప్పుడు ఏం చెప్పానో అన్నది నేనేం ప్రిపేరై రాను. మీతోపాటు, నేనూ వింటూ ఉంటా. ఏ గురువు మాట్లాడదలుచుకొంటే ఆ గురువు మాట్లాడుతున్నాడు. వారిని మాట్లాడుకోనివ్వండి.*** మళ్ళీ మళ్ళీ ఈ విషయాలు రావు. అంచేత మీరు నిర్ణయించుకోవలసినది అది.

## మీ ఉత్తరం సువర్ణం :

ఈ విషయాల్ని మీరు వింటారు. **ఈ విషయాలను మీరు ఎంత ఎక్కువ మందికి అందచేయగలితే అంత లాభంలో ఉంటారు.** ఎవరు లాభంలో ఉంటారు? ప్రపంచం. రేపు ఈ గేటు దాటాక మీ మనసులు ఎలా మారుతాయో చెప్పలేం! అందుకే చెప్పేది. ఎంత ఎక్కువ **మందికి అందచేయగలిగితే అంత ఎక్కువమందికి అందచేయండి మీరు.**

డబ్బులు లేవు మాష్టారు. నేను చెప్పాగా - "నేనొక్కడిని ఉద్యోగం లేనప్పుడు యూనివర్సిటీలో 300మందికి ఈ విషయాలను అందచేశాను" - రాత్రి కాపీ చేత్తో రాసే వాడిని, రోజుకి ఐదుగురికి. మీరు ఉత్తరాలు

వ్రాయవచ్చు కదా "మాష్టారు ఇవాళ ఇది చెప్పారని". ఎందుకు వ్రాయలేరు? మీకు దీని ఇంపార్టెన్స్ తెలియటంలేదు. **మీరు వ్రాసిన ఆ ఒక్క ఉత్తరం ప్రపంచంలో రేపు సువర్ణాక్షరాలతో లిఖింపబడిన వస్తువుగా ఒక మ్యూజియంలో మిగిలిపోవచ్చు.** ఎవరో అప్పుడు ఉత్తరం వ్రాసారుట, చూడండి "మనం ఇప్పుడు ఈ విషయాలను తెలుసుకుంటున్నాం" అనుకుంటారు.

..... స్వస్తి .....





# గురుచేతనత్వము - సంయమనము

**Date : 24-1199** **Time : 6.20 to 7-00 P.M.**

## మౌనాన్ని అర్థం చేసుకునే విద్య - 'ధ్యానము' :

మౌనస్థితి యొక్క ఆధ్యాత్మిక రహస్యాలూ లేదా మౌనము యొక్క విజ్ఞానాన్ని తెలుసుకోవటానికి మనము ట్రై చేస్తున్నాం. The science of Silence. **సంపూర్ణ ఆధ్యాత్మికతను మౌనము యొక్క విజ్ఞానముగా దర్శించాలి మనం. 'మౌన వాక్య ప్రకటిత పరబ్రహ్మ తత్త్వం' మౌనము ప్రకటిత మైనటువంటి పరబ్రహ్మతత్త్వము యొక్క కమెంట్రీ (వ్యాఖ్య).** అంటే డిటైల్డ్ అనాలసిస్. ఇది అర్థం చేసుకోవటానికి ఋషులు అందించినటువంటి ఒక అద్భుతమైన విద్య, ధ్యానము. కాని ధ్యానము మూడు అంచెలుగా సాధకుడి జీవితంలో కన్పిస్తుంది. *మనం దేనినైతే ధ్యానం అంటున్నామో, అది మూడు విభిన్న ప్రవృత్తుల యొక్క కలయిక.* ధ్యానములో స్థాయీ భేదాలు ఉంటాయి. ఆ ధ్యానము మూడు రకాలుగా ఉంటుంది. మూడు స్థాయి భేదాలు ఉంటాయి దానికి. ఆ *మూడు స్థాయీ భేదాలను అర్థం చేసుకోడానికి చెప్పినటువంటి శాస్త్రమే యోగము.*

## ఋషి స్థాయిలో ఉన్న ప్రతి వ్యక్తి యొక్క జీవితము అమరత్వమే :

**పతంజలి మహర్షి :** ఎవరు పతంజలి మహర్షి? ఎప్పుడో పుట్టి, చచ్చినవాడు కాదు పతంజలి మహర్షి. ఋషి చేతనత్వము అనేది నిరంతరము జాగృతమై ఉంటుంది. శిర్డీసాయి యొక్క చేతనత్వము ఏ విధంగానైతే ఆయన శరీరం ఉన్నా, లేకపోయినా జాగృతముగా ఉన్నదో - అలాగే పతంజలి ఋషి యొక్క చేతనత్వం కూడా. ఆ మాటకొస్తే, పతంజలే కాదు, ఋషి స్థాయిలో ఉన్న ప్రతీ వ్యక్తి యొక్క జీవితమూ అమరత్వమే. ***ఈనాటికీ వశిష్ఠుడు జీవించే ఉన్నాడు.*** నేను *కళ్ళారా చూసాను అని శ్రీ రామశర్మ ఆచార్య చెప్పారు.* ***అహోబిలం గుహల వద్ద 101 మంది ఋషులతో నాకు పరిచయం ఏర్పడింది అని వెంకయ్యా స్వామి చెప్పాడు.*** మరి మనం వెళితే కన్పిస్తారా అంటే - పులులు, సింహాలు కన్పిస్తాయి మనకి, మనం ఏం చూడదల్చుకుంటే అదే కన్పిస్తుంది. **పతంజలి యొక్క చేతనత్వము అంటే ఏంటన్నమాట? సూర్య కిరణాలు మీ అంజలిలో *పడుట అనే చేతనత్వము.** *విశ్వామిత్ర చేతనత్వం* అంటే *"విశ్వమంతా కూడా నాయొక్క మిత్రులే"* **అనే ఋషి చేతనత్వం.** *వశిష్ఠుడు అంటే ఒక విశిష్ఠమైన పనిని చేయగల్గే సామర్థ్యమున్న చేతనత్వము". ఈ చేతనత్వాలు నిరంతరం ఉంటాయి.*

## కుల గురువుల విశిష్ఠత :

ఇక్ష్వాకు వంశము యొక్క కులగురువు వశిష్ఠుడు. అంటే మరి ఆ వశిష్ఠుడు రాముడి కాలంలోనూ ఉన్నాడు, ఆయన తాత కాలంలోనూ ఉన్నాడు, వాళ్ళ పూర్వీకుల కాలంలోనూ ఉన్నాడు. ఇంకా రాబోయే కాలానికీ వుంటాడు. ఆ చేతనత్వము సూర్యునివలె నిత్యనూతనము, శాశ్వతము, సనాతనము. వాటిని ఏ యుగంలోనైనా దర్శించవచ్చు. అంటే ఒకే శరీరంలో





ఉన్నటువంటి వ్యక్తై ఉండడు కదా? రాముడే లేడుగా అంటే అర్థం ఏంటక్కడ? ఆ ఋషి చేతనత్వము వాళ్ళకి గైడెన్స్ (మార్గదర్శనం) ఇచ్చేది. కుల గురువులు - ఆ కుల గురువులు ఉండేటటువంటి కౌళమార్గాన్ని కులపతి నిర్వహించే వాడు. ఇప్పుడు వైస్ ఛాన్సలర్ అని దాన్ని భ్రష్టు పట్టించాం. అది వేరే విషయం. అందుచేత ఆ కులపతి అంటే ఏంటన్నమాట? ***ఒక కులానికి ఒక చేతనత్వం ఆదర్శంగా ఉంటుంది.*** **కొన్ని కులాలకి రెండు మూడు ఋషి చేతనత్వాలు ఆదర్శంగా ఉంటాయి.** ***కొన్ని కులాలకి ఐదుగురు. వాటిని గోత్రము అన్నాము*** మనము. చివరికి గోత్రాలు మిగిలిపోయాయి. కాని ఆ ఋషులు మనకి ఏమి అందచేశారు అన్నది అర్థం కావటం లేదు. కాని ఇదంతా అర్థం అయితే, ధ్యానము యొక్క ఆ త్రిపదాస్థాయి అర్థం కాదు. అందుకు ఇదంతా చెప్పుకొచ్చేది. ఎప్పుడైతే మనము పతంజలి ఋషి యొక్క అవగాహనని తప్పించుకుంటామో, అప్పుడు యోగము రాదు.

## పతంజలి మహర్షి యోగ మార్గ ప్రవేశానికి అర్హత :

పతంజలి ఋషి యొక్క అనుగ్రహం ఉండాలి అంటే సూర్య **కిరణములు మీ అంజలి ద్వారా, భూమి మీద పడవలెను. ఆ ప్రక్రియ మీరు నేర్చుకునేంతవరకు యోగము రాదు.** మరి ఈ పతంజలి తత్త్వము ఎలా జరుగుతుందంటే - దానికి పతంజలి ఎనిమిది స్టేజస్ చెప్పాడు. యమ, నియమ, ఆసన, ప్రత్యాహార, ప్రాణాయామము. ఇవి ఐదు భౌతిక జగత్‌కు సంబంధించినవి. మీరు ఈ ఐదు స్థాయిలను దాటనంతవరకు మీకు పతంజలి యోగమార్గములో ప్రవేశము ఉండదు. కాని మనం ఏం చేస్తాం? డైరెక్ట్‌గా ధ్యానం నేర్చేసుకుంటాం. కుదరదు. అసంభవం అది. అది అర్థం చేసుకోండి. **ధ్యానం యొక్క మూడు ప్రక్రియలు - ముందు మీకు అర్థం**

**అవ్వాలి.** అంటే అంతకంటే ముందు యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహారములు మీద మీకు కొంచెమైనా అవగాహన ఉండాలి. కొంతైనా మీరు దానిని ప్రాక్టీసు చేస్తూ ఉండాలి. మరి ఇది ప్రాక్టీసు చేస్తే ఏమౌతుంది? ఋషులకి అనేక సిద్ధులు ఉన్నాయి అని మనం చెప్పుకుంటూ ఉంటాము. ఋషుల స్థాయిలో వాళ్ళు సిద్ధులని చాలా నీచంగా చూస్తారు - అన్నదానికి కారణం మనకెందుకు తెలీదు అంటే ఋషులు ధ్యాన స్థితిలో ఉంటారు. సిద్ధులు యమ, నియమాలను పాటిస్తే వచ్చేస్తాయి. మిగతావి ఏవీ చేయ క్కర్లేదు మీరు. ఋషులు చూపించే సిద్ధులు, మీ జీవితాలలో రావాలి అంటే - మీరు ఇంత గందరగోళం పడక్కర్లేదు. ***యమ, నియమాలను పాటిస్తే చాలు అన్ని సిద్ధులు వస్తాయి. "అష్టసిద్ధి నవనిధి కే దాతా"*** అన్నది యమ నియమాలు పాటిస్తే చాలు. మీరు ఈ ప్రాణాయామాలు, ధ్యానము, ఆసనాలు అసలు వేయక్కర్లేదు. కాని అందరూ ఎక్సర్‌సైజుకి బదులు ఆసనాలు వేసేస్తున్నారు.

## భారతదేశము యొక్క ఖర్మ :

యమ నియమాల తర్వాత నీకు ఫలితాన్నిచ్చేవి ఆసనాలు. యమ నియమాలు అంటే ఏమిటో తెలియని వ్యక్తుల ద్వారా బోధించబడే దానికి మనం ఏం పేరు పెడుతున్నాం? యోగా అనే పేరు పెడుతున్నాం. దీనిని మీరు సవరించాలి. అంటే ఆసనాలు మానేయమనా? మాస్టారు చెప్పారు. (కావాలంటే వినండి) అనే భ్రాంతిలో ఉండకండి. ఆసనాలని అవగాహన చేసుకోండి. ***యమనియమాలు లేకుండా మీకు ఆసనాల యొక్క ఫలితాలు రావు. యమ, నియమాలు లేకుండా ఆసనం లేదు. ఆసనం లేకుండా ప్రాణాయామం లేదు. ప్రాణాయామం లేకుండా ప్రత్యాహారం లేదు. ఇవి అన్నీ లేకుండా మీరు ధ్యానస్థితిలోకి వెళ్ళలేరు.*** కాని ఏం చేస్తున్నాం మనం?





## సిద్ధులు వస్తే తప్ప ధ్యాన స్థితిలో ముందుకు వెళ్ళలేరు :

చాలామంది నా దగ్గరకి వచ్చి చెప్తారు. "మేము ధ్యానం చేస్తున్నాం మాస్టారు" అని. **యమనియమాలకి సంబంధించిన సిద్ధులు మీకు లభిం చాయా?** ఎందుకు ఆ సిద్ధుల గురించి చెప్పాడు పతంజలి? అవి వస్తే తప్ప ధ్యాన స్థితిలో మీరు ముందుకు వెళ్ళలేరు. చెయ్యవద్దని అనటంలేదు. ఎల్.కె.జి.కి ముందే చిన్న పిల్లవాడు మాట్లాడటం నేర్చేసుకుంటాడు. చాలా కరక్ట్‌గా మాట్లాడతాడు. కాని వాడు ఈ స్థితికి వచ్చాడు అనే సర్టిఫికేట్ కావాలంటే మాత్రము, ఈ శ్రేణిలో వెళ్ళాల్సిందే. అందుచేత మీరు ధ్యానం చేస్తున్నారు. చాలామంచిది. కాని **మీరు చేస్తున్నటువంటి ధ్యానము యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార అనే ఐదింటి ద్వారా స్థిర పరచబడిందా?** అనేది చూసుకోండి. ఇది బేసెస్. ఒక భవనం కట్టాలంటే మీకు ఫౌండేషన్ కావాలి. మరి ఋషిసత్తా యొక్క చేతనత్వానికి ఏ ఫౌండేషన్‌తో మీరు ధ్యానం చేస్తున్నారు? అంత సులభంకాదు ఈ విద్య. సులభం చేసి పారేసారు అన్‌పార్చునేట్‌లీ. అంత సులభమైనది కాదు. "అయితే మేము ఇన్నాళ్ళబట్టి ధ్యానం అదీ చేస్తున్నాం, అది వేష్టా?" అంటే - కాదు. దానివల్లే ఈ మాటలు వింటున్నారు. కరెక్ట్‌గా ధ్యానం చేయటం వల్లే, ఇంకా నేర్చుకోవలసినది చాలా ఉన్నదని అర్థమవుతోంది మీకు.

## ధ్యానంలో అందుకోవలసిన స్థాయి :

మీరు కళ్ళు మూసుకున్నారు. ధ్యానం చేస్తున్నారు. **అది కనిపిం చింది. ఇది కనిపించింది అని చెప్తారు. కనిపిస్తే గంగలో దిగుతారు.** ఎంచేత? దృశ్యమైనటువంటి జగత్‌అంతా సరూపామనసు స్థాయిలోదే. ఇంకా ఎంతపైకి వెళ్ళాలి? సరూపాపైన అరూప, అరూప కూడా మనస్సే. ఆ మనస్సు పైన

విజ్ఞానమయ కోశము. దానిపైన ఆనందమయ కోశము ఉంది. ఆనందమయకోశము కూడా ఆవరణే. దానిని కూడా మీరు దాటాలి. అంతే కళ్ళు మూసుకుని ఎక్కెడెక్కడికో వెళ్ళిపోతూ, ఏవేవో కనిపిస్తూ ఉంటే ఎలా? మంచిదే. అది ఉత్సాహపరుస్తుంది మిమ్మల్ని. మనసుకు శాంతినిస్తుంది. కాని దానితోనే సరి అనుకున్నారుకోండి, మీరు ముందుకు ఎలా వెళతారు.

## ఆధ్యాత్మికతకు సమగ్రమైన అవగాహన అవసరం :

ఆ అనంతమైనటువంటి జ్ఞానము అంత సులభంగా వచ్చేస్తే బాగుండును. నాకు కూడా మీకు అంత సులభంగా రావాలనే ఉంది. మీ అందరికీ వస్తే మొట్టమొదట ఆనందించేది నేనే. కాని రాదు. నేనేం చేసేది? ఈ ప్రక్రియ పూర్తి చేయకుండా యోగం రాదు. ఈ విషయాన్ని చెప్పకుండా అనేకరకాలైనటువంటి ప్రచారాలు, యోగానికి సంబంధించి సంస్థలు, ఆవిర్భవించాయి. ఆవిర్భవించటం తప్పా? తప్పుకాదు. ఫిజిక్స్ లెక్చరర్ వస్తాడు. ఏం చెప్తాడు? ***'ఫిజిక్స్ ప్రాక్టికల్ చేయలేదా? రేపు క్లాసుకు రానీయను'*** వెంటనే కెమిస్ట్రీ లెక్చరర్ వస్తాడు. వాడేం అంటాడు? 'రికార్డ్ రాయకపోతే క్లాసుకు రానీయను'. ఈ లోపల ఇంగ్లీషు లెక్చరర్ వస్తాడు. 'గ్రామర్ చేయలేదా? రేపుక్లాసుకు రానీయను'. అంచేత మొత్తం క్లాసులో మీరు వినేది ఏంటి? 'రావద్దు. మీకు రాదు' అంతేగా! అదా చెప్పాడు? ప్రతీ లెక్చరర్ ఏమి చెప్పాడంటే, ఫిజిక్స్ రావాలి, కెమిస్ట్రీ రావాలి, అన్నీ రావాలి అని. అది మర్చిపోయారు మీరు. ఎందుకూ పనికిరాని బి.యస్.సి. డిగ్రీకోసం అంత మంది లెక్చరర్లతో అన్ని రకాలుగా మీరు అవస్థ పడుతుంటే, సర్వమూ **తెలియచెప్పేటటువంటి ఆధ్యాత్మిక విజ్ఞానము 'కేవలము కళ్ళు మూసుక్కూర్చుంటే వస్తుందా? రాదు.** మరి ఈ సంస్థలు అన్నీ ఏం చేసాయి? అనేక





జన్మల నుంచి 2000 సంవత్సరానికి వచ్చేటటువంటి వ్యక్తులకు, వారికి ఏ విషయాలు రావో, ఆ విషయాలు నేర్చుకోమని బోధిస్తున్నాయి. ఎక్స్ట్రా క్లాసెస్ అన్నమాట.

## ధ్యాన స్థితికి వెళ్ళడానికి కావలసిన మెట్లు :

ధ్యానం రాదా నీకు? రాజయోగానికి వెళ్ళండి. షాజహాన్ గురు రామచంద్రా మిషన్ వెళ్ళండి. ప్రాణాయామము రాదా? క్రియాయోగం నేర్చుకోండి. అంచేత మీకు వచ్చింది చేయకూడదు ఆ సంస్థలలో. రానిది చెయ్యాలి. ఉపాసన చేయలేము. దేవతలని పూజించటము ఎలాగో రాదా? శ్రీమాలిని ఆశ్రయించండి. ఆయన గురుదేవుల యొక్క గురుభాయి. ఆయన భార్యపేరు కూడా భగవతీదేవి శర్మా. అయినా మనకి అర్థం కావటం లేదు ఆయన ఏం చెప్తున్నాడో. అంటే, నేర్చుకోదలచుకుంటేనే.

మాకు పూజలు అవీ పట్టవు మాష్టారూ! అని కొంతమంది అంటారు. అద్వైత మత స్థాపకుడైనటువంటి శంకరాచార్యుల యొక్క భక్తి రస వాహినిని మీరు గమనిస్తే, అంత అద్భుతమైన పద్యాలు మరి ఇంకోళ్ళెవరూ వ్రాయలేరు. నాకు సంస్కృతంలో పెద్ద జ్ఞానం లేదుకాని, నేను గుర్తు పట్టేయగలను అవి శంకరాచార్యులవారి శ్లోకం అవునో కాదో. ఆ రమ్యత, ఆ మాధుర్యం అలాంటివి. **అద్వైతం అంటే ఎవడు చెప్పాడు? మీకు రసహీనంగా బతకాలని. భక్తిహీనంగా బతకాలని ఎవరు చెప్పారు మీకు? పిరికిపందలు, జీవితంలోని బాధ్యతలను వదిలేసుకుని పారిపోయినవారు లేదా పరాన్న భుక్కులైనటువంటి గురువులు అవి చెప్పారు మీకు.** ఎందుకంటే - మీరు పోతే వాళ్ళకి తిండి ఉండదు పాపం. వాళ్ళ సిద్ధి అది. కాని వాళ్ళకి కరెక్ట్ సిద్ధే ఉంది. మిమ్మల్ని పట్టుకుని ఉంచగల్గారు కదా! అదో సిద్ధి.

జాగ్రత్తగా అవగాహన చేసుకోండి. ఋషితత్వంకి అర్థంపట్టే గురు చరిత్రలలో ప్రతీ గురువు ధ్యాన స్థితికి ఎలా వెళ్ళాడో చెప్తూ ఇదంతా చెప్తున్నాను. ఎందుకు? **ఇదంతా కూడా ధ్యానస్థితికి వెళ్ళటానికి కావలసినటువంటి మెట్లే.**

**ఆధ్యాత్మిక జీవితానికి సాధనతోపాటు ఉపాసన, ఆరాధన అవసరం :**

అందుచేత ఒకే ఒక సంస్థ సంపూర్ణ ఆధ్యాత్మికతను ఇవ్వలేదు. ఎందుచేత? ఒక సంస్థ ఈ విశాలవిశ్వంలోని ఒకఖండము మాత్రమే, కాదా? ఏ సంస్థనైనా తీసుకోండి, అది విశాలవిశ్వంలోనే కాదు, పృథ్వీగ్రహం మీదే ఆ సంస్థ ఒక ఖండము. ***'అఖండ మండలాకారం'*** అని చదువుతూ గురుతత్వాన్ని, ఒక సంస్థకే పరిమితం చేస్తే, మరి ఖండమే కదా! అఖండం కాకుండా, జాగ్రత్తగా అవగాహన చేసుకోండి. నేను సంస్థలను తప్పుపట్టటం లేదు. కెమిస్ట్రీ చెప్పేవాడు కావాలి, ఫిజిక్స్ చెప్పేవాడు కావాలి. చెప్పేవాడు వాడి సబ్జక్టు తప్ప, మిగతావి చదవద్దూ అనీ అంటాడు. నా క్లాసులో కొంత మంది వెనకాల కూర్చుని బోటనీ రికార్డు వ్రాస్తూ ఉంటారు. నేను ఒప్పుకుంటానా ఏమిటి? అంతే! ఆ టీచర్సు కూడా మిగతావి చేసుకోనివ్వరు. ఎప్పుడు? ఆ సాధన చేస్తూన్నప్పుడు. *ఒక సాధన సరిపోదు మీకు జీవితంలో.* *అక్కడ గురుదేవులు* ***త్రివేణీ*** చెప్పారు. *సాధన,* ***ఉపాసన, ఆరాధన.***

**ధ్యాన స్థితిలో నిరంతరము ఉండేటటువంటి వ్యక్తిని గురువు అంటాం :**

ఏమీ అవగాహన లేనటువంటి విచిత్రమైనటువంటి స్థితిలో నేడు భారతదేశము విలవిల్లాడుతోంది. చాలామందికి నిజంగా, మనస్ఫూర్తిగా ఆధ్యాత్మిక జగత్తులో పైకి రావాలి అని ఉంది. దోషం ఏమీ లేదు వాళ్ళలో. **దోషం ఎక్కడ వచ్చింది అంటే - ఈ గురువులతో వచ్చింది. ఒక గురువు ఒకటి చెప్తాడు, వేరొక గురువు ఒకటి చెప్తాడు. ఇంతకీ ఏం చేయాలి?** నేను చెప్పిన





**ధ్యానమే చేయాలి** నువ్వు. మిగతా ధ్యానం చేయకూడదు నువ్వు అంటే! చెప్పిన వాడికి ధ్యానం అంటే ఏమిటో తెలీదు. వాడు ఎంత గొప్ప గురువైనా కావచ్చు. మీకు విషయం అర్థం అయితే ఏడవ క్లాసు కుర్రాడు ఈవేళ న్యూటన్, డాల్టన్ చెప్పింది తప్పు అంటున్నాడు. అమ్మా! న్యూటన్‌ని తప్పు, డాల్టన్‌ని తప్పు అంటున్నావని అంటున్నామా మనం? మా కుర్రాడికి సైన్సు బాగా వచ్చింది అంటున్నాం. అందుచేత ఋషులు కాని, **గురువులు కాని తప్పు చెప్పారు అనటం లేదు. మన అవగాహన తప్పింది.** ధ్యాన స్థితి గురించి చెప్తూ, ధ్యాన స్థితిలో నిరంతరము ఉండేటటువంటి వ్యక్తిని గురువు అంటాం మనం. నిరంతరం ఉండాలి వాడు ***'యతీనాం బ్రహ్మ భవతి సారథి'***

**మానవశరీర ధారి అయిన ప్రతి ఆత్మ గురు చేతనత్వంకు వెళ్ళాల్సిందే :**

***"యోగస్థః కురు కర్మాణి"*** - ఇది ఒక లిట్మస్ టెస్ట్. అసలు గురు చేతనత్వంలో ఉన్నాడా? లేదా? అన్నదానికి టెస్ట్ ఏమిటంటే **"యోగస్థః కురు కర్మాణి" : యోగస్థితిలో ఉంటూ మాత్రమే నువ్వు పనులు చెయ్యి.** రెండవది ఏమిటి? నీయొక్క సారథి బ్రహ్మ. నాలుగు ముఖాలున్న బ్రహ్మ గురించి మాట్లాడటం లేదు వాళ్ళు. ఈ సంపూర్ణ సృష్టిని నియామకం చేసే, బ్రహ్మను **కూడా ఉత్పత్తి చేసేటుటవంటి 'సంపూర్వేషామపి గురుః కాలేన అనవచ్ఛేదాత్'.** బ్రహ్మ మొట్టమొదటి వాడు కదా సృష్టికి. బ్రహ్మ వచ్చాక మనకి సృష్టివస్తుంది. ఆ బ్రహ్మకి కూడా గురువైనటువంటి ఆ చేతనత్వము. ***"యతీనాం బ్రహ్మ భవతి సారథి"*** **ఆయన యొక్క సారథ్యంలో జీవిస్తున్నటువంటి వ్యక్తులు గురువులు.** అలాంటి వ్యక్తులు ఈనాడు మన మధ్యన ఉన్నారు. నిరంతరం వాళ్ళు ఉంటూనే ఉంటారు. ఎందుచేత? - ***"అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరమ్" - వాళ్ళకి చావేది?*** ప్రతీ ఒక్క **గురువు జీవించే ఉంటాడు.** మరి

అలా ఎంతమంది అవుతారు? మానవ శరీరధారి అయినటువంటి ప్రతీ ఆత్మ గురుచేతనత్వంకు వెళ్ళేవరకు ఇలా జరుగుతూనే ఉంటుంది.

## బ్రహ్మకంటే ముందు ఉన్న చేతనత్వ స్థితిలో ఉండటము సమాధి :

యూనివర్సిటీ ఎప్పుడు మూస్తారు? స్టూడెంట్ లేకపోతే మూస్తారు. అందుచేత ప్రతీవ్యక్తి, ప్రతీప్రాణి కూడ ఎప్పుడో అప్పుడు గురుచేతనత్వంలోకి వెళ్ళాలి. చీమ, దోమ, చిన్న నూలుపోగు కూడ చేతనత్వమే. ఇది కూడ గురుతత్త్వంలోకి వెళ్ళాలి. అంతవరకు ఈప్రక్రియ జరుగుతూనే ఉంటుంది మరియు గురువుల సంఖ్య పెరుగుతూనే ఉంటుంది. అందుచేత ఎంత మంది గురువులు అన్న ప్రశ్నే లేదు. కాని ***గురువుల చేతనత్వం అంటే మాత్రం ఒక్కటే.*** కెమిస్ట్రీ లెక్చరర్ల మొత్తం చేతనత్వం దేనిమీద ఆధారపడుతుంది? ఒక్క కెమిస్ట్రీ మీదే ఆధారపడుతుంది. అలాగే గురువులందరి చేతనత్వం దేనిమీద ఆధారపడుతుందంటే - బ్రహ్మకంటే ముందున్న చేతనత్వం మీద. ఆ ***'సంపూర్వేషా మపి గురుః కాలేన అనవచ్ఛేదాత్', 'తస్యవాచకః ప్రణవః'*** **అనేటటువంటి స్థితిలో ఉన్న వ్యక్తులను గురువు అంటాము.** ఆ స్థితిని సమాధిస్థితి అంటాము. అందుచేత మీకు ఇప్పుడు రెండు మాటలు వచ్చాయి. ధ్యానస్థితి, సమాధిస్థితి. ఈ రెండిటిని మనం ధ్యానం అనే అంటాం. కాని కాదు. **ధ్యాన స్థితివేరు. సమాధి స్థితివేరు.** కాని దానికంటె ముందు ఇంకొక స్థితి ఉంది, ధారణ.

## సంయమనం చేయగల్గిన వ్యక్తి ఋషి :

ధారణ, ధ్యాన, సమాధి స్థితులు మూడు వేరు వేరు. ధారణ చేస్తున్న వ్యక్తి, ధ్యానం చేస్తున్నవ్యక్తి, సమాధిస్థితిలో ఉన్నవ్యక్తి మూడు విభిన్న స్థాయిలల్లో ఉన్నారు. ***ఈ మూడింటిని కలిపితే వచ్చే చేతనత్వాన్ని*** సంయ





*మనము అంటాం మనం. ఈ సంయమనస్థితిలో ఉన్నటువంటి వ్యక్తులు గురువులు. ధారణ వేరు, ధ్యానము వేరు, సమాధి వేరు. కాని ఋషి ఎవరు? ఈ మూడు కలిపి ఒకేసారి చేయగల్గేవాడు.* ఈ మూడు కలిపి చేయగల్గినపుడే పతంజలి యోగశాస్త్రములో విభూతి పాదము అనేది మీకు ఆన్ అవుతుంది. ఇది చేయించలేనటువంటి గురువులు మహాగురువులు (వ్యంగ్యం). ఏం చెప్పారో తెలుసా నాతో ఒకసారి? అసలు పతంజలి యోగశాస్త్రంలో విభూతి పాదం ఉండకూడదుట. అంటే పతంజలి ఋషికే తెలియదన్నమాట. మన చేతకానితనం ఎన్నిరకాలో! ఎంతధైర్యం అసలు ఆ మాట అన్నవాడికి? అనాదిగా ఉన్నటువంటి ఆ పతంజలి యోగ సూత్రాలలోని విభూతిపాదం ఉండకూడదుట. ఎందుకంటే రామకృష్ణ పరమహంస చెప్పాడుట. '**సిద్ధులు ప్రదర్శించకూడదు**' అని. ఆయన ప్రదర్శించకూడదు అంటే సిద్ధులు ఉండాలనా, వద్దనా? చేతకాదుగా వీడికి. సంయమనం చేసి విభూతి పాదంలో నువ్వు అది చేయి అంటే, వీడు చేయలేడాయే. మరి ఏం చేయాలి? వదిలేయాలి. ఆ గురువుల వెంటపడితే నువ్వు అనవసరంగా నాశనమైపోతావు. వాళ్ళకి చెప్పినటువంటి వ్యక్తి చాలా గొప్పవాడుకావచ్చు. లాహిరీ మహాశయ చాలా గొప్పవాడు కావచ్చు, అరవిందో చాల గొప్పవాడు కావచ్చు, శ్రీరామశర్మ ఆచార్య చాల గొప్పవాడు కావచ్చు, రామకృష్ణ పరమహంస చాల గొప్పవాడు కావచ్చు. కావచ్చు ఏంటి? They are great. కాని ఆ మతము మాత్రం ఖచ్చితంగా గొప్పదికాదు. ఎందుచేతకాదు? అఖండత్వాన్ని అది మీలోకి చొప్పించలేకపోతోంది. కారణము **మా యొక్క సంస్థ, మా యొక్క ప్రణాళిక మాత్రమే కరక్ట్. మిగతావాళ్ళకి ఏమీరాదు అనేటటువంటి భ్రమ సాధనకి అడ్డుపడుతోంది.**

## డైరెక్ట్‌గా గురుసత్తానే అడుగుతున్నాం - సంయమనస్థితి :

చివటం అమ్మ ఒక్కతే చాలు వీళ్ళందరిని మట్టికరిపించడానికి. అందుచేత ఆవిడని తక్కువ చేయటం లేదు మిగతా గురువులతో. ధ్యానస్థితి, సమాధిస్థితి, ధారణ స్థితి యొక్క సంయమనస్థితిలో జీవిస్తున్న ఒక్కవ్యక్తి ఆవిడ. ఆవిడవస్తే వీళ్ళ సంస్థలన్నీ మూతపడతాయి. ఎందుచేత? ఆధ్యాత్మికత యొక్క సంయమనస్థితిని ప్రాక్టికల్‌గా డెమానిస్ట్రేట్ చేయగలదు ఆవిడ. ఈ సంస్థలలో ఉన్న ఏ వ్యక్తి మీకు డెమానిస్ట్రేటు చేయగలడు? **వేయలేనివాడు పండితుడు మాత్రమే. గురువు మాత్రం కాదు.** అందుచేత మనం గురుసత్తాని అడుగుతున్నాము. (మనందరం కూడా) డైరెక్ట్ గా అరవిందోని అడుగుతున్నాం, ఎందువల్ల? అరవిందో (సశరీరధారి కానప్పటికీ) ఇప్పుడు కూడా చెప్పగలడు. మీరు అడగాలేకాని.

***'అఖండ మండలాకారం వ్యాప్తం యేనచరాచరమ్***
***యత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురవేనమః'***

అని దణ్ణం పెడుతూ, ఇప్పుడు అరవిందో పలకడు అంటే, నేనేం చేసేది? మీకు ఆ శ్లోకం అర్థం కాలేదు. వాళ్ళే చెప్తారు మనకి. ఖచ్చితంగా చెప్తారు. మరి మాకు ఎలా కనిపిస్తుంది? నేను చెప్పానుగా, దయచేసి వాళ్ళని ఇరుకు జోళ్ళలో పెట్టకండి. ఫలానా రూపంలోనే వచ్చి చెప్పండి అని అడక్కండి. మీరు కాస్త awareness (ఎఱుక)తో ఉంటే, ఎలాగో అలాగ వచ్చి చెప్తారు. కాస్త *ఏకాగ్రతతో ఉంటే మీరు చేసేటటువంటి తప్పులు చెప్తారు.* అది తప్పు అని బాధ పడితే ఎలాగ? *గురువు చెప్పినపుడు, సవరించుకోండి.* **నేను ఇన్నేళ్ళబట్టి చేస్తున్నానే... అని బాధపడకండి.**

## ఏ రూపంలోనైనా గురువులు మార్గదర్శనాన్ని అందిస్తారు :

రామకృష్ణ పరమహంస ఎన్నేళ్ళబట్టి అమ్మని ఉపాసన చేసాడు. అమ్మ తప్ప ఇంకేదైనా ఉందా ఆయనకి? ఏమీ లేదుగా. ఆఖరికి తోతాపురి





వచ్చి దీక్ష ఇస్తానంటే అమ్మని అడిగివస్తానన్నాడు. తోతాపురి నవ్వుకున్నాడుట. సరే అడిగిరా అన్నాడు. అమ్మ ఏం చెప్పింది? నేర్చుకో అంది. నీ ఇష్టం వచ్చినట్టు చెప్పదు. కరక్ట్‌గా చెప్తుంది. అందుచేత **మీ అహంకారాలకి దెబ్బతగిల్తే, మీయొక్క సాధన కరక్ట్‌గా జరగటం లేదు అనిపిస్తే, బాధపడాల్సిన పనిలేదు. సవరించుకోండి.** సవరిస్తే రోజురోజుకి ఎదగవచ్చు మీరు. ఏమన్నాడు తోతాపురి? **'వేసేయ్ ఒకదెబ్బ'** అన్నాడు. మాతృహంతకుడు అనచ్చా రామకృష్ణ పరమహంసను. అనకూడదా? ఆయనని. నిజంగా మాతృహంతకుడా! ఆ తల్లే ఆయన్ని అక్కడకు తీసుకెళ్ళింది. అందుచేత వాళ్ళు తీసుకెళ్తారు. మీరు గురువుల్ని అడగక్కర్లేదు. అమ్మే స్వయంగా రానక్కర్లేదు. తోతాపురి రూపంలో రావచ్చు. ఒకదోమ రూపంలో రావచ్చు, ఒక ఎండిపోయిన ఆకురూపంలో రావచ్చు.

## ధారణ + ధ్యాన + సమాధి = సంయమనం :

**రావల్సే**, చైనాలో ఒక అద్భుతమైన ప్రవక్త. రమణ మహర్షికి దీటైనటువంటి వ్యక్తి. చెట్టుక్రింద కూర్చున్నాడు. ఒకఆకు అలాగ పడుతోంది, సంయమనం వచ్చేసింది. ఇది బాగుంది మాష్టారూ! మేము చెట్టుక్రింద కూర్చుంటాం. కూర్చోండి. ఏమీ తప్పులేదు. కాని ఆ ఆకు పడటాన్ని మీరు కరెక్ట్‌గా గమనించాలి. ఏ స్థితిలో గమనించాలి? సంయమనస్థితిలో గమనించాలి. సంయమనస్థితి అంటే ఏమిటి? **ధారణ, ధ్యాన, సమాధి స్థితులు. గుర్తుంచుకోండి ముందు ధారణ, తర్వాత ధ్యానము తర్వాత** సమాధిస్థితి. చాలా మంది రివర్స్ ఆర్డర్‌లో చెప్తారు. చాల పుస్తకాల్లో కూడ అలాగే ప్రింట్ అయి వుంది. తప్పు అది. సంయమనము మీకు వస్తే, విభూతి పాదము మీకు తెరచినటువంటి పుస్తకమే. మీరు ఏమీ చేయనక్కర్లేదు సంయమనం చేయమంటాడు. **నాభి మీద** సంయమనం **చేస్తే** కాయవ్యూహ **జ్ఞానం** వచ్చే

స్తుంది, ఆజ్ఞాచక్రంమీద సంయమనం చేస్తే, - మహాపురుషులతో మాట్లాడవచ్చు. చెవిమీద సంయమనం చేస్తే దివ్య శ్రవణం వస్తుంది. అంతా సంయమనమే. ట్రిక్ అంతే. కాని *సంయమనమనేది ఒక విశేషమైనటువంటి మానసిక స్థితి.* ఋషి ఆ మానసిక స్థితి నుంచి ఎప్పుడూ చ్యుతుడు కాడు. ఆ చ్యుతి నాకు రాకుండా ఉండుగాక అని ***'అచ్యుతా, అనంతా, గోవిందా'*** అనే పేరుతో మనం *ఆహారం తీసుకుంటాం. ఒకరోజు తీసుకుంటే సరిపోతుందా మాష్టారు? అంటే, జీవితాంతం మీరు ఆహారం అలాగే తీసుకోవాలి.*

## మీ సంయమనాన్ని బట్టి రిజల్ట్ :

*"అచ్యుతానంత గోవింద నామోచ్చారణ భేషజాత్*
*నశ్యంతి సకలారోగాః సత్యం సత్యం వదామ్యహమ్"*

*అగ్నియొక్క మాటలు ఇవి. స్వయంగా అగ్ని, అగ్నిపురాణంలో చెప్పినటువంటి మాటలు ఇవి. అందుచేత ధునిలో ఉన్న విభూతి ఖచ్చితంగా మీ రోగాలను నయం చేస్తుంది. మరి అందరికీ నయం చేస్తుందా? వెంకయ్య స్వామిని కొందరు అడిగారు. మీరిచ్చిన విభూతి కొందరికి నయం చేస్తుంది, కొందరికి నయం చేయదు, అంటే ఏమన్నాడు?* **చేసుకున్నంత మహదేవా!** అన్నాడు. మీ సంయమనంని బట్టి రిజల్ట్ అక్కడ. నీ గురువు సంయమనానికి ఈ వైబ్రేషన్స్ హెల్ప్ చేస్తాయి. ఎందుచేత? సంయమనస్థితిలో ఉన్నటువంటి వ్యక్తి గురువు. మరి ఇక్కడ ధుని ఎలాంటిది? ఆ - ధుని, అగ్ని యొక్క అద్భుతం మీకు తెలుస్తోందా? స్వయంగా శిర్డీ సాయి ప్రజ్వలింపచేసినటువంటి **అగ్ని. ఆ ఒక్క అగ్నేనా ఇది? భరద్వాజ మాష్టారు దాన్ని స్వయంగా ఒంగోలు తీసుకొచ్చారు. తీసుకొస్తే ఎంతమంది అవధూతలు దాన్ని ఆశీర్వదించారో!** అక్కడ నుంచి వచ్చినటువంటి అగ్నికి మీరు ఏమి విలువ ఇస్తున్నారు. ఏం





చేస్తున్నారు? సంయమనం అదీ నేను చెప్పేది. ఇంక **అంతకంటే గొప్ప అగ్ని భూమండలంలో ఎక్కడా దొరకదు.** ఎందుచేత?

త్రియోగి నారాయణ్ అనే ఒక అద్భుతమైన స్థలం హిమాలయాలలో ఉంది. ఆ స్థలమువద్ద శివపార్వతుల వివాహం జరిగినపుడు ప్రజ్వలింప బడినటువంటి అగ్ని ఉన్నది ఇప్పటికీ. ఆ అగ్ని శాంతికుంజ్‌లో ఇప్పటికీ నిరంతరం వెలుగుతూ ఉంటుంది. గురువుగారు అగ్నిని అక్కడ నుంచి తెచ్చారు. ఆ అగ్నియొక్క విభూతి ఆ రోజు పడింది ఇక్కడ. ఏం కావాలి మీకు? తినలేని వాళ్ళని నేనేం చేయను. మీ ఇష్టం. నా దగ్గర ఏమీలేదు. అక్కడ (ధుని) ఉంది. అంతేనా?

అగ్నికి చాల ఇష్టమైనటువంటి రెండు పదార్థాలు శాంతికుంజ్ నుంచి వచ్చాయి. ఆ రెంటిని ఆ రోజు కరెక్ట్‌గా 12 గంటలకు ఆహుతిగా వేసాం మనం. అంత అద్భుతమైన అగ్ని మీ ముందు ఉంది. ఆ అగ్ని ఏం చెప్పాడు? అచ్యుతస్థితి, అనంతస్థితి, గోవిందస్థితి గురించి చెప్పాడు. మరి అచ్యుత, అనంత, గోవిందస్థితి ఎలా ఉంటుందో మాకు తెలీదే? పక్కనే ఇంకో బొమ్మపెట్టాం - లాహిరీ మహాశయకి దాదాగురుదేవులు దీక్ష ఇస్తున్న దృశ్యం, ప్రక్కనే వెంకటేశ్వరస్వామి, అగస్త్య ఋషియొక్క స్వరూపము. డైరెక్ట్‌గా బొమ్మల రూపంలో ఇక్కడ కూర్చుని ఉన్నాయి. మీరు ఆ బొమ్మల యొక్క అంతరార్థం, ఆ అంతరార్థంలో ఉన్న లోతులు అవగాహన చేసుకోండి. ***మళ్ళీ ఇలాంటి స్థలం అంత ఈజీగా దొరకదు మీకు.*** ఇది కంటిన్యూ అవుతుందా అవదా? మీమీద ఉంది అది. ఉపయోగించుకుంటే కోర్సు పెడతాం. ఉపయోగించుకోకపోతే కోర్సు పెట్టం. ఇంతకీ ఎవర్ని ఉద్ధరించినట్లు మనం కోర్సు తీయించేసుకుని? జాగ్రత్తగా అవగాహన చేసుకోండి.

యమనియమాల యొక్క పరిపూర్ణ అవగాహన ఉంటే సిద్ధులు వచ్చేస్తాయి మీకు. అందుచేత సిద్ధుల కొరకు ఇంత అవస్థపడక్కర్లేదు మీరు. అది కూడ అర్థం చేసుకోండి. మాష్టారు, మాకు సిద్ధులు వస్తే చాలు అనుకున్నారనుకోండి, ఇంత పెద్దకోర్సే అక్కర్లేదు మీకు. యమనియమాలు అర్థం చేసుకోండి. యమనియమాలను పాటించండి వచ్చేస్తాయి, దీన్ని అవగాహన చేసుకుంటే. అవగాహన అయిపోతే *ఈరోజే మీరు* **ఋషులు** ***అయిపోతారేమో! అదేమి పెద్ద కష్టంకాదు. ఒక్కక్షణంలో మారతారు.*** అరవిందో జైల్లో మారాడు. అంతవరకూ మామూలు వ్యక్తే. వివేకానందుని యొక్క గొంతుక విని జైల్లో మారాడు. ఏమో! మీకూ వినిపిస్తుందేమో! ***అవగాహన చేసుకోండి దాన్ని***.

..... స్వస్తి .....





# గురుచేతనత్వము

**Date : 7-12-99** **Time : 6-15 to 7-00 P.M.**

**అంతరంగంలోని గురువుకు సమర్పణ చేసుకోండి :**

ఈ కాలము మానవజాతి చరిత్రలో ఒక సువర్ణ అవకాశముగా మారవచ్చు. కోట్లకోట్ల సంవత్సరాలలో వచ్చేటటువంటి ఈ అవకాశాన్ని, సంపూర్ణంగా ఉపయోగించుకునేటటువంటి మానసిక స్థితి రావాలి మీకు. ఆ మానసిక స్థితి - *కరిష్యే వచనం తవ* -

*నష్టో మోహః స్మృతిర్లబ్ధా త్వత్ప్రసాదా న్మ యాచ్యుత ।*
*స్థితో స్మి గత సన్దేహః కరిష్యే వచనం తవ ॥* (భ.గీ. 18-73)

*భావం : కృష్ణా! నా అజ్ఞానం ఇప్పుడు తొలగినది. నీ అనుగ్రహముచే జ్ఞానము పొందాను. సంశయరహితుడను అయి నీ ఉపదేశం ప్రకారం చేయటానికి సిద్ధముగా ఉన్నాను.*

*"నీవు (గురువు) ఏది చెబితే అదే చేస్తాను. నాకిష్టమైనదికాదు".* ఖచ్చితంగా మీకిష్టమైనది చెప్పబడదు. మీకేది ఇష్టమో అది జరగదు. *'కరిష్యే వచనం తవ'*, నీవు ఏది చెబితే అది చేస్తాను అనేటటువంటి దృఢమైనటువంటి వాగ్దానము, నీ అంతరంగంలో ఉన్నటువంటి గురువుకు చేయాలి. నాకు కాదు చేయాల్సింది. వ్యక్తికి కాదు మీరు ఇస్తున్నది. "సః **పూర్వేషా మపి**

గురుః', ఆ స్థితికి మీరు వాగ్దానం చేయాలి. **గురువుతో ఋణానుబంధం పెరగాలి. మిగతావారి అందరితో ఋణానుబంధం తగ్గాలి.** వీలైతే ఉండకూడదు. అలా గురువుతో ఋణానుబంధం పెంచుకున్న వ్యక్తులు గురువునే మించి పోయారు.

## వివేకానంద మాత్రమే 'కరిష్యే వచనం తవ' అన్నాడు :

రామకృష్ణ పరమహంస దగ్గరకి శిష్యులమని ఎంత ఎక్కువ మంది వచ్చారంటే, సర్వసమర్థుడైన ఆయన కూడ '**బాబూ నేను ఈ భారాన్ని మోయ లేను**' అని, షిర్డీసాయికి అప్పచెప్పి, తన శరీరాన్ని వదిలేశాడు. ఒక్క వివేకానంద మాత్రమే '**నువ్వు చెప్పింది నేను చేస్తాను**' అన్నాడు. ఎనిమిదేళ్ళు ఆసేతు హిమాచలము మూడుసార్లు తిరిగాడు. చాలాసార్లు అడుక్కుతిన్నాడు. మొదటిరోజు అడవిలో స్నానం చేస్తుంటే - కోతి ఆయన కట్టుకున్నటువంటి గోచీని ఎత్తుకుపోతుంది. మరి బయటకు ఎలా వస్తాడు ఆయన? **అంటే, ఆయన దగ్గర ఉన్నది గోచీ మాత్రమే.** అలాగే ఎనిమిదేళ్ళు శ్రమపడిన తరువాత కొన్ని విశేషమైన పరిస్థితులలలో ఒక అనుభూతి వచ్చింది. ఏమిటి ఆ విశేషమైన పరిస్థితులు? కన్యాకుమారిలో సముద్రపు ఒడ్డున ఒక రాయి ఉంది. ఆ రాయిమీద కూర్చుని ఆయన ధ్యానం చేసుకుంటున్నాడు. ధ్యానం చేసుకుంటుంటే ఆయనకేదో అనుభూతి వచ్చింది. మనం ఏమి చేశాము ఆ రాయిమీద? కట్టడాలు కట్టాం. కట్టుకోండి కట్టడాలు. మళ్ళీ ఇంకొక వివేకానంద రాలేదక్కడ. "రాక్ మెమోరియల్" అని కట్టారు.

## కరిష్యే వచనం తవ అనగల్గితే - నిన్ను వాళ్ళంతటి వాళ్ళను చేస్తారు :

గురువుగారు గోముఖంలో '*భగీరథ*' శిలమీద ధ్యానం చేశారు. ఆయన ధ్యానంచేయక ముందుకూడ అనేకమంది ధ్యానం చేశారక్కడ.





ఆయన ధ్యానం చేసిన తరువాత ఇంత గొప్పవాడయ్యాడు అని అనుకొని ఆ శిలపై కూచుని ధ్యానం చేసినవారు పది, పదిహేను మంది నాకు పర్సనల్‌గా తెలుసు. వారిలో ఏడుగురు ప్రస్తుతము శ్రీరామశర్మ ఆచార్య యొక్క బద్ధశత్రువులు, గురుద్రోహులు. అందుచేత వారు దేనిమీద కూర్చుని చేశారు అన్నది ఇంపార్టెంట్ కాదు. కన్యాకుమారి దగ్గర రాయిమీద కూర్చుని చేసినా, గంగా నది ఒడ్డున గోముఖం తెలుసుగా! గంగోత్రి దగ్గర ఉంది అది, గంగానది యొక్క జన్మస్థలం - అక్కడ కూర్చుని చేసినా, మీకొక స్థితి ఉండాలి తప్ప, మీరు దేనిమీద కూర్చుని చేసినా ఒక్కటే. ఆ స్థితికి ఎదిగిన తరువాత మీరు కూర్చున్న రాయిని జనం గొప్పగా భావిస్తారు. అది వేరే విషయం. కాని **రామకృష్ణ పరమహంస యొక్క భక్తులలో - నీవు చెప్పింది నేను చేస్తాను - అన్న దమ్ము కలిగినవాడు ఒక్కడే దొరికాడు.** రెండవ వాడు దొరకలేదు. బుద్ధుడికి ఒక్కడూ దొరకలేదు. కృష్ణుడికి ఒక్కడూ దొరకలేదు. అంటే వాళ్ళ చేతకానితనమా అది? మన చేతకానితనము. వీళ్ళని మనము సర్వసమర్థులు అంటాము. నువ్వు చెప్పింది నేను చేస్తాను అని నీవు ఎదగగలిగితే నిన్ను వాళ్ళంతటి వాళ్ళను చేసేయగలరు వాళ్ళు. అక్కడ సర్వసమర్థత ఉంది.

## మీ మానసికస్థాయిని గుర్తించండి :

కాని **'*నా ఇష్టప్రకారము గురువును మలుచుకుంటాను*' అనేటటువంటి దౌర్భాగ్యమానసిక స్థితి, ఈనాడు ఆధ్యాత్మిక జగత్తులో బాగా నాటుకుపోయింది.** ఎప్పుడు ఎలా ఉండాలో, ఎలా ప్రవర్తించాలో, ఎవరితో ఏమి మాట్లాడాలో, వాడు గురువుకి చెప్తాడు. ఈ రోగం ప్రతీచోట వుంది. గుంటూరుకి ఒక ఆశ్రమం నుంచి కొంతమంది వచ్చారు. వాళ్ళను తీసుకొని నేను కొన్ని ఊళ్ళకు వెళ్ళాను. వాళ్ళు ఏదో అమ్మాయి కావాలనో, అబ్బాయి కావాలనో, ఉద్యోగం

కావాలనో నన్ను అడిగారు. సరే అయితే, వారి ఆశ్రమానికి ఉత్తరం వ్రాయండి అన్నాను నేను. "ఎందుకు సార్? వుత్తరం వ్రాస్తే ఏమీ అవ్వదు అక్కడ" అంత నమ్మకం ఉంది అక్కడ. ఆశ్రమం నుంచి వస్తూ ఆశ్రమం ఆచరణకు, కార్యక్రమాలకు వివరాలు ఇస్తూ, గాయత్రీమంత్రమే కామధేనువు, కల్ప వృక్షము ఇంకా పరశువేది అని చెబుతూ, దానిని సిద్ధి పొందించుకున్న వ్యక్తి అక్కడ ఉన్నప్పుడు, నా పని జరగదు, అనే ఒకనమ్మకం ఉంటే ఇంక *'కరిష్యే వచనం తవ'* ఏమి చేస్తాం? మళ్ళీ గురువుగారు అక్కడ ఉన్నారు అని వాళ్ళే వ్రాస్తారు. తెలుసుగదా! నేను చెప్పే ఆ మానసిక స్థితి అర్థం చేసుకోండి. ఆ నీచమైన స్థితి పోవాలి. అది పరమ నీచమైన స్థితి అని ఎందుకు తిడుతున్నానంటే అద్భుతమైనటువంటి సమర్థ సద్గురువు **ఉండి**, నిన్ను **తనంతటి వాడిగా చేస్తాను అని చెప్పే వ్యక్తి దగ్గరకు వెళ్ళి అడుక్కోవట మెందుకు?** ఖర్మ అది. ఎందుకో భారతదేశంలోనే అది బాగా కన్పిస్తుంది.

## మీరు చేయలేనటువంటి పనిని గురువు చెప్పడు :

నువ్వు అడుక్కోనక్కర్లేదు. నేను మీకు ఒక్కటే చెబుతున్నాను. గురువును శాసించండి. ముక్కుపిండండి. చెవులు పిండండి. ఎప్పుడు పిండగలరు మీరు? లెక్కల పేపరు ఆన్సరు చేస్తాడు స్టూడెంట్. గాభరాలో రెండు మూడు లెక్కలు చూడకుండా 80 మార్కులు వేసి పంపిస్తారు వందకి. వాడు వస్తాడు. మిగతా 20 మార్కులు ఏవి అని ఎందుకు అనగల్గుతాడు? చెప్పింది చేశాడు కనుక. ఈ మార్గశీర్షమాసంలో ఆ దమ్మున్న వ్యక్తులుగా మారండి. ఆ దమ్ముంటే చాలు. మీకు తెలియవల్సిన విషయం ఏమిటి? **మీరు చేయలేనటువంటి పనిని మీకు గురువు చెప్పడు. చెప్తే వాడు గురువు కానేకాడు.** అసంభవం కదా! మీకు చేతకాని పనిని గురువు ఎందుకు చెబుతాడు? మార్గశిరమాసం ఎనిమిదవతేదీ నుండి మొదలు అవుతుంది.





**"గురువు చెప్పింది చేస్తాను"** అని నిర్ణయం తీసుకోండి. మీకిష్టమొచ్చింది చేయకండి. చాలా తేడా ఉంది రెండింటికి. ఆ మానసిక స్థితి సిద్ధయ్యలో కన్పిస్తుంది. వీరబ్రహ్మంగారికంటే ఎక్కువ చమత్కారాలు చేశాడు. ఒక శివాజీలో కన్పిస్తుంది. ఒక హనుమంతుడిలో కన్పిస్తుంది. షిర్డీసాయిలో కన్పిస్తుంది. నా గురువు మొహాన్ని చూస్తాను తప్ప వేరేమీ చూడను అన్నాడు. **షిర్డీసాయి కళ్ళు చూడండి జాగ్రత్తగా. మిమ్మల్ని ఏమీ చూడటం లేదు ఆయన. అంతర్ముఖంగా లోపల ఉన్న గురువు ఏ ప్రేరణ ఇస్తున్నాడో, ఆ ప్రేరణ కోసం చూస్తున్నాడు.**

## గురువునుండి ప్రేరణ అహంకారం పోయినపుడే వస్తుంది :

ఆ ప్రేరణ ఎప్పుడు వస్తుంది? అంటే, అహంకారం పోయినపుడు. మీరు కోరికలు కోరటం ఇంక ఏమీ ఉండకూడదు. **జీవచ్ఛవాలలాగ ఉండాలి మీరు.** (ఈ పదాన్ని అర్థం చేసుకోండి.) ఆ మానసిక స్థితిని అర్థం చేసుకోండి. మీకు ఏమీ ఉండదు. కోరికలు ఉండవు. ఇది చెయ్యాలని ఉండదు. అది చేయాలని ఉండదు. కాని స్వార్థంతో, **అహంకారంతో, కోరికలతో నీవు ఆ మౌన స్థితిలోకి వెళితే అలాగే ఉండిపోతావు.** భారతదేశపు దౌర్భాగ్యం ఏమిటంటే 1962-1965 జనాభా లెక్కల ప్రకారం, అరవైఐదు లక్షల మంది కాషాయాంబర ధారులు భారతదేశంలో తిరుగుతున్నారు. అందులో ఒక రామకృష్ణ పరమ హంస లేడు. ఒక వివేకానంద లేడు. ఒక శివాజీ లేడు. వీళ్ళందరినీ ఎవరు పోషిస్తున్నారు? మీరే. లేకపోతే వాళ్ళా బట్టలు ఎందుకు వేసుకుంటారు? అర్థం చేసుకోండి.

## ఎవరు గురువన్నది కాదు, సమర్పణ ఎంత ఉన్నదన్నది ముఖ్యం :

గురువులతో ఋణానుబంధం పెంచుకోండి. గురువులతో ఋణాను బంధం పెంచుకునే టెక్నిక్స్‌లో గురుగీతపారాయణ చేసినా, చేయకపోయినా

కొన్ని శ్లోకాలయినా తెలిస్తే మీరు ధన్యులు. ఎవరు గురువు అన్నది కాదు. ప్రశ్న! **మీ సమర్పణ ఎంత ఉన్నది అన్నది ముఖ్యం. ఎవరికయినా సమర్పణ చేసుకోండి మీరు.** శంకరాచార్యులవారి గురువుకి పేరు ఏమిటంటే, 'శంకరాచార్యుల గురువు గారు'. ఆయన ఎన్ని చమత్కారాలు చూపించారు మనకి. దాఖలాలు లేవుగా. మిగతా వాళ్ళందరు, ఎవరు? శంకరమతంలో ఉన్నవాళ్ళు ఇప్పటి వరకు ఆ శంకరాచార్యుల వారి శిష్యులు. అంతేగా! కాస్త ఆ స్థాయికి దగ్గరగా వచ్చినా, ఆయన తరువాతేగా ఉన్నారు. ఆయన్ని ఉపయోగించుకోలేదు అది అర్థం చేసుకోండి మీరు. ఎలా అంటే - **ముందు మీరు ఉండకూడదు అక్కడ. మీరు లేనపుడు మీకేమీ బాధలుండవు.**

గురువు దగ్గరకు వెళ్ళటానికి, ఏదో బాధలతో వెళతారు. O.K. ఏదో కోరికతో వెళతారు O.K. తీరితే O.K. తీరకపోతే O.K. తరువాత ఏమి చేయాలి మీరు? ***నువ్వు పడుకో, 'నీ పనులన్నీ నేను చేస్తా' అనే దమ్మున్న వ్యక్తి కావాలి.*** సిద్ధప్ప నవాబు దగ్గరకు వెళ్ళాడు. దణ్ణం పెట్టు అన్నాడు నవాబు. **నేను నా గురువుకు తప్ప ఎవ్వరికీ దణ్ణం పెట్టను. పెడితే నీవు ఛస్తావు** అన్నాడు. హా! అన్నాడు వాడు. మీరు ఏమీ కంగారు పడవద్దు. పెద్దశిల తీసుకొని రండి అన్నాడు. సరే రాజు తలుచుకుంటే కష్టం ఏముంది? ఒక పెద్దశిల తీసుకొని వచ్చి పెట్టారు సభాభవనంలో. సాష్టాంగ ప్రణామం పెట్టాడు. శిల బ్రద్దలయ్యింది! ఈ కాలంలోనే జరిగింది. అందుచేత ప్రశ్న, - గురువు ఎవరు అన్నది కాదు, గురువుకి మీరు సమర్పణ ఎంతగా చేసుకున్నారు అని.

### గురువు దగ్గర కొచ్చినపుడు 'మీరు మిగలకండి' :

మీరు సమర్పణ చేసుకున్నపుడు మీ బాధ్యతలు? నాకు తెలియదు. మీ గురువు నడగండి. నాకు తెలిసింది గురువు దగ్గర మీరు ఎలా జీవించాలో





చెప్పగలను కానీ, మీ కుటుంబ సమస్యలను గురువు ఎలా తీరుస్తాడో, ఎలా చెప్పగలను? అందుచేత రెండే రెండు విధానాలున్నాయి. గురువు దగ్గరకు రండి. మీ కోరికలు చెప్పుకోండి. మళ్ళీ గురువు దగ్గరకు రాకండి. మళ్ళీ ఎపుడు వస్తారు. డాక్టరు దగ్గర ఫీజుకట్టి వేసిన తరువాత ఎవరూ **'మళ్ళీ వస్తాము'** అని అనరు. ఎందుకనరు? మళ్ళీ డాక్టరు దగ్గరకు ఎపుడు వెళతాము మనము? - **'రోగము వచ్చినపుడు'** అందుచేత మళ్ళీ గురువు దగ్గరకు వెళ్ళకండి. వచ్చారంటే ఏమిటి? మీకు తీరని కోరిక ఉన్నదన్నమాట. అలాంటి పరిస్థితులున్నపుడు గురువు దగ్గరకు వెళితే ఫరవాలేదు. కానీ, **గురువు దగ్గరకు వచ్చి కూర్చుని మీరింకా మిగిలి ఉన్నారంటే మీకు సిగ్గుచేటు. గురువుకి సిగ్గుచేటు. ఉండకండి అక్కడ.** గురువు దరిదాపులలో ఉండకండి. పారిపోండి. చెప్పవలసిందేదో చెప్పేశారు కదా, కావల్సిందేదో అడిగేశారుకదా! వెళ్ళిపోండి. మరి ఉండవద్దు. చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

### గురుసత్తా నిర్దేశానుసారం జీవించండి :

ఈ టైములో ఒక అద్భుతమైన ప్రయోగము చేయగల దమ్మున్నవాళ్ళు ఉండండి. ఏమిటి ఆ దమ్ము? **'ఇంకేమీ లేదు. మీరు లేరు. నేను లేను'** ఇంకెవరున్నారు? ***గురుసత్తా మాత్రమే. ఆ గురుసత్తా మనల్ని ఎలా జీవించమంటే అలా జీవిద్దాం.*** ఏ వ్యక్తినయినా మీరు మనిషిగా కాక గురువుల యొక్క ప్రతిరూపాలుగా దర్శించాలి - అందర్నీ. అందుచేత మనవాళ్ళందరూ ఇక్కడ తిరుగుతుంటే మీకు గురువు యొక్క రూపాలుగా కన్పించాలి. మీరు వారిని గురుసత్తా యొక్క రూపాలుగా దర్శించగలగాలి. దర్శించగలిగినపుడు బాధలు ఏమీ ఉండవు. మరి మిగతా పనులో? గురువు చేయమంటే చేస్తాము. ఉద్యోగము - గురువు చేయమంటే చేస్తాము. 'గురువు

చేయమన్నాడో లేదో మాకెలా తెలుస్తుంది? - నీ బాధ్యతలు నీవు నెరవేర్చు కుంటూ పో. గురువుకి అది అక్కర లేదనుకుంటే చాలా బాగా ఆపగలడు మిమ్మల్ని. అందుచేత పని ఎగగొట్టి మాత్రం ఇక్కడ కూర్చోకండి, పని ఉంటే. సెలవు పెట్టగలిగితే, మీరు ఈ 24 రోజులు అక్కడ లేకపోతే కొంపలు అంటుకోవు అని అనుకుంటే **ఇంతకంటే అవకాశము మీకు ఈ జన్మలోనే కాదు, ఏ జన్మలోనూ రాదు. ఎవరికీ రాదు. ప్రపంచంలో ఎవరికీ మళ్ళీ ఇలాంటి అవకాశం రాదు. గురుసత్తాతో డైరెక్ట్ లింకు.** కాని ఆ లింకు నేను ఇవ్వలేను. మీరు పెట్టుకోవాలి. ఇవ్వగలిగితే, అందరి గురువులు అందరికీ ఇచ్చేసేవారే. వారు కరుణామయులు. మీరందరూ కూడా వారికంటే, ఉన్నతమయిన స్థితికి వెళ్ళాలి అని కోరుకునేవాళ్ళే వాళ్లందరు. అయినా అనడం లేదు. అంటే అది మన గొప్పదనము. 24 రోజుల తరువాత గురువుల దగ్గర మీరండరు. మీరు మారిపోతారు. పరిపూర్ణంగా మారిపోతారు. అక్కడ ఏమవుతుందో నేను చెప్పలేను. ఏదయినా జరిగిపోవచ్చు. అందువల్ల మీ ఇష్టం అది.

## మార్గశిర మాస వైభవము :

మార్గశిరమాసము యొక్క వైభవము, గోదాదేవి చరిత్రలో తెలుస్తుంది. మీరాబాయి చరిత్రలో కన్పిస్తుంది. వెంకుమాంబ చరిత్రలో కన్పిస్తుంది. వెంకుమాంబకు పెళ్ళిచేద్దాం అనుకుంటారు. నాకు వెంకటేశ్వరస్వామితో పెళ్ళైపోయింది అంటుంది వెంకుమాంబ. తండ్రి పెద్ద వెంకటేశ్వరస్వామి భక్తుడు. అంతపెద్ద భక్తుడికి, తన కూతురును వెంకటేశ్వరస్వామి కివ్వటం ఇష్టం లేదు. చూసుకోండి ఆ మూర్ఖత్వము. 13వ శతాబ్దములోనో, 14వ శతాబ్దములోనో జరిగిన కథ ఇది. పెనుగొండ వెంకుమాంబ చరిత్ర. బలవంతంగా పెళ్ళిచేస్తాడు. చేసుకుంటుంది. భర్తతో - 'ముట్టుకుంటే భస్మావు' అంటుంది. అలానే అంది ఇందిరాగాంధీ యొక్క





గురువు. '**ఆనందమయి మా**' ఆనందమయి మా అంటే మీకు రుచించదు కదా! ఇందిరాగాంధీ గురువు అనగానే, ఆ చెవులు కాస్త వెడల్పవుతాయి. గురుసత్తాలో అందరూ ఒక్కటే. ఆనందమయి మా కూడా అదే చేసింది. భర్త చనిపోయాక, 14వ శతాబ్దం కదా! కాస్త strict గా ఉండేవారు - వెంకుమాంబ దగ్గరకి శంకరాచార్యులవారు వచ్చారు. కంచి శంకరాచార్యులవారు అలా ఉండ కూడదు అమ్మాయీ నువ్వు వైధవ్యం పొందావు అంటే, శంకరాచార్యుల వారిని నోరుముయ్యి అంది. నా భర్త వెంకటేశ్వం స్వామి, ఎప్పుడూ జీవించే ఉంటాడు అన్నది. నువ్వు ఏమిటి దుస్తుల్ని మార్చమంటావు అంది. "శంకరాచార్యుల వారితో మాట్లాడుతున్నావు, తప్పు - సాష్టాంగ పడు" అన్నారు ఆచార్యులవారు. నేను **నీకు దణ్ణం పెడితే భస్మావ్ అన్నది. అదేమిటి అన్నాడు. ఒక ప్రక్కకు తప్పుకోండి అన్నది. ఆయన సింహాసనం ఉంటుంది కదా! ఆ సింహాసనానికి దణ్ణం పెట్టింది. సింహాసనం భగ్గుమన్నది.**

## సమర్పణ చేసుకుంటే మీరుండకూడదు :

అటువైపు తిరిగితే శంకరాచార్యులు లేరు. ఆ ఊరినుంచి పారిపోయారు. మళ్ళీ ఆమె ఉన్నంత వరకు ఆ ఊరు రాలేదు. మరి మనం దణ్ణం పెడితే సింహాసనం కాలిపోయిందా? నువ్వు దణ్ణం పెడుతున్నావని నీకు తెలుసుకదా! కాలదు. **గురువు యొక్క అనుగ్రహానికి – సమర్పణ చేసుకోవటమే పరిపూర్ణమయినటువంటి మార్గము.** వేరొక దారిలేదు. తిప్పి తిప్పి 700 శ్లోకాలు చెప్పి చివరికి అర్జునుడితో ఏమని చెప్పిస్తాడు? "**కరిష్యే వచనం తవ**" అని. ఎందుకు భగవద్గీతలోని 700 శ్లోకాలు చదవటం? ముందే అనేస్తే పోలే.

అందుచేత సమర్పణ అన్నది పూర్తిగా అర్థం చేసుకోండి. **మీరుండ కూడదు అసలు. 'మీరుండకూడదు అంటే నన్నేం చేయమంటారు మాష్టారూ?' అంటే, నువ్వున్నావుగా : నువ్వుండవు ఇంక. అది ప్రాక్టీసు చేయండి.** మార్గశిర మాసం అంతా రాత్రి 10 గం॥నుండి ప్రొద్దున 3 గం॥వరకు, నిరంతరం అంతా శూన్యం. ఖాళీ అయిపొండి మీరు. ఖాళీ అయిన తరువాత రాత్రంతా సాధన చేశాను ప్రొద్దున పడుకుంటాను మాష్టారూ! అనద్దు. గురువు గారు ఏమి చేసేవారు? **"రాత్రంతా సాధన చేసేవాడిని. పగలంతా జీవన దేవత యొక్క ఆరాధన"** కరెక్ట్‌గా జీవించడం అన్నది ఆయన జీవించి చూపారు. అందుచేత మీరు ఇక్కడ రాత్రంతా సాధన చేసి, తరువాత రెండో రోజు ప్రొద్దున్న నిద్రపోయారు అనుకోండి, రానక్కర్లేదు ఇంక. దాన్ని అర్థం చేసుకుంటూ ఆ సమర్పణ భావంతో -

........ ఓం ........ అనండి. ఓంకార రూప గురువుకు సమర్పణ చేసుకోండి.

## యోగంలో ఉంటూ కర్మ చేయండి :

గురుచేతనత్వము యొక్క జీవితవిధానము యొక్క జీవిత విధానమును అర్థం చేసుకోవటానికి మనము ప్రయత్నం చేస్తున్నాము. ఈ ప్రయత్నంలో మీరు మొట్టమొదట నేర్చుకోవల్సినదేమిటంటే - **మీరు ఏమీ చేయటం లేదు అని. కానీ సవ్యమైనటువంటి మార్గదర్శకుల యొక్క అభావం వల్ల - మీరేమి చేయనక్కర్లేదు అంటే, మీరేమీ పనిచేయనక్కరలేదు అనే భావం బాగా నాటుకుపోయింది.** ఎంత చెప్పినా అది పోవటం లేదు. ఇవేళ మీకు అప్పాయింట్‌మెంట్ ఆర్డర్ వస్తుంది. ఉద్యోగంలో చేరతారు. చేరిన తర్వాత మీకు బల్ల, పెన్ను, క్లర్క్, అసిస్టెంట్, కాగితాలు, పెన్ను ఇవి అన్నీ అక్కడ రెడీగా ఉంటాయా? మీ కూడా తీసుకొని వెళతారా వాటిని? అన్నీ





అక్కడే ఉంటాయి. మరి మీరు వెళ్ళి ఏమి చేయాలి అక్కడ? - పనిచేయాలి. ఇక్కడా అదే చేయాలి మీరు. ఆ టెక్నిక్ అర్థంచేసుకోండి. ఎన్నిసార్లు మీకు అర్థం కావటం లేదు అది.

అందుచేత ఈ రోజు నుండి నేను చెప్పిన కెసెట్ మూడుసార్లు వినండి. మళ్ళీ, మళ్ళీ, అది ఒకసారి వింటే వచ్చేసేదయితే బాగుణ్ణు. కాని అర్థం అవటం లేదు. **అందులో నేను చెప్పేది అసలు ఎక్కడా చెప్పబడటం లేదు.** భావం అది. చెప్పేది అందరూ అదే, నీవు ఏమీ చేయటం లేదనే. కానీ నువ్వు ఏమీ చేయటం లేదు అని అంటే మనకున్నటువంటి లేజీనెస్, అలసత్వములకు అర్థం పడుతుంది. ఏమీ చేయక్కరలేదుగదా! నేను, అని నీవు ఒక చెట్టుక్రింద కూర్చుని ఆఖరికి మంచినీళ్ళు త్రాగకుండా, తిండికూడ ఎవరైనా పెడితే తింటాను అంటే అప్పుడు అది కరెక్టే. అపుడు నీవు ఏమీ చేయక్కర్లేదు. నీకు ఆ దమ్ముంటే.. కాని **తమాషా ఏమిటంటే నీవు అలా కూర్చున్నా పని జరుగుతుంది.** కాని అది చేయలేరుగా మీరు. కాబట్టి నేను చెబుతున్న ఉదాహరణ అర్థం చేసుకోండి.

## సమర్పణ జీవితము - సర్వ సమృద్ధము :

పని చేయద్దు మీరు అంటే అర్థం ఏమిటంటే - నీకు కావల్సిన వనరులు, నీకు కావల్సిన పనిముట్లు, నీకు కావల్సినటువంటి అసిస్టెంట్లు, నీకు కావల్సిన సూపర్‌వైజర్స్ అన్నీకూడ నీ అప్పాయింట్‌మెంట్ ఆర్డర్‌తో పాటు కూడా వస్తాయి. అంతేగా! ఒక కాలేజీలో లెక్చరర్‌గా ఉద్యోగం వచ్చిన మరుక్షణం, ఆ కాలేజీలో ఉన్న అసిస్టెంట్స్, క్లర్క్ అందరూ కూడ మీకు సంబంధించిన పని చేసి పెడతారు. ప్రిన్సిపాల్, కరస్పాండెంట్, ఇంకా పై లెవల్‌లో ఉన్న వారందరూ కూడా మీ పనిని సూపర్‌వైజ్ చేస్తూ ఉంటారు. అందుచేత రెండు రకాలయినటువంటి పరిస్థితులతో పాటు - నీకు

అపాయింట్‌మెంట్ వస్తుంది. ఒకటి నీక్రింద పని చేసేవాళ్ళు. ఇంకొకటి నీ పనిని సూపర్‌వైజ్ చేసేవాళ్ళు. ఇదంతా కాకుండా, మీతోపాటు కలిసి పనిచేసేవాళ్ళు, మీ పనికి సహకరించేవాళ్ళు, కొలీగ్స్. ప్రకృతి నియమం ప్రకారం ఇవంతా ముందే అమర్చిపెట్టబడి వుంటాయి. నీవు ఎక్కడ ఉన్నా ఈ మూడూ ఉంటాయి. ఈ విధంగా మానవజాతికి ఏముంది? వారి యొక్క అసిస్టెంట్సు, క్లర్కులు, నౌకర్లుగా - ఖనిజ, వృక్ష, జంతువులు, వారిపైన సూపర్‌వైజర్స్ జనః, తపః, సత్యలోకంలో ఉన్నటువంటి వ్యక్తులు. కొలీగ్స్ ఎవరు? మహర్‌లోకంలో ఉన్నటువంటి వారు - మహాత్ములు, మహానుభావులు, గురువులు.

## మీరు గుర్తిస్తే మహర్లోక వాసులు మీ సహచరులు :

**మహా అనే శబ్దము ఎక్కడ వస్తుందో అది మహర్లోకం.** కాని వాళ్ళని మనం ఎలా చూస్తున్నాము? కొలీగ్స్‌గా చూడలేకపోతున్నాము. ఎందుచేత? పనిచేతకాక. అంతకంటే ఏమీ లేదు. కెమిస్ట్రీ లెక్చరరుగా ఉద్యోగం వస్తుంది. కాని నాకు కెమిస్ట్రీ రాదు. అపుడు నా కొలీగ్స్ నాకు ఎలా కన్పిస్తారు? నాకు సబ్జెక్ట్ రాదు. ఏదో ఉద్యోగం వచ్చేసింది. కొలీగ్స్ చేసే పని నేను చేయాలి. నాకు చేతకాదు. అందుచేత బెల్‌కొట్టగానే వాళ్ళ కాళ్ళమీద పడతాను నేను. నా బదులు నీవు ఆ పనిని చేసి పెట్టు అని. అంతేనా? చేసేది చేయనా మరి? లేకపోతే నా ఉద్యోగం ఊడుతుంది. మరేం చేయాలి [illegible] కొలీగ్స్ కాళ్ళమీద పడాలి. మహానుభావుల కాళ్ళమీద మీరు [illegible] ఉంటుంది. ఎవరు పడమన్నారు? అందుకే సత్యసాయి ఏమ[illegible] మిమ్మల్ని "దివ్యాత్మ స్వరూపులారా" అని. అంటే నేను, నువ్వు [illegible] సబ్జెక్టు రాదు, నాకు సబ్జెక్టు వచ్చు అంటున్నారు. ఆ దుస్థితి [illegible]





[illegible] రోజులలో మీరు బయట పడగలిగితే సంతోషం. పడకపోతే మళ్ళా [illegible] డిశంబరు వరకు మీరు ఆగాల్సిందే. కాదా! వచ్చే డిశంబరుకి ఇది [illegible]వాళ్ళు మీకు దొరుకుతారా అన్నది. డౌట్.

అందుచేత ఈ గురువుల కాళ్ళమీద పడవల్సిన పనిలేదు మీకు. [illegible]దుకు? వారికి పరిణామక్రమములో ఎంత మహత్యపూర్ణమయినటువంటి [illegible]త ఉన్నదో, అంత ముఖ్యమైనటువంటి బాధ్యత మనకి కూడా ఉన్నది. [illegible]ముడు అవతారమూర్తియే కావచ్చు. జాంబవంతుడు లేకపోతే, [illegible]మంతుడు లేకపోతే, విభీషణుడు లేకపోతే, కోతులు లేకపోతే, [illegible]య్యేది ఆయన అవతారతత్వము? - ఆయన దగ్గరే ఉండేది. అందుచేత [illegible]రువుల యొక్క ఉపస్థితి ప్రకృతిలో దేన్ని నిరూపిస్తుంది అంటే, మీరు [illegible] వారికి సహచరులేనని. ఒక బిల్డింగ్ కట్టడంలో ప్లానుచేసినవాడికి ఎంత [illegible]ముఖ్యత ఉందో, దానికోసం చిన్న మేకు కొట్టేవాడికి కూడ అంతే [illegible]ముఖ్యత ఉంది. ఈక్వల్ షేర్స్. మనము పెద్ద, చిన్న తారతమ్యము [illegible]ము కాని, అందరూ కూడా సహచరులే. సహకారులే.

## [illegible]నీవు చేయవలసిన పనిని గుర్తించు :

అందుచేత చిన్న, పెద్ద ఏమీ లేదు అక్కడ. ఎవరి పని వారు చేయాలి. ఎవరి పని వారు చేయాలి అన్నదాంట్లో, పెద్ద గందరగోళం వస్తుంది. ఏమనుకుంటున్నారంటే - నా పెళ్ళాం పిల్లలను పోషించుకోవడమే నా [illegible] ఉద్యోగంలో జాయిన్ అయ్యారు మీరు. పిల్లవాడు సినిమాకు [illegible]వెళ్ళమన్నాడు. వాడు సినిమాకు తీసుకొని వెళ్ళమంటే మీరు [illegible]వెళితే తప్పేముంది? ఉద్యోగానికి వెళ్ళకండి ఆరోజు. సినిమాకి [illegible]రెండవ రోజు భార్య ఏదో తెమ్మంటుంది. వెళ్ళిపోతావు. మూడవ

అపాయింట్మెంట్ వస్తుంది. ఒకటి నీక్రింద పని చేసేవాళ్ళు. ఇంకొకటి నీ పనిని సూపర్‌వైజ్ చేసేవాళ్ళు. ఇదంతా కాకుండా, మీతోపాటు కలిసి పనిచేసేవాళ్ళు, మీ పనికి సహకరించేవాళ్ళు, కొలీగ్స్. ప్రకృతి నియమం ప్రకారం ఇవంతా ముందే అమర్చిపెట్టబడి వుంటాయి. నీవు ఎక్కడ ఉన్నా ఈ మూడూ ఉంటాయి. ఈ విధంగా మానవజాతికి ఏముంది? వారి యొక్క అసిస్టెంట్సు, క్లర్కులు, నౌకర్లుగా - ఖనిజ, వృక్ష, జంతువులు; వారిపైన సూపర్‌వైజర్స్ జనః, తపః, సత్యలోకంలో ఉన్నటువంటి వ్యక్తులు; కొలీగ్స్ ఎవరు? మహర్‌లోకంలో ఉన్నటువంటి వారు - మహాత్ములు, మహానుభావులు, గురువులు.

## మీరు గుర్తిస్తే మహర్లోక వాసులు మీ సహచరులు :

**మహా అనే శబ్దము ఎక్కడ వస్తుందో అది మహర్లోకం.** కాని వాళ్ళని మనం ఎలా చూస్తున్నాము? కొలీగ్స్‌గా చూడలేకపోతున్నాము. ఎందుచేత? పనిచేతకాక. అంతకంటే ఏమీ లేదు. కెమిస్ట్రీ లెక్చరరుగా ఉద్యోగం వస్తుంది. కాని నాకు కెమిస్ట్రీ రాదు. అపుడు నా కొలీగ్స్ నాకు ఎలా కన్పిస్తారు? నాకు సబ్జెక్ట్ రాదు. ఏదో ఉద్యోగం వచ్చేసింది. కొలీగ్స్ చేసే పని నేను చేయాలి. నాకు చేతకాదు. అందుచేత బెల్‌కొట్టగానే వాళ్ళ కాళ్ళమీద పడతాను నేను, నా బదులు నీవు ఆ పనిని చేసి పెట్టు అని. అంతేనా చేసేది! చేయనా మరి? లేకపోతే నా ఉద్యోగం ఊడుతుంది. మరేం చేయాలి నేను? నా కొలీగ్స్ కాళ్ళమీద పడాలి. మహానుభావుల కాళ్ళమీద మీరు పడటం అలాగే ఉంటుంది. ఎవరు పడమన్నారు? అందుకే సత్యసాయి ఏమని పిలుస్తారు మిమ్మల్ని **"దివ్యాత్మ స్వరూపులారా"** అని. అంటే నేను, నువ్వు ఒక్కటే - నీకు సబ్జెక్టు రాదు, నాకు సబ్జెక్టు వచ్చు అంటున్నారు. ఆ దుస్థితినుంచి రాబోయే





23 రోజులలో మీరు బయట పడగలిగితే సంతోషం. పడకపోతే మళ్ళా వచ్చే డిశంబరు వరకు మీరు ఆగాల్సిందే. కాదా! వచ్చే డిశంబరుకి ఇది చెప్పేవాళ్ళు మీకు దొరుకుతారా అన్నది, డౌట్.

అందుచేత ఈ గురువుల కాళ్ళమీద పడవల్సిన పనిలేదు మీకు. ఎందుకు? వారికి **పరిణామక్రమములో ఎంత మహత్వపూర్ణమయినటువంటి బాధ్యత ఉన్నదో, అంత ముఖ్యమైనటువంటి బాధ్యత మనకి కూడా ఉన్నది.** రాముడు అవతారమూర్తియే కావచ్చు. జాంబవంతుడు లేకపోతే, హనుమంతుడు లేకపోతే, విభీషణుడు లేకపోతే, కోతులు లేకపోతే, ఏమయ్యేది అయన అవతారతత్వము? - అయన దగ్గరే ఉండేది. అందుచేత **ఈ గురువుల యొక్క ఉపస్థితి ప్రకృతిలో దేన్ని నిరూపిస్తుంది అంటే, మీరు కూడ వారికి** సహచరులేనని. ఒక బిల్డింగ్ కట్టడంలో ప్లాన్‌చేసినవాడికి ఎంత ప్రాముఖ్యత ఉందో, దానికోసం చిన్న మేకు కొట్టేవాడికి కూడ అంతే ప్రాముఖ్యత ఉంది. ఈక్వల్ షేర్స్. మనము పెద్ద, చిన్న తారతమ్యము చూపిస్తాము కాని, అందరూ కూడా సహచరులే. సహకారులే.

## పృథ్విపై నీవు చేయవలసిన పనిని గుర్తించు :

అందుచేత చిన్న, పెద్ద ఏమీ లేదు అక్కడ. ఎవరి పని వారు చేయాలి. కాని ఎవరి పని వారు చేయాలి అన్నదాంట్లో, పెద్ద గందరగోళం వస్తుంది. **మీరు ఏమనుకుంటున్నారంటే - నా పెళ్ళాం పిల్లలను పోషించుకోవడమే నా పని అని.** ఉద్యోగంలో జాయిన్ అయ్యారు మీరు. పిల్లవాడు సినిమాకు తీసుకొని వెళ్ళమన్నాడు. వాడు సినిమాకు తీసుకొని వెళ్ళమంటే మీరు తీసుకొని వెళితే తప్పేముంది? ఉద్యోగానికి వెళ్ళకండి ఆరోజు. సినిమాకి వెళ్ళండి. రెండవ రోజు భార్య ఏదో తెమ్మంటుంది. వెళ్ళిపోతావు. మూడవ

రోజు వేలు విడిచిన, వేలు విడిచిన మేనత్త వేలువిడిచిన, వేలువిడిచిన మేనల్లుడికి ఏదో అవుతుంది. అక్కడికి వెళ్ళిపోతావు నువ్వు. ఉద్యోగం మానేసి, వెళతారా మీరు? కానీ, భూమి మీద మీరుచేస్తున్న ఘనకార్యాలు ఎలా ఉన్నాయి? **పృథ్వీని ఏమని చెప్పాను - 'విశ్వవిద్యాలయము'** అని. యూనివర్సిటీలో కాంటీన్‌లు ఉంటాయి. రెసిడెన్షియల్ యూనివర్సిటీ అనుకోండి. మీరు ఐదు ఏళ్ళపాటు అక్కడే ఉండాలి. పదేళ్ళపాటు అక్కడే ఉండాలి. అలాంటి యూనివర్సిటీ ఉందనుకోండి. అపుడు ఏమి చేస్తారు మీరు? అక్కడే ఇల్లు కట్టుకుంటారు. అక్కడే గాస్ స్టౌవ్‌లుంటాయి. అక్కడే వంట అది చేసుకునే ఏర్పాటు చేసుకుంటారు. చేసుకొని ఏమి చేయాలి అని అక్కడ? తింటూ కూర్చోవడం, సినిమాలకి వెళ్తూ ఉండటము, పిల్లవాణ్ణి చూసుకుంటూ, మురిసిపోతూ ఉండటమేనా? అంటే యూనివర్సిటీ క్లాస్‌లకి వెళ్ళక్కర్లేదా? యూనివర్సిటీకి వచ్చింది. ఎందుకు? ఆ అవగాహన తెచ్చుకోండి. మనం పృథ్వీ మీదకు వచ్చి చేసే ఘనకార్యాలు ఇవే. వీటిని చేయటమేకాకుండా, తిరిగి సంపాదించుకునే మార్గాలు, కుటుంబాన్ని పెంపొందించే మార్గాలలో పడి, **అసలు విశ్వవిద్యాలయాన్నే మరచిపోయారు. మర్చిపోవటమే కాదు, అది ఉంది అని చెప్పినా మీకు అర్థం అవడం లేదు.**

## మీరు సిద్ధంగా ఉంటే చాలు :

అర్థం కాకపోతే వాళ్ళేం చేస్తారు? క్లాస్‌కి టీచర్ వెళ్ళగలడు. స్టూడెంట్స్ లేరనుకో వాడేం చేస్తాడు. పాఠం చెప్పడు. కాని స్టూడెంట్స్ లేకపోవటమే టీచరు ఇష్టపడతాడు. నా అనుభవంతో చెబుతున్నాను. స్టూడెంట్స్ రాకపోతే ఎంత హాయిగా ఉంటుందో!? ఇక్కడా అంతే! అందుచేత గురువుల యొక్క పరిస్థితి మీరు అర్థం చేసుకోవాలి. **గురువులు మీ వెంట పడరు. కాని సర్వజ్ఞులు,**





**సర్వవ్యాపకులు, సర్వసమర్థులు కనుక మీరు ఎక్కడ రెడీగా ఉన్నా పాఠం చెప్పేస్తారు మీకు.** మీరు వాళ్ళ దగ్గరకు వెళ్ళక్కర్లేదు.

## గురువుల ఆశ్రమాలు ప్రకృతిలో జీవించే శిక్షణనిస్తాయి :

ఈ ప్రపంచం అంతా ఒక విశ్వవిద్యాలయం అనే చెబుతున్నాను కదా! ఉదాహరణకేమీ చెప్పటం లేదు. ఖచ్చితంగా అక్షరాలా **ఈ ప్రకృతే, ఈ విశ్వమే, విద్యాలయము, విశ్వవిద్యాలయము.** కానీ, ప్రకృతిలో చేయవల్సిన పనులు అంటే - విశ్వవిద్యాలయములో, ప్రకృతిలో చేయవల్సిన పనులకు ట్రెయినింగ్ ఉంటుంది. లాబ్ టెక్నీషిన్స్, బయోటెక్నీషియన్స్, బ్లడ్ ఎనలిస్ట్ వీళ్ళందరూ ఉన్నారు కదా! మనం బ్లడ్ సాంపిల్స్, యూరిన్ సాంపిల్స్ తీసుకొని వెళితే వాళ్ళు ఎనలైజ్ చేసి, ఆ రిపోర్ట్ ఇస్తారు మనకి. కాని ఆ రిపోర్ట్ ఇచ్చే స్థాయి ఎలా వచ్చింది వాళ్ళకి? ఎవరో వాళ్ళకి ట్రెయినింగ్ ఇచ్చారు. అలాగే **గురువుల యొక్క ఇన్‌స్టిట్యూషన్స్ మీకు ప్రకృతిలో, ప్రపంచంలో జీవించటానికి కావల్సిన ట్రెయినింగ్ ఇవ్వాలి. కానీ ఏమవుతోంది అసలు ఇపుడు? అక్కడకి వెళితే వాడు జీవితానికే పనికి రాడేమో అన్న భయంతో ఉంటున్నారు.** అందువల్ల ఏ తల్లిదండ్రులూ కూడా వాళ్ళ పిల్లల్ని ఈ ట్రెయినింగ్ సెంటర్స్‌కి పంపించటం లేదు. దాని నుంచి మన ఇన్‌స్టిట్యూషన్ జాగ్రత్తపడాలి. అలాంటి పరిస్థితి రాకూడదు మనకి. రాకూడదు అంటే ఏమి చెప్పాను నేను? **"ఈ మహానుభావుల యొక్క కార్యప్రణాళికలో మీరు సహచరులే అని మీకు గుర్తుండాలి."**

## కాలంలో తేడావల్ల ఒకరిపని - ఇంకొకరికి వేరుగా కనిపిస్తుంది :

అందువల్ల షిర్డీసాయి యొక్క కార్యక్రమము కావచ్చు, వెంకయ్య స్వామి యొక్క కార్యక్రమము కావచ్చు, శ్రీరామశర్మ ఆచార్య యొక్క కార్యక్రమము కావచ్చు, క్రైస్ట్ యొక్క కార్యక్రమము కావచ్చు, మహమ్మదు

యొక్క కార్యక్రమము కావచ్చు, అనేకమంది సూఫీలు, అనేకమంది మహాత్ములు వీరందరూ కూడా ఒకే ప్రణాళికలో భాగస్వాములే. కొంతమంది వడ్డిస్తుంటారు. కొంతమంది తినివేసిన విస్తర్లు తీసి వేస్తారు. అలా జరక్కపోతే, అందరూ వడ్డించేస్తూ ఉంటే ఏమౌతుంది? అందుచేత ఒక్కొక్కసారి మనకేమనిపిస్తుంది? పరస్పరమైనట్టి విరుద్ధ కార్యక్రమాలు జరుగుతున్నాయా అని అనిపిస్తుంది. ఒకడు విస్తరి వేస్తుంటే ఇంకొకడు వెనుక నుంచి విస్తరి తీసి వేస్తున్నాడుకోండి, విస్తరి వేస్తున్న వాడికి ఏమనిపిస్తుంది? తీసేసే వాళ్ళు వాళ్ళ పనిని చెడగొట్టేస్తున్నారు అని అనిపిస్తుంది. తీస్తున్నవారికి ఏమనిపిస్తుంది? వేసేవాళ్ళని చూస్తే? కాని తేడా ఉంది. ఏమి తేడా ఉన్నది రెండింటికి? **కాలంలో తేడా ఉంది.** విస్తరి వేసిన ఒక అరగంట తరువాత వాడు తీయకపోతే మీరే తీయవల్సివస్తుంది కదా, భోజనం అయిపోయిన తరువాత - అందుచేత విస్తరి వేసే వాడికి, విస్తరిని తీసేవాడికి దేంట్లో తేడా ఉంది కాలములో తేడా ఉంది. అందుచేత **కాలములో మార్పు వల్ల, కాలములో తేడా వల్ల, లేకపోతే చేసే పనులలో తేడా వల్ల, ఒకళ్ళపని, వేరే వాళ్ళకి విరుద్ధంగా కన్పిస్తుంది. విరుద్ధంగా లేవు - అవి ఒకదానికొకటి పరిపూరకాలు.** అది జరక్కపోతే అక్కడ భయంకరమైన అశాంతి. భయంకరమైనటువంటి అశుచి. జామ్ అయిపోతుంది అంతా.

అదే విధంగా ఒకవేళ ఈ గురుప్రణాళికలో ఎక్కడైనా మీకు పరస్పరమైన వైపరీత్యము కన్పిస్తే మీరు ఏమని అర్థం చేసుకోవాలి అంటే - **ఆ వైపరీత్యము కాలంలోనిదని.** ఒకడు పది గంటలకి బట్టలు వేసుకుని ఆఫీసుకి వెళతాడు. రాత్రి పడుకునేటపుడు ఫ్రీగా ఉండి పడుకుంటాడు. అందుచేత రాత్రి పడుకునేటపుడు ఫ్రీగా పడుకో అని చెప్పిన గురువు, కాలేజీకి, ఆఫీసుకు వెళ్ళేటపుడు ఇలా కాదు, ఇంకా మంచి బట్టలు వేసుకో అని ఈ





రెండు మాటలు ఒకే గురువు చెప్పాడనుకోండి, మీకేమనిపిస్తుంది? ఒకసారేమో మంచి బట్టలు వేసుకో, అలా ఉండు అని చెబుతాడు ఇంకొకసారేమో ఫ్రీగా ఉండు ఏమీ వద్దు అంటాడు. ఒకసారి అలా చెప్తాడు, ఇంకొకసారి ఇలా చెప్తాడు అంటారు మీరు. ఎక్కడ తప్పారు మీరు. కాలము. ఏ పరిస్థితిని ఉద్దేశించి చెబుతున్నాడు. అందుచేత **గురువులయొక్క వాక్కులలో, గురువుల యొక్క సలహాలో ఒకవేళ ఆ సంస్థ యొక్క కార్యక్రమంలో - మీరు ఆధ్యాత్మికత అనుకునే కార్యక్రమాలు లేకపోతే - అది మీ దృష్టి దోషం. కాలాన్ని పూర్తిగా మీరు చూడలేకపోవటం.**

## పరస్పర అవగాహనతోకూడిన ఆధ్యాత్మికతయొక్క ఆవశ్యకత :

రకరకాలైనటువంటి ట్రెయినింగ్ సెంటర్‌లు ఉంటాయి కదా? ఒక ట్రెయినింగ్ సెంటర్‌లో వంట నేర్పితే, ఇంకొక ట్రెయినింగ్ సెంటర్లో కుట్టు నేర్పితే, రెండు అవసరమే మనకి. కానీ వారిద్దరూ సహకరించుకోలేదు. వంట చేసే వాడికి కుట్టుమిషన్ ఎందుకు? కుట్టు నేర్చుకునేవాడికి వంట పాత్ర ఎందుకు? కాని తెలివైనవాడెవడైనా ఉంటే వాళ్ళలో వాళ్ళు వంట చేసే వాడికి వీళ్ళు బట్టలుకుట్టి పెట్టవచ్చు. బట్టలు కుట్టేవాడికి తిండి పెట్టవచ్చు. గొడవలేదు. ప్రణాళికను అర్థం చేసుకోండి. **ప్రణాళికలు అర్థంకానంత వరకు మీరు ఎన్ని కబుర్లు విన్నా ఏమీ అర్థం కాదు.** ఈ ప్రణాళికలు ఇదివరకు ఎందుకు చెప్పబడలేదు? ఇప్పుడు ఇంత స్ట్రెస్ చేస్తున్నాము? కమ్యూనికేషన్స్ పెరిగిపోయాయి. క్షణాల మీద ప్రపంచంలో వార్తలు అన్నీ అందుతున్నాయి. మీరు ఏ టి.వి. చూసినా గురువుల యొక్క ప్రవచనాలు విన్పిస్తుంటాయి. ఒకరు నారాయణతత్వం చెబుతుంటే, ఇంకొకరు శివతత్వం చెబుతుంటారు. విష్ణుతత్వం వాడికి శివతత్వం పడదు. శివతత్వం వాడికి విష్ణుతత్వం పడదు. ఇప్పుడు మీరు కన్‌ఫ్యూజ్ అవుతారు - శివుడిని పూజించాలా? విష్ణువుని

పూజించాలా అని. నేనిచ్చిన జవాబు ఏమిటి? **కాలమును అర్థం చేసుకుంటే రెండూ రైటే.** లయం అయిపోవాల్సి వచ్చినపుడు ఎవర్ని పూజించాలి? శివుణ్ణి పూజించాలి. కాదు పరిపాలన సువ్యవస్థితంగా ఉండాలి అంటే ఎవర్ని పూజించాలి? విష్ణువును పూజించాలి. లేదు మనకి కొత్తరకమైన ఆలోచనలు రావాలి అంటే బ్రహ్మను పూజించాలి.

## నూతన ప్రణాళికకు గాయత్రిని చేయండి :

సృష్టి మొదలైపోయిన తరువాత బ్రహ్మ యొక్క అవసరం ఉన్నదా? అందువల్ల బ్రహ్మకు దేవాలయాలు ఉండవు. బ్రహ్మ అవసరం ఎపుడు వస్తుంది? మళ్ళీ యుగం ఆరంభమైనపుడు. నూతన ప్రణాళికలు అవసరం అయితే బ్రహ్మ అవసరమౌతాడు. అందుచేత నూతన ప్రణాళికలు మనకి అవసరం లేనపుడు బ్రహ్మ గురించి మాట్లాడము. బ్రహ్మ యొక్క లక్షణాల్ని గురించి మాట్లాడము. కాని ఎపుడైతే నూతన ప్రణాళికలు కావల్సివస్తాయో **సడెన్‌గా గాయత్రీదేవి గుర్తుకు వస్తుంది. అంతవరకు గాయత్రిని గురించి మీరు మాట్లాడకండి. మీరు ఉచ్చారణ చేయకండి. మీకు హక్కు లేదు అంటారు.** ఎందుకు లేదు హక్కు? నూతన ప్రణాళిక అక్కర్లేదు కనుక.

### నూతనయుగ ప్రణాళికలో భాగస్వామ్యం వహించే వ్యక్తి గాయత్రీ మంత్రం చేయొచ్చు :

ప్రాక్టికల్ క్లాసెస్‌కి కొన్ని ఆపరేటస్ ఉంటాయి. ఆ రోజు చేసేటటువంటి ప్రాక్టికల్‌కి అవసరము లేని ఆపరేటస్‌ని ముట్టుకోకండి అని చెబుతాం. ముట్టుకుంటే తిడతాం, కొడతాం. అందుచేత గాయత్రీ మంత్రం యొక్క ఉచ్చారణ చేస్తే గురువు యొక్క ఆ శైలిని బట్టి చంపేస్తాను అనవచ్చు. లేకపోతే నీవు గాయత్రీ మంత్రాన్ని ఉచ్చారణ చేయొద్దు అనవచ్చు. లేకపోతే మనకెందుకు లేవయ్యా గాయత్రీ మంత్రం వద్దు అనవచ్చు. ఏదో కారణం





వల్ల గాయత్రీ మంత్రాన్ని చేయం మనం. కాని ఎప్పుడైతే నూతన యుగావతరణ కావాల్సివచ్చిందో సడెన్‌గా గాయత్రీ మంత్రం అవసరం వస్తుంది. మరి ఆ గాయత్రీమంత్రం ఎవరు చేయవచ్చు? ఆ మంత్రాన్ని ఉపయోగించటం వచ్చిన ఏ వ్యక్తి అయినా నూతన ప్రణాళికలో సహకరించవచ్చు. అందుచేత నీవు **నూతన ప్రణాళికలో భాగస్వామివయి, గాయత్రిని ఉపయోగించుకోవచ్చు. లేకపోతే గాయత్రి నేర్చుకొని నూతన ప్రణాళికలో భాగస్వామివి అవ్వవచ్చు. జరిగినదది.** అర్థం అయ్యిందిగా! ఇది ఎప్పుడైతే మీకు అర్థం అవుతుందో మీ మనసులో, ఏ గురువులు మధ్యా గందరగోళం రాదు.

అందుచేత 1875లో ఈ మహత్తరమైన ప్రణాళిక రూపు దాల్చవలసి యున్నది. ఎన్నేళ్ళు వెనకబడ్డాం మనం? 1875 నాటికే ఇంకా వెనకబడే ఉన్నాము. ఎందుచేతనంటే మీకు ప్రణాళిక తెలియదు. ఏమి సృష్టించాలో తెలియదు. గాయత్రీమంత్రం ఐతే ఉంది. కోటానుకోట్లు ఉంది. కాని 24 అక్షరాలు గాయత్రీ మంత్రము, గాయత్రీ మంత్రం కాదు. రకరకాల గాయత్రీ మంత్రాలు ఉన్నాయి. షిర్డీసాయి ఉపయోగించినదీ-అదే, వెంకయ్యస్వామి ఉపయోగించినదీ అదే. 19వ సెంచరీ (1801 నుంచి) మహాత్ములు, మహానుభావులు అందరూ ఈ గాయత్రినే ఉపయోగించుకున్నారు.

## మహాత్ములు - సంస్కర్తలు - వీరులు - గురువులు :

మూడు రకాలైనటువంటి వ్యక్తులు ఉంటారు. అది గుర్తుంచుకోండి. **మహాత్ములు** - వీరు మంచిగా ఉంటారు. ఎవరైనా అడిగితే చెబుతారు. వాళ్ళ చుట్టూ ఒక ఆర్గనైజేషన్ గానీ అసోసియేషన్ గాని ఉండదు. కాని మీరు వెళ్ళి అడిగితే చెబుతారు. అడక్కపోతే చెప్పరు. దీని తర్వాత సంస్కర్తలు

ఉంటారు. సంస్కర్తలు అంటే మార్పులు చేసేవారు. ఇది వరకు ఆడువారు చదువుకోకూడదు. దానికి వ్యతిరేకంగా ఒక ఉద్యమం లేవదీశారు. రెండో పెళ్ళి చేసుకోకూడదు. దానికి వ్యతిరేకంగా ఒక ఉద్యమం లేవదీసారు. **అపుడున్నటువంటి సమాజ ఆలోచనలకు కొత్త రూపాన్ని ఇచ్చారు వాళ్ళు. ఆ కొత్త రూపాన్ని ఇవ్వటమే కదా, నూతన యుగము అంటే! అందుచేత ఈ మహాత్ములు, సంఘసంస్కర్తలు కూడ ఈ గురువుల యొక్క సహచరులే.** ఇదంతా కాకుండా పరిణామక్రమం యొక్క ప్రణాళికలను కూడ ఇచ్చేసి, ఆ కొత్త యుగాన్ని గురించి చెప్పేవారు ఉంటారు. వాటిని తెలిసి చేస్తే **గురువులు** అంటారు. తెలియకుండా చేస్తే వారినే **వీరులు** అంటారు. (Masters).

ఈ మూడు రకాల వ్యక్తుల్ని చూసుకోండి మీరు. గురుపరంపరలో చూసుకోవటమే కాకుండా, నూతనయుగ ప్రణాళికకు కావల్సినటువంటి ప్రణాళిక మీకు తెలిస్తే, ఈ గందరగోళాలు ఉండవు. ఇపుడే చెప్పాను కదా! గాయత్రి ఎందుకు చేయవచ్చే. రేపు ఖచ్చితంగా గాయత్రీ వద్దు అనే ప్రణాళిక కూడా వస్తుంది. రేపంటే రేపు కాకపోవచ్చు. పని మొదలైతే గదా! ఇక్కడ మీకేమీ చెప్పానో అర్థం చేసుకోండి. ఇక్కడ అవగాహన చేసుకోవటానికి ప్రయత్నం చేయండి. **గురువులయొక్క ప్రణాళికలో సహచరులుగా ఉండండి. గురువుల యొక్క ప్రణాళికలో మీకు విపరీతమైన పరిస్థితులు కన్పించినా, అవి పరస్పర పరిపూరకాలే తప్ప, ఒకదానికొకటి వ్యతిరేకం కాదు అని గుర్తించండి.** అందరూ కలిసి ఏ లక్ష్యాన్ని సాధిస్తున్నారో, మనం మెల్లిగా తెలుసుకుందాము.

..... స్వస్తి .....



# సమర్పణ

## ఘనీభూత జ్ఞాన స్వరూపులు గురువులు :

Master in Solar Consciousness గురు చరిత్రలు, రెండూ ఒకటే. ప్రపంచములోని ప్రతి దేశ, జాతి, కాల వ్యవస్థలో ఆవిర్భవించినటువంటి ప్రతి మహాత్ముడు ఆ సూర్యకిరణం యొక్క అంశమే, ఘనీభవించినటు వంటి ఒక అంశ. బ్రహ్మ గురించి చెప్తూ 'ప్రజ్ఞాన బ్రహ్మ.' 'ప్రజ్ఞానఘన' వంటి పదాలు వాడుతూ వుంటాము మనము. జ్ఞానముయొక్క మూర్తిభ వించిన స్వరూపాలు గురువులు. ***సూర్యకిరణాల యొక్క మూర్తిభవించిన స్వరూపమే ప్రపంచము. జ్ఞానము యొక్క మూర్తీభవించినటువంటి స్వరూప ములు గురువుల యొక్క శరీరాలు.*** జ్ఞానముయొక్క, లేకపోతే సూర్యకిరణాల యొక్క ఘనీభవించినటువంటి స్వరూపాలు గురువుల యొక్క శరీరలు, ఆ పదము చాలా జాగ్రత్తగా జ్ఞాప్తి వుంచుకోండి.

## సృష్టి మొత్తం సూర్యకిణాల రూపాంతమే :

సంపూర్ణ సృష్టి కూడా సూర్యకిరణముల యొక్క అనేక స్వరూపాలు. ఎలా? సూర్యకిరాణాలు లేనిదే చెట్లులేవు. చెట్లు, కాయగూరలు ఇవి అన్నీ కూడా సూర్యకిరణాల యొక్క రూపాంతరము చెందినట్లువంటి పదార్థాలు.

అందువల్లనే చెట్టక్రింద కూర్చునేవాళ్ళు ఋషులు. ఆకూకూరాలు తినేవాళ్ళు ఋషులు. **నువ్వు చేసే సాధనబట్టి, నువ్వు నేర్చుకున్న విజ్ఞానంబట్టి నీ ఆహారం వుంటుంది.** ఇది ఇంకా స్పష్టంగా అవగాహనలోనికి రాలేదు కానీ, ఈనాడు రాజకీయనేత్తలకు ఈ విషయం చాలా బాగా తెలుసు. **ఒకవ్యక్తి ఆహారపు అలవాట్లు తెలిస్తే మీరు ఆ వ్యక్తిని శాసించగలుగుతారు.** అందుచేత పిల్లలు మాట వినటం లేదన్న దానికి చాలా simple solution, ఆహారం మార్చేయండి.

## ప్రపంచాన్ని శాసించే విధానం :

ఆ విద్య పోయింది. అందుచేత స్త్రీల యొక్క నేటి ప్రారబ్ధం గమనిస్తే ఋషులకి చాలా ఆనందం వేస్తుంది. పిచ్చి ఆనందం. ప్రపంచాన్నే శాసించేటటువంటి డిపార్ట్‌మెంట్ వాళ్ళది. ఆ మొత్తం కుటుంబంలో ఎవరెవరికి ఏ విధమైనటువంటి ఆలోచనా తరంగాల్ని రేకెత్తించాలో, వానిని రేకెత్తించగలిగే సామర్థ్యం వున్నటువంటి క్షేత్రం అది. అది తప్ప మిగతావన్నీ కావాలంటున్నారు; దాని ప్రాముఖ్యత తెల్సాక.

## ప్రతిదీ సూర్యకిరణములే :

సూర్యకిరణములే ఆహారముగా మారతాయి. దాని గురించే చెప్తున్నాను నేను. సూర్యకిరణములే ప్రపంచముగా మారతాయి. వేపచెట్టు, సూర్యకిణాలు లేనిదే పెరగదు. అరటి చెట్టు సూర్యకిరణాలు లేనిదే పెరగదు. ఏదీ సూర్యకిరణాలు లేనిదే పెరగదు. కాని ఆ గింజలో, ఆ బీజములో, సూర్యకిరణాల నుండి ఒక విశేషమైనటువంటి దిశలో ప్రోదిచెందేటటువంటి, ప్రోదిచెయ్యించగలిగినటువంటి సామర్థము వుంది. మర్రిగింజలో మహా వృక్షముగా మారేటటువంటి సామర్థ్యం వుంది. ఆ సామర్థ్యాన్ని అది సూర్య





కిరణాల నుంచీ పొందుతుంది. అలాగే ప్రతి బీజములోని ప్రత్యేకతలు ఏ విధంగా మారవో, వేరే చెట్టు ఆ బీజం నుండి ఎలా రాదో - అలాగే ఓంకారం **అనే బీజం నుండి వచ్చే అ, ఉ, మ ల విస్తరణ కూడ మారదు.**

## దర్శించగల్గితే... మీరు సర్వజ్ఞులే :

కానీ మారినా, మారకపోయినా, మీకు కనిపించేటటువంటి ఈ కట్టడాలు, ఈ ఇటుక ముక్కలు ప్రతీదికూడా సూర్యకిరణమే. ఘనీభవించిన సూర్యకిణమే. గురువులయొక్క శరీరములుకూడా జ్ఞానముయొక్క మూర్తిభవించనటువంటి రూపాలే. కిరణాలు అనలేదు అక్కడ నేను. జ్ఞానభాస్కరుడు అంటాము అందుకే! జ్ఞానభాస్కరుడు అంటే సూర్యకిరణాలే! కాని, సూర్య కిరణాలలో వున్నటువంటి జ్ఞానము? ఆ తేడా గురువుల యొక్క శరీరాలకు, ప్రపంచంలో వున్నటువంటి మిగతా అన్ని శరీరాలకు వుంటుంది. అంతకంటే తేడా ఏమీ లేదు. అవీ సూర్యకిరణాలే, ఇవీ సూర్యకిరణాలే. కాని సూర్య కిరణాలు చూపించేటటువంటి వాటిని ఎన్ని మనం చూస్తాము? ఇప్పుడు అక్కడ గేటు వుంది. ఎన్ని పూచలు వున్నాయి గేటుకి? కనిపిస్తూనే వున్నాయిగా. కాని ఆ జ్ఞానము లేదు. ఎందుకు జ్ఞానము లేదు? గమనించలేదు. దర్శనము లేదు. దృష్టి లేదు. కానీ గురువు యొక్క దృష్టిలో ఇవన్నీ కనిపిస్తుంటాయి. 'ప్రజ్ఞాన ఘన' అందుచేత వాడు సర్వజ్ఞుడు అయిపోతాడు.

## ఇంద్రియాల సదుపయోగం గురుస్థాయికి తీసుకెళ్తుంది :

మీలో వున్నటువంటి ఇంద్రియాలను మీరు ఉపయోగించుకోగలిగితే, ఉపయోగించుకునేటటువంటి విధానము మీరు నేర్చుకోగలిగితే గురుస్థాయికి ఎదుగుతారు. వానిని ఉపయోగించుకునేటటువంటి విధానము మీకు తెలియాలీ అంటే **'నీవు' అనేటటువంటి చేతనత్వాన్ని** ముందు పక్కకి

*తప్పించాలి. ఆ చేతనత్వం వున్నంత వరకు నువ్వు, నీకు కావాల్సినటువంటి దాన్ని చూస్తావు తప్ప మిగతా వాటిని చూడవు.* చూద్దామనుకున్నా చూడలేవు. అసంభవం అది. అందుకోసమే 'అహంకారం' వుండకూడదు అనేది. కాని 'అహంకారం' నాకు లేదు మాష్టారు అన్నావనుకో! 'నాకు' అన్నది పడిపోయిందిగా! నువ్వు వున్నావు కదా! చెప్పున్నావు కదా! లేదని. నీకు **అహంకారం లేదు అన్న దానికి నిదర్శనం బయటివాళ్ల నుంచి వస్తుంది** తప్ప నువ్వు దాన్ని చెప్పుకోలేవు.

## గురువుల స్థితికి ఎదగడమే మన లక్ష్యం :

నీకు జ్ఞానము, లోపల ఉత్పత్తి అయిన బిందువుగా వుంది. అక్కడే భారతీయ ఆధ్యాత్మికత సర్వనాశమైపోయింది. ప్రతీవాడు చెప్పేవాడే "నాకు అహంకారం లేదు" అని. నా గురువు ఏమి చెప్తే అది జరుగుతుంది. గురువు ఏమి చెప్తే అది జరుగుతుంది అంటే మీరు ఏమి అంటున్నారో అర్థం అయిందా? ఖచ్చితంగా గురువుకు ఏమి కావాలో, అతను ఏ ఉద్దేశముతో మీచేత ఆ పని చేయిస్తున్నాడో మీకు తెలుసా? మరి ఎందుకా మాటలు? కాని ఆ మాటలు ఎందుకు అనమంటాము. అది మన లక్ష్యం. మనము ఆ స్థితికి ఎదగగలగాలి. కాని నువ్వు ఆ మాట అంటున్నప్పుడే నీకు తెలిసి పోయింది. గురువు నీ ద్వారా ఏ పని చేయించదల్చుకున్నాడో నీకు తెలీటం లేదూ?! చేయిస్తున్నాడు గురువు. చేయించుకోగలడు. గురువు యొక్క గొప్పతనం ఏమిటంటే పనికిరాని వాడిచేత కూడా చేయించేస్తాడు.

## నమ్మని వారి ద్వారా గురువుల పని తేలికగా అవుతుంది :

*అసలు నమ్మని వాడిచేత చేయించడం గురువులకు చాలా తేలిక.* నమ్మినవాళ్ళతో చేయించటం చాలా కష్టం. మీకే అర్థం అవుతుంది ఆ logic.





ఎందుచేత? *నమ్మనివాడికి, వాడి ద్వారా గురువు చేయిస్తున్నాడు - అని తెలీదు కనుక వాడ కొచ్చేటటువంటి ప్రతి హావభావాలు, వాడి కొచ్చేటటువంటి ఈర్ష్యలు, ద్వేషాలు అన్నిటికి 'నేనే' కారణం అనుకుంటూ వుంటాడు.* హాయిగా దాన్ని గురువు ఉత్తేజపరుస్తూ వుంటాడు. వాడి ద్వారా గురువు ఏమి సాధించదలుచు కున్నాడో అది సాధించేస్తాడు. శిష్యుల ద్వారా సాధించదలుచుకుంటే మాత్రము ఆ శిష్యుడు తపస్సు చేస్తే గాని సాధించలేడు. రావణాసురుడు ఎప్పుడూ కూడా ఏ పనినైనా ఆ భగవంతుడి వల్ల జరిగింది అని అనడు. వాడికి వరాలు ఎవడివల్ల వచ్చాయి? బ్రహ్మదేవుడు వరాలు ఇవ్వకపోతే వాడికేమీ లేదు. అయినా వాడు ఏమి అంటాడు? నేను తపస్సు చేశాను గనుక వచ్చింది అంటాడు. అంటే వీడు తపస్సు చేసుకోవడం ఎందుకు? కనీసం ఒక పదివేల సంవత్సరాలు తపస్సుచేస్తే ఓ రెండు, మూడు నిముషాలు శూన్యం అవుతాడు. బ్రహ్మ ప్రత్యక్షమైన రెండు మూడు నిమిషాలలో - ఏది అడిగితే అది ఇచ్చేస్తాడు.

## నీవు శూన్యం అయిపోతే :

కానీ *నువ్వు ఇప్పుడే శూన్యం అయిపోతే? 'పరమేవ్యోమన్' లో వున్నటు వంటి సకల దేవతా శక్తులు నీకు అధీనం అయిపోతాయి.* ఆధ్యాత్మికతలో వున్నటువంటి ఈ చిన్న సులువు మీకు అవగాహన అయితే చాలు. మీకోసం ఏ దేవతాశక్తీ పని చెయ్యదు. దేవతాశక్తికి ఇదే పనా?! అసలు నువ్వు వున్నావని కూడా తెలీదు దేవతా శక్తికి. వాయుదేవుడు వున్నాడు, నీకోసం వీస్తున్నాడా ఏమిటి? వాయుదేవుడు నీకోసం ఏం లేదు. నువ్వు, ఈ మానవజాతి సమస్తం ఏదో ఒక కారణం వల్ల నాశనమైపోయింది అనుకోండి. మానవ శరీరాలు లేవు. వాయువు వుంటుందా? వుండదా? హాయిగా వుంటుంది. ఇంకా Pure గా వుంటుంది. ఎందుచేతనంటే ఈ వాతావరణ కాలుష్యం అనే గందరగోళం మనిషే చేస్తున్నాడు. ఇంకెవడూ చెయ్యటంలేదు. ఇంకే ప్రాణీ చెయ్యటంలేదు.

## వాయువు హాయిగా గాలి పీల్చుకునే పరిస్థితి :

అందుచేత నా ఉద్దేశం - మానవజాతి భూమిమీద నుంచి ఎగిరిపోతే, మొట్టమొదట హాయిగా గాలిపీల్చుకునే వాడు వాయుదేవుడే. వాయువు మనకోసం లేదు కదా! అది అర్థం అవుతుంది కదా! కానీ నువ్వు ఏమని ప్రార్థిస్తున్నావు? **"నువ్వు నాకు ఈ పని చెయ్యి"** అని. ఎందుకు చేస్తాడు?

## దేవతా శక్తుల నియమాలు తెలుసుకోండి :

మీరు నేర్చుకోవాల్సింది ఏమిటి అంటే - ***ఆ దేశకాల పరిస్థితుల బట్టి బ్రహ్మ యొక్క ఒకరోజులో, దేవతాశక్తులకు ఒక విశేషమైనటువంటి బాధ్యత అప్పచెప్పబడింది.*** ఆ బాధ్యత ప్రకారమే అవి ప్రవర్తిస్తూ వుంటాయి. వాయువు దాని పని అది చేసుకుంటూ పోతుంది. జలం దాని పని అది చేసుకుంటూ పోతుంది. అగ్ని దాని పని అది చేసుకుంటూ పోతుంది. పృథ్వి దాని పని అది చేసుకుంటూ పోతుంది. ఆకాశము దాని పని అది చేసుకుంటూ పోతుంది. నువ్వు ఏమి చెయ్యగలవు? వాటి నియమాలను అర్థం చేసుకో గలవు. ఆకాశతత్త్వం యొక్క నియమం ఇది; వాయుతత్త్వ నియమం ఇది; జలతత్త్వం యొక్క నియమం ఇది; అగ్నితత్త్వం యొక్క నియమం ఇది; పృథ్వీతత్త్వం యొక్క నియమం ఇది. ఈ పంచతత్త్వాల యొక్క నియమాల్ని మీరు అర్థం చేసుకోగలరు, సాంఖ్యయోగములో. మీరీ నియమాలనర్థం చేసుకుంటే ఏమవుతారు? శాస్త్రవేత్తలు ఇప్పుడు చేస్తున్నట్లే. విద్యుత్తు యొక్క ముఖ్య నియమాలు వాళ్ళకి అర్థం అయిపోయాయి ఏమి చేస్తున్నారు? ఆ నియమానికి అనుగుణ్యంగా ప్రవర్తిస్తున్నారు. T.V. లు వస్తున్నాయి. కంప్యూటర్‌లు వస్తున్నాయి. V.C.R. లు వస్తున్నాయి, Tape Recorder లు వస్తున్నాయి.





## 'మ' అక్షర ప్రాముఖ్యం :

ఇదంతా దేనివల్ల వస్తున్నాయి. నీ ఇష్టం వచ్చినట్లు విద్యుత్తు ప్రవహించదు. విద్యుత్ ఎలా ప్రవహిస్తుంది? దానికోసం విశేషమైనటువంటి నియమాలు వున్నాయి. ***"విద్యుత్ సౌదామినీ యథా"*** ఆ మంత్రం అందుకు చేయించేది. విద్యుచ్ఛక్తి యొక్క సరైన అవగాహన మీకు వస్తే మీరుండరు. మీ కండరాలలో ఒక నరముకు ఇంకొక నరముకు మధ్య Correct గా 'మ' Shape లో ఒకటి వుంటుంది. మీరు ఎలా చెప్పినా వింటుంటే రెండు నిలువు గీతలు, రెండు అడ్డగీతలు 'మ' అనే అక్షరం ఏర్పడుతుంది. సంస్కృత భాషలో. అది విద్యుత్తే. Cell అది ఎలాగ మారుతుంది అన్న రహస్యము. 'మ' అనే అక్షరంతో చెప్పేసి నువ్వు ఏమి చెప్పినా, చివర మకారం వచ్చేటట్లు చేస్తారు. అ,ఉ,మ. ఓం, రామ్. 'మ' **'మ' అనే అక్షరంలో ఎప్పుడు నువ్వు లయమవుతావో ఆ బిందువులో పడతావు.**

## శరీరంలో వున్న ఖాళీ (Gap) :

శూన్యం గురించి చెప్తూ ఇదంతా చెప్తున్నాను నేను. అందుచేత మన మానవ శరీరాలలో జ్ఞానతంతువుల ద్వారా (nerves) ఏదైనా ఒక సందేశము బుర్రలోకి వెళ్ళాలి అన్నా, మళ్ళీ తిరగి రావాలి అన్నా నరములు, వాటి మధ్య మళ్ళీ 'ఖాళీ' (gap) వుంటుంది. ఆ ఖాళీ లేదనుకోండి. మీకు నరాలనెప్పి వస్తుంది. కలిసిపోయి ఏదో కారణం వల్ల short circuit వల్ల అయ్యింది అనుకోండి. మీ శరీరంలోని అవయవంబట్టి, అక్కడ నరాల చిక్కదనంబట్టి శరీరం రకరకాల రోగాలకు గురి అవుతుంది. ఆ gap correct గా వుందనుకోండి, వుండవలసిన gap. సందేశాలు పైకి వెళ్తూ వుంటాయి, క్రిందికి వస్తూ వుంటాయి. అందుచేత మానవ శరీరములో మన శరీరాలలో కూడ

ఆ జ్ఞానేంద్రియాలకు కర్మేంద్రియాలకు మధ్య సమన్వయము రావటానికి కూడా 'పరమేవ్యోమన్' కావాలి.

### ధ్యానంలో జ్ఞానం ఇచ్చిపుచ్చుకోవడం జరగాలి :

ఖాళీ ప్రదేశం కావాలి. ఖాళీ ప్రదేశంలో ఏమీ లేదక్కడ. ఖాళీగా వుంటుంది అంతే. ***కాని ఆ ఖాళీ వుండడం వల్లనే జ్ఞానము ఇచ్చి పుచ్చుకోవడం జరుగుతుంది. అది ధ్యానంలో మీరు పట్టుకోవాలి.*** ఊరక మిమ్మల్ని కూర్చో మనడంలే. సర్వజ్ఞత్వం యొక్క బీజాలు అందులో వున్నాయి అని చెప్పటానికి కారణం అది.

### కళ్ళు మూసుకుంటే ధ్యానం కాదు :

భారతదేశంలో ఏమి జరిగింది? **కళ్ళుమూసుకుని కూర్చోవడమే ధ్యానం అయిపోయింది.** నువ్వు ఏమి చేస్తున్నావు. ధ్యానం చేస్తున్నావు. కోటేశ్వర రావు, నేను ఒక రూమ్‌లో వుండేవాళ్ళం హాస్టల్‌లో. చాలా శుభ్రంగా వుంచు కునేవాడు ప్రతి వస్తువు. అందుకని ఇప్పటకీ గుర్తు. చిన్న పెన్సిల్ ముక్క కూడా, విరిగిపోయిన ముక్క కూడా చాలా జాగ్రత్తగా పెట్టేవాడు. ఎందుకో ఒకరోజు class suspend అయింది. ఆ రోజు మధ్యాహ్నం వచ్చేసా తొందరగా నేను రూమ్‌కి. కోటేశ్వరరావు ముసుగువేసుకొని పడుకుని వున్నాడు. ఏమయ్యా నిద్రపోతున్నావా అని అడిగాను. అవును. అన్నాడు. భలే నవ్వొచ్చింది నాకు. వాడూ నవ్వుకున్నాడు తర్వాత. నిద్రపోతున్నవాడు చెప్పగలడా నిద్రపోతు న్నానని? ***ధ్యానం చేస్తున్నవాడు నేను ధ్యానస్థితిలో వున్నాను అని చెప్తాడు అనుకోండి. అలాగే వుంటుంది.***

### ధ్యానంలో నీవు శూన్యం అవుతావు :

***మీకు ధ్యాన స్థితిలో ఏమీ తెలీదు. ధ్యాన స్థితిలోంచి బయటికి వచ్చాక మాత్రమే మీకు తెలుస్తుంది.*** అందుకే శమీకుడి మెడలో చనిపోయిన పామును





వేస్తే శమీకుడికి ఏమీ తెలియదు. ఎవడు ఏది వేసాడో అప్పుడు తెలియదు. ఎవడు ఏది వేసాడో అప్పుడు తెలీదు, తర్వాత తెలుస్తుంది. మామూలుగా, నిద్ర లేచిన వాడికి మాత్రం తెలీదు. ఎవడో వేశాడు అనుకుంటాడు. కాని **ధ్యానస్థితిలో వున్నటువంటి వాడికి తెలుస్తుంది. కాని *ధ్యానస్థితిలో నువ్వు నిజం గానే శూన్యం అయిపోతావు*** గుర్తుంచుకో. నువ్వు నిజంగానే శూన్యం అయి పోతావు. నిజంగానే అక్షరాలా. దీనికి పెద్ద నిదర్శనం ఏమిటంటే ధ్యాన స్థితిలో వున్నటువంటి అనేక పెద్ద యోగులను ఫోటోలు తీశారు. ఫోటోలు రావు - వారు అనుకుంటే తప్ప. వాళ్ళు నవ్వుతూ మాట్లాడుతూ వుండొచ్చు. దీనికి పెద్ద ఉదాహరణ లాహిరీ మహాశయ జీవిత చరిత్రలోనే వుంది. ఒక డాక్టర్ వస్తాడు. ఆయన బంధువు. నా నాడి చూడు అన్నాడు లాహిరి. మాట్లాడుతూనే వున్నాడు, ఏదీ నాడి లేదక్కడ. డాక్టరు ఖంగారు పడిపోయాడు. ఇంకొక ఫోటోగ్రాఫర్ వచ్చాడు. గ్రూపు ఫోటో తీస్తున్నాడు. ఈయన్ని మధ్యన కూర్చోపెట్టారు - లాహిరీ మహాశయుని. ఫోటో వచ్చింది కాని ఆయన స్థానంలో ఏమీ లేదు, అక్కడ శూన్యం. అప్పుడు బతిమాలుకున్నారు బాబు ఒకసారి నువ్వు పడు అని. సరే అప్పుడు ఆయన పడ్డాడు ఫోటోలో. నిజంగానే పడ్డాడు. అందుచేత ***నిజంగానే మీరు శూన్యస్థితిలోకి వెళ్తారు అదేం కథ కాదు.*** ఊహకాదు. ఫోటో చెప్తోంది కదా మీరు నిజంగా శూన్యంలో వుంటే ఏమవుతుందో.

### ఋషుల స్థితిని వర్ణించలేని భాష :

అందువల్ల ఇక్కడ తిరుగుతూ వున్నా ఋషులు మీకు కనిపించరు. అదృశ్యస్థితిలోకి వాళ్ళు వెళ్ళిపోతారు; కాదు. **వాళ్ళు అదృశ్యస్థితిలోనే వుంటారు.** మన భాషయొక్క దౌర్భాగ్యం ఏమిటి అంటే ఋషులయొక్క స్థితిని వర్ణించ లేదు. వాడు కనిపించడు. కనిపించదలచుకొన్న వాళ్ళకి తప్ప. ఎందుకంటే

అక్కడ ప్రత్యక్షమయిపోవడానికి కారణం వీళ్ళు ఇక్కడ నుంచి టికెట్ కొనుక్కు న్నట్టు జయ్‌మని ఆకాశగమనం చేసి ఏమీ వెళ్ళరు అక్కడికి. వాళ్ళు అక్కడే వుంటారు.

## "నేను" అన్నది పోతే పరమేవ్యోమన్ వస్తుంది :

ఇప్పుడు ఇక్కడ బొమ్మ కనిపిస్తుంది. మహేష్ యోగిది. ఇంకో T.V. అక్కడుంది. అంటే మహేష్‌యోగి అక్కడనుంచి వచ్చేసి అన్ని చోట్ల ప్రత్యక్ష మయిపోతున్నాడా? ఆకాశంలో వున్నటువంటి ఆ 'పరమేవ్యోమన్'లో వున్నటువంటి కణాలు-అక్కడెక్కడోవి ఇక్కడ మనం Two dimension లో చూసుకోగలుగుతున్నాం. బొమ్మని మనం Transmission లో చూసుకో గలుగుతున్నాం. బొమ్మ కూడ ఒక పదార్థమే కదా. మరి ఆ పదార్థాన్ని ఎందుకు Transmit చెయ్యిలేము? ఎందుకు చెయ్యలేము అంటే ఈ పదార్థములో నేను అనేటటువంటి భావన చచ్చిపోవడం లేదు. అదిపోతే, ఇదీ transmit అయిపోతుంది. **ధ్యానములో మిమ్మల్ని ఆ మహాశూన్యములోకి వెళ్ళమనేది అందుకు.** అది మీరు పొద్దున్న సాయంత్రం అలవాటు చేసుకోవాలి. '**సమర్థ సద్గురు స్పర్శ ధ్యానము**' ద్వారా ప్రతి ఒక్కరూ మహాశూన్యంలోనికి వెళ్ళగలరు. simple technique ఇదంతా కూడా! ఏ విధమయినటువంటి జ్ఞానమూ వుండాల్సినా పనిలేదు. ఏ భాషా జ్ఞానం అక్కరలేదు. చెప్పింది మీరు అర్థం చేసుకునే జ్ఞానం వుంటేచాలు. "పరమేవ్యోమన్" గురించి చెప్తూ చెప్తున్నాను. '**నేను**' అనేదే ***అడ్డంకు*** - ఆధ్యాత్మిక జగత్తులో.

***"నేను గొప్పవాడిని అయిపోవాలి, నేను పెద్ద సాధకుడిని అయిపోవాలి, 'నేను యోగిని అయిపోవాలి" అన్నావనుకో! నువ్వు గంగలో దిగుతావు.*** రావణాసురుడికంటే గొప్ప సాధకుడు మీకు ఎక్కడ లభిస్తాడు? వాల్మీకి





యొక్క రచన గురించి స్వయముగా బ్రహ్మ చెప్తాడు. '**యావచ్చంద్ర దివాకరో**' చంద్రుడు, సూర్యుడు వున్నంత వరకు కూడా నువ్వు వ్రాసినటువంటి రామా యణము వుంటుంది అన్నాడు. ఆ వాల్మీకి రావణాసురుడి గురించి ఏమి చెప్తాడు? 'నభూతో నభవిష్యతి.' ఈ రావణాసురుడులాంటి వాడు ఇదివరకు రాలేదు. అనేక కల్పాలలో, మళ్ళీ రాబోయే కల్పాలలో కూడ రాడు. ***అంత అద్భుతమైనటువంటి సాధకుడు కూడా 'లయం' కాలేకపోయాడు. ఎంచేత? ఆ "నేను" పోనందువల్ల.*** మీరు చాలా జాగ్రత్తగా అర్థంచేసుకోండి.

## నువ్వు లేకుండా పనులన్నీ జరగాలి :

గురువులయొక్క చరిత్రలో వారు వుండరు, వున్నట్లు మీకు భ్రమ కల్పిస్తుంది అది. అది మీ అహంకారము. మీకు ఆ భ్రమ కల్పిస్తారు గాని నిజంగా వారి ఉనికి వుండదు. మరి కనిపిస్తున్నారు కదా. అదే మరి మాయ అంటే. మాయ అంటే ఇదంతా లేదని కాదు. ఏది లేదో అది వుంది అనుకంటున్నావు. ***కళ్ళు మూసుకుని ఆ మహాశూన్యంలోకి వెళ్ళినటువంటి వ్యక్తి వున్న స్థలంలోనే వుండి అన్ని పనులు చెయ్యగలగాలి,*** కళ్ళు తెరిచి చేయగలగాలి. Practice (సాధన) అది. ఆ balance '***సమత్వం యోగ వుచ్యతే***'(నువ్వు) వుండకూడదు కాని పనులన్నీ జరగాలి. '**నువ్వు**' వుండకుండా జరిగేటటువంటి పనులన్నీ, మీకు చాలా ప్రీతికరంగా వుంటాయి. ఆట ఆడుతున్నవాడిని, మీరు ఆడుతున్నపుడు గమనించుకోండి, వాడు వుండడు. సినిమా చూస్తున్నపుడు నువ్వు వుండవు. సినిమా చూసిన తర్వాత నువ్వు వుంటావు comment చెయ్యటానికి. వాడు ఎన్ని తప్పులు చేశాడో పాపం అనటానికి. అంచేత ఆ మహాశూన్యస్థితిలో నువ్వు వుండవు కాని, ప్రపంచ మంతా వుంటుంది; జరుగుతున్నది అదే !...

## "నేను" పోగొట్టుకొంటేనే ఆధ్యాత్మిక జగత్తులోనికి ప్రవేశం :

నీ ఉనికిని ప్రపంచంలో ఒకసారి బేరీజు వేసుకుంటే మనం ఎంత తుచ్ఛులమో, ఎంత అల్పులమో అర్థం అవుతుంది. ప్రపంచంలో సూర్య మండలంలో మనం వున్నాము కదా! అది ఎంత విశాలమైనది? అందులో భూమి ఎంత? ఆ భూమిలో భారతదేశం ఎంత? ఆ భారతదేశంలో గుంటూరు ఎంత? ఆ గుంటూరులో వేణుగోపాల్‌నగర్ ఎంత? ఆ వేణుగోపాల్ నగర్‌లో ఈ సంస్కారమండపం ఎంత? అందులో నువ్వెంత? *'నేను' పోగొట్టుకోవాలి. అది పోనంతవరకూ కూడ ఆధ్యాత్మిక జగత్తులో మాత్రము మీకు ప్రవేశం వుండదు.* మీరు ఏమైనా చేసుకోండి. మీరు ఆధ్యాత్మికవేత్తలు కారు. మీరు అంతా రాక్షసులు అవుతారు అదే జరిగింది. అదే జరుగుతున్నది ఇప్పుడు కూడా. రాక్షసుగుణాలతో చాలామంది దైవీగుణాలు వున్నటువంటి వ్యక్తులుగా చలామణీ అవుతున్నారు. స్వార్థరహితమైనటువంటి ఒక కోరిక వున్నదా? నిజాయితీగా మీరు మిమ్మల్ని పరిశీలించుకోండి. మీరు ఏమి చేస్తున్నారు? *ఏది అయినా కూడా - 'నేనే' చేస్తున్నాను అని, అహంకారం ప్రదర్శిస్తున్నారు.*

## జ్ఞానం లేకుండా సేవ చేయలేరు :

'నేను' అనే భావం లేకపోతే నువ్వు పని చెయ్యలేవు తమాషా అది. ఎంతలాగా నువ్వు దాని మీద ఆధారపడిపోయావంటే నీ జీవితానికి కావల్సిన అనేకమైనవి ఎలా జరుగుతున్నాయో తెలియవు నీకు, అన్నం తింటున్నావు. రుచి నీకు తెలుస్తుంది. ఏది పనికి రాదో, ఏది నీ కొంపముంచుతుందో ఆ రుచి నీకు తెలుస్తుంది. కానీ గొంతుక దిగిన తర్వాత ఏమి అవుతుంది ఆహారం? ముక్కులోంచి శ్వాస వెళ్లిన తర్వాత వాయువు ఏమి అవుతోంది? ఏమి అవుతోంది అంటే అది అనేక పనులు చేస్తుంది కదా. మనం జీవించి





వుండడానికి కారణం శ్వాసే కదా. ఎంత మందికి తెలుసు శ్వాస ఏమి చేస్తుందో? డాక్టర్స్‌కి కూడా పూర్తిగా తెలుసా? పూర్తిగా తెలీదు. ఆరు నెలలు **ఒక యోగిని ఈ భూమి లోపల పాతేసి, దాన్ని సిమెంట్ చేసేసి పాతిపెట్టేస్తాము. మరి వాడు బతుకుతున్నాడు కదా!** అప్పుడు వాడిలో ఎక్కడ వుంది వాయువు?! ఏమీ తెలీదు మనకు. ఈ ఏమీ తెలీదు అనేదాంట్లో నేను మీకు చెప్పదల్చుకున్నది ఉంది. ఇవన్నీ వాటంతట అవే జరుగుతున్నప్పుడు, ఎందుకు మీకు పిచ్చి భ్రమ? మీరు జీవితాల్ని మార్చగలరా! ఖచ్చితంగా అద్భుతగులుతారు. **మీరు ఏది ఆలోచించి చేసినా తప్పే అవుతుంది. కారణం. జ్ఞానం లేదు కనుక.** తెలీదు కదా ఏమి జరుగుతుందో. "సేవచేస్తే చాలుగదా మాష్టారు ఈ పుస్తకాలు ఇవీ ఎందుకు?" అని ఇక్కడ ఎవరో అడిగారు. అడగటంలో తప్పులేదు గాని ఆ భ్రమలో మీరు వున్నారు. సేవా ఎలా చేస్తాం? జ్ఞానం లేకుండా. డయాబెటిస్ వుంది. ఎవరికో సేవ చేసేస్తున్నాము. వాడికి తీపి తినాలని వుంది. స్వీట్స్ పెట్టాం. వాడు కోమాలోకి వెళ్ళిపోతాడు. ఎందుకు వెళ్ళిపోయాడు కోమాలోకి. నువ్వు సేవ చేస్తున్నావు కదా! ఎందుకు వెళ్ళిపోయాడు అంటే జ్ఞానం లేదు. అలాగే అన్నిట్లోను. చెవులు ఎలా వింటున్నాయి? మనకి తెలీదు. శృతి.

## "నేను" అన్నది గుర్తుంటేనే చిక్కులు :

ఏది గుర్తుంచుకంటున్నామో మనకి తెలీదు. స్మృతి. గుర్తుంచుకోవలసినవి గుర్తుండవు. గుర్తు వుండకూడనివి భలే గుర్తుంటాయి. "శృతి, స్మృతి, పురాణానాం ఆలయం పరమాలయం" గురువు యొక్క లక్షణాలలో అది చెప్తుంటాము. ఇదంతా దేనివల్ల వచ్చింది? 'నేను' అనేది నీకు గుర్తుంది. నన్ను తిట్టాడు. నిన్ను ఎక్కడ తిట్టాడు వాడు? బుద్ధుడి దగ్గరికి ఒక వ్యక్తి వచ్చిడట, ఇంత లావు పుస్తకం తెచ్చుకుని. కూర్చోండి అన్నాడు. ఒక పేజీ

తర్వాత ఒక పేజీతీశాడు. ఒక పేజీ తర్వాత ఒక పేజీ రాసుకుంటూ వెళ్ళిపోయాడు. సాయంత్రం వరకు ఏంటి వ్రాశాడంటే తిట్లు... తిట్లు మర్చిపోతానేమో, తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టాలని. అంచేత తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టాలని పుస్తకంలో చదువుకొంటూ వెళ్ళాడు. బుద్ధుడు కూర్చునేవున్నాడు అక్కడ. మంచిదయ్యా! తర్వాత అన్నాడు బుద్ధుడు. ఏమయ్యా అంతా బాగానే వుంది. **నాకేదైనా వస్తువు ఇచ్చావనుకో, నేను తీసుకోకపోతే ఏమవుతుంది అన్నాడు.** ఏమవుతుంది నా దగ్గరే వుండిపోతుంది అన్నాడు వాడు. సరే ఇది నువ్వే తీసుకో అన్నాడు. అది అనలేకుండా వున్నాము మనము. ఎందుచేత? నువ్వు వున్నావు కనుక. ***బుద్ధుడు మహాశూన్యంలో వున్నాడు. కనుక నువ్వు తిట్టినా ఒక్కటే! తిట్టకున్నా ఒక్కటే అయ్యింది.*** నిర్ద్వంద్వో...

## ఏమీ ఉండనటువంటి స్థితిలోనే అన్నీ వున్నాయి :

ఈ ద్వంద్వాతీత స్థితిని మీరు నటిస్తారు. ఆధ్యాత్మిక జీవితంలో ఇది నటనగా మారిపోయింది. తాతగారు కాశీలో కోపం వదిలేసి వచ్చినట్లు. కథ తెలుసు కదా! నటనేగా! నువ్వు వదిలేసి వచ్చాక మళ్ళా ఎలా వస్తుంది నీ దగ్గరికి అది. మళ్ళీ కోపాలు ఎలా వస్తాయి? "మాష్టారూ! ఈ రోజునుంచి కోపం తెచ్చుకోను"... మరుక్షణం వాడి మీద వాడికే కోపం వస్తుంది. నేను ఆపుకోలేకపోయాను అని చెబుతాడు. మిగతాది తర్వాత చూద్దాం. ఇంకోడిని అనక్కరలేదు. ఇదంతా ఏ లక్షణాలు? ఆ మహాశూన్యం యొక్క లక్షణాలు. మహాశూన్యంలో ఏమీ వుండవు. కాని ***ఏమీ వుండనటువంటి స్థితిలో అన్నీ వున్నాయి.*** ఆ అన్నీ వున్నాయి అనడానికి నువ్వేమీ ఊహించక్కరలేదు. ఈ కర్రపుల్లలు, ఈ మైక్, నువ్వు, మీ శరీరాలు, ఈ పృథ్వీ గ్రహం ఎక్కడ వున్నారు? మహాశూన్యంలోనే వున్నారు. నువ్వేమైన ఊహించాలా? ఏంటి ఇది? కంటికి





కనిపిస్తుంది కదా! ఇవి శూన్యంలోనే వున్నాయి. ప్రోటాను, న్యూట్రాను, ఎలక్ట్రాను ఇవి అన్నీ ఎక్కడ వున్నాయి? శూన్యంలోనే వున్నాయి. కంటికి కనిపిస్తుంటే ఎదురుకుండా. దానికి మీరు కళ్ళుమూసుకుని సాధన చేసి అర్థం చేసుకోవాలి? ***ప్రపంచంలోని ప్రతీ పదార్థం కూడా మహాశూన్యంలో వున్నాయి.*** మహాశూన్యంలో లేనటువంటి పదార్థము పేరు చెప్పండి? చెప్పలేరు.

## నీకు అడ్డుతగిలేది ఒక్కటే :

ఒకడు సంగీతం నేర్చుకుంటూ స్వరాలు ఆలపిస్తున్నాడు. "రి" అంటుంటే అది ఏ స్థాయిలో వుందిట "ప" అనే స్థాయిలో వుంది. "రి" అనే స్థాయిలో లేదు. అలాగే మీరు మహాశూన్యస్థితిలోకి వెళ్ళలేకపోతున్నారు. ***మీ దృష్టి ఎప్పుడూ 'నేను' పైనే. గాయత్రీ మంత్రం జపం చేస్తున్నా 'నేనే'.*** 21 సార్లు ఓంకారం చేసినా 'నేనే'. అంతా 'నేనే'! 'నేనే'! 'నేనే'!. ***ఆ 'నేను' వున్నంతవరకు నువ్వు వెళ్ళలేవు. నీకు అడ్డుతగిలేది అది ఒక్కటే. మిగతావేవీ అడ్డుతగలవు.*** అందుకని నువ్వు చిన్నపిల్లవాడివలె అయిపో అన్నారు.'వలె'. చిన్న పిల్లవాడివి అయిపోతే ఇప్పుడున్న జ్ఞానం కూడా పోతుంది. ఇంక పరమజ్ఞానం ఎక్కడి నుంచి వస్తుంది?

## మహాశూన్యంలో వుండే చిన్నారులు :

చిన్న పిల్లలకు అహంకారం వుండదు. చితక్కొడతాము వాళ్ళని. ఒక్క చాక్లెట్ ముక్క ఇచ్చేసరికి మళ్ళీ ప్రేమిస్తారు. మనకు మంచి చెప్పటానికి ఒకమాట ఎవడైనా కోపంగా అంటే ఎలా ఫీల్ అవుతాం అదే... తేడా. ఆ చిన్నపిల్లల మానసిక స్థితి తెచ్చుకోండి. ఏమీ వుండదు. వాళ్ళకి. అందుకే అంత ముద్దు వస్తారు వాళ్ళు. ముద్దురావటానికి కారణం ఏమిటి అంటే, ఆ

మహాశూన్యస్థితే! అక్కడ, అంతా ఒక్కటే కనుక. అందరికంటే ప్రియమైన స్వరం ఏమిటో చెప్పాను కదా! మన స్వరాలే, అందరి పేర్లకంటే మంచి పేరేంటి అంటే 'నా' పేరే. అలాగే ఆ మహాశూన్యస్థితిలో వాళ్ళు వుంటారు. కనుక నిన్ను నువ్వు ఎలా ప్రేమించుకోగలుతున్నావో, అంత అద్భుతంగాను మనం పిల్లల్ని ప్రేమిస్తాము; కారణం అది. వాళ్ళు ఎలా వున్నా ప్రేమిస్తాం.

### అందరూ నిన్ను ప్రేమించాలంటే మహాశూన్యంలో ఉండు :

ఆ మహాశూన్యస్థితిలోకి నువ్వు వెళ్ళిపోయావు అనుకో. అందరూ నిన్ను ప్రేమిస్తారు. నువ్వు అందరి ద్వారా ప్రేమించబడతావు. అప్పుడు శత్రువులు వుండరు. నీపై ఆక్రమణ చేసే వాళ్ళు ఎవ్వరూ వుండరు. అందువల్ల ఈ గురువుల యొక్క జీవిత విధానంలో నువ్వు నేర్చుకోవలసినది ఆ చిన్న చిట్కా ఒక్కటే. తర్వాత ఈ జ్ఞానాలన్నీ అవసరమే. మీరు ఉపయోగించు కోదలచుకుంటే. కానీ ముందు ఆ మౌనంలోకి వెళ్ళగలగాలి మీరు.

### బాహ్యజీవనాన్ని అదుపులో పెట్టే ప్రయత్నం వదిలితేనే యోగజీవనం ప్రారంభం :

ఆ మౌనంలోకి వెళ్లడం అంటే ఏమిటో అర్థం అయింది కదా! ***మౌనంలోకి వెళ్ళిన తర్వాత 'నేను' అనేటటువంటి, ఆ అహంకార రహితమైనటువంటి స్థితిలో నువ్వు ఎలా వున్నావో - బయటికి వచ్చిన తర్వాత కూడా అదే స్థితిలో అన్ని పనులూ చేసుకో.*** అది నువ్వు చేస్తున్నావు ఇప్పుడు కూడా. నీకు చాలా విషయాలు తెలియవు. గోళ్ళు ఎలా పెరుగుతున్నాయో తెలియదు. నువ్వు పెంచుతున్నావా గోళ్ళని? ఎక్కడ పెరగరాదో అక్కడ పెరగడం లేదు. ఎక్కడ పెరగాలో అక్కడే పెరుగుతున్నాయి. అది ఎక్కడ వుండాలి అనే జ్ఞానం నీలో వుందా? ఆ జ్ఞానం నీకు తెలుసా? ఆ జ్ఞానం తెలీదుగా. మరి శరీరం దాని పనిని అది అద్భుతంగా చేసుకుంటూ వెళ్ళిపోతుంటే, మీరు





***ఎందుకు మీ బాహ్య జీవితాల్ని కంట్రోల్ చేసుకోవడానికి ప్రయత్నిస్తారు.*** మీది కాని. మీ పిల్లలది కాని కంట్రోల్ చెయ్యొద్దు. మీరు యోగ జీవిత విధానంలోకి రావాలంటే మొట్టమొదట మీరు ఇది నేర్చుకోవాలి.

### "ఏది జరిగినా మన మంచికే" అన్న భావన ముఖ్యం :

***దాన్నే మనం nature is always right అనేటటువంటి formula తో తెలుసుకోవటానికి ప్రయత్నం చేశాము.*** క్రొత్త విషయాలు ఏమీ చెప్పటంలేదు. ***ఏది జరిగితే అది కరెక్టు. ఎలా జరుగుతే అదే రైట్.*** మొట్ట మొదట ఈ భావన రావాలి మీకు. ప్రతి గురువు యొక్క జీవితంలోను మీకు అది కనిపిస్తుంది. వెంకయ్యస్వామిని ఒకడు చింతబరిక పెట్టి బాదే వాడు. రోజూ బాదేవాడు. ఈయన కుయ్యో, మొర్రో అని అరుస్తున్నా - వాడు కొడుతూ వుండేవాడు. ఈయన భరిస్తూ వుండేవాడు. చూసే వాళ్ళకు చాలా బాధగా వుండేది. ***ఎందుకయ్యా అలా జరుగుతుంది? అంటే 'దేవుడి లీల' అనేవాడు ఆయన. వెంకయ్యస్వామి అన్నమాట అది.*** మనమూ దేవుడి లీల అనే అంటాము. కాని లోపల మాత్రం ఒళ్ళు మండిపోతూ వుంటుంది. వాడు నన్ను కొడతాడా! అని. మనకే గనక అవకాశం దొరికితే వాడిని చెట్టుకు కట్టేసి మరీ కొడుతాం. వాడు చాలా బలవంతుడట. స్వామివారి శిష్యులకి కోపం వచ్చి అతగాణ్ణి గుడిలో పెట్టి తాళం వేసేవారు. ఇంకొకళ్ళని కొట్టడానికి బాగానే వుంటుందిగానీ, వాడి మీదకు వస్తే వాళ్ళకు భయమే. ఈ రౌడి కూడ అంతే. తలుపుకొట్టి నన్ను బయటపెట్టేయండి అంటే, వెంకయ్యస్వామి ఆ అరుపులు వినలేక తలుపులు తీసెయ్యండి అన్నాడు. తీసాక ఏమి చేసాడు? బయటికి వచ్చి మళ్ళీ చావగొట్టాడు వెంకయ్యస్వామిని. ఏమీ అనలేదు స్వామి.

## మీ కష్టాలు కష్టాలే కాదు :

మనకి చిన్న కష్టాలు వస్తాయి. *అసలు మీకు వచ్చేవి కష్టాలు కాదు. మీరు ఏర్పరచుకున్న కష్టాలే.* ఏమిటి? మా వాడికి ఇంజనీరింగ్‌లో సీటు రాలేదు. ఇంతా చేస్తే అది కష్టమో! అదృష్టమో మీకు తెలీటంలేదు. వస్తే ఆరు ఏళ్ళ వరకు మీరు booked. రాలేదు కనుక హాయిగా ఏ B.A.,లోనో చేర్పించేస్తారు. గొడవ వదిలిపోతుంది. ఆశ మీకు చాలా పెద్ద కష్టం. ఎంత పెద్ద కష్టమో! ఎంచేత నువ్వు వున్నావు కనుక. అది చెరిపేసుకోవడం ఎలా?

## నువ్వు వున్నావు అనే భ్రమ పోవాలంటే సమర్పణ చేసుకోవాలి :

నువ్వు నిజంగా లేవు. అదే మాయ అని చెప్పేది. *నిజంగా నువ్వు లేవు అక్కడ. కాని వున్నావు.* మరి ఎలా పోతుంది ఆ భ్రమ? అందుకే (foot notes regards 'bomma') సంస్కారమండపంలో ఉన్న బొమ్మ చూపించారు మాష్టారు.) అది నలుపు వైపు చూస్తే చెక్కిన స్థంభం కనబడుతుంది. తెలుపు చూస్తే రెండు మొహాలు ఎదురెదురుగా వున్నవి కన్పిస్తాయి. ఆ బొమ్మ ఉంది అక్కడ. ఎదురెదురుగా మొహాలు వున్నటువంటి ఆ బొమ్మ లేకపోతే, ఆ స్థంభంలా వున్నటువంటి బొమ్మ, నల్లగాను తెల్లగాను వున్నటువంటి బొమ్మ జాగ్రత్తగా దాన్ని గమనించుకోండి. ధ్యానంలో మీరు *ఈ శరీరమే నేను అనే మూర్ఖత్వాన్ని వదిలేసుకోవాలి.* ఎంత పిచ్చిగా వున్నామో మనము ఈ శరీరం నాది, అనుకుంటున్నాము. కాని దానికొచ్చిన ఏబాధైనా ఎందుకొచ్చిందో నీకు తెలీదు. ఏదీ తెలీదు. జలుబు చేసింది ఎందుకు చేసిందో తెలీదు. ఫలానా రోగం వచ్చింది ఎందుకు వచ్చిందో తెలీదు. మలేరియా కాని, టైఫాయిడ్ కాని వచ్చింది. రోగ కీటకము వల్ల వచ్చింది అని డాక్టర్లు అంటారు. మరి అందరికీ రావాలిగా. నీ ఒక్కడికే ఎందుకొచ్చింది ఇంట్లో. దానికి ఏమంటారు?





నీకు రోగనిరోధక శక్తి తక్కువ అని. ఎందుకు తక్కువ? కారణాలేమిటి;? తెలీదు. కాని అంతా నేనే చేస్తున్నాను. ఇదంతా తెలిని వాడివి నీ జీవిత విధానాన్ని నీవు ఎలా సవరించుకోగలవు? ఒకవేళ నువ్వు సవరించుకున్నా ఏమి చేస్తావు? తప్పే చేస్తావు. తెలీదు కనుక. వద్దు. ఏమి చేయమన్నాము! సమర్పణ. అందుకే *"ఓం ద్రాం శ్రీ కృష్ణ శ్యామ కమలనయన దత్తాత్రేయాయ శరణం మమ ద్రాం"* అంతకంటే చెయ్యగలిగేది ఏమీ లేదు.

## మీ కోసమే ఆనందంగా జీవించండి :

నువ్వు చెయ్యగలిగితే చెయ్యి, ఇంకో దారిలేదు నీకు. మరి చేస్తే అన్నీ కష్టాలు వస్తాయిగా?! ఇప్పుడు పెద్ద కష్టాలు రానట్టు. ఎంత పరమ మూర్ఖత్వం అంటే, నోట్లో పంచదార వేసకుంటే చేదుగా వుంది అన్నట్లు వుంటుంది. పంచదార వేసుకుంటే చేదుగా వుంది అంటే రోగాలు వున్నాయి అన్నమాట. గురువు తప్పుకాదది. *'సమర్పణ' చేసేసుకోండి. మరీ ప్రపంచం ఏమనుకుంటుంది? మీ ఇష్టం! ప్రపంచం కోసం జీవించదలుచుకున్నావో, నువ్వు ఆనందంగా జీవించదలచుకున్నావో?* అది నీ నిర్ణయాలు. పక్కింటి వాళ్ళు ఏమి అనుకుంటారు? భార్య ఏమి అనుకుంటుంది? భర్త ఏమి అనుకుం టాడు? పిల్లలు ఏమి అనుకుంటారు? వాళ్ళకోసం జీవిస్తే జీవించు. కాని వాళ్ళు ఎవ్వరూ నీకోసం జీవించరు. నువ్వు ఎవరేం అనుకుంటారో అని భయపడి సిగ్గుతో ఈ పనులు చెయ్యకు. వారు ఎవ్వరూ కూడా నీ కోసము పీసమెత్తు కూడా సహాయం చెయ్యరు.

## మీరు పట్టుకొని, గురువుని వదిలించమంటే...?

వాళ్ళేమనుకుంటారో అని ఇంత అద్భుతమైన అవకాశాన్ని మీరు వదిలేసుకుంటే దాన్ని 'ఖర్మ' అంటాము. మనము ఏమీ చెయ్యలేము. ఏమి

చేస్తాము? ***దానిని ఏ గురువూ పొగొట్టలేడు కూడా. గురువు చేతిలో ఏముంది? నువ్వే పట్టుకుని కూర్చున్నావు. నువ్వే వదిలేయాలి.*** చెప్తుంటాను కదా! శనగలు ఒక కుండలో వున్నాయట. శనగల్ని తీసుకోటానికి కోతి చేయి పెట్టింది. సన్నని మూతి వుంది. మామూలాగా చెయ్యి పెడితే బయటకు వచ్చేస్తుంది. కానీ శనగలు పట్టుకుని పిడికిలి బిగించిన చెయ్యి బయటికి రాదు. ఆలాగే మీరు కూడ. కాని గురువును ఏమి చెయ్యమంటారు? గురువుకు నిజంగా సమర్పణ చేసుకుంటే ఆ చేతిని కోసెయ్యవచ్చు ఆయన. పోతే పోయిందిలే ఒక్క చెయ్యేకదా పోయింది అని సంతోషించు. హా! చెయ్యిపోతే ఎట్లా? అనివార్య పరిస్థితులలో కాలు తీసేస్తాము, చెయ్యి తీసేస్తాము అని డాక్టర్లు చెబితే లక్షల రూపాయలు ఇచ్చి తీయించుకుంటాము కదా! డబ్బు ఖర్చుపెట్టి ఎలా చేయించుచుకుంటున్నారు ఎందుకు?

## పరమేవ్యోమన్ లోనికి వెళితే అన్నీ అర్ధమౌతాయి :

అలాగే గురువు, మీకు పనికిరాని బంధాలు, సబంధ బాంధవ్యాలు ఏవైనా తీసేసాడు అనుకోండి ఓ.కె. O.K. ampute చేశారని అనుకోండి. నువ్వు అనుకున్నా అనుకోకపోయినా జరిగేది అదే. గుర్తుంచుకోండి. ఏమీ మార్పురాదు. ***మీరు పరమేవ్యోమన్‌లోకి వెళ్ళి ఆ గురుస్థాయిలోకి వెడితేనే మీ జీవితాలలో జరుగవలసింది జరుగుతుంది తప్ప ఏమీ మార్పు చెయ్యలేరు. చేస్తున్నారనే*** భ్రమ. మేము చాలా జపం చేసేస్తున్నాము. గురుదేవుల దగ్గరికి ఒక వ్యక్తి వచ్చి "మావాడు ఏడు రోజుల నుంచి గాయత్రీ మంత్రం నిరంతరం చేసేస్తున్నాడు సార్" అన్నాడు. "వాడికి పిచ్చి పట్టింది. జపాన్ని ఆపండి" అన్నారు గురువు గారు. మీ శక్తితో మీరు చెయ్యలేరు అది. ***అనేకమంది జపం చేసుకునేటటువంటి ఆ శరీరధారులు ఒక్కొక్కసారి మన మీద అవహిస్తారు,***





వాళ్ళకి శరీరాలు లేవు కనుక. అప్పుడు మీరు అద్భుతమైనటువంటి ఈ సాధనలన్నీ చేసేసుకోగలుగుతారు. మీ అంతట మీరు చేసుకోలేరు. కానీ ఇదంతా చెప్పాననుకోండి. మీకు ప్రతీదీ అనుమానం వస్తుంది. అదే మాయ అంటే. అంచేత చెప్పాను ఇదంతా... వద్దు బాబు **మీరు ఆ పరమేవ్యోమన్‌లోకి వెళ్ళిపోతే అన్నీ అర్థమైపోతాయి** లేకపోతే ఏమీ తెలీదు మీకు.

## ఏమీ తెలియదు అని తెలియటం మౌనంలో ప్రవేశానికి నాంది :

మీకు ఇవంతా ఏమీ తెలీటం లేదు. మీ శరీరం గురించే మీకు తెలీటం లేదు మొర్రో అని నేను చెప్తుంటే ఇదంతా ఎందుకు? అసలు ఈ దోమ ఎలా పెరుగుతుందో మీకు తెలీదు. పెరుగుతోందని తెలుసుకదా. అలాగే కన్ను ఎలా చూస్తుందో తెలియదు. చూస్తుంది కదా! అదీ ముందు తెలుసుకోండి. ఆ పరమ మౌనస్థితికి నాందిగా చెప్తున్నాను. మీకు అర్థం అయిపోతే ఈ క్షణంలోనే మీరు మౌనంలోకి వెళ్ళిపోవచ్చు. అక్కడికి వెళ్ళిపోత నాకు సుఖం వస్తుందా? ఈ ప్రశ్న ఎంత సిల్లీగా ఉందో అర్థం అయిందా? నువ్వు మళ్ళా వచ్చేస్తే ఎట్లా? నువ్వు శూన్యంలోకి వెళ్ళిపో. మరి వెళ్ళిపోయిన తరువాత ఏమి చెయ్యాలి?

## మౌనశక్తి కంటే నాకు ఎక్కువ తెలుసు అనవద్దు :

నీ శరీరంలో గుండె ఒక్కసారి కొట్టుకుంటే 6000 మైళ్ళు రక్త ప్రసరణ జరుగుతుందట. మన శరీరంలో ఉన్నటువంటి డ్రైనేజీయే! రక్తనాళికలంటే. అంతకంటే పెద్ద గొప్పవి ఏమీ కావు. ఈ మున్సిపాలిటి వ్యవస్థ ఎంత గొప్పది అంటే 6 వేల మైళ్ళు మించి వుంటుందట. శరీరం ఒక కేజి పెరిగితే రక్తనాళిక ఒక్కొక్క కిలో మీటర్ పెరుగుతుంది. ఈ మున్సిపాలిటిలో. అది ఆటోమేటిక్‌గా ఏర్పడిపోతుంది. నగరంలోని మున్సిపాలిటీలలోలాగా ఓ అప్లికేషన్ పెట్టు

కొనటం; దాన్ని శాంక్షన్ చేయిచటం లాంటివి ఏమీ చెయ్యక్కర్లేదు. బరువు తగ్గించుకున్నారనుకోండి అది కూడా ఆటోమేటిక్‌గా తగ్గుతుంది. మన డ్రైనేజ్ వ్యవస్థ చేస్తున్నటువంటిది ఈ అద్భుతమైనటువంటి వ్యవస్థ మీ జీవితాన్ని సవరించలేదా? మరి సవరించటం లేదే? మీరు సవరించనిస్తేగా? మీరు సవరించనివ్వాలి దాన్ని. దానికి వదిలేయాలి. ***దానికంటే నాకు ఎక్కువ తెలుసు అనద్దు.***

మనము వేసుకున్నటువంటి మూసను బట్టి శరీరం ఉంటుంది. ఏ ఉద్దేశముతో జీవాత్మ ఈ విధమైన శరీరాన్ని ఎన్నుకుందో? ఆ ఉద్దేశాన్ని బట్టి కదా శరీరం వచ్చింది. అది తెలీక కొట్టుకుంటాము ఇక్కడ.

## మౌనము యొక్క ఉద్దేశం గ్రహించండి :

ఒక నాపరాయివేసి ఒక తడిక వేస్తే, ఒకటి, రెండు గంటలలో ఇల్లు రెడీ అయిపోతుంది. కాదనలేవు. మూడు అంతస్తుల భవంతి కట్టాలంటే ఒక రోజులో ఎలా కుదురుతుంది అది? ఓ అయిదారు నెలలపాటు ఆ సిమెంట్‌లోను, మట్టిలోను, ఇసుకలోను జీవించాలి. ***ఆ 'అనామకుడు' ఏ ఉద్దేశంతో ఈ శరీరం నిర్మించుకున్నాడో మనకి తెలిస్తే, దానికి తగినట్లు మారిపోతూ వుంటాము.*** నిన్ను ఇక్కడ ఉంచవచ్చు. ఉంచకపోవచ్చు. అమ్మో ఇక్కడ ఉంచండి? అలా అనుకుంటే తప్పే. మనకు తెలీదు ఎక్కడ ఉండాలో ఎక్కడ ఉండకూడదో. ఆ సమర్పణ భావాన్ని తెచ్చుకోండి.

## సమర్పణలేని వ్యక్తి గురువుకు పనికిరాడు :

***ప్రతీ గురువుయొక్క చరిత్రలోనూ ఈ సమర్పణ చాలా ప్రముఖపాత్ర వహిస్తుంది. సమర్పణ లేనటువంటి వ్యక్తికి గురువు లేడు.*** గురువుకి పనికిరాడు. వాడు సమస్యలు సృష్టించగల రాక్షసుడు కాగలడు. ఆధ్యాత్మిక జగత్తులోకి





రాలేడు. అందువల్లే ఋషులందరూ కూడా ఎప్పుడూ యుద్ధం చేసినట్టులేరు. ఏ ఋషి యుద్ధం చేశాడు? కాని ఏం చేస్తారు వారు? వాళ్ళమీదకి ఎవరైనా ఆక్రమణకి వస్తే రక్షించుకుంటూ ఉంటారు. వశిష్ఠుడిమీద విశ్వామిత్రుడు ఆక్రమణ చేస్తే రక్షించుకున్నాడు. ఎందుకు రక్షించుకున్నాడంటే, ఒక పరమ స్వార్థ పరుడైనటువంటి రాజు విశ్వామిత్రుడిగా మారాడు. అందుకు రక్షించుకున్నాడు. వాడికి ఆ ఆధ్యాత్మికశక్తి తెలిస్తే వాడు మారతాడు అని వశిష్ఠుడికి తెలుసు.

## ఆధ్యాత్మిక జగత్తులో పెరుగుదల వుంటే చమత్కారాలు జరగవు :

మరి మాకు కూడా ఆ శక్తి చూపిస్తే మారిపోతాము. గురుచరిత్రలో, ఎన్నో రకాల మహిమలు చేసి చూపించినా నువ్వు మారకపోతే నేనే చేస్తే మాత్రం ఏమి మారతావు? చేస్తేనే మారతాను అంటే నువ్వు మారవు అని అర్థం అయిపోతుందిగా. తప్పు ఎక్కడ జరిగిందో అర్థం అవుతోందా? నాకు జరగలేదుగా. నీకు జరగదు ***ఆధ్యాత్మిక జగత్తులో మీకు భవితవ్యత ఉంటే. ఆధ్యాత్మిక జగత్తులో మీకు ఎదుగుదల పొందగలిగేటటువంటి భవితవ్యత ఉంటే మీ జీవితాల్లో చమత్కారాలు జరగవు.*** జరుగుతే నీకు జరిగిందని జీవితాంతం గుర్తుండిపోతుంది. ఈ జన్మలో ఆధ్యాత్మిక జగత్తులోకి రావు. చమత్కారాలు సైలెంట్‌గా జరిగిపోతాయి.

అంచేత ***జరిగే చమత్కారాలు చాలా సైలెంట్‌గా జరుగుతాయి.*** మీకు ***తెలియనివ్వరు గురువులు.*** ఎక్కడ జరిగిందో చమత్కారం. ఎక్కడ దాన్ని ఆపేశారో తెలీదు. జరగబోయేది తెలియకూడదు. తెలిస్తే? గురువు నాకు ఎంతో సహాయం చేశాడు అన్న, చమత్కారం గుర్తు ఉన్నంత వరకు నువ్వు ఉంటావుగా. నువ్వు ఉన్నంత వరకు నువ్వు గురువుకు ఎందుకూ పనికిరావు.

## పరిపూర్ణ సమర్పణ ఉంటే - నీకు, నీ గురువుకు తేడా ఉండదు :

ఈ 'పరమేవ్యోమన్' - 'సమర్పణ' గురించి చెప్తున్నాను నేను. చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. చాలా కీలకమైనటువంటి అంశం ఇది. ఇది మీకు అర్థం అయిపోతే ఈ క్షణం నుంచి, నీకు నీ గురువుకూ తేడా లేదు. తేడా ఉండదు. సమర్పణ చేసుకున్నటువంటి వాడికి ఈ - రాముడు హనుమంతుడు - యుద్ధంలో ఎవరు గెలుస్తారు. హనుమంతుడు గెలుస్తాడు. ఎందుకు గెలిచాడు అన్న మీమాంస ఉండదు. నీ మీద నువ్వు ఎలా గెలవగలవు? నీ మీద నువ్వు బాణాలు వేసుకోవుగా. పరిపూర్ణమైన సమర్పణ ఎప్పుడైతే చేసుకున్నాడో, హనుమంతుడు లేదు అక్కడ. ఎవడున్నాడు? ఉన్నవాడు రాముడు ఒక్కడే. కృష్ణార్జున యుద్ధంలో కూడా అంతే. పరిపూర్ణ సమర్పణ ఎప్పుడైతే ఉంటుందో - నీకు నీ గురువుకు తేడా ఉండదు.

## గురువు యొక్క సర్వ సమర్థతపై నమ్మకముంచు :

***గురువు యొక్క సర్వసమర్థత మీద నమ్మకం ఉంటే చూస్తూ ఉండు జరిగేది. అది అలవాటు అవ్వాలి.*** అంతే తప్ప, నీ కిష్టం వచ్చినట్లు జరిగితే గురువు చాలా మంచివాడు. కాని చాలాసార్లు మీకిష్టం వచ్చినట్లే చేస్తాడు. పిల్లలకి ఇష్టం వచ్చినట్లే పెద్దవాళ్ళు పనిచేస్తూ ఉంటారు. ఎంతవరకు? ఆ పని పిల్లలకు హాని కలుగుచెయ్యదు అని నమ్మకం ఉన్నంత వరకు. గుఱ్ఱం అయిపొమ్మంటే గుఱ్ఱం అయిపోతాడు. నెత్తిమీద ఎత్తుకు తిప్పమంటే నెత్తి మీద ఎత్తుకు తిప్పుతాడు. కాని స్కూలుకు వెళ్ళనంటే చావగొట్టి చెవులు మూస్తాడు. అలాగే గురువులు కూడా మీకు తాయిలాలు ఇస్తూ ఉంటారు. ఎంత వరకు? ఆ తాయిలాలు మీ జీవితాలలో మీ యొక్క అభివృద్ధికి అడ్డుతగలవు అనుకున్నంతవరకు. అడ్డుతగులుతాయి అనుకుంటే





గ్యారంటీగా ఇవ్వడు. ఇదేంటి రోజూ ఇస్తున్నాడే చాక్లెట్. ఇవ్వాళ ఎందుకు ఇవ్వలేదు? అంటే నువ్వు నాశనం అయిపోతావు కనుక. అంచేత ***ఎప్పుడు మీకు ఈ విధమైనటువంటి సహాయ సహకారాలు అందించాలో కూడా గురువుకి బాగా తెలుసు.*** మరైతే నేను ఏదైనా అడగొచ్చా. అడగకూడదా? హాయిగా అడుగు. ఇస్తే ఇస్తాడు ఇవ్వకపోతే ఇవ్వడు.

## గురుచరిత్రల పారాయణ ఫలించాలంటే సమర్పణ ఒక్కటే మార్గం :

అడిగే ప్రవృత్తి ఎంత వరకు ఉంటుంది నీలో? నువ్వు ఉన్నంత వరకు. నువ్వే లేకపోతే ఎవడ్ని అడుగుతాడు? ఆ మానసిక స్థితి ఎప్పుడయితే మనం తెచ్చుకోగలుగుతామో, ఈ గురుచరిత్రల యొక్క పారాయణ ఫలిస్తుంది. మరి ***సమర్పణ ఎంత సేపటిలో చెయ్యాలి? తక్షణమే.*** సమర్పణ చెయ్యటానికి కూడా ముహూర్తాలు కావాలా ఏంటి? వదులుకోడు. చెప్పానుగా కర్ణుడి కథ. దానం చెయ్యాలి. "ఈ బంగారపు గుట్ట నేను దానం చేస్తున్నాను అన్నాడు" అర్జునుడు. బంగారం చాలా బరువు కదా! అందులో పూర్వకాలం నాణాలు అవి. శ్రీ కృష్ణుడు తయారు చేసినటువంటి నాణాలు ఎంత బరువో పాపం. అర్జునుడు దానం చేస్తూనే వున్నాడు. రాశి తరగలేదు. కర్ణుడు వచ్చాడు. తాను ముట్టుకోనుకూడా ముట్టుకోకుండానే ఆ బంగారు రాశిని ఒకరికి తక్షణమే దానం చేసాడు. దాని వైపు చూడను కూడా చూడలేదు.

## నువ్వు చచ్చాక కూడా నువ్వు ఉండాలనే అహంకారం పోవాలి :

ఆ మానసిక స్థితి అవగాహన చేసుకోండి ఎవరికి వాళ్ళు. మళ్ళీ ***నేను ఫలానా దానం చేశాను అని శిలాశాసనం వేసి ఉంటే నువ్వు చచ్చాక కూడా నువ్వు ఉన్నావన్నమాట. ఈ అహంకారం పోదు.*** ఎలా పోతుంది? పిచ్చి వదులుకోరా బాబు ఈ క్షణం నుంచే అంటుంటే, నువ్వేమి చేస్తున్నావు? ఆ

రాయి ముక్క ఉన్నంత వరకు ఫలానా వాడు, ఫలానా పనికి ఎంత ఇచ్చాడంటే, ఆ రూపాయి పావలా ఇచ్చిన వాళ్ళందరి పేర్లు చెక్కాలంటే?! మంచిదే ఈ మూర్ఖత్వం అర్థం అవుతున్నదా. నువ్వు లేవు అంటే. నేను ఇచ్చాను అంటావేంటి మళ్ళా.

**మహాశూన్యపు అనుగ్రహ ఆశీర్వాదాలు :**

అదీ అసలైన ఆధ్యాత్మికత. మనం గురుచరిత్రల నుండి దాన్ని ప్రోది చేసుకుంటున్నాము. ఈ జ్ఞానము ఉన్నటువంటి ప్రజ్ఞాన ఘనులు గురుమూర్తులు. అందువల్ల గురువులు లేరక్కడ; గురువుల శరీరాలు లేవక్కడ; కిరణాలే ఉన్నాయి. అనంత మహాశూన్యం నుంచే ప్రతీ పదార్థం ఏర్పడుతుంది. లయమవుతుంది.

**"అజోపిసన్ అవ్యయాత్మా భూతానా మీశ్వరోపిసన్ ।**
**ప్రకృతిం స్వా మధిష్ఠాయ సంభవామి ఆత్మమాయయా ॥**

అనే చేతనత్వమీ **'శూన్యం'**

ఈ తేడా పదార్థంలోను, అంటే "పదము" నుంచీ పదార్థము మరియు మహాగురువుల శరీరాలు కూడా ఏర్పడుతున్నాయి. దీనిని అర్థం చేసుకోండి.

**అఖండమండలాకారం వ్యాప్తం ఏన చరాచరం ।...**
**యత్పదం దర్శితం ఏన తస్మై శ్రీ గురువేనమః ॥**

అనబడే గురువుల యొక్క శరీరాలలోను అర్థం చేసుకోండి. ఆ మహాశూన్యం యొక్క అనుగ్రహ ఆశీర్వాదాలు లభిస్తాయి.

..... స్వస్తి .....



## భౌతిక జీవితానికి ఆధారభూతమైనటువంటిది సూక్ష్మజగత్తు :

ఆధ్యాత్మిక జీవిత విధానము ప్రకారము జీవించేవాడికి మామూలు ప్రపంచము యొక్క జీవిత విధానములో మార్పులు వుంటాయి. ***ఆధ్యాత్మిక జీవిత విధానములో జీవిస్తున్నటువంటి వాడు .- భౌతిక జగత్తులో కూడా జీవిస్తాడు.*** ఆ మాటల్ని అర్థం చేసుకోండి. జీవితం మనమందరమూ జీవిస్తున్నాము - భౌతిక ప్రపంచములో ఇలా జరుగుతోంది; అక్కడ ఇది జరుగుతోంది. ఇక్కడ ఇది జరుగుతోంది; వీళ్ళు సుఖంగా ఉన్నారు. వీళ్ళు బాధల్లో ఉన్నారు. కానీ ***భౌతిక జీవితానికి ఆధారభూతమయినటువంటిది సూక్ష్మజగత్తు. ఆ సూక్ష్మ జగత్తుకి ఆధారభూతమయినటువంటిది కారణ జగత్తు. ఇంతవరకు (ఈ స్థాయి వరకు) ప్రతీ మనిషి సులభంగా వెళ్ళిపోగలడని ఋషుల యొక్క వాక్కు.***

**సూక్ష్మ - స్థూల - కారణజగత్తులపై అవగాహన :**

కారణజగత్తు - సూక్ష్మజగత్తు - స్థూలజగత్తు : ఈ మూడు జగత్తులకి సంబంధించి మీకు అతి సుస్పష్టమయిన అవగాహన ఉండాలి. ఇవి మూడూ ఒక దానితో ఒకటి కలిసిపోతూ ఉంటాయి. ఎలా కలిసిపోతుంటాయి? పని చెయ్యాలి, ఏదో దేవాలయానికి వెళ్ళాలి. లేకపోతే ధుని మీద, లేదా షిర్డీసాయిబాబా గుడిమీద - ఈ ఆనంద విమానం బొమ్మ కట్టిద్దాం

అనుకున్నాం. *(పబ్లిషర్స్ : సప్తర్షి ఆశ్రమంలో కట్టిస్తున్న శిరిడి సాయిబాబా గుడి. వేంకటేశ్వరస్వామి దేవాలయాల కట్టడాల వివరాలను మాష్టర్ గారు ఇక్కడ చెప్పారు).* దానికి తగినట్లు బొమ్మలు కూడా గీసుకున్నాం. చివరకది భగవంతుడి యొక్క ప్రాదుర్భావంగా మారింది. ***సాక్షాత్తు వెంకటేశ్వర స్వామే ఇక్కడికి వచ్చి వెలిసాడు. ఆ మార్పు ఎలా జరుగుతోంది అన్నది మీరు గమనించుకోవాలి.*** అది తెలిస్తే మీరు కూడా అది చెయ్యగలరు. మీరేం చేస్తున్నారు? చిన్నపిల్లల్లాగా మంత్రోచ్ఛారణ చేసేస్తున్నారు. ***మంత్రోచ్ఛారణ చేసేసి, అదే ఆధ్యాత్మికత అనుకుంటున్నారు.*** దేవాలయాలకి వెళ్ళిపోతున్నారు. ***దేవాలయాలలో ఒక కొబ్బరికాయ కొట్టేసి, ఏదో పూజ చేసేసి మేము చాలా భక్తులము అనుకుంటున్నారు.*** అది తప్పు కాదు. అది ఒక Stage. ***ఆధ్యాత్మిక ఉన్నతిలో L.K.G. లాంటిదది. అదీ అవసరమే.*** అది లేకుండా మిగతావి రావు అంచేత అది 'కాదు' అనటం లేదు.

## ఆలోచననే కారణజగత్తు అంటాము :

కానీ ఈ మూడింటికి ఆధారం, ఆలోచన : ఉదాహరణకి ఒక గుడికి శిఖరం లాంటిది కట్టాలి అంటే? సూక్ష్మజగత్తులో దానికి సంబంధించిన అనేక నిర్మాణాలు ఉంటాయి. ***సూక్ష్మజగత్తు అంటే ఇతరుల ఆలోచన.*** ఒక ఆలోచన నాది. ఏమిటి నా ఆలోచన? షిర్డీసాయి మందిరం మీద గోపురం రావాలి. ఇది మీరు ప్రతీ దానికీ వర్తించుకోండి. ఇప్పుడు నేనిచ్చిన ఉదాహరణ భోజనానికి ముందు, భోజనం చెయ్యాలనే ఆలోచన రావటానికి కూడా ఈ నియమాలే వర్తిస్తాయి. ***ఈ ఆలోచననే కారణజగత్తు అంటాం.*** ఆలోచన లేకుండా మీరు పనేమీ చెయ్యలేరు. అంచేత మీరు ***ఆలోచనా సముద్రములో జీవిస్తున్నారు. ఇది ముందు అవగాహన కావాలి,*** ఆధ్యాత్మిక జగత్తులో.

మీరు భౌతికజగత్తులో జీవించటంలేదు. మీరే కాదు ప్రతి ఒక్కరు.





ఆఖరికి ఒక రాయి కూడా భౌతికజగత్తులో జీవించటం లేదు. భౌతికజగత్తులో కనిపిస్తున్న ఒక రాయికి, ఒక ఆలోచన కారణం అవుతుంది. మన ఆలోచనకి కారణం ఏమిటి? కట్టడాలు. అది స్పష్టంగా అర్థం అవుతోంది కదా! ఈ మైకులు, ఈ వస్తువులు సృష్టిలో లేవు. పడవలు, విమానాలు, ఇవన్నీ ఏంటి? మానవ ఆలోచనల యొక్క ప్రతిబింబాలు, మనిషికి ఆ ఆలోచనే రాకపోతే ఆ వస్తువు అక్కడ ఉండనే ఉండదు. మరి ఇన్ని వస్తువులు ప్రపంచములో కనిపిస్తున్నాయి కదా! ఆవులు కనిపిస్తున్నాయి, దూడలు కనిపిస్తున్నాయి. గడ్డి కనిపిస్తుంది. ***ఇవన్నీ ఏమయి ఉండాలి? ఏదో ఒక మనస్సు యొక్క ఆలోచనలయి ఉండాలి. ప్రతీచోటా అదే కనిపిస్తోంది కదా! అంటే - ఆ మనస్సు ఏమయి ఉండాలి? సర్వవ్యాప్తి అయి ఉండాలి.*** అంచేత దీన్ని అర్థం చేసుకోవటానికి ఇన్ని సాధనలు అక్కర్లేదు. తపస్సులు అక్కర్లేదు. ఏమీ అక్కర్లేదు. అర్థం చేసుకుందాం అని అనుకుంటే అర్థమయి పోతుంది, ఆలోచనల శక్తితోటి. సాలెగూడు సాలెపురుగులోంచి ఉద్భవించి దానిలోనే ఎలా లీనం అయిపోతోందో, అలా ***మనకొచ్చిన ఆలోచనలు మీరు ఆచరణలోకి పెట్టకపోతే లీనం అయిపోతాయి.***

## ఈ ప్రపంచానికి ఆది అంతములు లేకపోవడానికి కారణము :

నాశనం అయిపోదు, ***ఆలోచన నాశనం అయిపోదు. లీనం అయిపోతుంది.*** మీకు తెలుసుకదా నాశనం అయిపోవడం, లీనం అయిపోవటమూ వేరు వేరు అని. మీరు చాలా జాగ్రత్తగా ఆలోచించాలి. ఆలోచనలు నశించవు కనుక ప్రపంచము కూడా నశించదు. అంచేత ఈ ప్రపంచం గురించి ఏమని చెప్తాము? - **'ఆదిలేదు; అంతము లేదు'**. ఏమి అవుతుంది! లయం అవుతుంది. మీకు ఇష్టం లేకపోతే, కళ్ళు మూసేసుకోవచ్చు. చూడవద్దు. అంటే మీ లోచనాలను, ఆలోచనలు నుంచి

తప్పించవచ్చు. ఆ ఆలోచన నాకు వద్దు అనుకోవచ్చు. కానీ అక్కడ ఉంటాయి. అంచేత మీకు కావలసినటువంటి కోరికలను తీర్చుకోవాలంటే - దానికి మార్గం ఎక్కడ కనిపిస్తుది మీకు? ఆలోచనలలోనే కనిపిస్తుంది. దానికే మనం ఏమని పేరు పెడతున్నాం? *సమర్థ సద్గురు స్పర్శ*, ***అంచేత ఆ Technique మీకు అర్థం అయిపోతే మీ ఆలోచనలు తక్షణమే రూపుదాలుస్తాయి.*** తత్క్షణమే! అంచేత Time పట్టదు. Time ఎందుకు పడుతోంది? అంటే - ఇంకా మనం ఆ స్థితికి ఎదగలేదు. లేకపోతే లాహిరీ మహాశయుల వారిని (అక్కడ బొమ్మ పెట్టేం కదా, దానికి ఎదురు గుండా కూర్చుని ఉన్నారు). దాదా గురుదేవులు పిలిచారు. పిలిచి ఏం చేశారు? నువ్వొక బంగారు కోటలో దీక్ష తీసుకుందాం అనుకున్నావు కదా! సరే తీసుకో అన్నారు. మరి ఆ బంగారు కోట నిర్మించడానికి దాదా గురుదేవులకి ఎంత Time పట్టింది? ఎంతమంది కూలీలు కావలసి వచ్చారు? ఏమీ అవసరం లేకుండా క్షణంలో నిర్మించారు కదా!

## ప్రతీ ఆలోచన - రూపు దాలుస్తుంది :

నీ యొక్క ఆలోచన నెరవేరాలని నువ్వు అనుకుంటే - ప్రతీ ఆలోచన ఖచ్చితంగా నెరవేరుతుంది. అది మన యొక్క వాస్తవిక స్థితి. ప్రతీమనిషి దీన్ని చెయ్యగలడు. ఎంచేతంటే మనము ఆలోచించగలము కనుక. మరి నేను అనుకున్నవన్నీ జరుతుతాయా? ఖచ్చితంగా జరుగుతాయి. నువ్వు ఏది అనుకుంటే అది జరుగుతుంది. మంచా చెడా అన్నది తర్వాత విషయము. శాస్త్రం మన చదువుకుంటున్నప్పుడు, Science మనం చదువు కుంటున్నప్పుడు - ఉన్నదున్నట్లే చెప్పుకోవాలి కదా! ***ఏది అనుకుంటే అది జరుగుతుంది. కాని ప్రశ్న ఎక్కడుంది అంటే ఎదుటివాడు నీకన్నా బాగా ఆలోచించగలిగితే, అప్పుడు వాడి ఆలోచన జరుగుతుంది.*** అంచేత నువ్వు





ఏది అనుకుంటే అదే జరుగుతుంది. ఎవరి ద్వారా జరుగుతుంది అనేది తెలియక మనం తప్పులు చేస్తున్నాం. ఎంచేత? వాడు నీకు ఇలా చెయ్యాలి అనుకున్నావనుకో, వాడు దీనికన్నా కొంచెం Strong గా ఆలోచించితే వాడు నీకు లొంగడు, కానీ ***సూక్ష్మజగత్తులో అన్ని ఆలోచనలూ ఉన్నాయి కదా! ఇది నెరవేరాలి అనుకుంటే నెరవేరుతుంది.***

***మీరు తప్పు ఎక్కడ చేస్తారు? ఎలా నెరవేరాలి అని దాన్ని అడుగుతారు.*** మా స్నేహితుడొకడు (ఆంధ్రాకొచ్చిన కొత్తల్లో) ఒక ఉదాహరణ చెప్పేవాడు. ఒకడు తపస్సు చేశాడుట. భగవంతుడు ప్రత్యక్షమయ్యాడు. వాడేమని భగవంతుడినడిగాడు? మా మేనమామ చెవిలో ఉండే జుట్టు, బారెడు పొడవుండాలి అన్నాడుట. (ఆ కథ నాకు అర్థం కాలేదు) ఎందుకు అన్నాడుట? మామ యొక్క జుట్టు పొడవుగా ఉంటే అల్లుడు అదృష్ట వంతుడవుతాడట. ఇక్కడ గందరగోళం ఎక్కడుందంటే - వాడు వీడికి కూతిర్ని వ్వాలిగా! అంచేత అలాంటివి ఎందుకు అడగటం మీరు? ఆ పిచ్చి పనులు చేస్తారు మీరు. పిచ్చిపనులు ఎలా చేస్తారంటే, మా వాళ్ళు మా పిల్లలు సుఖంగా ఆనందంగా ఉండాలని అడగక, వాడు ఇంజనీరు అయిపోవాలి అంటారు. ఏమవుతుంది. వాడు ఇంజనీరు అవుతాడు. వాడికో బాస్ ఉంటాడు. వాడు ఏడిపించే బాస్ అయితే చాచ్చడే వీడు. అర్థం అయిందా? ఏం చెప్పేనో, అంచేత కోర్కెలు తప్పు అనటం లేదు. ఎంచేత? ఎవడూ అనడు కోరికలు తప్పు అని. కాని నువ్వు కోరికలు కోరే స్థితిలో లేవు.

## మనోమయతలం యొక్క తరంగాలే కోరికలు :

కోరికలు ఎక్కడి నుంచి ఉద్భవిస్తాయి? ***మనోయమ తలం యొక్క తరంగాలే కోరికలు.*** దాన్ని నువ్వేమి ఆపుతావు. నేను ఆపగలను అనుకుంటే

అది పరమ మూర్ఖత్వం అవుతుంది. నువ్వు ఆపలేవు. ఏం చెయ్యగలవు? ఈ 'అల'కి కాకుండా ఇంకో 'అల'కి ఓటు వెయ్యగలవు. వాటి (Direction) దిశను మార్చగలవు. అంటే ***ఆలోచనాలలో మార్పు. Thought Evolution రావాలి. అంటే ఒక నూతన యుగము రావాలి అంటే ఆలోచనలో క్రాంతి రావాలి. క్రాంతి అంటే ఏమిటి? ఇదివరకు ఎవడూ ఆలోచించని ఆలోచన రావాలి.*** అది మీరు అర్థం చేసుకోవాలి. మీ యొక్క వాస్తవిక ఉనికి ఎక్కడ ఉంది అంటే - ఆలోచనా స్థితులలో ఉంది. ఆలోచనలు లయం అవుతాయే కాని నాశనం కావు కనక. నువ్వు కూడా లయం అవ్వగలవు కానీ నాశనం కాలేవు. అంచేత నువ్వు అమరుడివే, కానీ ఎక్కడ వచ్చింది భ్రాంతి? పావ్లోవ్ ఎక్స్పరిమెంట్ అని ఉంది రష్యాలో. ఇక్కడా జరిగి ఉండొచ్చు అలాంటి Experiments. ఆయనొక Experiment చేశాడు. కుక్కకి భోజనం పెట్టేందుకు ముందు గంట వాయించేవాడు. దేవాలయంలో కూడా అందుకే గంటలు వాయిస్తాం దానికి విశేషమయిన శాస్త్రం ఉంది. మెల్లిమెల్లిగా ఓ 20 రోజులు అలా చేశాడు. కుక్కలకి, మనకి కూడా నోరు ఊరుతుంది కదా భోజనం చేసేముందు. ఒకసారి భోజనం పెట్టలేదు కానీ గంట వాయించేశాడు. ఏమయింది? దానికి గంట శబ్దం వినగానే నోరూరటం మొదలెట్టింది. అంటే గంట కొట్టడం భోజనం కొరకే అని ఉద్దేశం. ***అలాగే మనం కూడా ఈ శరీరంతో లింక్*** *పెట్టుకున్నాం.*

## మనోమయ జగత్తులో ప్రతివాడికీ ఆలోచించే హక్కువున్నది :

ఈ శరీరముతో ఉండే సంబంధ బాంధవ్యాలతో ***వాడు నే చెప్పినమాట వినటం లేదు. వీడు నే చెప్పినమాట వినటం లేదు అనుకుంటాం. ఎందుకు వినాలిట.*** అదే ప్రశ్నవాడు వేస్తే? మీకు ఎందుకు ఆ చిన్న logic అర్థం కాదు? ఒక అతి చిన్న logic. తండ్రి ఏమంటాడు. కొడుకు నా మాట వినాలి.





కొడుకేమంటాడు? మాష్టారు! మీరు ఇన్ని ఆశ్రమాలు పెడుతున్నారు, ఎందుకు? ఒక వృద్ధాశ్రమం పెట్టెయ్యండి నా తండ్రిని అక్కడికి పంపిచేస్తాను అని. అలా అన్నవాళ్ళు ఉన్నారు. చాలామంది నన్ను అడుగుతారు. చచ్చినా పెట్టను అంటాను. ఎంచేత? నా భయం నాది. నన్ను అందులో చేర్పించేస్తారేమోనని. చెప్పలేం కదా మనుషులు ఏం చేస్తారో. అంచేత మన మనోమయ **జగత్తులో మనకు ఆలోచించే హక్కు ఎలా ఉన్నదో, పక్కవాడికి కూడా అలానే ఆలోచించే హక్కు ఉన్నది. నీకు ఎలా కోరికలు ఉంటాయో పక్కవాడికి కూడా కోరికలు అలానే ఉంటాయి.** ***గురువులు జీవించే విధానములో 'మనం పోతేపోతే'*** అనుంటుంది. అంటే ఎక్కడికి పోతావు వదిలేసి.

## ఎవరి దృష్టికోణం వారికి రైటే :

గురుదేవులు చెపుతూ ఉంటారు కదా! ఒకడు ఇల్లు వాకిలీ అంతా వదిలేసి అడవిలోకి వెళ్ళిపోయి ఒక చెట్టుక్రింద కూర్చున్నాడు. ఊళ్ళోకి వెళ్ళేవాడు. అడుక్కుని భోజనం తెచ్చుకుని తినేవాడు. ఒకరోజు ఏమయ్యిందంటే - వీడొచ్చేసరికి ఇంకోడు కూర్చునున్నాడు ఆ చెట్టుక్రింద. అంటే నీలాంటివాడే ఇంకోడు తయారయ్యాడు. అంచేత నువ్వు ఎక్కడికీ పారిపోకు. ***"అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరం." పారిపోకు, అవగాహన చేసుకుని జీవించు.*** నీకు ఆలోచనలు చేసే స్వేచ్ఛ ఎలా ఉన్నదో, పక్కవాడికి కూడా ఆలోచించే స్వేచ్ఛ అలానే ఉంది. అది రైటా తప్పా అని నీ దృష్టితో చూస్తున్నావు. వాడి దృష్టితో చూస్తే అది తప్పయితే వాడు చెయ్యడు కదా! నీ దృష్టితో అది తప్పుకావచ్చు, వాడి దృష్టిలో అది రైటే. హంతకుడు, ఎవడినో పొడిచేశాడు. నువ్వు వెళ్ళి వాడిని అడుగు. వాడుచెప్తాడు. వాడు చెప్పింది విన్నాక నీకు వాడే రైటు అనిపిస్తాడు. గాంధీగారిని హత్యచేసిన తర్వాత గాడ్సేది వాగ్మూలం తీసుకున్నారు. అది పబ్లిష్ చెయ్యలేదు భయపడి. ఎందుకు? అది పబ్లిష్ చేస్తే వాడు చేసింది Correct అనిపిస్తుంది. మరి

*అలాగే కుటుంబంలో వచ్చేటటువంటి అనేక సమస్యలు. ఎందుకు వస్తున్నాయి? "వీళ్ళు నా మాట వినటం లేదు. వీడు నేను చెప్పినట్లు వినాలి." కరెక్టే వినాలి. నువ్వు కరెక్టు అని నీకు తెలుసా? నువ్వు చెప్తోన్నది కరెక్టు అని నీకు తెలుసా? ఇది అర్థం చేసుకోండి. ఆలోచనలతో మన జీవితాలు ఎలా ప్రభావితం అవుతాయో! మనం ఎలా జీవించాలన్నది చెప్తూ,* ఇది చెపుతున్నాను. జాగ్రత్తగా వినండి.

## అగ్ని విద్య పరిపూర్ణంగా ప్రకాశించే రోజు కార్తీక పౌర్ణమి :

పూర్ణిమనాడు ఆ మార్పు అద్భుతంగా వస్తుంది. కార్తీక పూర్ణిమనాడు అగ్నిని ప్రజ్వలింప చేస్తాము - అంటే ఆ ఒక్కరోజే అగ్నివిద్య తన పరిపూర్ణ మయిన ప్రకాశముతో వెలుగుతుంది. ఆ ఒక్క రోజే సంవత్సరంలో. మరి మిగతా పూర్ణిమలకి అగ్ని యొక్క ఆ aspect పూర్ణత్వం రాలేదు. అంచేత లింక్ అర్థం చేసుకోండి ఎక్కడి నుంచి చెపుతున్నానో. ***ఈ ఆలోచనలన్నీ కూడా అగ్ని యొక్క స్ఫుల్లింగాలే. ఏ అగ్ని యొక్క - మనస్సు అనే అగ్ని యొక్క.*** యజ్ఞవిద్య ఆ అగ్నిని మూడు మెట్లలో control చేయటం గురించి చెప్తుంది. నలుపు రంగు, ఎరుపురంగు, తర్వాత తెలుపురంగుగా దాన్ని ఇస్తాము. ఆధ్యాత్మిక సాధనకి. భౌతిక జీవితానికీ, ఇదే తేడా. ఇంకేమీ తేడా లేదు.

## మీ ఆలోచనలే మీ కోరికలను తీరుస్తాయి :

మీరు ఇక్కడికొచ్చి నేర్చుకోవలసినది ఏమిటి అంటే
**సహ యజ్ఞాః సృష్ట్వా పురోవాచ ప్రజాపతిః,**
**అనేన ప్రసవిష్యధ్వ మేష వో స్త్విష్ట కామధుక్ ॥** (గీ. 3-10)

*భావము : ప్రాచీన కాలంలో ప్రజలనూ, యాగాలనూ సృష్టించి ప్రజాపతి ఇలా అన్నాడు. "యజ్ఞం కోర్కెలను నెరవేర్చే కామధేనువు. దీనవల్ల మీరు పురోభివృద్ధి చెందండి"*





మీ ఆలోచనలు మీ కోరికను తీర్చేస్తాయి. ఖచ్చితంగా తీర్చేస్తాయి. ఎలా తీరుస్తాయి? కామధేనువు ఎలా అయితే ఆ మనిషి ఏం కోరుకుంటే అది ఇస్తుందో, అదే విధంగా ఆలోచనలు, మీరు ఏది కోరుకుంటే అది ఇస్తాయి. అందుకే ఆవు బొమ్మ పెట్టమన్నాను. దాన్ని గుర్తు చేసుకోండి. గోవు శరీరము ప్రపంచములో పవిత్రతకి సంకేతము. పవిత్రతకు ఇంతకంటే మించిన ఆకృతి లేదు. పవిత్రత అంటే ఏమిటి? ఈ ప్రపంచంలో అగ్నిలో ఏదివేసినా పవిత్రం అయిపోతుంది. అంచేత మీ ఆలోచనలు కనుక గోరూపం తీసుకోగలిగితే గో - అంటే సూర్యకిరణాలు కూడా, గోవు యొక్క రూపంలో కనక మీ ఆలోచనలు స్పందించగలిగితే, అంటే ఏమిటి? గోవు యొక్క రూపం భౌతిక జగత్తులోకి రావటానికి ఏ ఆలోచన కారణం అయిందో ***(మీ ఆలోచన ఆకృతి ఆవు లాగా అయిపోనక్కర్లే)*** దాన్ని అర్థం చేసుకోండి. ***అదీ ఆధ్యాత్మికత అంటే.***

## మీ సుఖ దుఃఖాలకు కారణము మీ ఆలోచనలే :

అంచేత కణం కణంలో కూడా ఆలోచనలే కనిపిస్తాయి. ఓ ఆర్టిస్ట్ ఓ భయంకరమయిన బొమ్మా గియ్యచ్చు. ఓ అందమయిన బొమ్మా గియ్యవచ్చు. రెండూ వాడి ఆలోచనలే, వాడే గీస్తాడు. అలానే మీ జీవితాలని మీరే point చేసుకుంటున్నారు. మీరు, ప్రక్కవాడిమీద paint చెయ్యకండి. "నా పిల్లల వల్ల ఇలా అయిపోయాను; ***నా పిల్లలు నా మాట వినటం లేదు; నా భర్త నా మాట వినటం లేదు; నా భార్య నా మాట వినటం లేదు: మా చుట్టు పక్కల స్నేహితులు నా మాట వినటం లేదు."*** అంతా హంబగ్. అలా అనుకోకండి. ***ఎవ్వడూ కారణం కాదు. ఆ ధైర్యం రావాలి మీకు.*** చాలా తేలిగ్గా ఏం అనేస్తాం? పక్కవాడు చెయ్యలేదు అని. పక్కవాడి వల్ల ఏమీ అవ్వదు

ఆధ్యాత్మికతలో. రావణాసురుడు ఏం చెయ్యగలిగాడు ఋషులని. చంపేశాడు కదా మాష్టారూ అంటారు! నిజంగా చంపేశాడా? ఆ ఋషులు ఇప్పటికి బతికున్నారు.

**ఋషులవలె జీవించకపోయినా, ఋషుల జోలికి (స్పర్శలోకి) వస్తే - అమరులై పోతారు :**

రావణాసురుణ్ణి మనం ఎందుకు గుర్తు చేసుకుంటున్నాం? ఋషులని హింసపెట్టేడు కనుక. లేకపోతే రావణాసురుడు అసలు గుర్తే ఉండడు. తర్వాత చాలామంది రాజులు వచ్చారు కదా! వాళ్లని ఎక్కడ గుర్తు చేసుకుంటున్నాం మనం. అంచేత ***రాక్షసులని ఎందుకు గుర్తు చేసుకుంటున్నాం అంటే అది వాళ్లరాక్షసత్వం వల్లకాదు. ఋషుల జోలికి వచ్చారు కనుక.*** ఋషులవలే జీవించకపోయినా - ఋషుల జోలికి వచ్చిన వాళ్లు అమరులు అయిపోతారు. రావణాసురుడూ రాక్షసుడే. ఇప్పటికీ కార్తీక పౌర్ణమి నాడు ఎందుకు వాడి గురించి చెప్పుకుంటున్నాం. (పబ్లిషర్: మాష్టర్ గారు ఈ ప్రవచనాన్ని కార్తీక పూర్ణిమనాడు చెప్పారు. అదీ సందర్భం) వాడు ఋషులు స్పర్శకి వచ్చాడు కనుక. Negative గానే కావచ్చు. మంచి ఉద్దేశ్యంతో కాకపోవచ్చు. రావణాసురుడిలాంటి వాడికే అమరత్వం ప్రసాదించగలిగిన సమర్థ సద్గురు స్పర్శ - మనకి ఏమీ చెయ్యలేకపోతోంది ఎందుకు? అది ఈ పున్నమినాడు మీరు ఆలోచించవలసిన విషయం. ఎందుకు రావటం లేదు? ***ఆ స్పర్శ చాలు. ఇంకమీరేమీ చెయ్యక్కర్లే.*** కానీ మీకేమనిపిస్తుంది. ఇంక మీరేమి చెయ్యక్కర్లేదు అంటే. మీ ఇష్టం వచ్చినట్లు జీవించవచ్చునా! అగ్ని యొక్క స్పర్శను పొందిన వస్తువు దాని ఆకృతిని కోల్పోతుంది. మీరు, నేను మామూలుగానే జీవిస్తున్నాము. నాకు అగ్ని యొక్క స్పర్శ వచ్చిందోచ్చి అన్నాడనుకోండి. అది మీ అపోహ. అది పోవాలి. పతంజలి యోగసూత్రాలలో





అదొక పెద్ద అడ్డంకే అంటాడు. మళ్ళాయోగ సూత్రాలు కంఠతా పట్టండి. శ్రీ సూక్తం, పురుష సూక్తం 12 సార్లు చేస్తున్నారు కదా! యోగుల మయిపోవాలి మాష్టారూ! మేం అనుకున్నది జరిగిపోవాలి మాష్టారూ! ఎందుకది జరగటం లేదు? ఒక టైము పెట్టుకుని ఎందుకు చెయ్యలేకపోతున్నారు అది ఆలోచించుకోండి ముందు. (నాకోసం నేను అడగటంలే)

## ఆలోచనలలో క్రాంతిని తెచ్చుకోండి :

మీరు అది చేస్తేనే, తర్వాత విషయాలు వంటపడతాయి. లేకపోతే హరికథల్లా వింటారు. మీ కోసమేమీ చెప్పటం లేదని చెప్పేనుగా! ఎప్పుడో గురువులకి - వాళ్ళకి కావలసిన సంఖ్యలో వస్తువులు వచ్చేశాయి. ఇంక ఫోజు కొడుతున్నారు వాళ్ళు. ఇన్నాళ్ళు వాళ్ళు మిమ్మల్ని బతిమాలుకున్నారు. ఇకవాళ్ళకి మిమ్మల్ని బతిమాలుకోవలసిన అవసరం లేదు. మరి ఇదెందుకు? ఒక time table వాళ్లు పెట్టేరు కనుక. ***ఆ time table లోపల ఎవరు వింటే వాళ్ళకి చెప్పాలి కాబట్టి చెబుతూన్నారు.*** ఋషుల యొక్క ఆ open mindedness మీకు అర్థం అవ్వాలి. మీరు అదే మర్చిపోయారంటే ఈ class waste. ఎంచేతంటే ఆ స్పందనలు మీలోకి రావు. ఆహారం తీసుకుంటున్నప్పుడు గొంతు ఎత్తి, ఎలుగెత్తి ఆర్తితో అరవండి. అదేదో మాష్టారు చెప్పేరు మేం చేశాం అంటే మీకు ఏమి వస్తాయి? ఏమీరావు. **ఆ ఆర్తి లేనిదే ఏమీరావు. ఆ ఆలోచనల యొక్క క్రాంతి *(evolution)* ఎప్పుడొస్తుంది అంటే, మీరు మారితే! ఆ మార్పు మీలో కలుగజేసుకోవటానికే ఈ నియమాలన్నీ కూడా.** ఢిల్లీలో నేను మొట్టమొదటిసారి సత్యసాయిని చూశాను. రోడ్డుకి ఇటువైపు guest house లో నేనున్నాను. అటువైపు guest house లో ఆయన ఉన్నారు. చాలా విచిత్రమయిన పరిస్థితిలో అలాంటి స్థలం దొరకింది. లేకపోతే అలాంటి స్థలం అంతదగ్గరలో ఎలా దొరకుతుంది? **ఆయన్ని చూసిన**

*తర్వాత నేను మూడు రోజులు నోరు విప్పి మాట్లాడలేకపోయాను. మూడు రోజులు నెమ్మదిగా చాలా నెమ్మదిగా మాట్లాడవలసి వచ్చింది. దర్శనంతో అంతమార్పు* వస్తే, (ఆయన Birth day ఇవాళ అందుకని చెపుతున్నా. అన్నీ కలుపుకోవాలి కదా, మర్చిపోతే ఎలా? *మన గురుపరంపరలో ఆయన మహావ్యక్తి) ఇంక స్పర్శ తగిల్తే?*

## ఎవరో వచ్చి మిమ్మల్ని మార్చరు. మీరే మారాలి :

***ఆయనే శ్రీరామశర్మ ఆచార్య దగ్గరికి పంపించాడు నన్ను. ఆ మార్పుకు వాళ్ళు పంపిస్తూ ఉంటారు అలా. అంత గురువుల అనుగ్రహం ఉన్నటువంటి స్థలం మనది.*** ఈ బీజాలు ఇక్కడే develop అవుతాయా? ఇంకోచోట develop అవుతాయా నాకు తెలియదు. నేను పట్టించుకోను అని చెప్పాను. నాకు వేరే పనులున్నాయి. ఇది కేవలము ఎందుకు చెపుతున్నాను అంటే మీరు ఉపయోగించుకుంటారని. తిట్టడానికి నేను చెప్పటం లేదు. తిట్టే హక్కు నాకు ఎక్కడ ఉంది? నువ్వెవడివయ్యా మాట్లాడేందుకు అంటే నా పని అయిపోయింది. కానీ వచ్చి మీరు miss అయితే? మీరు ఖచ్చితంగా చెప్పి, తిట్టి, కొట్టి ఉంటే మాష్టారూ! మేం చేసి ఉండేవాళ్ళం అనేవాళ్ళు ఉన్నారు. వాళ్ళకీ ఇది! (కొట్టనుకానీ తిట్టను కానీ) ***Correct గా లేదు. ఆలోచనా విధానము. ఇప్పటికి కూడా మీ ఆలోచనా విధానము ఎలా ఉందంటే ఎవరో గురువొచ్చి మార్చేస్తాడు మిమ్మల్ని అని. అసంభవం అది.*** రావణాసురుడిని ఏం మార్చగలిగేరు? మార్చలేదు వాణ్ణి. ***అందులో ఇంకోడు వచ్చి మార్చాలనే కోరిక మీలో ఉన్నంత వరకూ మీరుమారలేరు. మీరే మారాలి. మీ ఆలోచనలు మారాలి. మీ కోరకలు మారాలి. ఇక్కడ మారలేకపోతే ఇంటికెళ్ళేక అసలు మారరు.*** ఈ వాతావరణంలోనే మీరు మారలేకపోతే ఎలా?





## శ్రీకృష్ణుడు రక్షించడు. రక్షించగల్గితే యాదవ కులాన్నే రక్షించేవాడు :

మొత్తం బేసిస్ (ఆధారము, కేంద్రము) ఎక్కడ తిరుగుతోందో గుర్తు తెచ్చుకోండి. 'నేను' ఆలోచనల సముదాయాన్ని. "నేను" అనేటటువంటి దానికి కొన్ని ఆలోచనలు జతకలిసి ఉన్నాయి. నేను Chemistry lecturer ని. నేను శ్రీరామశర్మ ఆచార్య శిష్యుణ్ణి, 'నేను' ఈ పనులు చేస్తున్నాను. ప్రతి దానికి Basis ఏమిటి? 'నేను' అనేవాళ్ళ వాళ్ళ 'నేను'లు ఆధారము. '**అహంత్వా** సర్వ పాపేభ్యో' నేనే నిన్ను రక్షిస్తున్నది. శ్రీకృష్ణుడు నిన్ను రక్షించలేదు. రక్షించగలిగేటట్లయితే యాదవకులాన్ని రక్షించేసేవాడే. కానీ 'నేనూ' ఉందే, "**అహంత్వా సర్వ పాపేభ్యో మోక్ష ఇష్యామిమాశుచః**" అక్కడికి పోవాలి. **ఈ 'నేను' అనేటటువంటి స్ఫురణ, నేను అనేటటువంటి ఆలోచన ఎక్కడి నుంచి వస్తోంది?** అది వచ్చాక మిగతావన్ని దానిమీద super impose అవుతాయి. విశ్వామిత్రుడికి కూడా మొదట 'నేను' విశ్వామిత్రుడిని అనే భావన ఉంటేనే సాధన వశిష్ఠుడికి కూడా నేను వశిష్ఠుడిని అనే భావన ఉంటేనే సాధన. C.V.V. గారికి కూడా నేను C.V.V. అనే భావన ఉంటేనే నేను, నేను నేను నేను ఇలా.... - ఆ నేను అనేటటువంటి దాని point (బిందువు) గానీ నువ్వు పట్టుకోగలగాలి. ఆ నేను అనేది ఎక్కడినుంచి వస్తుందో, ***ఆ బిందువు శ్రీచక్రంలోని మధ్యబిందువు.*** అంటే ఏమిటి? మన అన్ని ఆలోచనలకి అది కేంద్రము. దానికి మృత్యువు లేదు.

**'నైనం ఛిందంతిశస్త్రాణి నైనం దహతి పావకః ।**
**న చైనం క్లేదయ న్త్యాపో న శోషయతి మారుతః ॥** (గీ. 2-23)

*భావము : అవినాశ అయిన ఈ ఆత్మను ఆయుధాలు నరకలేవు: అగ్ని కాల్చలేదు; నీరు తడుపలేదు; గాలి ఎండబెట్టలేదు.*

## సాధనకి వాతావరణము అవశ్యకత :

దాన్ని ఎవడూ ఏమీ చెయ్యలేడు. లయం చేసుకోగలవు. లీనం చేసుకోగలవు. ఎలా లీనం చేసుకోగలవు? అక్కడికి పోవాలి. వాతావరణం అందుకు. ఈ ఆలోచనల యొక్క కేంద్రబిందువే నేను. ఆ నేనుకి మృత్యువు లేదు. 'నేను' కి గల మూడు మెట్లు భూర్, భువః, స్వః; కారణ సూక్ష్మ, స్థూల; నలుపు, ఎరుపు, తెలుపు. ఈ మూడుగట్లతో 'నేను'ని బంధిస్తాం మనం. ఈ point అర్థం అయిందా? నేను చెప్తున్నది అదీ అగ్నివిద్య.

## మిమ్మల్ని మీరే ఉద్ధరించుకోవాలి :

కార్తీక మాసంలో ఆ జ్యోతి ప్రజ్వలనం అందుకు చేస్తాం మనం. కానీ ఆ జ్యోతి ఎలా పని చెయ్యాలి. దానికి ఉదాహరణలు చెపుతూ ఇది చెప్పుకొచ్చాను. ఈ పాయింట్ ఫస్ట్ అర్థం అయిందికదా! మిమ్మల్ని మీరు ***ఉద్ధరించుకోవలసిందే తప్ప, మిమ్మల్ని మీరు నియమాలతో బంధించుకోవలసిందే తప్ప, మీ శరీరాన్ని బంధిస్తే మీరు మారరు.*** ఎంచేత? అదే జరగగలిగి ఉంటే రావణాసురుడు మార్చేసి ఉండేవాడు. అంతకంటే ఎక్కువ బంధింపచేసి నేనే దేవుణ్ణి అని చెప్పించగలిగే సత్తా ఉంది కదా. ఏం మార్చగలిగేడు? కానీ ***ఆలోచనలు మారిపోతే వాడేం*** చెయ్యనక్కర్లే. కనుక ఇది అర్థం చేసుకోండి. మిమ్మల్ని మీరు నియమాలతో బంధించుకున్న నియమాలే - మీకు వర్తిస్తాయి. మరి ఆశ్రమానికి వస్తే ఏం లాభం మాస్తారు? మరి ఆశ్రమానికి ఎందుకు వచ్చారు మీరు? ఇష్టపడి వచ్చారు. నియమాలకి అనుగుణ్యంగా నడుచుకోవాలి అని మీకు మీరే ఏర్పరుచుకున్న నియమాలివి. కానీ నియమాలు పాటించటం అంటే శరీరాన్ని బాధపెట్టుకోమని ఏమీ చెప్పటం లేదే! మీరు అలసిపోయి పడిపోయేవరకూ





మాత్రమే చేయండి అని నేను చెపుతున్నాను. మిమ్మల్ని మీరు బాధపెట్టుకోమని అనటం లేదే! అదేంటి? అలసిపోయి పడిపోతే బాధకాదు. ఆటలాడుతున్నాడు వాడు. ఆనందంగానే ఆడుతున్నాడు కదా? వాడు ఎందుకు ఆడుతున్నాడు అలసిపోయే దాకా? - ఇష్టపడ్డాడు కనుక. మీరు *ఇష్టపడి ఇక్కడికి వచ్చారు అనిపించటం లేదు. మరి ఎందుకు వచ్చారు?* ***మీలో ఉన్నటువంటి 'నేను' ఎందుకో స్పందించింది ప్రకృతి యొక్క అంతరాళాలలో.*** **ఎందుకు స్పందించింది? మీలో ఖచ్చితంగా ఆ ఆలోచనలు** ఉన్నాయి. లేకపోతే మీరే ఎందుకు వస్తారు.

## భౌతిక జగత్తులోని మన కర్మకాండలకి, మన ఆలోచనలకి మధ్య గల లింక్‌నే సూక్ష్మజగత్ అంటాము :

ఈ చుట్టుపక్కలున్న వాళ్ళందరూ వచ్చేసెయ్యచ్చు కదా! మీరే ఎందుకు వచ్చారు? ఖచ్చితంగా ఈ స్పందనలకీ, మీ ఆలోచనల యొక్క స్పందనలకి Resonence ఉంది, అంటే ఏంటి? కలిపి ఒకే విధంగా పని చేసే లక్షణం ఉన్నది. అంటే ***మీ ఆలోచనలు, గురుసత్తా ఆలోచనలకి అనుగుణ్యంగానే ఉన్నవి. అందులో మాత్రం మనకేమీ అనుమానం లేదు. లేకపోతే ఇన్నేళ్ళ నుంచి కలిసి ఉండం కదా!*** కానీ ఎక్కడా మనకి ఫలితాలు రావటం లేదు. లింకే ఏర్పడటం లేదు. భౌతిక జగత్తులో ఉన్న కర్మకాండకీ, మన ఆలోచనలలో ఉన్నటువంటి ఊహలకి మధ్య వారధి పోయింది. అంటే ఏమిటి మిస్ అయింది. లింక్ పోయింది. దాన్నే ***సూక్ష్మజగత్తు*** అంటాం. దీన్ని అర్థంచేసుకోండి. ఆలోచనల వరకూ అర్థం అయింది కదా? ఆలోచనల జగత్తు అంటాం. ఆలోచనల జగత్తులోనే మనం ఉన్నాం కనక, మనిషి, మనస్సు, మానవుడు, మనువు అనేటటువంటివి అన్నీ కూడా మనుస్సుకి

సంబంధించిన పేర్లు. రెండోది ఏం చెప్పేను నేను మీకు? **ఆలోచనలలో కూడా కొన్ని మానవ నిర్మితమయిన ఆలోచనలు ఉన్నాయి మీకు. కొన్ని అఖండమయిన ఆ మనస్సు యొక్క ఆలోచనలు ఉన్నాయి. *aeroplanes*, పడవలు, కట్టడాలు ఇవన్నీ కూడా, మానవుడి యొక్క, అంటే భౌతిక శరీరధారి అయిన 'నేను' యొక్క ఆలోచనలు. మరి సృష్టి అంతా కూడా అఖండమయినటువంటి 'నేను' యొక్క ఆలోచనలు.** అంచేత ఇప్పుడు రెండురకాలయినటువంటి (creativity) సృజనాత్మకత మీకు అర్థం అవుతోంది. మనిషి ఏం చేస్తున్నాడు? (creativity) సృజనాత్మకత యొక్క ఆలోచనలని విద్యగా మార్చుకుని, Engineering గా, రకరకాల University Branches గా అనుకుంటున్నాడు. ఈ చదువులన్నీ కూడా ఎవరి నిర్మితాలు? 'నేను' అనేటటువంటి ఈ శరీరధారి యొక్క ఆలోచనల పరంపర. He is creating his own atmosphere, తనకి కావలసినటువంటి తన ఆలోచనలు, తన రకమయిన శరీరధారి యొక్క ఆలోచనలూ, ఈ శరీరధారులు సుఖంగా ఉండటానికి కావలసిన తన ఆలోచనా పరంపరలు ఉన్నాయే వాటికి క్రియారూపం ఈ చదువులన్నీకూడ.

### జరిగిపోయిన జన్మలు, రాబోయే జన్మలు నువ్వు చెప్పగల్గడానికి కారణం:

తేడా అర్థం చేసుకోండి. మన ఆలోచనలు - మానవ శరీరధారుల యొక్క ఆలోచనా పరంపరకు అనుగుణంగా ఉన్న విద్యను మాత్రమే - మనము స్వీకరిస్తున్నాం. అదొక అద్భుతమయిన విద్యగా మనం పిల్లలకు బోధిస్తున్నాం. తప్పేమీ చెయ్యటం లేదు. కానీ అర్థం చేసుకోవలసినది ఏంటంటే, నిన్ను కూడా ఆ ప్రకృతే సృష్టించింది. ఇప్పటికి కూడా నువ్వు లయం అయిపోతున్నావు. పుడుతున్నావు లయం అవుతున్నావు. ఎప్పుడు





***పుట్టినా కూడా నువ్వే లయం అవుతున్నావు. అందుచేత నువ్వు జరిగిపోయిన జన్మలు, రాబోయే జన్మలు చెప్పగలుగుతావు ఎందుచేతనంటే "నువ్వుంటావు" ఈ బిందువే ముందుకి, వెనక్కి నడుస్తూ ఉంటుంది.*** ఈ బిందువు ఏం చేస్తుంది, ఒక Group గా తనలాంటి వాటితో కలిసి ఒక సమాజంగా మారి తనదయినటువంటి విద్యను ప్రోదిచేసుకుంటోంది. అలాప్రోది చేసుకుని, ప్రకృతిలో ఉన్న విద్యలు నాకు అక్కర్లేదు, నేను వాటివైపుచూడను అని చెప్పి కళ్ళుమూసేసుకుంటోంది.

### టెక్నిక్ అంతా సమర్పణలోనే ఉంది :

ఈనాటి సమాజం కళ్ళు మూసేసుకోవటం వల్ల ఏమయ్యింది? ఏ ఆధారం మీదయితే దీనిక ఈ విద్య వస్తోంది? Engineering విద్య రావాలంటే ప్రకృతిలో ఉన్నటువంటి ఇనుము, రాగి, కాపర్, బంగారం వీటి లక్షణాలే కదా ఉపయోగించుకోవాలి. ఈ లక్షణాలు వ్యక్తి యివ్వగలడా!. రాగికి రాగి లక్షణాలే ఉన్నాయి; బంగారానికి దాని లక్షణాలే ఉన్నాయి.య నువ్వేం చెయ్యగలుగుతున్నావు? ఉపయోగించుకోగలుగుతున్నావు. ఎప్పుడైయితే ఈ 'నేను' ***ఈ శరీరధారి అయినటువంటి 'నేను' సర్వాత్రా వ్యాపించి ఉన్నటువంటి 'అఖండ నేను'కు - సమర్పణ చేసుకుంటాడో; వాడు ఇసుకని కూడా బంగారంగా మార్చగలుగుతున్నాడు.*** టెక్నిక్ అంతే. అంచేత మొత్తం ***టెక్నిక్ అంతా కూడా నమర్పణలో ఉంది.*** మళ్ళీ అర్థంచేసుకోండి ఎంతయినాఎదిగిపోండి తప్పేం లేదు. మీ ఆలోచనా పరంపరలో మీరు ఎదుగుతూ ఉండండి. కానీ మీరు 'నేను' ***అనేటటువంటి ఆలోచన, (అహంకారం) 'నేను' ఉన్నాను అనేటటువంటి ఆలోచన ఉన్నంతవరకూ - ప్రకృతి యొక్క నియమాలకి లోబడే జీవించాలి తప్ప - దాటలేరు.*** ఇనుముని

బంగారంగా మార్చలేరు. ఇనుక ఇనుకగానే ఉంటుంది. దాన్ని ఉపయోగించుకోవచ్చు. Acroplane ఎగరవేయగలుతున్నాం మనం. ఇన్ని కట్టడాలు కడుతున్నాం. కొన్ని టన్నుల టన్నుల బరువున్న విమానాన్ని ఆకాశంలో ఎగరేస్తున్నాం. అది ప్రకృతి యొక్క నియమానికి అనుగుణ్యంగానే జరుగుతుంది. ప్రకృతి నియమాలకి అతీతంగా జరగటం లేదు.

*ఎప్పుడయితే నువ్వు, 'నేను' అనేటటువంటి మూలభూతమయిన ఆలోచనను (నేను అనేదాని మీదే కదా ఇదంతా ఉంది) ఆపేసి, ఊరుకుంటే ఏమయిపోతావు? నువ్వు అనంత మయినటువంటి 'నేను'లో భాగమైపోతే, లయం అయిపోతే - ప్రకృతిని మార్చెయ్యవచ్చు.*

అంచేత ఏం చెయ్యాలి నువ్వు? ఆలోచనలు వచ్చాయి. గురుసత్తాకి అనుగుణ్యంగా నేను జీవించాలి అనే ఆలోచనలు వచ్చాయి. *శిర్డీ సాయిబాబా గుడికి గోపురం కట్టాలనే ఆలోచన వచ్చింది. ఆలోచనలను మూర్తిభవింపచేసేటటువంటి వ్యక్తిని పట్టుకోవాలి.* నా మనస్సులో ఆ ఆలోచన ఉంటే నేను కట్టగలనా! ఆ టెక్నిక్ అర్థంచేసుకోండి ఆ ఆలోచన వచ్చాక *Next Step miss* చేస్తున్నారు. మీరు *అందువల్ల results* రావటంలేదు.Next step ఏంటి? *మీ ఆలోచనలను మూర్తీభవింప చేసేటటువంటి వ్యక్తి దగ్గిర కెళ్ళాలి మీరు.* ఇల్లు కట్టుకోవాలంటే Engineer దగ్గిర కెళ్లతాం. ఆరోగ్యం బాగుండాలంటే డాక్టర్ దగ్గరికి కెడతాం. సామాన్యుడు సరుకులు కావాలంటే వ్యాపారస్తుడి దగ్గరకు కెడతాం. మరి *అహాన్ని 'నేను' లీనం చేసుకోవాలంటే ఎవరిదగ్గరికి వెళ్ళాలి? లీనం చేసుకొన్నటువంటి వ్యక్తుల దగ్గరికెళ్ళాలి.* Simple, logical గా ఆలోచిస్తే మీరు వేసేయవచ్చు ఆ అడుగులు. ఇంజనీర్ దగ్గరకు వెళ్ళాము. వాడు కుదరదు మాష్టారూ, మీరు Triangle లో పెట్టేశారు.





already అంటాడు. షిర్డీసాయిబాబా గుడి చూసారు గదా మీరు! త్రిభుజాకారంలో ఉండి ఇప్పుడు నీవు ఏం చేయదలచిన, ఏం చేయగలవు? ఆ త్రిభుజాకారానికి లోనయ్యే చేయగలవు.

## మొట్టమొదట వచ్చిన ఆలోచన మీ సొంతం కాదు :

అంచేత ఆలోచనలను మూర్తీభవించు కోవాలన్నప్పుడు నువ్వు ఏమి ఆలోచించుకోవాలి? నీకు already ఉన్నటువంటి Limitations ఏంటి? కొన్ని అవధులుంటాయి కదా! ఆ అవధుల్ని విస్తరింప చేసుకోనేటటువంటి ప్రక్రియను నేర్చుకోవాలి.

అందుకనే అటువంటి వాటిని వ్యాహృతులు అంటాం. వ్యాహృతి అంటే విస్తరింపచేసుకునే శక్తి, ఆ విస్తరింప చేసుకోనేటటువంటి శక్తిని ఉపయోగించుకున్నాను. ఎక్కడయినా మీ విస్తరణలో ఎక్కడో అక్కడ వస్తుంది గ్యారెంటీగా! ఎంచేత? **ఇది చిన్నదయిన 'నేను'; అది అనంతమయిన "నేను."** పాయింట్ అర్థం అయ్యిందా. మళ్ళీ చెబుతున్నాను, **ఆ నిరంతరత్వాన్ని గుర్తుంచుకుని దాన్ని రుబ్బుకోవాలి మీరు. ప్రతి ఆలోచనకి - మొట్టమొదట ఏ ఆలోచన మీకు వచ్చిన - అది ఈ 'నేను' యొక్క స్వంతమైన ఆలోచన కాదు.** ప్రకృతిలో ఆలోచనలు లయమైపోతూ ఉంటాయి. ఆవిర్భవిస్తూ వుంటాయి. ప్రకృతిలో మళ్ళీ లయం అయిపోతుంటాయి, ఆవిర్భవిస్తూంటాయి. అలా మళ్ళీ లయమైపోయి ఆవిర్భవిస్తుంటాయి? మీకు ఆకలేసింది. భోజనం చేసారు. ఆకలి అనేటటువంటి కోరిక లయమైపోయింది. నశించిపోయిందా అది? కాని అది మళ్ళీ ఎంత సేపట్లో వస్తుంది.? భోజనమైపోగానే రాదు. ఇంకొన్ని గంటలకు మళ్ళీ వస్తుంది.

ప్రకృతి - నీ చేత సృష్టించబడలేదు. అందుకని చిన్న కణాన్నైనా మార్చలేవు :

ప్రతి దానికి ఒక నియమితమైనటువంటి కాల పరిమాణం ఉంది. ఆలోచనలకి కూడా. ***మీ యొక్క ఆలోచనలు ఆ అనంతమయిన ఆలోచనల తరంగాల సముద్రమునుంచే వస్తున్నాయి తప్ప మీకు, మీ సొంతమైనటువంటి ఆలోచనలు లేవు.*** ఇది ముందు అర్థం చేసుకోండి. మీరు ఆ లోచనా తరంగములోనే ఒక బిందువు. ఆ బిందువుకు ఉన్న పేరేంటి? నేను. అందరూ నేనే, plural లేదు. ***ఈ ఆలోచనా తరంగములలో ఉన్నటువంటి, 'నేను' అనేటటువంటి అనేక బిందువులు వాటి, వాటి ఆలోచనలకి అనుగుణ్యంగా ఒక సమాజాన్ని సృష్టించుకున్నాయి;*** అదే మానవ సమాజము. ఈ మానవ సమాజం ఎక్కడ ఉంది! భూమి యొక్క ఉపరితలం మీద ఉంది. మిగతాచోట్ల ఇంతవరకు మానవ సమాజం ఉన్నట్లు దాఖలాలు లేవు. ఈ విశాలమయినటువంటి సృష్టిలో, (step wise logic అర్థం అయింది కదా!) ఈ మానవ సమాజం ఇప్పుడు ఏమనుకుంటోంది? ***నేను ఏది ఆలోచిస్తే అది కరెక్టు, నేను ఏమనుకుంటే అది కరెక్టు.*** వాడు dictator కావచ్చు, ఎవరయినా కావచ్చు. వాడూ మనిషేగా! ***వాడు అర్థం చేసుకోవలసిన దేంటంటే ప్రకృతి వాడివల్ల సృష్టింపబడలేదు.*** ఈ ప్రకృతి అంతా వాళ్ళవల్ల సృష్టింప బడనప్పుడు, ప్రకృతిలోని చిన్న కణాన్ని అయినా మార్చలేనప్పుడు ఆ శక్తిని, ప్రకృతికి వశమయినటువంటి ఆ శక్తిని మహర్షులూ, వాళ్ళు మార్చి చూపిస్తున్నప్పుడు, ఏ విద్యని అభ్యసించాలి తెలివయినవాడు? ఆధ్యాత్మిక విద్య గురించి ఆలోచించనక్కర్లేదు (simple common sence).

## ఋషులు నేటి సైంటిస్టులకంటే ఏ విధంగా గొప్ప అంటే :

Engineering, Medicine ఎందుకు చదువుతున్నాం? ఎందుకు Scientist కి అంత గౌరవం ఇస్తున్నాం? ***ప్రకృతి యొక్క నియమాలని వాళ్ళు అర్థం చేసుకుని మనకి కావలసినట్లు మార్చగలుగుతున్నారు;*** మరి ఋషులు, ఏం చేశారు? ***ప్రకృతిలోని పదార్థాలని వాళ్లకి కావలసినట్లు మార్చుకున్నారు.*** మరి ఏ విద్య గొప్పది? మరి ఆ విద్య నేర్చుకోవటానికి కావలసిన స్టెప్స్ ఏమిటి? అది మర్చిపోయాం మనం. కోరికేమో ఋషులవలే మారాలి, స్థూల శరీరమేమో వినటం లేదు. ఎందుకు వినటం లేదు అంటే మధ్యనున్న లింక్‌పోయింది? ఎందుకు లింక్ పోయింది? ఇందాక ఉదాహరణ చెప్పినట్లే ***"నాకు కావలిసినట్లు కట్టుకోవాలంటే, నేను కట్టుకోలేను. నాకు కావలసినట్లు ఎవరు కట్టగలరు? ఆ గురువు కట్టగలడు. అప్పుడేం చెయ్యాలి నేను? వాడు చెప్పినట్లు వినాలి. వాడు ఏదడిగితే అది ఇవ్వాలి." నేను అది ఇవ్వను అన్నావనుకో. నీకు అది రాదు.*** ఈ లింక్ అర్థం అవ్వటానికి గురువుల చరిత్రలు అర్థం చేసుకోమని చెపుతూ ఈ కోర్స్ పెట్టాను. Master's degree in solar consciousness గురువుల చేతనత్వాన్ని అలా అర్థం చేసుకోండి. మీరు మారాలి, ఇది చదివి. కానీ మారాలి అని బాధ్యతల నుంచి పారిపోయా రనుకోండి. నేను చెప్పింది మీకు ఏమీ అర్థం కాలేదు. మీరు ఎక్కడికీ పారిపోకూడదు. మీరు ఎక్కడున్నారో అక్కడే. ఎంచేత? ***నీ నుంచి నువ్వు ఎక్కడికి పారిపోతావు 'నేను' అనేటటువంటి నీ కేంద్రబిందువు కదా లయం అవ్వాలి. ఆ నేను అనేటటువంటి చేతనత్వము లేదా ఆ పరమ గురువు చేతనత్వములో కలిసి పోవాలి.*** కలిసిపోతే నీ భౌతిక స్వరూపం ఏమీ మారదు.

## అగ్నివిద్యకి బేసిస్ 'గో చేతనత్వం' :

నేను Chemistry చెప్తాను. అనేకమంది సైంటిస్టల యొక్క జ్ఞానం నాలో ఉంది. కానీ నేనేమయినా మారిపోయానా? అనేకమంది చెపుతున్నారు. వాళ్ళేమయినా మారిపోయారా? వాళ్లతోపాటు ఆ జ్ఞానం కలిసి

ఉన్నట్లే గురుచేతనత్వముతో నేనుకలిసిపోతే, గురుచేతనత్వము ప్లస్ నువ్వు వుంటావు. నువ్వేమీ నాశనమయిపోవు. అది నాశనము కానిది కాబట్టి. నాశనం అయిపోయిందంటే అర్థం, ఇప్పటి వరకూ నువ్వు విన్నదంతా అబద్ధమే, మీరు, మీరుగానే ఉంటారు. మీరు మీరుగానే స్పందిస్తారు. షిర్డీసాయి లేకపోయినా (చచ్చిపోయినా) షిర్డీసాయిగానే స్పందిస్తాడు. వెంకయ్య స్వామి లేకపోయినా వెంకయ్యస్వామి అనే పేరుతోనే స్పందిస్తాడు. నువ్వూ అలానే. నువ్వు ఏమీ అయిపోవు. కానీ ఆ జ్ఞానం నీతో పలుకుతుంది. ఆ జ్ఞానం నీతో కూడా స్పందిస్తుంది. (Chemistry lecturer లో chemistry జ్ఞానం ఎలా స్పందిస్తుందో అలాగే) ***ఆ స్పందనికి కావలసినటువంటి టెక్నిక్ ఈ రూపము. అందుకే గోవు లేకుండా గురువు కనిపించడు,*** దత్తాత్రేయుడుకి కానీ జగద్గురువయినటువంటి శ్రీకృష్ణుడుకి కానీ గోవు పక్కనుంటుంది. **అగ్నివిద్య యొక్క బేసిస్ అది.** ఆ అగ్నివిద్యనే మాయం చేసేద్దామని try చేశాడు బ్రహ్మ. ఆవుల్ని, ఆవులకు సంబంధించిన వాటిని మాయం చేశాడు గోకులంనుంచీ. ఏమయ్యింది? శ్రీ కృష్ణుడు మళ్ళీ పుట్టించుకోగలిగేడు.

## మంత్రదీక్షను, అగ్నిదీక్షగా సాధకుడే మార్చుకోవాలి :

అగ్ని ఎక్కడ ఉద్భవిస్తుంది? నీలోనే ఉద్భవిస్తుంది. ఆ అగ్ని ఎప్పుడయితే నీలో ఉద్భవించిందో, అప్పుడు నువ్వు మంత్రదీక్ష నుండి అగ్ని దీక్షలోనికి ప్రవేశిస్తావు. అంచేత అగ్ని దీక్ష మీరు ఇచ్చేయ్యండి మాష్టారూ! నేనెక్కణ్ణుంచి ఇస్తాను? ***అది నీలో పుట్టాలి. మంత్రదీక్ష వరకే నేనిచ్చేది. ఇది మననము చేసుకోనే జ్ఞానము. ఈ జ్ఞానము వైపుకి నువ్వు వెళ్ళాలి. అది మననం చేసుకునే*** Technique ***ను చెప్పగలం గానీ, "ఆ మననం చేసుకున్నటువంటి విద్య నీలో అగ్నిగా మారాలి."*** నువ్వు మార్చుకోవాలది. ఆ అగ్నిగా మార్చు





కోవటానికి కావలసినటువంటి ఆవుల్ని తెచ్చి పెట్టేను. ధునిని తెచ్చిపెట్టేను. మరి దాని చుట్టూ కూర్చుని, రాత్రి పగలు మీరందరూ దానిలో ఐక్యం అయిపొండి అని నేను అడిగాను. అయిపొండి ఐక్యం. ధుని దగ్గర 20 నిముషాలు కూర్చున్నాను మాష్టారూ! అంటే చాలదు. నిరంతరమూ మీ దృష్టి అటు వుండాలి. మరి నాకు కుదరటం లేదు మాష్టారు... ఇంట్లో ఒక పుల్లతీసి పక్కన పెట్టదు ఆ అమ్మాయి. పెళ్ళవుతుంది. కుంపటెలా వెలిగించుకోవాలో రాదు. రాత్రి పగలు ఇంక అదే యావ? ఎలా చెయ్యాలి! ఏం చెయ్యాలి? ఎలా పుట్టించాలి? ఎలా పోషించాలి? ఆ యావ ఎలా వచ్చింది? అంత వరకూ చీపురు పుల్ల తీసి పక్కన పెట్టలేదే; అదీ అగ్నిదీక్ష. ప్రకృతిలో కార్తీక పున్నమి అగ్నిదీక్షకు సహకరించే రోజు.

## ప్రకృతి నీకిచ్చిన అన్ని బంధాలు కరెక్టే :

ఆలోచనాపరంపర అర్థం చేసుకోండి. మర్చిపోకండి. నేను చెప్పిన ఉదాహరణ. ***మొట్టమొదట మీ ఆలోచనలు, చేష్టలు అన్నీ కూడా Already మీలో ఉన్న పునాదికి limit (లోబడి) అయి ఉంటాయి.*** నేను చెప్పాను కదా! త్రిభుజాకృతిలో ఉన్న *Basis* గురించి. షిర్డీసాయి విమానం దానిమీద కెక్కాలంటే, అది త్రిభుజానికి *limit* అయి వుంది. త్రిభుజాకృతిగా పెట్టేశాను నేను. దాన్ని మార్చలేను నేను. అలాగే నువ్వు ***ఈ శరీరముతో, ఈ కుటుంబ సభ్యులతో, కలసి ఉన్నావు, వీళ్ళని మార్చుకుంటాను అనకండి మీరు. వీళ్ళని మార్చుకుంటాం అంటే అక్కడేదో లోపం వస్తుంది?*** ఎంచేత? నీ స్వల్పమయినటువంటి బుద్ధి, కరెక్టుగా నిన్ను నిర్ణయించుకోనివ్వదు. ***ప్రకృతికి నీకంటే బాగా ఎక్కువ తెలుసు. ఫలానా వాళ్ళని నీ బంధువులుగా, ఫలానా వాళ్ళని నీ శిష్యులుగా. ఫలానా వాళ్ళని నీ గురువుగా ఉంచింది.***

### *నవ నిర్మాణానికి కావలసిన టెక్నిక్ ఆలోచనలలో మార్పు :*

మీరేం అపోహపడకండి ఫలానా వాళ్ళని గురువుగా ఎన్నుకున్నాం అని. ఖర్మం చాలక, కాస్త దిశ మారి మీరు ఏ పాకిస్తాన్‌లోనో పుట్టి ఉంటే "ముందు ఇదంతా కాల్చివేయండి. ముందు ఇదంతా తీసివెయ్యండి" అనుండేవాళ్ళు మీరు. అంచేత ఇదంతా మీ సొంత తెలివితేటలుగా అనుకోకండి. ***ప్రకృతి యొక్క నియమము ఇది.*** ఆ limitations ఉన్నాయి మీకు. ఆ Limitations లో మీరు ఏమి చేసుకోవాలి? కట్టడం కట్టాలి. నవ నిర్మాణం చేసుకోవాలి. ఆ నవ నిర్మాణానికి కావలసిన Technique ఏంటి ***ఆలోచనలలో మార్పు. క్రాంతి.*** కానీ ఆలోచనలో మార్పు వచ్చేసింది సార్ అంటే లాభం లేదు. ఆ మార్పు కన్పించాలి స్పష్టంగా. ఆలోచనలో మార్పు రావటమంటే ఏమిటి? మొట్టమొదట ***మన సంస్కారాలు మారాలి.*** ఆ సంస్కారాలు మారటానికి కావలసినటువంటి 16 కళలు, షోడశ సంస్కారాల విధానము, ఇక్కడ రూపొందించాలి. మరి రూపొందించటానికి ఎవరికి బాధ్యత అప్ప చెప్పాము అనే ప్రశ్న వస్తే మీకు ఏమీ అర్థం కాలేదు ఆధ్యాత్మికత. ***ఎవడికీ ఏ బాధ్యతలూ ఆధ్యాత్మికతలో ఇవ్వబడవు.*** మీకు చాలా అపోహ, వివేకానందని పిలిచి, బొట్టూ కాటుకా పెట్టి రామకృష్ణ పరమహంస పీఠం కట్టబెట్టేడని. ***తను స్వయంగా స్వీకరించాడు వివేకానంద.*** అంచేత ఏ గురువూ కూడా మార్చేసెయ్యడు.

### మీకున్న లిమిటేషన్స్‌నిబట్టి మీరు మారాలి :

మీరు మారాలి. మీరు ఎలా మారుతారు? మీకున్న limitations బట్టి మారుతారు. అదీ నేను చెప్తున్నది. ఈ గోపురం కట్టడాన్ని ఉదాహరణగా ఇచ్చింది అందుకు. మీకు ఏమేమి పనులున్నాయో, ఏమేమి





బాధ్యతలున్నాయో, ఏమేమి ఉద్యోగాలు ఉన్నాయో వాటనేమీ విస్మరించక్కర్లేదు. విస్మరించక్కర్లేకుండా మీరు ఎదగవచ్చు. కాని ఎదుగుదల కనపించటం లేదు. అంటే ***గురువులని మీరు మోసం చేసినట్లే.*** ప్రహ్లాదుడికే ఎదుగుదల ఉంది కదా! హిరణ్యకశిపుడులాంటి వాడు అడ్డు తగులుతున్నాడు అడుగడుగునా! ఏమి ఆపగలిగాడు? ఏమి అయింది మీకు? ఎన్ని **అడ్డంకులుంటే మీరు ప్రహ్లాదుడికంటే అంత గొప్పవాళ్ళు అవుతారు.** ప్రహ్లాదుడి కంటే ఎక్కువున్న మీ అడ్డంకులని మీరు సాధించగలిగేరే అనుకోండి, ఇప్పుడు ప్రహ్లాదుడి గురించి ఎలా చెప్పుకుంటున్నామో అప్పుడు మీ గురించి అలానే చెప్పుకుంటాం. (ప్రశ్న ఏంటంటే) నాకు అడ్డంకులు ఉన్నాయి కనుక నేను చెయ్యలేక పోయాను అనే సమాధానం మాత్రం రానియ్యకండి. చాలా స్పష్టంగా ఈ రోజు ఒక నిర్ణయానికి వచ్చేయ్యండి. ***నాకు ఇష్టం లేదు కనుక నేను ఇలాగే ఉంటున్నాను.*** ఉండండి అలాగే. ఏమీ అభ్యంతరం లేదు. Something is better than nothing కానీ ఇది మాత్రము అగ్నికాదు. ***అగ్నివిద్య అంటే ఏమిటి? నువ్వు అగ్నిలాగా అయిపోవాలి.*** క్షణములో ***నువ్వు గురువువలే ప్రవర్తించగలగాలి. గురువులాంటి సాహసం చూపించగలగాలి. గురువులాంటి త్యాగము చూపించగలగాలి.*** అందుకు ఆ గురు చరిత్రలు చదవమని చెప్పటం. ఇక్కడున్న అయిదారు రోజులు కనీసం. గురువు ఎలా త్యాగం చూపించాలి? గురువు ఎవర్నీ తిట్టినట్లు నాకు జ్ఞాపకం లేదు. గురువు ఎవరినీ వ్యంగంగా కుయోక్తులతో బాధించినట్లు నాకు జ్ఞాపకం లేదు. ఏ గురుచరిత్ర లోనూ నేను చదవలేదు. ***అందరి పని తను చేస్తాడు తప్ప - తన పనిని ఎవ్వరినీ చేయనివ్వడు.***

### *భౌతికజీవితం మారాలంటే ఆలోచనలను మార్చుకోండి :*

ఆఖరికి రామకృష్ణ పరమహంస అంతటివాడు కూడా జుట్టుతో పాయిఖానాలు కడిగేడు. మన టాయిలెట్స్‌ని చూసొచ్చాను నేను. భలే!

ఆనందం వేసి నేను కూడా చేసేద్దామనుకున్నాను. కానీ కాఫీ కొడతానేమో అనుకుని వదిలేసాను నేను. అంచేత నేను అలాంటి గురువును కాదలుచుకోలేదు. వాళ్లు అలాంటి గురువులు అయ్యారు. నేనేం చేసేది? కానీ ఆ గురుసత్తా యొక్క జీవిత ప్రణాళిక మీరు అర్థం చేసుకోండి. మీ జీవితాలు అలాగే ఉండాలి. ప్రతీ గురువు చరిత్రలోనూ అదే కనిపిస్తుంది. మీరు ఇన్ని గురువుల చరిత్రలు చదువుతున్నారు కదా! ఏం మార్పు కనిపిస్తోంది మీకు? అందరూ అలాగే జీవించారు. మీరు అలానే జీవించండి. మీరు అలా జీవించటం మొదలుపెట్టేరు అన్నదానికి proof ఏంటి? అంటే promotion భౌతిక జీవితంలోనూ promotions వస్తాయి. ఎంచేత? భౌతిక జీవితమంతా కూడా ఆ ఆలోచనల యొక్క రిఫ్లెక్షనే. అంచేత ***ఆలోచనలు మారితే భౌతిక జీవితం మారుతుంది తప్ప, విడిగా భౌతిక జీవితాన్ని మీరు మార్చలేరు. మరి నా ఆలోచనలు మారిపోయాయి కదా! ఆచరణేది?*** మారిపోయాయి అన్నదానికి ***ఆచరణ ఏది?*** నా ఆలోచనల గురించే చెప్తాను నేను.

## గురువువల్ల నీకు లాభం - నీవల్ల గురువు కేమీ లాభం ఉండదు :

నేను ఒకసారి - గుడికి వెళ్ళేను రూ. 116లు ఇద్దామనుకుని వెళ్ళేను. 10 రూపాయలు ఇచ్చి బయటికి వచ్చాను. నూటపదహార్లిద్దామనుకుని నేను పది రూపాయలు ఇస్తే నాకు ఏమి వస్తుంది? వందరూపాయల వస్తువు వస్తుందా? పది రూపాయల వస్తువు వస్తుందా? ఆలోచనలు ఎంతగొప్పగా ఉంటేనేమి? మీకేం తెలుసు మాస్టారు? నా జీవితాన్నంతా మీకు ఇచ్చేస్తున్నాను అంటారు. ఇచ్చేసెయ్యి. ఎవడు వద్దన్నాడు? ఇచ్చావా? లేకపోతే గురువును నీకు నౌకరుగా ఉండమని, నా బదులు నువ్వు చెయ్యి





అంటున్నామా? ఉత్తరాలు వస్తుంటాయి నాకు. మాస్టారూ! నా ఉద్యోగంలో development రావటం లేదు. కేసులు రావటం లేదు. అని లాయరు అన్నాడనుకుందాం. అంచేత నేనేం చెయ్యాలన్న మాట ఇప్పుడు? కేసులు వాడికి తీసుకురావాలి. కేసులు తీసుకొస్తే పోతుందా? వాడిచేత కేసు గెలిపించాలి. కేసు గెలిపించాలంటే, నేనే వాదించాలి వాడిలో దూరి. వాడు ఏం చేస్తుంటాడు? ఎక్కడుంటాడు? పుస్తకాలు తియ్యడు. పుస్తకాలు చదవడు. ఏమీ కష్టపడడు. తర్వాత వాడేం చేస్తాడుట? ఇలా కేసు గెలిపిస్తే అందులోంచి రూపాయి నాకు ఇస్తాడు. నాకు అంటే, నా సంగతి చెప్పటం లేదు నేను. మీరు గురువుతో మాట్లాడే మాటలు ఇలా ఉంటాయి. చాలా తెలివిగలవాళ్ళం అనుకుంటారు మీరు. ***గురువుకు నువ్వు ఉంటే ఎంత, లేకపోతే ఎంత - అనే సంగతి అర్థం కావటం లేదు మీకు***. నీకు లాభం గురువు దగ్గరికెళ్ళినందువల్ల వస్తుంది? కానీ గురువుకి నీ వల్ల ఏమీ లాభం లేదు.

ముందు అగ్నిదీక్ష అంటే ఆ తపన మీకు అర్థం అవ్వాలి. మేమేదో చాలా ఉద్ధరించేస్తున్నాం. ఓసారి చీపురు పట్టుకుని ఆశ్రమం ఉడ్చేశాం. ఒకసారి Banner కట్టేశాం. ***సమర్పణ నేర్చుకోండి.*** 'నేను' ***ఆలోచన కేంద్ర బిందువును అని గుర్తుంచుకోండి. ఎల్లప్పుడు మీరు గుర్తుంచుకోవలసిన విషయం అది. ఈ శరీరము నేను కాదు. ఈ కోరికలు మీరు కాదు. మీ యొక్క ఆలోచనలే మీరు***. ప్రస్తుతం మీరు ఈ ఆలోచనలుగా ఉన్నారు. ఆలోచనలు మార్చేసుకోండి. ఆ గురువు యొక్క అనుగ్రహం ఖచ్చితంగా మీకు లభిస్తుంది. లభిస్తుంది ఏంటి? ఆ గురువే మీరు అయిపోతారు. ఎందుకంటే గురువుకు శిష్యుడికి తేడా ఉండదు. దీక్ష పుచ్చుకోండి ఓం......

ఈ క్షుద్ర మయినటువంటి 'నేను' లయం అయిపోయి ఆ 'అహం' (శ్రీకృష్ణుడు చెప్పిన అహం) నాలో ఆవిర్భవించాలి. తతశ్చా విరభూః సాక్షాత్ (ఆవిర్భూత్ అంటే ఆవిర్భవించాలి) అనేది చేసుకుంటూ జీవించండి.

..... స్వస్తి .....



# మా ప్రచురణలు

| | | |
|---|---|---|
| 1. | గాయత్రీ రామాయణము | 30-00 |
| 2. | గాయత్రీ ఉపనిషత్ | 30-00 |
| 3. | గాయత్రీ గీత - వేదములు - ఋక్కులు | 35-00 |
| 4. | సమర్థ సద్గురు స్పర్శ | 90-00 |
| 5. | భగవద్గీత దీక్షలు | 180-00 |
| 6. | జగద్గురు నవరాత్రులు | 50-00 |
| 7. | చేతనత్వ విజ్ఞానం - దశావతారాలు | 75-00 |
| 8. | పృథ్వీపై స్వర్గావతరణ | 45-00 |
| 9. | ఆత్మకథ | 15-00 |
| 10. | గుప్తవిద్య పరిచయం | 75-00 |
| 11. | ఆధ్యాత్మిక లక్ష్యం - అనుగ్రహ మాలా మంత్రం | 35-00 |
| 12. | ప్రాథమిక సాధనలు | 15-00 |
| 13. | పంచసూక్తాలు | 7-00 |
| 14. | నవగ్రహపూజా విధానం | 15-00 |
| 15. | కుండలినీ మహావిజ్ఞానం | 20-00 |
| 16. | గురుసత్తా అనుగ్రహం - కుండలిని | 15-00 |
| 17. | ద్వాదశరాశి నవగ్రహ అష్టోత్తరశత నక్షత్రపాద మహాకాల యజ్ఞం | 10-00 |
| 18. | మూర్తీభవించిన శాశ్వత సనాతన నిత్యనూతన సంస్కృతి - శ్రీరామశర్మ ఆచార్య | 50-00 |
| 19. | అఖండ చేతనత్వ విజ్ఞానము | 108-00 |

**ఋతుంభరా పబ్లికేషన్స్ ట్రస్టు ఇంటర్నేషనల్**

(Affliated to Vibgyor Vedic Trust International, Guntur)

**10 - 5 - 8 / B, టిక్కిల్ రోడ్, లబ్బీపేట**

**విజయవాడ - 520 010.**

**(V.P.P. చార్జీలు అదనం.)**